

చెన్నపట్టణము, డిసెంబరు ౧౯౨౮

సంపుటము ౫ విభవ సంవత్సరము మార్గశీర్షమాసము సంఖ్య ౧౨

బాలచంద్రుఁడు

కె. అన్నమరాజశర్మ గారు

అమ్మ! శౌర్యాంకురముల రణాంగణమున- స్వీయశోణిత పూరంబుఁ జిలుకరించి
నాఁటి పోయంగ వీరులు, బీర ముడిగి- నిలువఁజాలను నే నిందు నిలువఁజాల.

బాలుఁడు సంగరస్థలికి బాల్గొన రాదని పల్కు నేల? యు
ద్వేల చమూసమూహములఁ బీనుఁగు పెంటలు చేయువాఁడ త
ల్లీ! లవమేనిఁ జింతిలకు లీలమెయిన్ నలగాము శీర్షముం
గూలిచి వేగఁ దెచ్చెద నకుంఠితదర్పము తీవరించెడిన్.

దాయలు వహ్వారే! యనఁ బ్రతాపము రూపముఁ దాల్చునోజ శా
తాయుధముం ధరించి సమరావని నిల్వఁగ నాగమాంబ నే
సీ యవమాన రోషము సహింతునొకో; మగపుట్టు వేల, వీ
ర్యాయత హేతులం బర జనాటవి నుగ్గతిఁ గాల్పకుండినన్.

కారెముపూఁడి చండగతిఁ గత్తులు కత్తులు దాఁకులాడఁగాఁ
పౌరుషమున్ ద్యజించి యిట పందవలెన్ వసియింపఁ బాడియే ?
నారణకౌశలంపుఁ దరుణం బిది కావున వీరమాత నాఁ
బేరు వహింపు మమ్మ పృథివిం బలనాటియశంబు నిండఁగన్.

అనికిం బోవక తప్ప దో జనని! శౌర్యాలంబులో నాయనల్
కన విక్రాంతిని వైరిరక్తమునఁ బ్రక్షాళింతు మత్ఖడ్గముల్ ;
ఘనసైన్యంబుల సింహనాదము మనఃకర్ణంబుఁ బూరించు నీ
తిని మార్మ్రోఁగెడు పోవ నిమ్ము కరుణార్ద్రీభూతచిత్తంబునన్.'

కనులఁ బ్రణయాంకితాశ్రులు గడలుకొనఁగ-మనుజఁ జూపంగ మాత! సమయము గాదు;
బవరమున భద్ర మొదవ దీవన లొసంగి-పంపు మభిమన్యుని సుభద్ర పంపినటుల.

వృత్రాసురుని సంహరింప విజృంభించి వజ్రి నిల్చిననాఁటి భయదరేఖ
కార్తవీర్యార్జును కరపంక్తి జమదగ్ని పట్టి చెండిననాఁటి భవ్యశక్తి
కౌసలేయుఁడు దశకంఠమస్తకపరంపరఁ గూలిచిననాఁటి పౌరుషంబు
క్షాత్రతేజోభూతి సైంధవు గాండీవి చంపిననాఁటి ప్రచండదీప్తి
ఆవహించును గాత నేఁ డస్మదీయ-వితతశౌర్యాగ్ని తప్తహృద్వీథియందు
వేఁడినెత్తురుకరడులు నాడులందు-రేఁగ నావేశమున జయశ్రీ వరింప.

పరవిక్రాంత నిషాదపక్షియును శర్వాణీకుమారుండు ని
ర్భరకాఠ్రాకృతిఁ దొల్లి తారకుని గర్వంబుల్ విదారించిన
ట్లరరే! యంచు జగంబు లెల్ల శుభగీతాళుల్ పఠింపన్ దివి
చ్చిరముల్ దున్ని సుమంబులట్లుగ యశఃశ్రీకన్య కర్పించెదన్.

ఆంధ్రశౌర్యేందిరాదేవి యాటలాడ-నాట్యశాలగ మాఱె పల్నాటిసీమ
క్షాత్రవాసీకహవనయజ్ఞంబునందు-పాలుఁ గొనకున్న జీవచ్ఛవంబ నగుదు.

మరణం బన్న భయంబు లేదు కదనాత్మోత్సాహ్యాతిన్ వీరశే
ఖరు లీశాశ్వతి గర్భమందున యశఃకాయంబులన్ నేఁటి కిం

దటు జీవింపరు! శత్రు మూనుటయె కర్తవ్యంబు తర్కింప న
శ్వరమౌ భౌతికలోకనాటకము స్వప్నంబట్ల చూపబట్టెడిన్.

కాయము బుద్బుదంబు, రిపుఖండనమే హృదయంపులక్ష్య మ
మ్మా! యిఁక పోయి వచ్చెద, నమస్కృతులం గయికొమ్మ; ద్వేషణా
జేయపరాక్రమస్ఫురిత జీవితకావ్యమునందు నూతనా
ధ్యాయము వ్రాసెదన్ రుధిరధార నిశాతకృపాణలేఖినిన్.

జన్మభూరతీశార్థంబు జన్యకేళి-సహజశూరతఁ బ్రకటించి సమయువాని
దేవదూతలు ప్రీతి నాతిథ్య మిచ్చి-గారవింతురు సమ్మదాక్రాంతు లగుచు.

ఏ మనుభవింతువు?

శ్రీ వేంకటపార్వతీశ్వర కవులు

ఆమృతమెల్ల హరించి యా సోమనాథుండు వట్టిభాండమె దిగఁబెట్టినాఁడు,
వలపులెల్ల హరించి వాయుగంధర్వుండు వట్టివృంతమె దిగఁబెట్టినాఁడు,
మహిమయెల్ల హరించి మదనాగ్నిరూపుండు వట్టికోనయె దిగఁబెట్టినాఁడు,
కళలనెల్ల హరించి కాలభైరవమూర్తి వట్టిగూటినె దిగఁబెట్టినాఁడు,
భావభవుఁ డెందొ తన పంచబాణములను-కట్టగాఁ గట్టుకొని పారిపెట్టినాఁడు,
హాలికా! హాలికా! వట్టియాన గాక-ఏ మనుభవింతు వీ రుద్రభూమిలోన?—

మహాభారతమందలి విరటుని బృహన్నలాపరీక్షణము

కోరాడ రామకృష్ణయ్య గారు, ఎం. ఏ.

సంస్కృత మూలమునకు తిక్కన తెలుగు రచన కొంచెము భేదించిన సందర్భములలో నిది యొకటిగా గ్రహింపదగినది. మూల మెట్లున్నను మొత్తమువిూద తిక్కన యీ సందర్భమున నతినైపుణ్యమును జూపి మూలమునకు మెఱుగు వెట్టినా డనుటకు సందేహము లేదు. అయితే మూలపాఠము లనేకరీతుల నుండుటచే తిక్కన దేని ననుసరించియుండు ననున దే పెద్ద సమస్యగా నున్నది. భండార్కర్ ఇన్‌స్టిట్యూటువా రనేకములగు దక్షిణోత్తర దేశముల వ్రాతప్రతులను సరిచూచి, యతి ప్రాచీన మూలపాఠమిదియని నిర్ణయముచేసి ప్రకటించిన పాఠ మొకటి కలదు. దీనికి కొంచెము భిన్నములగు దక్షిణదేశపు ప్రతులలోని పాఠములు, ఉత్తరదేశపు ప్రతులలోనిపాఠములు మఱికొన్ని గలవు. అతిప్రాచీన పాఠ మైయుండునని భండార్కర్ ఇన్‌స్టిట్యూటువా రిచ్చిన పాఠములో నీసందర్భమున విరటుడు స్త్రీలచేగాని, పురుషులచేగాని, పరీక్ష చేయించి తెలుసుకొన్నట్లుగా లేదు. తిక్కనలో వలెనే చక్కగా దాటివేయబడి యున్నది—

"బృహన్నలాం తా మభిప్రేక్ష్య మత్స్యరాట్
కలాసు నృత్యేవచ గీతవాదకే,
అపుంస్త్వ మప్యస్య నిశమ్య చ స్థిరం
తతఃకుమారీపుర ముత్ససర్జ తం।
స శిక్షయామాస గీతవాదనం..."

ఉత్తరదేశపు నాగరీప్రతులలో రెండింటిలో మాత్రమే పైశ్లోకమున రెండవ పాదము తరువాత

"సంమంత్ర్య రాజా వివిధైః స్వమంత్రిభిః
పరీక్ష్య చైనం ప్రమదాభి రాశు వై"

అను రెండుపాదము లున్నట్లు తెలుపఁబడినది.

కాని దక్షిణదేశపు ప్రతులు పెక్కింటిలో పైశ్లోకమంతేయు గనబడనే కనబడదు. విరటుడు

"దదామి తే హన్త వరం బృహన్నలే
సుతాం చ మే నర్తయ యాశ్చ తాదృశీః,
ఇదంతు తే కర్మ సమం న మే మతం
సముద్రనేమిం పృథివీం త్వ మర్హసి."

అని చెప్పిన తరువాత నిట్టి యాకృతిగల యీతని వృత్తము మాటలనుండి భేదింపదని తలంచినట్లుగా గనబడుచున్నది గాని పరీక్షకు గడంగినట్లు లేదు.

"తతో విరాటః స్వయ మాహ్వయ త్స్వతాం
నరాధిప స్తాంచ సముద్యకుస్థితీం,
ఉవాచ చైనాం ముదితేన చేతసా
బృహన్నలానాము సఖీ భవ త్వియం.
సుగాత్రి సంప్రీతి సుబద్ధ సౌహృదా
తవాంగనే ప్రాణసమాచ నిత్యదా,
ప్రకామ భక్ష్యాభరణాంబరా శుభా
చర త్వియం సర్వజనే ష్వవారితా.

న దుష్కులానా మియ మాకృతి ర్భవేత్
న వృత్తి భేదీ భవ తీదృశో జనః,
తథా సమాదిశ్య సుతాం నరాధిపః
ప్రవేశ్యతాం సాధుగృహం తత్తైవద.
స శిక్షయామాస చ గీతవాదనం..."

చెన్నపట్టణము ప్రాచ్య లిఖిత పుస్తకాలయమందలి బ్రౌన్ దొరగారిచే సంపాదింపబడిన తెలుగుప్రతియందుకూడ నిట్లే యున్నది. కాని దక్షిణదేశపుప్రతులలో త్రివేండ్రం నుండి సంపాదింపబడిన తిరువాన్కూరు రాజావారిలైబ్రరీలోని మళయాళపు టక్షరముల వ్రాతప్రతిలో మాత్రము, పైశ్లోకములలో చివర మూడుపాదములకు బదులుగా నిట్లున్నది:

"ఇ తీవ ముక్త్వా పురుషై ర్యథాక్రమం
పరీక్ష్య రాజ ప్ర్వరుదాభి రాగతం,
సుతాంచ తాం నర్తయితుం శశాస సై
బృహన్నలాం క్లీబ మవేక్ష్య వేశ్మని."

ఇట్లెన్నిప్రతులలోను నిన్నివిధములుగా గనబడుటను బట్టి తిక్కన యే పాఠమునుబట్టి రచించెనో చెప్పుట దుర్ఘట మగుచున్నది. ఏపాఠము ననుసరించినను తిక్కన తన యసాధారణ నైపుణ్యంబును జూపి యౌచిత్యమును బాటించినా డనుటలో సందేహము లేదు.

మఱియొక విషయము మాత్ర మిచ్చట గమనింప దగి యున్నది. పురుషుల మూలముగనో, స్త్రీల మూలముగనో, పరీక్షచేసి యాతని యపుంస్త్వమును స్థిరమైనదిగా దెలిసికొన్నాడని చెప్పు నీ పరీక్షావిషయము నుత్తరదేశములందలి రెండు ప్రతులలో మాత్రమే కానవచ్చుచున్నది. దక్షిణదేశపు ప్రతులు పెక్కింటిలో నీ పరీక్షా విషయమే కనబడుటలేదు. కాని దీనికి బదులుగా—

"న దుష్కులీనాం త్వియ మాకృతి ర్భవేత్
న వృత్తభేదీ భవ తీదృశో జనః"

అని యుండుటచే నాతనియాకార విశేషమును బట్టియే "యత్రాకృతి స్తత్రగుణాః" అని సిరటు డాతని నపుంసకత్వమును నిశ్చయించినట్లు సూచిత మగుచున్నది. దీనికే తిక్కన రచించిన "నైపుణ్యంబున నుచితంబునైనరసి పొచ్చెము లేమిఁ దదీయ సేవ గైకొనుటకు నిశ్చయించి" యనువాక్యము వ్యాఖ్యాన మందమా? విరటుని నైపుణ్యంబును, నుచితజ్ఞతయు బృహన్నల యాకారమునుబట్టియె "పొచ్చెము లేకుండుట"ను నిశ్చయించుటలో నున్నదని గ్రహింపవలసియున్నది. తిక్కన పాండవులయొక్కయు నాకార విశేషములనే యాతడు విశేషముగా బ్రశంసించుచు దనరాజ్యమునే గ్రహింపవలసినదని పలుమారు వేడుచుండుటవలన వేఱుగా పరీక్ష లేకయే యాతనియాకారమునుబట్టి, మాటలను నమ్మి, నపుంసకునిగా నిశ్చయించి యుండుననుటయు పొసగును. దీనికి దగినట్లుగా నీ దక్షిణదేశప్రతులలో మాత్రమే విరటుడు తనకుమార్తెను సభలోనికి బిలిపించి బృహన్నలకొప్పచెప్పినట్లున్నది. ఉత్తరదేశ ప్రతులలో నీ ప్రశంసయే లేదు. తిక్కన తెలుగు రచనలో కేవలము కూతును రప్పించుటయేగాక దక్షిణ ప్రతులలో కూడ లేని యామె రాకను గూర్చిన

విశేషవర్ణనను చేర్చి, "కర్పూర సహితంబగు తాంబూలంబు పెట్టుట, చిత్రంబులగు చీనాంబరంబులు, మణిమయంబులగు నాభరణంబులు నిచ్చుట", ఆచార్యునకును గూతునకును దగు మాట"లుచితంబుగా బలికి యంగన హస్తము బట్టి తత్కారంబున గదియించుట" ఈ మొదలగు స్వదేశీయాచారములను సందర్భానుకూలముగా పెంచి వర్ణించినాడన్నను, మొత్తముమీద నాతడు దక్షిణదేశ ప్రతులనే యనుసరించినాడని చెప్పవలసివచ్చుచున్నది. కాని కొన్ని యల్పసంఖ్యాకములగు దక్షిణదేశప్రతులలోగూడ "పరీత్య వైనం ప్రమదాభి రాగతం" అనుపాద మొకటి రెం డుత్తరదేశప్రతులలో వలెనే కనబడుచుండుటచే నొకవేళ తిక్కన యీమూలమునే చూచి యిందలియశ్లీలమును వారింపనెంచియే గడుసుదనముతో దాని నిటు దాటివేసియుండునా యను సందేహమును గలుగకమానదు. అట్లైయైనచో తిక్కన కాలమున నాతనికి దొరకిన సంస్కృత మూలగ్రంథములో నీ పరీతను గూర్చిన పద్యపాదము లుండియే యున్నవనియు, వానిని జూచియే తిక్కన యుచితజ్ఞత నిట్లుచూపెననియు, నింతేగాక యీ సందర్భమునకు దగినట్లుగా తన సహజ ధోరణిని స్వీయదేశీయాచారములను గొంత వర్ణించియుండె ననియు—ఈ విరాటపర్వమున ననేక ప్రదేశముల నిట్టి వర్ణనల నీతడు చేసియే యున్నాడు—ఇందలి యౌచిత్యమును గ్రహించిన పండితవరులు కొందరు తిక్కన తరువాత కొంతకాలమున కీదక్షిణదేశపు మూలగ్రంథ ప్రతులలో నీ పరీతావిషయకమగు పద్యపాదములను దీసివేసి తిక్కనరచన ననుసరించిన క్రొత్తశ్లోకములను రచించి చేర్చియుందురేమో యని సందేహించుట కవకాశము కూడ కనబడుచున్నది. కావుననే "శతో విరాటః స్వయ మాహ్వాయ త్సుతాం" అని విరటుడు కూతును బిలిపించి యొప్పగించె ననువిషయము కూడ ఉత్తరదేశపు ప్రతులలో లేనిది దక్షిణదేశపు ప్రతులలోను, అందు ముఖ్యముగా తెలుగు ప్రతులలోను నుండుట తటస్థించియుండును. ఉత్తరదేశ ప్రతులలోకంటె నీ దక్షిణదేశమందలి వానిలో నిట్టి ప్రక్షిప్తభాగములు విశేషముగా జేరియుండుట భండార్కార్ పరిశోధనాలయమందు జరుగుచున్న పరిశోధనలనుబట్టి స్పష్టమగుచునే యున్నది. దక్షిణదేశప్రతులలో జేరిన ప్రక్షిప్తభాగములలో గొన్నిటికైనను కావ్యకళాదృష్టితో జేయబడిన తిక్కనార్యుని తెలుగురచన మూలమై యుండునా యను విషయ మింకను పరిశీల నార్హంబై యున్నది.

విభవాబ్దవృష్టి

వడ్డాది సుబ్బారాయుఁడు గారు

విభవను మృగశిరబిందువు-లభవు జటాజూట బిందులట్టివి యయ్యెన్
నభము పెనుఁజిల్లి వడిన-ట్లిభతుండనిభోరుధార వృష్టి ఘటిల్లెన్.

అధికశ్రావణ శుద్ధషష్ఠి విభవాఖ్యాబ్దంబునన్ రేవగల్
విధువారంబున సూర్యుఁ జంద్రు భములన్ వీక్షింప రాకుండఁగా
నిధినిక్షేపము లాదిగా బయలుగా నిశ్శబ్దనీలాభ్రముల్
బుధులట్టుల్ దనివారఁ దాన మొనఁగెన్ భూచాతకాచాంతికిన్.

శ్రావణము శ్లేష మయ్యెఁ గ-దా విభవను ; జదలనుండి ధారాసంపా
తావిర్భూతికి మాఱుగ-రేవగలుం జెమ్మటలు గురిసెఁ గడు నొడలన్.

మూల దప్పించి పండువుమూఁడునాళ్లు-పుష్యవంతులు మఱువడ భూరిధార
షష్టిగడియలు విభవను వృష్టి యడరె-నేళ్లు గోళ్లను మిన్నుమన్నేకముగను.

పెనిమిటులు గాన రామిని-దినలక్ష్మి విభావరీసతియు రోదనముం
బొనరిం త్రెనఁదగ జోరను-ధ్వని విభవను మూలపూజపండుగ వానల్.

న్యగ్రోధమై సర్వదిగ్రోధకం బయ్యె నధికధారావరోహముల మొగులు
హరుఫాలనేత్రంబ యిరులు మాపుట కయ్యెఁ గడమకన్నులు రెండు గప్పవడుట
జలజలఁ బ్రవహించు సెలలకుఁ దల్లులై శ్రవణముల్ జల్లులు చెవుడుపఱిచె
దుర్గాహతాస్రపస్తోమాస్యగాపగాస్మారకం బయ్యె వాఃపూర మవని
విజయదశమిముందు విభవహాయనమందు-నెనరుమూఁడునాళ్లు ముసురువల్ల
వఱదఁ గలసె రైళ్లు; వంతెన లడుగంటెఁ;-దూర్పుదేశమునకుఁ దోడరె నెడరు.

ప్రభవం గార్తికమందు సింహపురిఁ దత్ప్రాంతంబులన్ ఝంఝచేఁ
బ్రభవించెం బ్రజ కాపదల్ గృహధనప్రాణ్యాదినాశంబునన్

విభవాబ్దాశ్వయుజాద్యపక్షమున నుద్వేలాతివృష్టిం దుని
ప్రభృతిగ్రామములన్ జలప్రళయ మాపాదిల్లె నీప్రాగ్దిశన్.

బాటలు తెగిపోయెన్ జామల-కోట మొదల్ తూరుపూళ్లకుం బోవను బే
రాటంకము పొగబండ్లకుఁ-బాటిలె నాశ్వయుజమున విభవ నతివృష్టిన్.

సాగన్ రైలులు బాటఁ జూడఁ జనఁ దచ్ఛాఖాధికారుల్ దొరల్
మూగుర్ వంతెన గాలి యిర్వురసుఖుల్ గోల్పోయి రం దొక్క-చో
వేగం బాఱెడువాఁగునన్ మునిఁగి; యీవిడ్డూరపుంజల్లులన్
ప్రాగాశన్ విభవన్ ఘటిల్లె లయ మాపత్త్వాళ్లకుం బ్రోళ్లకున్.

వ్యోమాపగ దిగినట్టులు-గా మృగశిర విభవఁ గురిసె; గాని దది; సుధీ
గ్రామణు "లల్పారంభః-క్షేమకర" యటంట లాఁతి సెర గనుటె గదా?

దాదియె పెంచి బిడ్డలకుఁ ద్రావ విషం బిడినట్టు లయ్యెనే,
మేదినిఁ బండుపైరులకు మెట్టల నీవిభవాతివృష్టి; యి
ట్లేదియు యేటనేటఁ గఱ వెచ్చుట, కాఁకలిచిచ్చువేదనన్
బేదలు బాధ నొందుటకు, విడ్వర ముద్భవ మయ్యెడుం గటా!

దరికొని యెండకారునను దగ్ధము లయ్యెను వహ్ని గ్రామముల్;
ముఱిఁగెఁ బొలంబు, లిండ్లు పడిపోయె, జలప్లుతి వానకారునన్;
నరు లిఁక సీతుకారునఁ గనం గలభాగ్యము లెట్టు లుండునో?
వరదుఁ డజుండు, క్షేమవిభవన్ శుభదాయిగఁ జేయుఁ గాపుతన్ ,

శబ్దశక్తివివరణము

కేతవరపు వేంకటశాస్త్రి గారు

నా యీక్రింది వ్యాసము శబ్దశక్తివివరణము. శబ్దములందుండు శక్తులను విశదీకరించుట యని దాని యర్థము. శబ్దములును నర్థములును గావ్యలక్ష్మికి శరీరమని చెప్పఁబడినది.

క. తనువగు శబ్దార్థంబులు
ధ్వని జీవ మలంక్రియావితానము సొమ్ముల్
తనర గుణంబులు గుణములు
ఘనవృత్తులు వృత్తులౌర కావ్యేందిరకున్.

—అని నరసభూపాలీయము.

అనఁగా గావ్యలక్ష్మికి శరీరము శబ్దార్థములు. ధ్వని జీవము. ఉపమాద్యలంకారములే యలంకారములు. ప్రసాదమాధుర్యాదిగుణములే గుణములు. కైశికి మొదలగు వృత్తులే యామె ప్రవర్తనములని పైపద్యమునకర్థము. కావ్యశ్రీకి శరీరభూతమగు శబ్దస్వరూపమునందుండు శక్తులను వివరించెదను.

శబ్దమే బ్రహ్మమని వైయాకరణసిద్ధాంతము. పరబ్రహ్మమునం దనేకశక్తులు గలవు. అతనియందున్న శక్తులవలననే చరాచరప్రపంచ మేర్పడుచున్నది. అట్లే శబ్దమునందుఁగూడ ననేకశక్తులు గలవు. ఆశక్తులవలననే భాషాప్రపంచమందు నానావిధవ్యవహారములు కలుగుచున్నవి. బ్రహ్మమునందుండు శక్తులు సర్వజ్ఞత్వము, సర్వనియామకత్వము మొదలగునవి. శబ్దమునందుండు శక్తులు అభిధ లక్షణ మొదలగునవి. అవిద్యాసంబంధముచే బ్రహ్మము సత్త్వరజస్తమోగుణప్రధానులగు త్రిమూర్తు లేర్పడినటు లీశబ్దస్వరూపముగూడ నభిధాదిసంబంధముచే వాచకములనియు లక్షకములనియు వ్యంజకములనియు ముత్తెఱంగు లగుచున్నది. ఈమూఁడువిధములగు శబ్దములందును మూఁడుశక్తులు గలవు. అవి యభిధ యనియు లక్షణయనియు వ్యంజనయనియుఁ జెప్పబడును.

"వాచ్యోఽర్థోఽభిధయా బోధ్యో లక్ష్యో
లక్షణయా మతః
వ్యంగ్యో వ్యంజనయా తాస్స్యు స్తిస్ర
శ్శబ్దస్య శక్తయః"

—సాహిత్యదర్పణము.

అందభిధాశక్తి వాచ్యార్థమును బోధించును. లక్షణాశక్తి లక్ష్యార్థమును బోధించును. వ్యంజనాశక్తి వ్యంగ్యార్థమును బోధించును.

అభిధయనఁగా

"తత్ర సంకేతితార్థస్యబోధనా దగ్రిమాభిధా"
అనఁగా నీశ్వరసంకేతమగు శబ్ద ముచ్చరింపఁబడఁగా ముందుగా నీశ్వరసంకేతితార్థమును జెప్పునది యభిధయని దాని యర్థము. ఉదా: రామ" యనుశబ్ద మొకవ్యక్తికి సంజ్ఞ. ఆ రామపద ముచ్చరితము కాఁగానే నిస్సందేహముగా దాని యర్థమును గ్రహింపఁగలుగుదుము. అట్లు గ్రహింపఁజేయునది వాచ్యవాచకతాసంబంధము. అందు శబ్ద మావ్యక్తిని జెప్పుచున్నది. ఆవ్యక్తి యాశబ్దముచేఁ జెప్పఁదగియున్నది. కావున శబ్దమునందు వాచకత్వమును వ్యక్తియందు వాచ్యత్వమును గలవు. ఈరెండునుగలిసియే వాచ్యవాచకతాసంబంధమైనది. ఇందలి వాచకతాసంబంధమే యభిధ యనఁబడుచున్నది.

"సంకేతో గృహ్యతే జాతౌ గుణద్రవ్యక్రియాసుచ"
అనుటచే నీశ్వరసంకేతము జాతిగుణద్రవ్యక్రియలనుబట్టి నాల్గువిధము లగుచున్నది. సంకేతమనఁగా సంజ్ఞ. అది చిరంతనమనియు నాధునికమనియు రెండువిధము లగుచున్నది. హరిహరాదిసంజ్ఞలు చిరంతనములు. దేవదత్తడిత్థాదు లాధునికసంజ్ఞలు. ఇందువలన జాతివాచకము లగు గవాదిశబ్దములును, గుణవాచకములగు శుక్లనీలాదిశబ్దములును, ద్రవ్యవాచకములగు హరిహరాదిశబ్దములును

క్రియావాచకములను పాచకపాఠకాదిశబ్దములందు సంజ్ఞావాచకములని తెలియవచ్చుచున్నది. ఇట్లు సంజ్ఞావాచకములందుండు నభిధాశక్తి మరల యౌగికమనియు, రూఢమనియు, యోగరూఢమనియు మూఁడువిధములగుచున్నది. ప్రకృతి ప్రత్యయసముదాయమందుండు శక్తి యౌగిక మనఁబడుచున్నది. ఇందుల కుదాహరణము పాచకపాఠకాది శబ్దములు. ఇట "పాచక" అను శబ్దము పచ్ ధాతువునకు ణ్వులంతరూపము. "పచ్ + అక" అని యుండఁగాఁ బూర్వమునకు వృద్ధి వచ్చి పాచకశబ్దమేర్పడినది. "పాచక" అనఁగాఁ బచించువాఁడు (వండువాఁడు) అని యర్థము. ఇట నభిధ కేవల మవయవములగు ప్రకృతి ప్రత్యయములందుండి యౌగిక మనఁబడుచున్నది. రూఢములయఁ గేవలము సముదాయమునందుమాత్రమే శక్తియుండును. ఇందుల కుదాహరణము దేవదత్తాదులు. ఇట దేవ+దత్త=అనఁగా దేవతలచే నియ్యఁబడినవాఁడను నవయవార్థము లేదు. కేవలము సముదాయమే యొకవ్యక్తిని బోధించుచున్నది. కావున నందున్న యభిధ రూఢ మనఁబడుచున్నది. యోగరూఢములకు నవయవములందును, సముదాయమునందునుగూడ శక్తి గలదు. ఉదాహరణము పంకజాదిశబ్దములు. ఇటఁ బంకజశబ్దము "పంకేజాయత ఇతి" పంకజమ్మని యవయవార్థముగలదయి యౌగికముగనున్నది. మఱియు నది బురదయందుఁబుట్టిన వానినెల్లను జెప్పక సముదాయమునందు మాత్రమే శక్తి గలదై యొక్క పద్మార్థమునుమాత్రమే బోధించుచుండుటచే రూఢమనియుఁ జెప్పఁబడుచున్నది. అందుచేతనే యివి యోగరూఢము లనఁబడుచున్నవి. ఇందువలన వాచకశబ్దము లభిధాశక్తిచే నాయా యర్థములను బోధించుచు జాతిగుణక్రియాద్రవ్యభేదములచే నాల్గువిధములయి, మరల యౌగికరూఢ యోగరూఢములను భేదములచేఁ బలురకము లగుచున్నవి.

అభిధాశక్తిచే బోధ్యములుగాని పదములు లక్షకము లనఁబడును. అనఁగా లక్షణాశక్తిచే నర్థమును బోధించుశబ్దములని యర్థము.

లక్షణయనఁగా

"ముఖ్యార్థబాధే తద్యోగే యయాఽన్యోఽర్థః ప్రతీయతే,
రూఢేః ప్రయోజనాద్వాఽసౌ లక్షణాశక్తిరర్పితా"

అభిధాశక్తిచే బోధ్యమగు ముఖ్యార్థమున కన్వయోపపత్తి గల్గనప్పు డా ముఖ్యార్థమును సంబంధించిన వేఱొక యర్థమును దెలుపుటకే లక్షణ యని పేరు. అలక్షణ రూఢిని (ప్రసిద్ధిని) బట్టి చేయఁబడిన రూఢిహేతుక లక్షణ యనియు, ఫలము పేక్షించి చేయఁబడినచోఁ బ్రయోజన హేతుకలక్షణ యనియు జెప్పఁబడును.

ఉ: కళింగః సాహసికః=అనఁగాఁ గళింగదేశము సాహసము గలదని యర్థము. కళింగపదమభిధాశక్తిచే దేశమును జెప్పుచున్నది. సాహసము చేతనమందుండు ధర్మము. అది యచేతనమగు దేశమునం దుండదు. అందుచే నిట ముఖ్యార్థమగు దేశపదార్థమున కన్వయము కుదురలేదు. కావున ముఖ్యార్థమును విడిచిపెట్టకుండ కళింగపదమునకుఁ గళింగదేశస్థుఁడని లక్షణార్థమును జెప్పినచోఁ గళింగదేశస్థుఁడు సాహసికుఁ డను నర్థము పైవాక్యమున సరిపడుచున్నది. రూఢియనఁగాఁ బ్రసిద్ధి. ఇటఁ గళింగపదము దేశార్థమునఁ బ్రసిద్ధమైనది. ఆప్రసిద్ధి ననుసరించి చేసిన లక్షణ కాన రూఢిహేతుకలక్షణ యనఁబడుచున్నది.

ప్రయోజన హేతుకలక్షణ కుదాహరణము "గంగాయాం ఘోషః" అనఁగా గంగయందు గొల్లపల్లె యను నర్థ మభిధాశక్తిచే బోధితమగుచున్నది. ఇట గంగా శబ్దమునకు జలప్రవాహమని యర్థము. "అందు" అను సప్తమీవిభక్తి కాధారమని యర్థము. ఘోషమనఁ గొల్లపల్లె. ముఖ్యార్థమగు గంగా జలప్రవాహమునందు గొల్లపల్లెయుండుట యసంభవము. అందుచే ముఖ్యార్థమున కన్వయము సరిపడలేదు. ఆకారణమున "గంగయందు" అనుపదమున కా గంగాపదమును సంబంధించిన తటము నందని లక్షణార్థమును స్వీకరింప వలయును. ఇట్లు చెప్పుటచే "గంగయందు గొల్లపల్లె" యనువాక్యమునకు "గంగాతటమునందు గొల్లపల్లె" యని యర్థము లభించినది.

చల్లదనము, పవిత్రత మొదలగు ఫలముల నపేక్షించి లక్ష్యార్థము స్వీకరింపఁబడుటచే నిది ప్రయోజన హేతుక లక్షణ యనఁబడుచున్నది.

స్వార్థమును విడువకుండ లక్ష్యార్థము స్వీకరించినచో నాలక్షణ యుపాదానలక్షణ యనఁబడును. దీనికే యజహత్స్వార్థలక్షణ యని నామాంతరము. రూఢి ప్రయోజన శబ్దములతో దీనిని చేర్చినచో రూఢిహేతుకోపాదానలక్షణ యనియు, ప్రయోజన హేతుకోపాదానలక్షణ యనియు రెండువిధము లగుచున్నది. దీని కుదాహరణము—

“శ్వేతో ధావతి”—“తెల్లఁది పరుగెత్తుచున్న” దని దానియర్థము. ఇట,“తెలుపు”అచేతనము. అది పరుగెత్తుట కొప్పటికిని సంభవింపదు. ముఖ్యార్థమున కన్వయము పరిపడమిచే లక్షణ చెప్పుకొనవలయును. అందుచేఁ దెలుపనుపదమునకుఁ దెలుపుగల యశ్వాదు లనునర్థము లక్షణచే వచ్చుచున్నది. అట్లు లభ్యమైన లక్ష్యార్థమగు నశ్వాదులందుఁ దెలుపు పదముయొక్క స్వార్థము విడువఁబడమిచే నిది యుపాదాన లక్షణ యైనది. తెలుపు మొదలగు గుణములు ధర్మియం దుండుట ప్రసిద్ధము. కావున రూఢిహేతుకోపాదాన లక్షణ యని పేరు కలిగెను.

ఇఁకఁ బ్రయోజన హేతుకోపాదాన లక్షణ కుదాహరణము: “కుంతాః ప్రవిశంతి” అనఁగాఁ ఈఁటెలు ప్రవేశించుచున్నవని యర్థము. ఈఁటె లచేతనములు. వానికిఁ బ్రవేశనరూపక్రియ సంభవింపదు. ముఖ్యార్థమున కన్వయానుపపత్తి వచ్చినది. అందుచే “ఈఁటెలు” అనుపదమునకు ఈఁటెలుధరించిన పురుషులని యర్థము చెప్పవలెను. అట్టి లక్ష్యార్థమందు “ఈఁటెలు” అనుపదము స్వార్థమును విడువ లేదు. మఱియు నీఁటెలని చెప్పుటచే పురుషులందు నుత్కృష్టశౌర్యరూపమగు ప్రయోజన ముండుటచే ప్రయోజన హేతుకోపాదానలక్షణ యను నర్థము పరిపడినది.

ఇట్టి లక్షణాశక్తివలన లభ్యమగు నర్థమునందు పరపదముల యన్వయసిద్ధికై స్వార్థమును విడిచినచో నది లక్షణలక్షణ యనఁబడుచున్నది. దీనికే జహత్స్వార్థ లక్షణయని నామాంతరము. ఈలక్షణలక్షణ రూఢిప్రయోజన భేదముల రెండువిధములయినది. అనఁగా రూఢిహేతుకలక్షణలక్షణ యనియు, ప్రయోజనహేతుక లక్షణలక్షణ యనియు పిలువఁబడినది. వీనికిఁ గ్రమముగా వెనుక నుదాహరించిన “కళింగము సాహసికము”, “గంగయందు గొల్లపల్లె” యనునవియే యుదాహరణములు. అట లక్షణచే లభ్యమయిన పురుషతటపదముల యన్వయమునందుఁ గళింగ గంగాశబ్దముల యర్థము లన్వయింపమిచే నవి స్వార్థమును విడిచిపెట్టినవి. ఈ రెండును వెనుకటివానితోఁ గలిపి నాల్గయినవి.

పైనుదాహరించిన నాల్గులక్షణములును సారోపా సాధ్యవసాన భేదములచే నెనిమిది విధము లయినవి.

సారోప యనఁగా వాక్యమునందుఁ బ్రయోగింపఁబడిన విశేషణ విశేష్యార్థముల కభేదాన్వయమును సమకూర్చునది. ఈసారోపపదము రూఢిహేతుక లక్షణలతోఁ జేర్చినచో రూఢిహేతుకసారోపోపాదాన లక్షణ యనియు, రూ. హే. సారోపలక్షణలక్షణ యనియును, ప్రయోజన హేతుకలక్షణతోఁ జేర్చినపుడు ప్రయోజన హేతుక సారోపోపాదానలక్షణ యనియు, ప్ర. హే. సారోపోపాదానలక్షణలక్షణ యనియును నాల్గువిధము లయినది.

(1) రూ. హే. సా. ఉపాదానలక్షణ కుదాహరణము: “అశ్వః శ్వేతో ధావతి” అనునది. ఇట గుణపరమయిన శ్వేతశబ్దమునకు గుణియందు లక్షణ. అనఁగా శ్వేతగుణ విశిష్టమగు గుఱ్ఱమని యర్థము. ఈవాక్యమునఁ బ్రయోగింపఁబడిన విశేషణ విశేష్యములగు శ్వేతాశ్వ శబ్దములకు శ్వేతగుణ విశిష్టమగు గుఱ్ఱమని యభేదాన్వయము కల్పించుటచే నిది సారోప యగుచున్నది. ఇటఁ దెలుపుగుణము ద్రవ్యమం దుండుట ప్రసిద్ధమగుటచే రూఢిహేతుక మయినది. శ్వేతపదము శ్వేతగుణ విశిష్టమునందు స్వార్థము విడువక యన్వయించుటచే నుపాదాన మయినది. వాక్యమునఁ బ్రయోగింపఁబడిన విశేషణ విశేష్యార్థముల కభేదాన్వయము సమకూర్చుటచే సారోప యయినది.

(2) ప్ర. హే. సా. ఉపా. లక్ష—"ఏతే కుంతాః ప్రవిశంతి"—"ఈ యీఁటెలు ప్రవేశించుచున్నవి" అని యర్థము. ఇట "ఈఁటెలు" అనుపదము లక్షణచే దానిని ధరించువారనునర్థము చెప్పుచున్నది. ఈవాక్యమున సర్వనామమునకును, కుంతవిశిష్టపురుషులను పదమునకును విశేష్యవిశేషణభావము గల్గి యభేదాన్వయము సంభవించుచున్నది.

(3) రూ. హే. సా. ల. లక్ష—"కళింగః పురుషో యుధ్యతే." ఇటఁ గళింగపదమునకుఁ దద్దేశస్థుఁడని యర్థము. అందుచేఁ గళింగపురుషశబ్దార్థముల కభేదప్రతీతి యుండుటచే సారోప యగుచున్నది. ఇటఁ గళింగపదము స్వార్థమును విడుచుటచే లక్షణలక్షణ యగుచున్నది.

(4) ప్ర. హే. సా. ల. లక్ష—ఉ. "ఆయుర్ఘృతం"—నెయ్యి యాయుర్దాయమే యని దానియర్థము. ఇచ్చట ఆయుశ్శబ్దము లక్షణచే నాయుష్కారణమని యర్థము చెప్పుచున్నది. ఆయుర్ఘృతములకుఁగల కార్యకారణసంబంధముచే నారెంటింటికి నభేదాన్వయము సమకూడినది. ఆయుష్కారత్వరూపమగు ప్రయోజన మిందుఁ గలదు: అందుచేఁ బ్రయోజనహేతుక మయినది.

ఇట్లే సాధ్యవసానికలక్షణ నాల్గువిధము లయినది. సాధ్యవసానమనఁగా వాక్యమునఁ బ్రయోగింపఁబడని విశేష్యార్థమునకును విశేషణార్థమునకును తాదాత్మ్యము గల్గించుట. సాధ్యవసానపదము రూఢి ప్రయోజనములతోఁ జేరి నాల్గువిధము లయినది. రూఢిహేతుకసాధ్యవసానోపాదానలక్షణయనియు, ప్ర. హే. సా. ఉపా. లక్షణయనియు, రూ. హే. సా. ల. లక్షణయనియు, ప్ర.హే.సా.ల. లక్షణయనియు నాల్గువిధములు: ఎట్లన.

రూ. హే. సాధ్య. ఉపా. ల.—ఉదాహరణము: రాజపురుషుఁడు వెళ్లుచుండఁగా "రాజా గచ్ఛతి"—ఈ రాజు వెళ్లుచున్నాఁ డన్న వాక్యమునందు, వాక్యమునందులేని పురుషపదముయొక్క యర్థము, స్వస్వామిసంబంధముచే రాజపదముతోఁ దాదాత్మ్యభావము నందినది. రాజపదము లక్షణచే రాజపురుషుని చెప్పుచున్నది. స్వస్వామిసంబంధము ప్రసిద్ధమగుటచే రూఢిహేతుకమయినది. రాజశబ్దము స్వార్థమును విడువమిచే నుపాదానపదము లభించినది. ఇట్లే తక్కినవానిని యూహింపవలయును.

ఇట్లెనిమిది విధములయిన లక్షణలు సాదృశ్యసంబంధహేతుకములయి గౌణము లనిపించుకొనుచున్నవి. సాదృశ్యసంబంధముగాక యితరసంబంధములుగలవి యెనిమిదివిధము లగుచున్నవి. ఇట్లు పదాఱువిధము లయినవి. గ్రంథబాహుళ్యముచే నొకటి రెండింటికి మాత్రమే యుదాహరణము లిచ్చితిని.

రూఢిహేతుక సారోపోపాదాన గౌణీలక్షణము—"ఏతాని తైలాని హేమంతే సుఖాని" అనఁగా హేమంతకాలమున నీతైలములు సుఖకరములని యర్థము. తైలమనఁగా తిలలనుండి కలిగినదని యర్థము. తైలశబ్దము సాదృశ్యసంబంధముచే సర్షపాది స్నేహములను జెప్పుచున్నది. తైలశబ్దము స్వార్థమును విడువకపోవుటచే నుపాదానయుతమగుచున్నది. "ఏతాని తైలాని" అని సర్వనామమునకును, తైలశబ్దమునకును తాదాత్మ్యప్రతీతిని గల్గించుటచే సారోప యగుచున్నది. తైలమునకును, సర్షపాదిస్నేహములకును సాదృశ్య ముండుటచే గౌణి యగుచున్నది. తైలములు హేమంతమున సుఖకరములగుట ప్రసిద్ధియగుటచే రూఢిహేతుకమగుచున్నది. ఇట్లె తక్కినవి గ్రహింపఁదగును.

ఇట్లు పదాఱువిధములగు లక్షణలలోఁ బ్రయోజనహేతుకలక్షణ లెనిమిదియును బ్రయోజనరూపమగు వ్యంగ్యము గూఢమనియు, స్పష్టమనియు రెండువిధములగుటచే పదాఱుతీరులఁ దనరుచున్నవి. మఱియు ఫలము ధర్మగతమనియు, ధర్మిగతమనియు నీపదాఱును రెండు తెఱంగులై ముప్పదిరెండగుచున్నవి. ఈసంఖ్యతో రూఢిహేతుక లెనిమిదియును గలిసి నలుబది యయ్యెను. ఆనలుబదియుఁ బదగతములనియు, వాక్యగతములనియు రెండుతీరులయి మొత్తమెనుబది యయినవి. ఇఁక గూఢవ్యంగ్యమునకును, అగూఢవ్యంగ్యమునకును లక్ష్యములను జూపి యీలక్షణావృత్తిని జాలించెదను.

వాక్యార్థముల భావనచేఁ బరిపక్వమగు సూక్ష్మబుద్ధికి గోచరమగు వ్యంగ్యము గూఢ మనఁబడుచున్నది.

"ఉపకృతం బహు తత్ర కిముచ్యతే
సుజనతా ప్రథితా భవతాపరం,
విదధ దీదృశమేవ సదా సఖే
సుఖితమాస్స్వ తతః శరదాంశతం."

అనఁగా నొకఁ డపకారియగు నొకనితో నిట్లనుచున్నాఁడు: "ఓ స్నేహితుఁడా! మిక్కిలి యుపకారము చేసితివి. ఆవిషయమై యేమి చెప్పఁగలయును? నీసౌజన్యము మిగులఁ బ్రసిద్ధిగాంచినది. ఎల్లప్పుడు నిట్లాచరించుచున్న నీవు సుఖముగా నూఱేండ్లు బ్రదుకుము" అని యర్థము. ఇట నుపకృత సుజనతాశబ్దముల ముఖ్యార్థమునకు బాధగలుగుటవలన విపరీతలక్షణచే నపకార దౌర్జన్యము లని యర్థము చెప్పుటచే నపకారాతిశయరూపమగు ఫలము సంభూతమయినది. మఱియు నిట నుపకృత సుజనతా శబ్దములు తమయర్థము వీడుటచే నీలక్షణ జహత్స్వార్థ మనఁబడుచున్నది. ఈలక్షణ కపకారాతిశయము ఫలమగుటచేఁ బ్రయోజనవలక్షణ యైనది. ప్రయోజనరూప వ్యంగ్యము కేవలము సూక్ష్మబుద్ధులకుమాత్రమే గోచరమగుటచే గూఢమగుచున్నది.

నదివినంత మాత్రముననే వ్యంగ్యము స్పష్టమయి నచో నగూఢమని చెప్పఁబడుచున్నది.

"శ్రీపరిచయాజ్జడా అపి
భవం త్యభిజ్ఞా విదగ్ధచరితానాం,
ఉపదిశతి కామినీనాం
యౌవనమద ఏవ లలితాని."

ఇం దుత్తరార్థమునఁ గామినీజనులకు యౌవన మదమే లీలాహేలాదులను శృంగారచేష్టల నుపదేశించుచున్న దని యర్థము. ఇట "ఉపదిశతి" యని యుపదేశరూపమగు ధర్మము చేతనవిష్టముగాని యచేతననిష్ఠముగాదు. అచేతనమగు యౌవనమదమున కట్టి ధర్మ మున్నదని చెప్పుటచే ముఖ్యార్థమున కనుపపత్తి గల్గినది. కావున లక్షణచే నుపదేశ శబ్దమున కావిష్కారణమని యర్థము చెప్పవలయును. ఇట లక్షణాబోధ్యమగు నావిష్కారణరూపమగు వ్యంగ్యము సర్వజనవేద్యమగుటచే నిది యగూఢ వ్యంగ్యమున కుదాహరణ మగుచున్నది.

ఇఁక మూఁడవతరగతి శబ్దములు వ్యంజకములు. అనఁగా వ్యంజనాశక్తితోఁ గూడిన శబ్దములు. వ్యంజనాశక్తి యెట్టిదియో యిందు నిర్వచింపఁబడినది:

"విరతా స్వభిధాద్యాసు యయార్థో బోధ్యతే పరః,
సావృత్తి ర్వ్యంజనానామ శబ్ద స్యార్థాదికస్య చ."
సా. ద.

అనఁగా నభిధాలక్షణలు తమతమ యర్థములు చెప్పి విరమింపఁగా నింకను శబ్దార్థాదులవలన నన్యార్థమును సూచించుశక్తికే వ్యంజన యని పేరు

ఉ. "గంగాయాం ఘోషః" యనునప్పుడు అభిధాగము బాధ్యమగుటచే లక్షణావృత్తి గంగాతటమని యర్థము చెప్పి విరమించినది. ఇట్లభిధాలక్షణలు విరమింపఁగా నింకను దెలియవచ్చు నన్యార్థమే వ్యంజనాబోధ్యమగు వ్యంగ్య మగుచున్నది. ఎట్లన లక్షణచే గంగాతటమున నున్న గొల్లపల్లెయని యర్థము. నిక్కముగాఁగా గంగాతటమును సంబంధించిన శీతత్వపావనత్వాదులు గమ్యమానము లగుచున్నవి. అట్టియన్యార్థమును బోధించునదియే వ్యంజనావృత్తి. తాదృశవ్యంజనచే బోధ్యములగు శీతత్వపావనత్వాదులే వ్యంగ్యము లగుచున్నవి. ఈవ్యంజనయభిధామూలకమనియు, లక్షణామూలకమనియు రెండువిధములు. అభిధామూలకవ్యంజన యనఁగా నభిధాశక్తిచే గమ్యమానమగు వ్యంగ్యార్థము గలది యని యర్థము.

"దుర్గాలంఘిత విగ్రహో మనసిజం
సమ్మీలయం స్తేజసా
ప్రోద్యద్రాజకలో గృహీతగరిమా
విష్వగ్వృతో భోగిభిః,
నక్షత్రేశకృతేక్షణో గిరిగురౌ
గాఢాం రుచిం ధారయన్
గా మాక్రమ్య విభూతిభూషిత తనూ
రాజ త్యుమావల్లభః."

ఇది యుమావల్లభుఁ డను రాజు వర్ణనము. పరిఖ సెంపి లగు దుర్గములచేఁ బ్రతిరోధింపఁబడని యుద్ధము గలవాఁ

డును, కాంతిచే మన్మథుని పరిభవించువాఁడును, అధికా ర్థ్యదయముగల రాజులను లొంగఁదీసికొనువాఁడును, గొప్ప గౌరవము గలవాఁడును, భోగసంతతులను పురుషులచేఁ బరివేష్టింపఁబడువాఁడును, క్షత్రియ శ్రేష్ఠులనుగూడ నిర్లక్ష్యముగాఁ జూచువాఁడును, గంభీరవాక్యములందు మిక్కిలి యభిరుచి గలవాఁడును, భూమి నాక్రమించుకొన్నవాఁడును, ధనసంపదచే నలంకృతమగు దేహము గలవాఁడును నగు మహావల్లభుఁడు నరసింహరాజు ప్రకాశించుచున్నాఁడు. పై శ్లోకమున కిది యభిధాశక్తిచే గమ్యమైన మగు నర్థము. ఈ యభిధాశక్తి బోధ్యమగు నర్థమందు గౌరీవల్లభరూపమగు నర్థము వ్యంజనావృత్తిచే లక్ష్యమగుచున్నది. దీనికే యభిధాశక్తిమూలవ్యంజన యని పేరు. లక్షణామూలవ్యంజన సంగ్రహముగాఁ బూర్వము నిరూపింపఁబడినది. అభిధామూలకవ్యంజన శబ్దశక్తిమూలమనియు, నర్థశక్తిమూలమనియు రెండువిధము లయినది.

శబ్దశక్తిమూలవ్యంజన

క. "ఘనత నృసింహుని కరమునఁ
దనరను నసి నిజ సమగ్రధారాగ్ర నిమ
జ్జన శత్రువులకు నరులకు
ననిమిష భావం బొసఁగు ననవరతంబున్."

ఇందు నరసింహునిచేతి కరవాలముచే శత్రువులు రణమునఁ గూలి దేవత్వ మందుచున్నారని భావము. ఈ పద్యమున నున్న ధారానిమజ్జనశబ్దముల శక్తివలన నదీప్రవాహమునందుఁ బావమాడిన నరులు దేవత్వమును బొందుచున్నారను వ్యంగ్యముగూడ గమ్యమైన మగుచున్నది. ఇట వ్యంజన ధారానిమజ్జన శబ్దముల శక్తినిబట్టి కల్గుటచే శబ్దమూలక మగుచున్నది.

అర్థశక్తిమూలవ్యంజన

చ. "అలఘుపరాక్రమక్రమ న
మగ్రభుజాగ్ర నృసింహభూప నీ
విలసదమానదానగుణ
విభ్రమ మెంతయు నాలకించి తా
మెలమెలఁగా గెలె దేప్తు నర
వింద విరోధియుఁ గందువా గెడ తా
కలువ దొరె గల్పశాఖి తృణ
కోటి గ్రహించెనమర్త్యధేనువున్."

ఇందు నరసింహరాజు దానగుణము విని ఘనచంద్రకల్పవృక్షకామధేనువులు క్రమముగా మెలమెలఁగాటును, మాలిన్యమును, వాడుపాటును, తృణగ్రహణమును బొందిన వనెడి యర్థశక్తిచే పేర్కొనఁబడిన దానగుణమున నరసింహునిఁ బోలలే రనెడివ్యంగ్యము లభింపఁజేయు నర్థశక్తి గూడ నిందు బోధ్యమైన మగుచున్నది. అర్థశక్తియే వ్యంజన. దాని కర్థశక్తి హేతు వగుటచే నది యర్థశక్తిమూల వ్యంజన యనఁబడుచున్నది. శబ్దార్థముల రెండింటివల నను గల్గిన వ్యంజన యుభయశక్తిమూలక మనఁబడు చున్నది.

క. "అరిపరకరుఁడై సుమనో
వర వరగణ్యశీలుఁడై యావాశితలక్ష్మీ
స్థిరవాస భాసురుండై
నరసింహుఁడు పొల్చెఁ ద్రిభువనస్తుతమహిమన్."

ఈపద్యమున నరసింహరాజును, నరసింహమూర్తిని గూడ వర్ణించెను. శత్రువులకు భయమును గలిగించువాఁడై, పండితశ్రేష్ఠులను పోషించువాఁడై, సంపదచే స్థిరముగా నుండుటచేఁ బ్రకాశించువాఁడై, నరసింహభూపతి ముల్లోకములచేతను పొగడఁబడుచున్నాఁ డని యర్థము. ఇది యిట్లుండఁగా, శంఖచక్రములు చేతఁ గలవాఁడై, దేవశ్రేష్ఠులను పోషించువాఁడై, లక్ష్మీదేవి స్థిరముగా నివసించుటచేఁ బ్రకాశించువాఁడై, ముజ్జగములచే నుతింపఁబడు నరసింహమూర్తి యనిగూడ నర్థము కలదు. ఇందున్న "అరిపర, సుమనోవర, లక్ష్మీ" శబ్దములు శ్లిష్టములై, రెండర్థములను బోధించుచున్నవి. రెండవ యర్థము శబ్దశక్తివలనఁ గల్గినది. ఈ నరసింహరాజు నరసింహమూర్తితో సమానుఁ డనునది యర్థశక్తి వలనఁ గలిగినది. ఇట్లు నరసింహ, నరసింహమూర్తుల కుపమానోపమేయ ధర్మము కల్గించుటచే నరసింహమూర్తియందున్న యౌత్కృష్ట్యమును నరసింహరాజునందుఁగూడ నున్న దనునర్థము వ్యం

జనచేఁ గల్గినది. కావున నే యిది యభిధయాశక్తివ్యంజన యైనది. ఇట్లభిధాలక్షణా వ్యంజనాశక్తులచేఁ గల్గు వాచ్యార్థ లక్ష్యార్థ వ్యంగ్యార్థములను బట్టియే కావ్యాదుల యుత్తమత్వాదులు తెలియనచ్చుచున్నవి.

"కావ్యం ధ్వని ర్గుణీభూతవ్యంగ్యం చేతి ద్విధామతం,
వాచ్యాతిశాయిని వ్యంగ్యే ధ్వని స్తత్కావ్య ముత్త[మం."

ధ్వనినిబట్టియు, గుణీభూతవ్యంగ్యమునుబట్టియుఁ గావ్యము రెండువిధము లగుచున్నది. అందులో వ్యంగ్యార్థము వాచ్యార్థమును మించుచున్నచో ధ్వని యుత్తమ కావ్య మనఁబడుచున్నది. ధ్వనిశబ్దార్థమును గుఱించి యనేకు లనేకవిధములుగా నిర్ణయించిరి. ఘంటానాదమునందు స్ఫుటధ్వని క్రమముగాఁ దగ్గి, యవ్యక్తరూపమగు ననురణనరూపమగు ధ్వనిగా మాఱి యానందము గొల్పువిధమున నభిధాలక్షణాదులచేఁ గల్గు బాహ్యార్థములు క్రమముగా విరమించి, వ్యంజనాలోభ్యమగు వ్యంగ్యార్థము మధురమై రసాదులను గల్గించును. ఆ వ్యంగ్యమే ధ్వనియని కొందఱి మతము. "ధ్వనతి వ్యంజనయా రసాదీన్ ప్రత్యాయయతీతి ధ్వని" యను వ్యుత్పత్తిచే వ్యంజనచే బోధ్యమగు శబ్దార్థసముదాయమే ధ్వనియని యర్థము. "ధ్వన్యతే అనేనేతి వ్యుత్పత్త్యా రసాదిరపి" యనుటచే రసాదులు ధ్వనియని కొంద ఱనుచున్నారు. "ధ్వననం ధ్వన్యతే అనయేతి వ్యుత్పత్త్యా వ్యంజనాపి ధ్వని రిత్యవధేయం" అనుటచే దీనివలన ధ్వనింపఁజేయఁ బడుచున్న దనువ్యుత్పత్తిచే వ్యంజనయు ధ్వనియే యని తెలియఁదగినది. మఱి కొందఱు ధ్వనిగూడ నభిధాదులవలెనే శబ్దమునం దుండు శక్తి యనుచున్నారు. ఈ పక్షము ననుసరించి యభిధాదిశక్తులవలెనే యిదియు వివరింపవలసి యున్నది. అయిన నిక నావిషయము విడిచి ధ్వనియన నెట్టిదియో దిక్మాత్రము నిరూపించి విరమించెదను.

సీ. "తల యెత్తుకొనఁగల్గెఁ గులమువారలలోనఁ
బతిమాలుకొరముల పాఁప కేని
కమలమధ్యాయా విహార మందఁగఁగల్గెఁ
జిమ్మచీఁకటి క్రింగు నెమ్మకాని
కమ్మతావిలో నిద్ర యనవధరింపఁగఁగల్గె
చెలిదమ్మి ప్రక్కటి వేల్పుసామి
కలమహోనట జటావలభి మండఁగఁ గల్గె
నెలకొన్న చల్లని వెలుఁగువాని
కపుర భువనాతిశాయి వైభవవిభూతిఁ
బూని జగదేక కీర్తియనూనుఁ డైన
యోజ భూపాలు నరసింహరాజు దుర్గ్యయందు
నవతరించి కుంభస్ఫూర్తి నతిశయిల్ల."

నరసింహరాజు జన్మ నవతరించుటచే నదివఱకు భూమి మోయుచున్న శేషునకు విశ్రాంతి గల్గెనని చెప్పుట వలన నరసింహరాజు భూభరము వహించెనని తోఁచుచున్నది. అట్లే సూర్యాదులు విశ్రమించుచున్నారని చెప్పుటచే నతనిప్రతాపాదులు వెలయుచున్న వనుధ్వని వ్యక్తమగుచున్నది. ఇట్లు ధ్వని ప్రధానమగు కావ్యమే యుత్తమ మనఁబడుచున్నది.

"న్యక్కారో హ్యయ మేవ మే యదరయ
స్తత్రా ప్యసౌ తాపసః
సో ప్యత్రైవ నిహంతి రాక్షసకులం
జీవ త్యహో రావణః,
ధిక్ ధిక్ ఛక్రజితం ప్రబోధితవతా
కిం కుంభకర్ణేన వా
స్వర్గగ్రామటికా విలుంఠనవృథో
చ్ఛూనైః కి మేభి ర్భుజైః."

శ్రీరాముఁడు లంకలో రాక్షసులను జంపుచున్నపుడు రావణుఁడు పొందు నిర్వేద మిందుఁ బ్రకటింపఁ బడినది. నాకు శత్రువు లున్నా రనుటయే తిరస్కారము. అందు మునివృత్తి నవలంబించినవానితో విరోధము సంభవించుట మఱియుఁ దిరస్కారము. వాఁ డిక్కడనే రాక్షసులను జంపుటయు, రావణుఁడు బ్రతికియుండుటయు మఱెంత పరాభవము. ఛీ, ఛీ, ఇఁక నింద్రజిత్తేల? నిద్రనుండి మేల్కొలుపఁబడినను గుంభకర్ణుఁ డేల? స్వర్గపట్టణ మనెడి చిన్న కుగ్రామమును ధ్వంసముచేసి వృథాగర్వము గొనుచున్న యీ బాహుజము లేల?_అని భావము. ఇందు ఈర్ష్యవలనఁ గల్గిన రసయుతమానసరూప

నిశ్వేదభావము ధ్వనించుటచే విధేయావిమర్శ దోషముచే దుష్టమయినను, సత్తమకావ్యత్వము గల్గుచున్నది. ఇందువలన ధ్వనియే యుత్తమకావ్య మనఁబడుచున్నది. మన పూర్వగ్రంథములం దుత్తమకావ్యత్వ హేతుకముగ ధ్వని యంత్రటము గలదు. అట్లే మనము రచించు కావ్యములను ధ్వనిమయములుగా నొనరించునట్టి శక్తి మనకుఁ బ్రసాదించి కావ్యయువతికి జీవితము పోసి వృద్ధిపొందించుఁగాక యని పరమేశ్వరునిఁ బ్రార్థించెదను.

పద్మనాభము

పురిపండా అప్పలస్వామిగారు (కవితాసమితి)

తెనుఁగు వీరుల విమల కీర్తిప్రభావ
మతుల విజయ ప్రతాప శౌర్య ప్రశస్తి
పోయె నకట! నిర్మాల మై పోయె నిచట
లంచగొండుల కుటిల కల్పనమువలన
మాతృదేశ విద్రోహుల మాయవలన.

నిర్నిరీత ప్రతాప సందీప్తిశాలి
పూసపాటి విజయరామ భూపమౌళి
తొలఁగి చనె నిట సూర్యమండలము దాఁటి
విపుల సామంతగణ పరివేష్టితుఁ డయి.

వఱదలై భూతముల మెడబంటి గాఁగ
ఘోరజనకంఠనిర్గత శోణితమ్ము
పాఱె నీపూతధాత్రి నిబ్బరము తొలఁగి
స్వర్గవాసులు తెప్ప వాల్పకయె కాంచ.

అవ్వి భారతస్వాతంత్ర్య హారణయోగ
వాసరము లోట నాంధ్ర సర్వస్వతంత్ర
రాజ్యలక్ష్మి పాశ్చాత్యుల ప్రాపు చేర
నిచట; దైవయోగమునకు నెదురు కలదె!

అనితాంతికఘోర దృశ్యావలోక
నమున సహార్ద్రిమృదుల మానసము చెదర
కంట నీ ర్వెట్టి నిలువక కరఁగి వాఱు
నేఁటికిని సైత మీ గోస్తనీ ప్రవంతి.

భయద దాస్య విశృంఖలా బంధితుఁడవు
ఓయి! జీవచ్ఛవాంధ్రుఁడా! ఒక్కమారు
ఒలుకని మ్మిట నింత కవోష్ణభాష్ప
మలినధార స్వాతంత్ర్య సంప్రాప్తికొఱకు.

క్షత్రపరాజులు

నాణెములపై నున్న ప్రతిబింబములను చూచి శ్రీ కే. నరసింహారావుగారు చిత్రించినవి



౧. మహాక్షత్రప నహపానుడు

ఘూర్జరదేశమునందు క్రీ. శ. ౧౧౯-౧౨౪ ల యందు క్షత్రపరాజ్యమును స్థాపించి పాలించిన రాజు. క్షత్రప రాజవంశ కర్త. ఇతని యల్లుడు ఉషవదాతు డనువాడు రాజప్రతినిధిగా నుండి నాసికయందలి కొన్ని సుప్రసిద్ధ గుహాలయములను గట్టించెను. నహపానునికూతురు దక్షమిత్రయు ననేక దానములు చేసి ఖ్యాతి గాంచినది.



౨. మహాక్షత్రప విజయసేనుడు
క్రీ. శ. ౨౪౫. క్షత్రపవంశమున నొక సుప్రసిద్ధరాజు

అప్పకవి సాహసము

జాస్తి శ్రీరాములుచౌదరిగారు

ఆంధ్రవాఙ్మయోద్ధరణమునకై భూమియందవతరించిన ప్రాబంధికకవి యను శ్రీనాథుఁ డెట్టి నిరంకుశుఁడో, యెంతసాహసుఁడో, యాంధ్రలాక్షణిక గ్రంథములలో నెల్ల మిన్న యనందగు నప్పకవీయమును వ్రాసి ప్రఖ్యాతిపురుషుండయిన కాకునూరి అప్పకవియు నట్టి నిరంకుశుఁడు, నంత సాహసుఁడు నని నిశ్చయముగ ప్రసిద్ధి చెప్పవచ్చును. ఈ యప్పకవి తనకాలమునఁ బాండిత్యమునందుఁగాని, కవిత్వము చెప్పుటయందుఁగాని, యెవ్వరును తన కెనగారనువంత మనోనిశ్చయమునఁ బ్రవర్తించె ననుట నిస్సందేహము. అట్లే తా రచించినట్టి యప్పకవీయమునఁ జెందిన దాకనిసాహసములు పెక్కులు మనకుఁ గానవచ్చును. అప్పకవీయమునందు నాకుఁ దోఁచిన యప్పకవి సాహసకృత్యముల నిందుదాహరింపఁదలఁచి యీ వ్యాసము వ్రాయఁదలంచితి నని మున్ముందుగ విన్నవించుకొనుచున్నాఁడను.

(1) అప్పకవి నన్నయభట్టారకునిచే రచియింపఁబడిన యాంధ్రశబ్దచింతామణిని దొరకించుకొని యందు లేని యంశములను పెక్కింటిని చేర్చి యాంధ్రభాషకు లక్షణము నిక్కముగాఁ దెలిపి వ్రాసిన కవి. చింతామణిలోని ప్రథమసూత్రమైన "విశ్వశ్రేయః కావ్యమ్" అను సూత్రమును నప్పకవి విపులముగఁ జర్చించుచు,

సీ. ఉపమ గలిగిన శయ్యల నొప్పియున్న
సంకీర్ణవృత్తుని కావ్యంబు గ్రాహ్యంబు గాదు
పాయసంబైన సంస్కారపక్వమైన
కాకజుష్టంబు హవ్యంబు గానియట్లు.

అని సెలవిచ్చియున్నాఁడు. కావ్యము ధర్మార్థకామమోక్ష పురుషార్థప్రదంబయి విశ్వమునకు శ్రేయోదాయకమై యుండవలయునని భట్టారకుని యభిప్రాయమే కాని యప్పకవి చెప్పినట్లుమాత్రము గావ్య మెంత బాగుగా వ్రాయఁబడినను సంకీర్ణవృత్తుని వైనట్లయినఁ గాకి ముట్టిన హవ్యము

వలె గ్రాహ్యము కాదని కాదుగదా! ఒక నన్నయభట్టారకుఁడే కాదు, అప్పకవికిఁ బూర్వమున నున్న లాక్షణిక కవు లెవ్వరును "శూద్రుఁడు వ్రాయఁబడిన కావ్య మెంతొప్పి యున్నను గ్రాహ్యముకా"దని చెప్పియుండినట్లు మాకుఁ జాలము. "చెప్పునది యొకటి, చేయునది యొకటి" యను నట్లు లాక్షణిక గ్రంథము వ్రాయఁ దలఁచిన యప్పకవి "బ్రాహ్మణులు చెప్పినదే కావ్యము; ఇతరము కాదు" అని నిర్ణయము చేయుట యేల సంభవించెనో తెలియరాదు. ఆ కాలము మాహాత్మ్యమే యప్పకవి నిట్లు సాహసింపఁ జేసినదని తలంపవచ్చు.

(2) మఱియొకచోట సత్కవిలక్షణమును జెప్పుచు,

క. ధరణీసురుఁడు ప్రశాంతుఁడు
సుకవిస్తుతుఁడు శుచియుఁ గల్పకుఁడు ప్రాచ్యశ్లో
క్తవాక్ప్రౌఢిమగలఁడు
గరిమోన్నతి నెవ్వఁ డతఁడు కవి యనఁ బరఁగున్.

మొదట నప్పకవి కావ్యలక్షణమును జెప్పుచు, కొప్పి యున్నను గావ్య సంకీర్ణవృత్తిచే వ్రాయఁబడినట్లయినఁ బరిగ్రహింపరాదనియు, నద్దానఁ బాప మొదవెనట్టుకోఁ జెదను నియుఁ జెప్పి, మఱిదిగో, మఱే యేకారణమునకో, శూద్ర యువైశ్యులను విడిచెను. కాని కవుల లక్షణము చెప్పినపుడుమాత్రము శూద్రులు వైశ్యులను విడువక వారికుట్టుము పట్టుబడులు చేసెను.

కవి బ్రాహ్మణుఁడై యుండవలయునఁట. శూద్రియులు, వైశ్యులు మొదలగు నితరజాతులవారు కవిత్వము చెప్పియున్నను కవులు కాఁగూడదఁట. కవుల లక్షణములలో నిది యొకటి. కవి యైనవాఁడు తప్పక బ్రాహ్మణుఁడయి యుండవలయునని నప్పకవి వ్రాత తనకుఁ బూర్వమున నుండు కవులందఱు బ్రాహ్మణజాతి లోనే యుండిరని తెలియఁగనే తన్వారోకరాయచీకులను

కవులందఱు బ్రాహ్మణజాతులవారే కావలయునని నియమించునో తోఁపదు. అప్పకవి మతి ననుసరించినచో, సంస్కృతమునఁ జంపూ రామాయణమును వ్రాసిన భోజుఁడు మొదలగు క్షత్రియకవీశ్వరులను బ్రాహ్మణులుగ నైనఁ జేయవలె, లేకున్న నట్టి మహాకవులను సయితము కవులు గారనియైన భావింపవలె. అంతదూరము పోనేల? ఈ యప్పకవికి నేఁబది యఱువది సంవత్సరములకు మాత్రమే పూర్వమున నుండు కృష్ణరాయకవిని, రామరాజభూషణకవిని నేమి చేయునదియో! మొదటివాండ్రయి నట్టి జాతివైషమ్యము గలవాఁ డగుటచేతనే కావలయు, నప్పకవి ఆముక్తమాల్యద కృష్ణరాయ రచితము కాదనియుఁ, బెద్దనకవిప్రణీతమనియుఁ జెప్పుట. భావమం దైన నేమి, శైలియం దైన నేమి, భాషయం దైన నేమి, మనుచరిత్రము రచియించిన పెద్దన కవిత్వమునకును, నాముక్తమాల్యద రచియించిన కృష్ణరాయల కవిత్వమునకు నెట్టి సామ్యమును గన్పడదు. ఈ విషయమై పరమార్థవి మర్శకులలో విమర్శకులు పెక్కండ్రు విపులముగను, సవిమర్శకముగను విమర్శించియుండిరి. తుదకు నాముక్తమాల్యద కృష్ణరాయ రచితమనియు నిర్ధారణ చేసిరి.

అప్పకవి దూర మాలోచింపక బ్రాహ్మణేతరుల యందుఁ దనకుఁగల విరసభావముచే రాయల యాముక్తమాల్యదను పెద్దన దనుట కడుంగడు సాహసమనుట యసంగతము కాదు.

(౩) కృష్ణరాయలట్లు బ్రాహ్మణేతరుఁడయి, మహాకవియయి, యందఱిలోనఁ బేర్వడ్డ రామరాజభూషణు నియందును నప్పకవికి ద్వేషము లేకపోలేదు. అట్లు ద్వేషము లేనియెడల నప్పకవి తనగ్రంథమం దించుమించుగాఁ బ్రబంధాంక మూర్తి కవితో సమకాలీన కవులగు పెద్దన, సూరన మొదలగు కవీశ్వరులచే వ్రాయఁబడిన మనుచరిత్రము, కళాపూర్ణోదయము, ప్రభావతీ ప్రద్యుమ్నము, రాఘవ పాండవీయము, పారిజాతాపహరణము, పాండురంగమహాత్మ్యము మొదలగు ప్రబంధములనుండి పద్యముల నెన్నింటినో తీసికొని లక్ష్యములనుగా నుదాహరించి, వసుచరిత్రమంత పెద్దప్రబంధములోని యొకపద్యమైనను దన గ్రంథమం దుదాహరింపకుండుటకుఁ గారణ మేమి? అప్పకవి యుదాహరించిన ప్రబంధములకంటె వసుచరిత్ర మెందును దీసిపోదని చదువరులకుఁ దెలియక పోదు. ఒకచోమాత్ర మప్పకవి యగ్రాహ్యవర్ణయుగళము చెప్పుసందర్భమున వసుచరిత్రములోని

శా. ఓలంబాలక యోలరోలయున నో
లోలంపు మేలంబునన్
లోలంబాలక యోర్తు గ్రుంకి విపుల
ల్లబ్ధన్మి తూఁటాడి కం
గేలం బూని తటాలున న్నెగసె న
శ్రీరాంబు పాథాంబుజా
శ్రీలోకంబు జయించి వారల యశ
శ్శ్రీఁ జెప్పుచందంబునన్.

అనుపద్యము నుదాహరించి— "ఈ పద్యము రెండవ చరణము మొదలను లోలంబాలక యోర్తు గ్రుంకి యని కవి హృదయము. ఇది గానక కొందఱు 'ఇందిందిర శ్రేణికి రోలంబో బంభరో౽ళిరో' అని నిఘంటువ నున్నదని రోలంబాలకయని చదువుదురు. ఇట్లని రామరాజభూషణు తలంపు కాదు." అని తెలివిడి వ్రాసియున్నాఁడు. అప్పకవికిఁ బ్రాచీనుఁడగు నెవ్వఁడో యొక యవాహ నేయఁ డీపద్యమునందున్న "రోలంబాలక యోర్తు గ్రుంకి విపులల్లోలద్విలోల" అను పాఠాంతర మొప్పిరట్లు, వ్రాసమం గీకరించియుండె, నీ యప్పకవి కది సమ్మతము కానందున, భూషణము తలంపు లోలంబాలక యనియే కాని రోలంబాలకయని కాదని చెప్పి యన్యమతమును ఖండింపవలసి వచ్చినందునఁ దనపద్యముఁ గడపుకొనుటకయి వసుచరిత్రములోని యీ యొకపద్యమును మాత్ర ముదాహరించియున్నాఁడు. దీనిచే బ్రాహ్మణేతరుఁ డైనందున భట్టుమూర్తియందు నప్పకవికి ద్వేష మున్నట్లు సూచితమగుచున్నది. ఇవ్విధమున నప్పకవి తెగించి బ్రాహ్మణేతరకవులు కవులు గారనియు, వారి కావ్యములు కావ్యములు గావనియుఁ జెప్పుటకు నాకాలమున నుండు బ్రాహ్మణపక్షభావము, బ్రాహ్మణేతర తూష్ణీంభావమును గారణము లై యుండవచ్చునని యూహింపవచ్చును.

(4) తే. చెల్లు నని ముందు భీముఁడు చెప్పె నదియుఁ
గలుగుటకు రేఫములను ఱకారములను
దుష్టకవు లవి యొక్కటిగాఁ గొంటి పెద్ద
లందఱును నేల విభజింతు రని తెలియుఁడు.

భీముఁడు రేఫ ఱకారముల మైత్రిని జెప్పెనని తలంచి కొందఱు దుష్టకవులు రేఫఱకారములను యతిప్రాసము లందు సమానములుగఁ జూతురే కాని శిష్టకవులుమాత్రము రేఫఱకారముల మైత్రిచేయరని యప్పకవి చెప్పియున్నాఁడు. రేఫఱకారములకు మైత్రిని గల్పించి యప్పకవిచే దుష్టకవి యని పేర్కొనఁబడినకవి యెవరు? భక్తాగ్రేసరుఁడు, కవిపుంగవుఁడు నగు బమ్మెర పోతనామాత్యుఁడు. భాగవతమందు లేకోపము లేదఁట. కాని రేఫద్వయమైత్రి చేసినంతమాత్రమున నందలి పద్యములలో నేనిని గూడ లాక్షణికు లుదాహరింపరాదఁట. తెలుఁగుమీఁద నలుకఁ జూపిన నష్ట మెవరికి? లాక్షణికు లుదాహరింపకపోయినంతమాత్రమున భాగవతము ప్రఖ్యాతికి వచ్చియుండలేదా? లేచినది మొదలు ఆబాలగోపాలమునకుఁ బారాయణగ్రంథమై యుండుటలేదా? వేయేల? భక్తిరసపూరితము, శబ్దాలంకారశోభితము, నిరర్గళ ధారావాహియునగు కవిత్వముతో నిండియున్న భాగవతమువంటి సద్గ్రంథమును మన యాంధ్రవాఙ్మయమున నిప్పటికి నొకరైనఁ జేయఁ గల్గిరా? వినఁగల్గితిమా?

అప్పకవి భాగవతమును గుఱించి వ్రాసినపద్యము:

ఉ. బమ్మెర పోతరాజుకృతి
భాగవతంబు సలక్షణంబుగా
నిమ్మహిఁ జెల్లుచుండియును గొన్నిట
గొంతయు వారసి మాఱఁగాను రే
ఫమ్ములు ఱాలుగం గలసి
ప్రాసము లైనకతంబునం గదా
యిమ్ముల వారిలాక్షణికు
లెల్లను మాని రుదాహరింపఁగన్.

ఇట్లు రేఫద్వయమైత్రి చేసిన పోతరాజు లక్షణకవి గాఁడని చెప్పిన యప్పకవిని విమర్శించి, బమ్మెరపోతనార్యుని విమర్శించి, కూచిమంచి నరసింహకవి తన పద్యాలక్షణ సారసంగ్రహమున వానిని ప్రమాణీకరించెను. ఈరేఫద్వయమైత్రి యామక్రమాల్యయం దనేకస్థలములఁ జేయఁబడియున్నది. అయినను నప్పకవి యందలి పద్యముల నెన్నింటి నుదాహరించి యుండలేదు? ఇంకను ననేకగ్రంథములం దీమైత్రి చేయఁబడియున్నను నొక భాగవతమునే యప్పకవి నిరసించుటచూడ నీతని కందుమొండిపట్టుదలయుఁ, గొందఱు మహాకవులయెడఁ గల్గు మాత్సర్యమునుఁ దెల్లములు కాఁగలవు.

(5) ఇఁకను బండితులు ప్రతిజ్ఞఁ బట్టి కట్టించిన కంచుఢక్కలను బగులఁగొట్టించి, రాజులచేఁ గనకాభిషేకములఁ గొంచి, యెదుట నిలిచినవాఁ డెవ్వఁడును లేరని యనిపించుకొనిన శ్రీనాథమహాకవి నప్పకవి యేపాటివానిఁగాఁ జూచెనో చూడుఁడు. శ్రీనాథుఁడు ధూర్తకవియఁట; క్రిందుమీఁదులు గానక ప్రయోగములను ప్రయోగించునఁట. అప్రశస్తప్రాసములను జెప్పునఁట కవి

గీ. అప్రశస్తము లనుప్రాసజాలము లలం
కారవిస్మితములు కావు గానఁ
బిదిరి ధూర్తు లైనకవులు కల్పనఁ జేసి
రొప్పిదంబు లనుచుఁ జెప్పరాదు.

అని వ్రాసి, దీనికి లక్ష్యము వీథినాటకమునందలి దని యీ క్రిందిపద్యము వ్రాసియున్నాఁడు:

ఉ. కందుకకేళి సల్పెడు ప్ర
కారమునం బురుషాయితక్రియా
తాండవకేళి సల్పెదవు
దంటవుఁ బాపరశ్రాంతు చేత నీ
కందఁ ప్రభాతవేళ రవి
యుంచెను సుబ్బలమీఁది హారముల్
కుండలముల్ మరుల్ గజల
గోముఖసింహము లింటిముంగటన్.

ఇందు ద్వ ద్వ ప్రాసము చేయఁబడినది. దీనితో పృథ్వీమట నప్పకవి యిష్టపడనందున ధూర్తకవులు చెప్పిన యప్రశస్తములగు ప్రాసములు సరియని యంగీకరింపరాదని చెప్పెను. వీథినాటకము శ్రీనాథరచితమే

కదా? అప్పకవి చేరుకొనిన ధూర్తకవి శ్రీనాథుఁడే కదా? శ్రీనాథుఁడు ధూర్తుఁడయినట్లయిన నట్టిధూర్తునిచే రచింపఁబడిన కాశీఖండము, నైషధము మొదలగు ప్రబంధములలోని పద్యముల నేల యప్పకవి లక్ష్యములుగ నుదాహరించెను? ఒకవేళ వీథినాటకము శ్రీనాథకవి తను కాదని యప్పకవి యభిప్రాయ మందు మేని, మఱి గో కసో నిత్యసమాసవిక్రాంతులను చెప్పునప్పు డప్పకవి కర్ణాటశబ్దమున కుదాహరణ మిచ్చుచు శ్రీనాథుని వీథినాటకములోనిదని యీక్రింది పద్యము నుదాహరించి యున్నాఁడు:

మ. కుసుమం బద్దిన చీరకొంగువోలెయుం
గ్రొవ్వారు పాలిండ్లపైఁ
బ్రసరింబల్ సాలుపార నేణి యుసటా
దేశంబునన్ రాయఁగాఁ
బస వెన్నాఁడో యొకండు రాత్రి గతులం
బల్గాసి కావించినన్
వసినా భ్యాఁడు వచ్చుచున్న యది క
ర్ణాటాంగనం గంటిరే.

కనుక నప్పకవికి వీథినాటకము శ్రీనాథునిదని తెలియదని చెప్పుటకు వలనుపడదు. అయినను ఇంటిలోఁ దూలే యింటివాసములను లెక్కించిన విధమునఁ దనకుఁ గావలసిన చోటులనెల్ల శ్రీనాథుని పద్యముల నెన్నింటినో లక్ష్యములుగాఁ దీసికొని, యొక ద, డ, ప్రాస మంగీకరింపవలసి వచ్చినందువలన మాత్రము శ్రీనాథునివంటి మహాకవిని పయిత్రము జంకక "ధూర్తకవి" యనిన నప్పకవిని మనము సాహసుఁ డనుట సాహసమా?—

(౬) శ్రీనాథుఁడు ధూర్తుఁ డనుటయ కాక, ప్రయోగములను గానక ప్రయోగించునఁట. భూతార్థక్రియా సంధిని చెప్పు సందర్భమున నప్పకవి

గీ. వసుధ నుత్తమపురుషైకవచనమునను
దక్క— భూతక్రియాపదాంతములఁ గల్గు
నిత్తులకు మీఁద వచ్చులు హత్తునప్పుడు
నిత్యముగ సంధులు ఘటించు నైత్యవమున.

అని వ్రాసి యుత్తమ పురుషైకవచనమునందు నికారమునకుఁ దప్ప మిగిలిన భూతార్థక్రియాపదాంతములఁ గల్గు నికారమునకు నిత్యముగ సంధివచ్చునని "నిత్యమనుత్తమపురుషక్రియాస్వితః" అనియున్న నన్నయభట్టీయ సూత్రమునకు సరిగాఁ బరివర్తించియున్నాఁడు. కాని శ్రీనాథుఁ డీనియమమును పాటింపక పరపురుషక్రియా ఇకారమునకు సంధిచేయుట మానెను. దానికే యప్పకవి

క. నిగదించెను శ్రీనాథుఁడు
సరసీని శృంగారనైషధంబునఁ గూర్పుం
డిరి యొండొరునని పర
పురుషక్రియలఁ బ్రకృతి భావము గలచే—

అని యుదాహరించి శ్రీనాథుఁడేమియు నెఱుఁగనివాఁ డనుటచేఁ బరపురుషక్రియల యికారమునకు సంధిచేయుట మానెనని తన యభిప్రాయమును వెలిబుచ్చెను. ఈసంధిని చేయుట యొక్క శ్రీనాథుఁడే కాక తప్పుఁగల కవులెల్లరును మానిరి. కనుకనే యుటేనలి చిన్నయసూరి తన బాలవ్యాకరణమున "నిత్యమనుత్తమపురుషక్రియాస్వితః" అనియున్న భట్టారకుని సూత్రమును మార్పుచేసి క్రియాపదాంతేంబులం దిత్తునకు సంధి వైకల్పికముగ నగు; మధ్యమపురుషక్రియలయం దిత్తునకు సంధియగును— అని రెండు సూత్రములుగా సూత్రించియున్నాఁడు. ఇట్లే యప్పకవికిఁ బ్రాచీనుఁడగు నథర్వణుఁడును

శ్లో. ప్రథమే కోత్తమే చైవ క్రియేతో వా భవేచ్చ్యుతిః,
నిత్యమన్యస్య వికృతౌ క్త్వార్థతో సభవేత్సదా.

అని వ్రాసియున్నాఁడు.

వికృతే= తెనుఁగునందు, ప్రథమేచ=ప్రథమపురుషమందుండునట్టియు, ఉత్తమేచ=ఉత్తమపురుషమందుండునట్టియు, క్రియేతః=క్రియల యికారమునకు, వా=వికల్పముగ, చ్యుతిః=జారుట (సంధియగుట), భవేత్=అగును; అన్యస్య=ప్రథమోత్తమపురుషముల కితర మైన మధ్యమపురుషేకారమునకు, నిత్యం=సంధినిత్యము; క్త్వార్థేతః=క్త్వార్థక ఇకారమునకు, సదా=ఎప్పుడును, సభవేత్=సంధి

కుంఠిస్తేను, ఇట్లు స్పష్టముగఁ దవకంకెఁ బూర్వులను పర్యవేక్షణాదులు వ్రాసిన వ్రాఁతలన్నైనఁ గాఁవక యప్పకవి శాకాంకపరప్రయుక్త కీయల యికారమునకు సంధిచేయుట మానెనని" శ్రీనాథునివిూఁదికి దాడివెడలుట మంచిపనికాదు.

'పైవిషయముల నన్నింటిని నిష్పక్షపాతమున విమర్శించినచో నప్పకవిని సాహసుఁడు నిరంకుశుఁడు నని యనతగినవాఁడని తలఁచెదను. ఇంకను నప్పకవీయమున వందలకొలఁది బాలకడవలియందు నత్తయల్లుఁలవలెఁ గొన్ని గౌణ దోషములు లేకపోలేదు. వానినన్నింటిని యప్పకవీయ విమర్శనమున రాఁబోవు వ్యాసములఁ గలదు. వేంకటరామకృష్ణ కవులలోని గారిచేఁ గలిగిన వ్రాయఁబడెనని. శిష్యులకు లప్పకవీయమునందు వారు వ్రాసిన టీకను జూచునది.

అంధకారము

శ్రీ. శ్రీ. (కవితాసమితి)

సాయంసంధ్య

దివసమ్మునకు వయోధికత ప్రాప్తించినది
తీక్ష్ణదీప్తులడంగి దినరాజు కృశియించె
వృద్ధాప్యమిడిన దీవెనచేత జనియించి
దౌర్బల్యమునచే అహార్పతిన్ మింగితివి
ఈ నా భవమ్ము లోకానంద మొసగునా
ఏనెప్పటికి కూడ ఇటు వికాసింతునా
నాకెప్పటికైన లేకుండునా మృతి
ఈకాంతి నశియించి చీకటులు క్రమ్మవా!

* * * *

అంధకారము

ఈ దివారోచిస్సుధాధామమును గూల్చి
ప్రాదుర్భవించి నీ బయలు దేరినయంత
జగతి యేమోకాని
నగవే మరచిపోయి
నగవుచే నిట్టూర్చి
వనటచే చలియించు
నా నీలిముసుగులో వలపులారెడునంట
నా మీఁది జగతి కింతయు ప్రేమలేదంట!

* * * *

నక్షత్రము

ఈ గభీర నిశీథిని గర్భకుహరాన
వెలుగెత్తి పత్తెపెందుల కంధకారమా
వాగులై నా ప్రేమ వరియించునే నిన్ను
స్వాగతమ్మునకు నాశాగంధవాయువుల్
నిలువలేనే నీవు
నిలిచియుండనివేళ
వెలుఁగలేనే నీవు
విస్తరించనివేళ
నీ కాటుకలచేత నా కనుల్వీక్షించు
నీకు నేనే, నాకు నీవె యీలోకాన!



ప్రియావలోకనము

కాండ్రేగుల రామచంద్రరావుగారు, బి.ఎ.

పాంచాలదేశమందలి కొండ ప్రదేశములలో నొక సుందరమైన వనము కలదు. అది వసంతఋతు వగుటచే వల్లన్నియు పచ్చనియాకులతో నిండియుండెను. పుష్పజాతులు వనమునందంతటను మనోజ్ఞ సుగంధమును వెదజల్లుచుండెను. కోయిలలు మధురగానము లొనర్చుచుండెను. ఆ వన మధ్యమున నొకకోన గలదు. ఆ సామీప్యముననే ఒక పటకుటీరము నేత్రానందకరముగ నుండెను. ఒకనాటి ఉదయకాలమున రణప్రతాపయోధు డొకడు సాయుధుడై, అశ్వముపై స్వారిచేయుచు వచ్చి, ఆ కుటీరము ప్రక్కనే గుఱ్ఱము దిగి, ఒక చెట్టునకు దానిని కట్టివేసి, కుటీరద్వారముకడ కేగి, తన కరవాలముతో మువ్మారు తలుపుపై గొట్టెను. వెంటనే కవాటము తెరువబడెను. యౌవనవతియగు నొక రమణీమణి చిరునగవుతో నాతని సమీపించి, అర్ఘ్యపాద్యాదు లొసంగి, సుఖాసీనుం జేసి, అతని ప్రక్కనే మనుపిల్లతో నిల్చియుండెను.

"సుందరీ! నీలోనే దేమిటియో నూత్న సౌందర్యము పొడసూపుచున్నదే. అదేమో కాని, యిప్పటికు వచ్చి నిన్ను గాంచని దినమున మన మెంతయు కలకబార, పిచ్చివానివలె తిరుగుచు, నా విధ్యుక్తధర్మమునే మరచుచుందును."

"విజయా! అది ప్రణయ లక్షణమేగదా! ప్రేమాస్పదులగు యువతీ యువకులు ఒండొరులను బాసి సహింపగలరా?"

"నీ వనినమాట నిక్కువము. నీదర్శనభాగ్య మబ్బిన దినమున యుద్ధములో సంపూర్ణ జయ మొందుచుంటిని. లేనినాడు, అది యేలొకోకాని, శాత్రవులు నా సేనపై పడి, నా వారిని తమ వాడికరవాలముల కెరగా చేయుచుందురు."

"ఇంకను యుద్ధ మెన్నినాళ్లు సలుపవలెను?"

"అది యేమి చెప్పగలను! శత్రుసంహారము పూర్తి యగువరకు యుద్ధభూమి వీడుటకు వీలు లేదు."

"అట్లనుకో నికోర్పుల మన్నంతకాలము తమ దర్శనభాగ్యము కల్గునని యూహించుచుంటిని."

"సుశీలా! నిన్ను బాసి నే నుండగలనా? సెలవునప్పు డెల్ల వచ్చుచునే యుండగలను. చాల ప్రొద్దుపోయినది. సైన్యాధ్యక్షుడు నాకై ప్రతీక్షించుచుండును. నీ తండ్రి గృహమునకు వచ్చువేళకూడ సమీపించుచున్నది. పోయి వచ్చెదనని, ఆమె నాలింగనమొనర్చి, అధరసుధారసముం గ్రోలి, తిరిగి అశ్వారూఢుడై అతడు చీకటిలో మాయమయ్యెను. ఆ కుసుమకోమలియు విజయుని గుఱ్ఱపు డెక్కల ధ్వని వినబడునంతవరకు నచ్చోటనే యుండి, ఆపిదప తన పెంపుడు లేడి పిల్లను ముద్దుగొని లోనికేగెను.

౨

సుశీల చంద్రవంశీయుడగు మాధవుని యేక పుత్రిక. నవయౌవనవతి. సుకుమారశరీర. అపూర్వ సౌందర్యవతి.

పాపము, చిన్నతనముననే తల్లి స్వర్గస్థురాలయ్యెను. నాటి నుండియు సర్వము తానయై, మాధవుఁ డామె నతిగారాబముతో పెంచుచుండెను. మాధవుడు మహాపద్మనందుని కొలువున నున్నతోద్యోగమునం దుండెను. కాని కాల మహిమ కొనియాడ నేరితరము! నందుని కుమారులు చాణక్యుని విందు సభలో నవమానపరచుటచే వాఁడు వారిని రాజ్యభ్రష్టులుగ చేయ శపథ మూని, పర్వతుండుని యాగ్రహమునకు గురియైన చంద్రగుప్తుని చేరి, సైన్యములు చేకూర్చి వారిపై కత్తికట్టెను. ఆనాటినుండియు దేశములో రెండుపక్షము లేర్పడెను. రాజభక్తులెల్లరు నందుని పక్షము. దేశభక్తులెల్లరు చాణక్యునిపక్షము. నానాటికి చంద్రగుప్తుడు పరదేశీయులను యవనులను జయించి, రాజ్యము నాక్రమించుకొనుచుండెను. మాధవుడు నందపక్షపాతి. అతఁడు చంద్రగుప్తుని దినదినాభివృద్ధి గాంచి, రాజకొలువు చాలించుకొని, రహస్యముగా నివాసము చేయుచుండెను. తాను నందపక్షపాతి యని పరు లెవ్వరికి తెలియకుండ కాలక్షేపము చేయుచుండెను. ఇట్లుండ నొకనాడు మాధవుడు తనయేకపుత్రికయగు సుశీలను తీసి దూర దేశము కా[illegible] పోయెను. అట్టి సమయమున యోధు డొకడు కొలదిమంది సైనికులతో త్రోవ తప్పి, సాయంతన మగుటచే ప్రయాణము సాగించుటకు వీలు లేక, ఆ పట్టణ ప్రాంతమున విడిసెను. సమీపమున నెవ్వరో యుండిరని గ్రహించి, యుండదలంచి సుశీలం గాంచెను. ఆమెయు నాతని కర్ఘ్యపాద్యాదు లొసంగి, యేదియో కొన్ని రసఫలములను, క్షీరములను ఒసంగి, అతిథిపూజ యొనర్చెను. ఆయువతీయువకులు ప్రథమావలోకనము వలననే పరస్పరానురాగులైరి. ఆనాటినుండియు విజయుడు నిత్యము సుశీలాదర్శనాపేక్షితుడై వచ్చుచు పోవుచుండెను. సుశీలతండ్రి నందపక్షపాతియని గ్రహించినపుడు విజయుడు చాల కటకటంబడెను. అతడు చంద్రగుప్తుని పక్ష మూనెనేమో! తండ్రి లేనిసమయముననే వచ్చి, కొంత కాల మామెతో గడపుచుండెడివాడు. వారి ప్రణయము నానాటికి అధికము కాజొచ్చెను. శకుంతలాదుష్యంతులవలె, వీరిద్దరకు గాంధర్వవిధిని వివాహమయ్యెను. ఈ విషయము తండ్రికిమాత్రము తెలియదయ్యె. ఈవిజయుడె సైని వర్ణింపబడిన యోధుడని చదువరు లీపాటికే గ్రహించియుందురు.

3

మాధవుడు దూరప్రయాణమునర్చి అప్పుడే వచ్చియుండెను. అతడు చాల తెప్పిరిల్లుకొనుటయే కాక, మిగుల చింతాక్రాంతుడై యుండెను. సుశీలయు తండ్రిని చూచి మిగుల దిగు లొందుచుండెను.

"అమ్మా! చాణక్య చంద్రగుప్తుల విజయధ్వని దిగంతముల ప్రాకుచున్నది. మనకు సామీప్యముననే శత్రుసేవలు విడిసియున్నవి. మన మీచోట నుంటిమని వారికి తెలిసినా, మన ప్రాణములు మనకు దక్కవు. కనుక రేపు ప్రాతఃకాలముననే యీచోటు బాసిపోవలెను." అని యతడు చెప్పెను. సుశీల మనస్సు చివుక్కు-



మనెను. ప్రాణరక్షణార్థమై అచోటు బాసి పోవుట న్యాయమే. కాని తన ప్రాణప్రియుడు తిరిగి తన కెట్లు కాన్పించును? నీ రెప్పటికి పోయినది అతని కెట్లు తెలియును? పోనీ, అతనికి వర్తమానమంపుదమన్న, తన రహ-

స్వగృహము విడువవలయునుగదా! కష్టప్రాయుడున్న, తన ప్రియుడెవ్వరో, అతని వాసస్థలమెద్దియో ఆమెయెన్నడు కనుగొనియుండలేదు. తన పేరు "విజయుం"డని మాత్రము ఆతడు నుడివియుండెను. ఇపుడు కర్తవ్యమేమి? తానీ స్థలము విడిచిపోవుచున్నట్లాతనికి తెలియుటెట్లు? ఆమె దీర్ఘాలోచనచేసి తుదకిట్లు తలపోసెను: "విజయుడు సైన్యమునందే యుండును. సైన్యము సమీపమునందే విడిసియుండెనని తండ్రి చెప్పెనుగదా! రాత్రిసమయమున నేనొక్కతెనే పోయి, ఆతని నచ్చోట కలిసికొని, యీ విషయము గూర్చి యెరుకపరచెదను".

౪

రాత్రి గాఢాంధకారముగ నుండెను. పదిగంటలు దాటిపోయెను. యుద్ధక్షేత్రమందలి డేరాలలో సైనికనికాయమంతయు విడిసియుండెను. చాలమంది భోజనాదికృత్యములను గావించి శయ్యలపై జేరిరి. అంతయు నిశ్శబ్దముగ నుండెను. అట్టి సమయమున నంగనామణియొకర్తు శరీరమునిండ బట్టకప్పుకొని మేలిముసుంగు వైచికొని, ఆ డేరాలమధ్యమందే యేదియో వెదకుచున్నదానివలె బోవుచుండెను. ఆమె రెండు మూడు డేరాలను దీక్షించి, తనకు వలసిన వస్తువు లభింపమి, నిస్పృహ చెందుచు, తిరిగి మరియొక డేరాలోనికి బోవ సమకట్టుచుండెను. ఇంతలో "సుశీలా" యని యెవ్వరో సంబోధించినట్లాయెను. వెనుదిరిగి చూచునప్పటికి విజయుడు సాక్షాత్కరించెను. ఆమె యాతని వక్షమున జేరి దుఃఖాశ్రువులు రాల్పసాగెను.

"సుశీలా! ఇంత రాత్రివేళ నొంటరిగా నీవు వచ్చితివి? కంట నీరిడుచుంటివేమి?"

సుశీల చాలవరకేమియు పలుకలేదు. కప్పవాల్చక యాతని ముఖమువంక చూడసాగెను. శరీరమంతయు కంపమొందుచుండెను.

"ఏమి, పలుకకుంటివి?"

"విజయా! నీకొరకే వచ్చితిని. మన మొకరినొకరు విడిపోవలసిన దురదృష్టము సంభవించినది. శత్రువులు తన్నుకనుగొందురను భీతిచే మా జనకుడీవనమును బాసి పోవ నుద్యమించెను."

"ఎప్పుడు?"

"రేపుదయముననే పోవలయునట. ఈ సంగతి నీకు తెలిసియుండిన ఆశాభంగము కలుగకుండునని తోచి యిటు వచ్చితిని."

"ఇకముందెచ్చట నివసింప దలంచెను?"

"ఆ సంగతి నాకేమియు చెప్పలేదు. నాకేమియు తోచకున్నది. మనము తిరిగి కలిసికొనుట యెన్నడో?"

"ప్రేయసీ! భీతిల్లకుము. నీవెచ్చట నున్నను నీప్రియుడు రెక్కలు కట్టుకొని వ్రాలునని నమ్ముము."

"మనోహరా! మన మీ కష్టముల పాల్పడకుండ నుండుటకు వీలులేదా? వెంటనే నన్ను నీయందు చేర్చుకొనరాదా?"

"అది నాకంగీకారమే! కాని ప్రస్తుత మీ యుద్ధభూమియందు జీవనము గడపుచు, నిన్ను చేకొని యెచ్చట నుండగలను? అదియుంగాక, సైనికులు స్త్రీలతో యుండరాదను శాసనమున్నది తెలియంగదా?"

"అట్లయిన, నే నీవిధముగ నెంతకాల ముండవలయును?"

"యుద్ధము ముగిసినవెంటనే నిన్ను తప్పక గొని పోయి నా గృహము చేర్చెదను. అందాక—"

"అది యెన్నడో? ఈలోన మీకు విఘ్నకలిగిన—"

"భయపడకుము. ఈలోననే వచ్చి గొనిపోయెదను. చాలరాత్రి గడచినది. నా అశ్వశకటము నెక్కి పొమ్ము. అది నిన్ను నీగృహసమీపమున విడిచివచ్చును."

"వద్దు–వద్దు– నేను కాలిబాటనే పోయెదను. విజయా! నన్ను మరువవు గదా?"

విజయుడు ఆమెను తన బాహువులలో చేర్చుకొని విశాలఫాలభాగమును తనహస్తముతో రాయుచు, ముద్దుగొని వీడ్కొల్పెను. ఆమెయు మెల్లమెల్లగ పోవుచుండెను. ఇంతలో విజయుడు తిరిగివచ్చి, ఆమె నాలిం

గనవెంపర్చి, తన అశ్వముపై నిడికొని ఆమె గృహసమీపమున దించెను.

"విజయా! ప్రతి నిమిషము నీకై యెదురుచూచుచుండెదను. నా ప్రాణములు నీ చేత నున్నవి. జ్ఞాపకముందునా?" అని చెప్పుచు, ఆ గాఢాంధకారములో నదృశ్య మాయెను.

౫

కాలము గడచిపోయెను. సుశీలకు ఆరవమాసము కూడ జెల్లిపోయెను. ఆమె తండ్రికి సంగతి యేమియు తెలియకుండెను. ప్రియుడింకను తన్ను చేరకపోవుటవలన సుశీల చాల కటకటం బడుచుండెను. ఈలోన దేశములో చాలమార్పులు కలిగినవి. చంద్రగుప్తుడు యవనులను పాంచాలమునుండి పారద్రోలి చాణక్యసహాయమున ఉత్తర హిందూస్థానమంతయు జయించి నందవంశీయుల నంతరి నాశ మొందించి, మగధరాజ్యమునకు పట్టభద్రుడాయెను. ఆకారణమున సుశీలామాధవులు తమ ప్రాణము లరచేతులం దుంచుకొని యేనిముషమున కేమి వాటిల్లునో యని మిక్కిలి భయపడుచుండిరి. తన ప్రియుడు శత్రుపైన ప్రాయడ రొయ్యనని సుశీల చాల దుఃఖించుచుండెను. ఆ సమయమున నొక సైనికుడొకడు లేఖ నొకదానిం గొనితెచ్చి సుశీల కొసంగెను. ఆమె యాతురతతో దానిని విప్పి యీక్రింది విధముగ జదివికొనెను—

"సుశీలా,

నిన్ను సందర్శింపవలెనని చాల యత్నించితిని. మీరున్న ప్రదేశముకూడ నాచారులవలన గ్రహించితిని. కాని దేశములో కలిగిన మార్పులవలన నాకార్యభారము అధికమాయెను. ఇకముందు నిన్ను చూడగల్గుదునన్న యాశలేదు. మనకు కలుగబోవు బిడ్డనుగూర్చి నాకు నీలుగునంతవరకు శ్రద్ధతీసికొందును.

—విజయుడు"

ఈ ఉత్తరము చదువుటతోడనే, సుశీల మొదలు నరకిన కదళీవృక్షమువలె నేలకూలెను. "బిడ్డనుగూర్చి వ్రాసెను. కాని తల్లిగతి యేమికావలయును?" కొంతవర కామె స్పృహతప్పి పడియుండెను. ఉత్తరము కూడ నామె ప్రక్కనే గాలి కెగురుచుండెను. ఇంతలో ఆమె



తండ్రి అచటి కరుదెంచి నేలపై పడియున్న తనయను, ఆమె ప్రక్కనేయున్న ఉత్తరమును కనుగొనెను. తోడనే ఆలేఖం దీసి ఆమూలాగ్రముగ జదివికొని నివ్వెర జెందెను. సుశీల కన్నుల విప్పెను. ఎదుటనున్న తండ్రిని కనుగొని లజ్జాభయములు తన్నావహింప, తల వంచుకొనియెను.

"సుశీలా! ఈ లేఖమూలమున నీవు చెప్పకుండగనే సర్వము విదితమయ్యెను. నీవొనర్చిన కార్యము మన క్షత్రియకులధర్మమునకు తగినదే యున్నది. కాని యీ విజయు డెవ్వరు?"

"తండ్రీ! క్షమింపుము. అతని విజయుడనుట తప్ప అతడెవ్వరో నాకు దెలియదు. అతనికి నా యాత్మను ప్రేమపూర్వకముగ సమర్పించియుంటిని"—

"ఎంతవెఱ్ఱిదానవు! అతని వంశనామము లెవ్వియో తెలియకుండ నేల చేపట్టితివి?—దీనివలన నీ కగు నష్ట మేమియో గ్రహించితివా? నీ బిడ్డ అనామకుడై తండ్రికి దూరస్థుడై యుండవలసివచ్చును—"

సుశీల యేమియు మాటు పలుకలేదు. కాలము గడచిపోవుచుండెను. ఆమెకు పదిమాసములు నిండెను. ఒకశుభముహూర్తమున ఆమె యొక తేజోవంతుడగు పుత్రుని కనియుండెను. అతని కేమియు పేరిడలేదు.

దేశములో కల్గిన మార్పులవలన వందసంశయుడగు మాధవునకు కష్టదినములు సంప్రాప్తమాయెను. శత్రువు లాతని చెరకి పట్టుకొనిరి. అతనిపై నభియోగము తెచ్చి న్యాయస్థానమున విచారణ జరుప నెంచిరి. సుశీల చాల దుఃఖితురాలై యుండెను. నేడో రేపో విచారణ ప్రారంభ మగునని తలచుచుండిరి. ఇంతలో నెవరో యొక సేవకుడు ఒక లేఖం గొనివచ్చి మాధవున కొసంగెను. అం దిట్లుండెను—

"దీనియందు అనుమతిపత్రము కలదు. దీనివలన మీరు వెంటనే ఈదేశము వీడి పోవచ్చును. మిమ్మెవ్వరు నిరోధింపరు. విజయుని కోర్కెవలన నిది మీకొసంగబడెను.

చంద్రగుప్త."

దానింజూచి, సుశీలామాధవులు చాల సంతసించి, కరుణార్ద్రహృదయుండగు చంద్రగుప్తుని కొనియాడుచు, నాడే దేశము వీడి, దక్షిణదేశమునకు బోయిరి.


౬

రెండేండ్లు గడచెను. సుశీల కుమారుడు శుక్లపక్ష చంద్రునివలె దినదిన ప్రవర్ధమానుడగుచుండెను. తల్లికిని, తాతకును తన బాల్యచేష్టలచే చాల నానందము చేయుచుండెను. కాని సుశీలమాత్రము భర్తృవియోగముచే చాలకృశించి, ఖిన్నురాలై యుండెను. ఎట్లయినను తన బాలుని తండ్రిని కనుగొను ఉద్దేశముతో తిరిగి ఉత్తర దేశమునకు పోవలెనని సుశీల ప్రోత్సహించుటచే మాధవు డంగీకరించెను. తిరిగి పది దినములలో పాంచాలదేశము చేరిరి. కాని వెంటనే యాతని సందేహించియు [illegible]గ్రహించి పాంచాల దేశాధికారి, మాధవునకు ఉరిశిక్ష విధించి, చక్రవర్తి యాజ్ఞకై నిరీక్షించుచుండెను. కాని నియమితకాలము గడచిపోయినను చక్రవర్తి యొద్దనుండి యేమియు నాజ్ఞ రాదయ్యెను. అందుచే నొక యుదయమున మాధవుని ఉరిస్తంభ మెక్కించిరి. సుశీలయు, ఆమె చిన్నికుమారుడును ప్రక్కనే నిల్చి కన్నీరు మున్నీరుగా నేడ్చుచుండిరి. ప్రజలెల్లరు సుశీలనుజూచి చాల విచారించుచుండిరి. ఇంకొక నిమిషములో మాధవుని తల తెగిపడుటకు సిద్ధముగనుండెను. ఇంతలో దూరమున గుఱ్ఱపుడెక్కల ధ్వని వినవచ్చెను. శరవేగమున అశ్వికుడొకడు నరుదెంచి, "ఆగుడాగుడు-




చక్రవర్తి యాజ్ఞ" అనుచు, అశ్వము నవరోధించి, యొక యాజ్ఞాపత్ర మధికారిచేత నుంచెను. అది యాతడు పరిశీలించి, మాధవుని ఉరిస్తంభమునుండి క్రిందకు దింపి, యాతనిచేతికి చక్రవర్తియాజ్ఞాపత్ర మందించెను. దానిని చూచుటతోడనే మాధవుడు మందహాస మొనర్చసాగెను. చంద్రగుప్త చక్రవర్తి యాతని క్షమించి, తనవిశాల రాజ్యములో నితరులవలెనే నిరాక్షేపణగ నివసింపవచ్చునని యనుమతించియుండెను. ఈ క్షమాపణకు గూడ విజయుడే కారణమని ఉత్తరము వెనుక భాగముపై వ్రాయబడియుండెను.

క్షత్రప రాజులు



3. మహాక్షత్రప యశోదామునవ


క్రీ. శ. ౨౩౦. క్షత్రపవంశమున నొక ప్రసిద్ధపాలకుడు



'దివాన్-ఇ-ఖాస్'

ఆగ్రాకోటలో నున్నది. ఇచ్చట మొగలుచక్రవర్తులు రహస్యమంత్రాంగసభలు చేయుచుండిరి. ఇది చలువరాతి కట్టడము. ౬౪ అ. పొడవు, ౩౪ అ. వెడలుపు, ౨౨ అ. ఎత్తుగల రెండంతర్భాగములు గలవు. ఇది ౧౬౩౭-వ సంవత్సరమున నిర్మింపబడినది. భారతదేశమునందలి సుప్రసిద్ధ సుందరభవనములలో నిది యొకటి.

నేడు చంద్రగుప్తుని పట్టాభిషేకదినము. తెల్లవారగానే యాతని సైన్యమంతయు బారులుదీరి, రాజగృహమునకుబోయి, చక్రవర్తిం గూడి, యూరేగ సంకల్పింపబడెను. దీనివలన సుశీల మనస్సులో క్రొత్త యాశలు మొలకలెత్తెను. ఈ అనంత సేనాసమూహములో తన విజయుని గుర్తింపవచ్చునను నాశ కల్గెను. ఈ సంగతి తండ్రితో మనవిజేసెను. ఒక యెత్తైన రమ్యహర్మ్యమున తండ్రియు, బిడ్డయు నాసీనులై యుండిరి. సేనావాహిని మెల్ల మెల్లగా కదలివచ్చుచుండెను. మొదట కాల్బలము నడుచుచుండెను. తన మనోనాథుడు అశ్వారూఢుడగునని నమ్మియుండుటచే సుశీల కాల్బలమునంత శ్రద్ధగా చూచియుండలేదు. తరుపరి అశ్వికులు చనుదెంచిరి. సుశీల తదేకదీక్షతో పరిశీలించుచుండెను. కాని విజయుడందును లేడయ్యెను. అటుపైని రథములు కదలిపోయెను. అందును విజయుడు లేడయ్యెను. చివరకు చక్రవర్తి యధిష్ఠించియుండిన మత్తగజ మొక్కటియే వెనుకబడి యుండెను. సుశీల విజయుని గాంచక పోవుటచే చాల దుఃఖించుచుండెను. ఇంతలో మత్తగజముపై నమర్పబడిన అంబారీయందు చంద్రగుప్తచక్రవర్తి పరివార సమేతుడై యరుదెంచెను. సుశీల యేలాకో ఆతని గాంచినంతనే కంపితగాత్రయై, తన స్థానమునుండి లేవబోడంగెను. తండ్రియు నామె ననుకరించుచుండెను. ఆమె నిదానించి, చూచిచూచి, కెవ్వున నొక కేకవైచి నేల గూలెను. మాధవు డామెనుపట్టుకొని "ఏమమ్మా! అట్లంటివి?" అనెను.



"ఆతడే విజయుడు—నా బాలుని తండ్రి—చక్రవర్తి—తండ్రీ! క్షమింపుము" అని సుశీల ప్రాణములను విడిచెను.

లోకవృత్తము

పురాణం సూర్యనారాయణ తీర్థులు గారు

ధర రెండువాతెఁ బాతాళలోకముఁ జేరె సత్యమ్ము ధర్మమా సన్న్యసించె
తపము మున్నైన యుత్తమకృతుల్ వనిఁ జొచ్చెఁ దొలుజాతి వక్త్రిచాపలము హెచ్చె
తండ్రితోఁ గొమరుండు తగవాడఁగాఁ బాతెఁ బ్రభువులందు దురాశ ప్రబల మయ్యె
జఘనచాపలము స్త్రీజాతి కెచ్చుగఁ జేరెఁ బురుషుండు స్త్రీలకింకరతఁ గోరె
కష్టములు చుట్టుకొనుచుండె శిష్టులకును - దుష్టులకుఁ బ్రాభవమ్ము సందృష్ట మయ్యెఁ
గలికిఁ బదునాల్గునెలలైనఁ గాకమునుపె - యిట్టు లగుచుండ నింకముం దెట్టు లగునొ?

యుగధర్మము

ప్రియసోదరి రాజ్యలక్ష్మికి—

ఆశీర్వాదములు.

మీరు ఇంగ్లండునుండి తిరిగివచ్చి రెండుసంవత్సరము లైనది. అచ్చట మీరు మూడుసంవత్సరములు నివసించితిరి. నీవు నా కిదియే సంవత్సరములనుండి క్రమముదప్పక నెల కొక యుత్తరము వ్రాయుచున్నావు. అందలి విషయముల గాంచి మేమందరము సంతసించుచున్నాము. నీయుత్తరము వచ్చుట యొకదిన మాలస్యమైనచో పిల్లల వారు పిచ్చియెక్కినటు లుండెను. పిల్లలు 'ఈ యుత్తరము రాలేదేమి' అని పలుమారులు నన్నడుగుచుండిరి. కాని ప్రత్యుత్తరము వ్రాయనైతిని. కారణ మేమన నేమి వ్రాయుదును. నీవుత్తరము వ్రాసినను నిన్ను చూచుటకు వచ్చినను మాకు కలతప్పను. ఏమిచేయుదును. మీ రింగ్లండు బయలు దేరినప్పటినుండియు మీ బావగారి మానము దినదినప్రవర్ధమాన మగుచుండెను. కాని నీయుత్తరము లాయన తప్పక చదువుచుండెను. నీవు వ్రాయు వివిధవిషయములుగల పెద్దయుత్తరములను చదివి చేతి పెట్టెయందు దాచుకొనుచుండిరి. ఆయన మీకు ప్రత్యుత్తరములు వ్రాయుచుండెనని నే నింతవరకు తలంచుచుంటిని. కాని నీ చివరయుత్తరమువలన ఆయనగూడ మీకు ప్రత్యుత్తరములు వ్రాయుట లేదనువిషయము స్పష్టమైనది. అయిన దేమో యైనది. గతించినదానినిగూర్చి విచారించుట నిష్ప్రయోజనముగదా? ఏమైనగాని నామనోవ్యాకులత్వము మొన్నటితోడ సంతరించినది. భగవదనుగ్రహమువలన కొలదిదినములలో మేమందరము మీయింటికి రాగలమనుకొనుచున్నాము. ఆప్రయత్నమందే యున్నాము. రెండుమూడు నెలలయిన నీతో గలసి మెలసి యుండినగాని నాకు తృప్తియుండదు. వచ్చిరాని మాటలతోడ గందరగోళము చేయుచుండు చి॥ కృష్ణుని మాచుట కిప్పటి కవకాశము చిక్కినది. పిల్లలిద్దరు పిన్ని పిన్ని యని కలవరించుచున్నారు. నాల దినములలో తప్పక బయలు దేరి రాగలము.

అయితే మా పనులంగా మాయిల్లు సంతబజారయి పోయినది. ఎప్పుడును గందరగోళమే. చి॥ వేంకటలక్ష్మికి వచ్చే విజయతోడ పద్రెండుసంవత్సరములు నిండును. మాఘమాసమువరకు మాత్రము రెండుమూడు పెండ్లి లగ్నము లున్నవి. అటుపిమ్మట మాఘము. పిమ్మట కొకటి రెండు నెలలవరకును మంచిలగ్నములు లేవు. మనయింటి కానవాయి పద్రెండేండ్లకేగదా రజస్వలయగుట. ఎన్నో సంబంధములు వచ్చినవి. అందు వాల్లసంబంధములు పరోక్షతనమైనవి. చింతాకువారి పిల్లవాడు. ఇరువది సంవత్సరములవయసు. బి. ఏ. చదువుచున్నాడు. ఏబదివేల రూప్యముల యాస్తియున్నది. ఒక్కడే పుత్రుడు. తల్లి లేదు. తండ్రి ముసలివాడు. ఇది సర్వవిధముల నుత్తమమగు సంబంధము: పోట్లాటలు, కొట్లాటలు, కోడరికము మొదలగునవి యుండవని మీ బావగారి కన్ని విధములనో నచ్చచెప్పితిని. వారు మూడువేల రూప్యముల నగలు పెట్టుదుమనిరి. వేయిన్ని నూటపదు నార్లు కట్నము కోరిరి. ఇంతకంటె మంచిసంబంధ మెక్కడనుండి వచ్చును? కట్నమీయగల శక్తి మీ బావగారికి లేదా. మేము చేయఁబోవునది యిద్దరు పిల్లలకు పెండ్లి చేసి యత్తవారిండ్లకు బంపుటయేగదా. అంతకంటె మాకు వ్యయ మేమున్నది? భగవంతుడు రక్షించిన నాలుగేండ్లనాఁడ రామచంద్రుడు. వాని పెండ్లి పది పద్రెండుసంవత్సరముల తరువాతమాటగదా. కాని యేమి లాభము. సంవత్సరమునుండి నెత్తిన నోరు కొట్టుకొని మీ బావగారికి పెద్దపిల్ల పెండ్లివిషయమును చెప్పుచుంటిని. అది యేమి కర్మమోగాని 'ఆ' అనరు 'ఊ' అనరు. చింతాకు వారు రెండు నెల లాగి చివరకు వెల్లంకిలో సంబంధము కుదుర్చుకొన్నారు. మీ బావగారికి నే నేమి చెప్పుదును. ఆయనకు తెలియని దేమున్నది. కాని నాకర్మ మిట్లున్నది. సుమ్మమూలోనికి వచ్చి తలయెత్తుటకే నాకు వీలు లేకుండెను. గ్రామములోని వారందరు నన్ను త్రోలు పెట్టిమాపి ఘోషన చేయుచుండిరి. నూటిపోటిమాటల

వెక్కిరింపుచుండిరి. "అక్కా! ఇది బ్రహ్మసమాజమమ్మా ఇదేం పాపకర్మమమ్మా! పండువంటి బ్రాహ్మడికి పాడు బుద్ధులు పుట్టినవి. కిరస్తానులలో కలుస్తారా యేమిటే? వాడున్నాడు గాదటే, పెద్దయింగ్లీషు కలెక్టరు, ఇంగ్లండు పోయి మాలమాదిగలతోడ మాంసము తిన్నాడు, వెలివేశారు. వాడిమాదిరిగా యీ బ్రాహ్మడికొంప మునిగింది." అని యనేకవిధముల మిమ్ము మమ్ము తిట్టి దుమ్మెత్తిపోయని యూరుదిగాని పెంగవాడుగాని మా వూళ్లో లేరనుట వింతగాదు. అందువలన మాయింటికివచ్చువారెవ్వరును కానరారు. పిల్లలుగూడ ఆడుకొనుటకు రామానిరి. అందువలన పిల్లలిద్దరు పెద్దపడి వీధిగడప దాటకుండిరి. నేను చీకటిపడిన తర్వాత మంచినీళ్లు తెచ్చుకొనుచుంటిని. ఉన్న బ్రాహ్మణ కొంపలు పది. అహోరాత్రము లిదే గోడవ. తిట్లు, శాపనార్థములు, వెక్కిరింపులు, హేళనలు– ఏమిచేయుదును.

మీ బావగారికి బుద్ధి చెప్పవలయునని చుట్టుప్రక్కల గ్రామములనుండి మూపలి ముఠాక వచ్చుచుండిరి. కాని యాయన చెంతగూర్చుండి యేమియు మాట్లాడిరాల కొంతసేపి మౌనముగనుండి చివర కాయన గాంభీర్యమునకు లోబడి వచ్చినదారిని బట్టుచుండిరి. మీ బావగారు మాత్రము వినుచున్నను విననివారివలెను, చూచుచున్నను చూడనివారివలెను నటించుచుండిరి. నాకాయన పద్ధతి యొక్కమాత్రమైనను అర్థముగాకుండెను. దుఃఖతరంగము లుప్పొంగుచుండెను. జగత్తంతయు సానందోపాఖ్యానమందలి నరకలోకమును బోలి భయంకరముగ గన్పడసాగెను. అందువలన నా కారుమాసములుగ నిద్రాహారములు లేవనుట యతిశయోక్తి కాదు. కోవ తెన్ను తెలియకుంటిని. పిల్లలు దిక్కులేనివారుగను బెట్టుకొని యిల్లు దాటకుండిరి. ఏమిచేయుదును, ఎవరికిమొరలుదును. ఈదుఃఖసాగరమునుండి యేదేవుడు ఒడ్డున పడవేయును. శ్రీరామచంద్రమూర్తిని ధ్యానించుట దప్ప గత్యంతర మేమి?

క్రమక్రమముగ క్రమ్ముకొనుచుండిన కారుమేఘములు మొన్నటితోడ విడిపడినవి. ఘోరాంధకారమంతరించినది. ఉషఃకాలమందలి సుమధుర గీతానినాదము వీనుల విందు గొల్పినది. జగత్తంతయు ఫలపుష్పభరితమై నయనానందకరముగ గన్పట్టినది. శ్రీమన్నారాయణుని వివిధరూపరేఖావిలాసముల భావవీధియందు గోచరించెను. జయము శ్రీజగన్నాథా జయము. ఆర్తజన రక్షకా జయము.

వారము దినములక్రిందట అమ్మ నాయనలు వచ్చి పదిహేను దినములుండి తిరిగి యింటికి వెళ్లిరి. ఆపదిహేనుదినములయందు అమ్మ పట్టెడన్న మొక్కపూటయైనను తిన్నగ తినలేదు. అరగడియయైన నిద్దుర పోలేదు. నన్ను పిల్లల కౌగిలించుకొని యేడ్పురుమని యేడ్చుట తప్ప మరియొకపని యామెకు లేకుండెను. అందువలన మాయిల్లంతయు దుఃఖసాగరమున మునింగెననుట యందతిశయోక్తి గాన్పింపదు. రాజ్యలక్ష్మీ! అప్పటి నాస్థితి చూడవలయునేగాని వర్ణించి చెప్పుటకు వీలులేదు. ఇంతయును పూర్వజన్మసుకృత దుష్కృతముల ననుభవింపక తీరునుగదా!

అమ్మ నాయనలు వచ్చినప్పటినుండియు మీ బావగారితోడ నిట్లు చెప్పుచుండిరి: "పెద్దవాండ్రము; వృద్ధులము; మామాటలు వినుము. పిల్లలుగలవాడవు. వేదాధ్యయన నిరతుండవు. షట్ఛాస్త్రముల చదివితివి. శిష్టాచార పరుడవు. ఇంగ్లీషు చదువుకొనినవాండ్ర గోడవ నీకెందుకు. స్వరాజ్యమా, మాలమాదిగలలో బ్రాహ్మణులు గలియుటయేనా? స్వరాజ్యము కావలయునని యరచుచుండు వాండ్రకరి చేరకుము. వాండ్రు కులభ్రష్టులు; వర్గభ్రష్టులు. ఇంతకు ఎవరికెవరి యేమిలాభము? రాజ్యలక్ష్మీ కర్మ మిట్లు పట్టినది.

"ఫలానావారి కొడుకుగారి కుమార్తె దొరసానులవలె బూట్సులు తొడుగుకొని సభలయందు దుపన్యసించుచున్న దనుమాటలు నా చెవులకు ములుకులగుచున్నవి. హృదయము బ్రద్దలగుచున్నది. కాని యెవరేమందురు? ఏకైకమును నూరుదును, స్వయంకృతాపరాధమునకు శిక్ష యేమి? కల్లి కల్లి చచ్చుటె శిక్ష. వేదశాస్త్రోక్తమైన మంచి స్త్రీవ నరుడికొరకు బ్రతుకున్నింపక పాను మెట్టు పరీక్ష

విచ్చినావని 1116 కట్నమిచ్చి కన్యాదాన మొనర్చుట యెవరికొప్పు. ఇది నాబుద్ధితక్కువగాదా? దానిఫలమును నేననుభవింపుచున్నాను. పండుగయని పర్వమని రాజ్యలక్ష్మిని పిలుచుకొనివచ్చుటకు నాకర్మము గాలినది. నాయనా! చిన్నప్పటినుండియు నాకడ చదువుకొంటివి. శాస్త్రములయం దద్వితీయుడవని పేరు గాంచితివి. భగవదనుగ్రహమువలన నీకు సంతానము గలిగినది. సంసారపోషణకు తగిన వసతి యున్నది. అపకీర్తిపాలుగాకుము. నీకడ చదువుకొనుచుండిన పదిమందిశిష్యులు పారిపోవుటకు కారణ మేమి? నాకర్మమును గాంచుచు నేయున్నావుగదా! కొంతమంది శిష్టాచారపరుల మనకొమవారు నన్ను పంక్తికి రానిచ్చుటలేదు. మాయింటికెవ్వరును భోజనమునకు రారు. పైకి చెప్పరుగాని దాదాపుగ నాకు వెలిబెట్టినారు. కాని యీ కలికాలమున అల్లుడింగ్లండునకుపోయిన మామగారిని శిక్షించుట న్యాయమా యని యడుగువా రెవ్వరుకే? అడుగువారున్నను వినువా రెవ్వరు? ఎవరికివారే యమునాతీరే అనునటులున్నది మనసంఘస్థితి. ఇంతేకు నాకు తెలియనివిషయమున ప్రవేశించితిని. తగిన ఫల మనుభవింపుచున్నాను. అల్లునకు నెలకు రు 800-0-0 ల జీతము నిజమే; సంతసమే. కాని నాపాపఫలమును నే ననుభవింపక తప్పదుగదా! బాబూ, మామాట వినుము. మూడునాలుగేండ్లయిన ప్రకృతులుమారినలేవో, ఇద్దరాడుపిల్లలకు మాయనుట వివాహము చేయుము. సంతసింపుచు ప్రాణముల విడిచెదము. ఇంగ్లీషు చదువుకున్నవాండ్రమాటలు నమ్మకుము. వాండ్రుచేసేది దొరలపద్ధతి యని మరియొక నే ననుభవపూర్వకముగ జెప్పుచున్నాను. వివాహములు చేయవా, మే మిద్దర మిప్పుడే మరణింతుము. తప్పదు" అని యనేకవిధముల బోధించిరి. భయపెట్టిరి. కష్టసుఖముల విప్పిచెప్పిరి. పాపపుణ్యముల వివరించిరి. వర్ణించిరి. ఫల మేమి? వారెన్ని విధముల బోధించినను, విలపించినను మా బావగారు మౌనముగ నుండిరేగాని పల్లెత్తి పలుకలేదు. శ్రద్ధగ వినుచుండిరి. కాని ప్రత్యుత్తరము లేదు. అమ్మ నాయనల యీపన్యాసములతోడ ఎప్పుడు ప్రొద్దుగ్రుంకెనో, ఎప్పుడు తెల్లవారెనో తెలియకుండెను. గ్రామములోని పెద్దలుగూడవచ్చి గూర్చుండి తలయూపుచుండిరి. చేతనైనంతవరకు నుపదేశము లొనర్చుచుండిరి. కాని మా బావగారిచేత 'అవును కాదు' అని యనిపించగలిగినవాడుమాత్రము కానరాకుండెను.

ఇట్లు పదమూడు దినములు గడచెను. పదునాల్గవదినమున తెల్లవారుజాముననే నాన్నగారు లేచి స్నానసంధ్యాద్యనుష్ఠానముల నిర్వర్తించుకొని అమ్మను వెంటనిడుకొని పడమటింటియందు దేవతార్చన చేయుచున్న మా బావగారి కెదురుగ బోయి గూర్చుండిరి. చుట్టుప్రక్కలనున్న అమ్మలక్కలు చిన్నపెద్దలుకూడ వచ్చిరి. అప్పు డది యొక చిన్ని సదస్యమువలె నుండెను. రెండుమూడు గడియలు గడచినపిమ్మట మా బావగారు పరమశివునిబోలి నిమీలితనేత్రములు దెరచి లేచి నిలిచి నడుమునకు కొల్లాయిగుడ్డను బిగించుకొని యెదుట పీఠాసనాసీనులై గూర్చుండిన అమ్మ నాయనల పదములకు సాష్టాంగపడి "జ్ఞానదానం బొసంగిన గురుదంపతులకు నమస్కరింపుచున్నాము. ఆశీర్వదింపుడు." అని లేచి చేతులు జోడించుకొని సమ్ముఖమందు గూర్చుండిరి.

అప్పుడు నాయనగారి మోమును విలోకింపవలయును. నేత్రద్వయమునుండి యగ్నిస్ఫులింగములు బహిర్గతమగుచుండెను. అచ్చట నున్నవా రాయన మోము విలోకింపజాలకుండిరి. మూర్ఖావమానాగ్నిని పరపించుమాపుల నొకింతకాలము పెనల్లునిమీద ప్రసరింపజేసిరి. కాని మా బావగారుమాత్రము స్థిరగంభీర శాంతచిత్తమున మూర్తీభవించిన ధర్మమా యనునటుల గురుదంపతుల పాదములమీద దృష్టి నిల్పి చూచుచుండిరి. అన్యకక్షలనుండి యమృతస్రవంతి బయల్వెడల నచ్చట నున్నవారి హృదయపీఠముల ప్రవహించదొడగెను. కామక్రోధలోభమదమాత్సర్యముల ప్రకోపము సన్నగిలుచుండెను. సరికొత్తస్ఫూర్తి కట్టుచుండెను. అనిర్వచనీయశాంతియం దెల్లరు మునింగియుండ ఆక్షేపము, ఆతాపము, ఆపట్టుదల, ఆసంకుచితము మొదలగునవన్నియు నొక్కత్రుటిలోన నాయనగారినుండి పలాయనంబై వెంతనే శరీరమున చెమట పట్టెను. పిల్లలిద్దరు వినవక్రలతోడ విన

చుచుండ నాయనగారు సుశాంతస్వరమున "వత్సా! దీర్ఘాయుష్మాన్భవ" అని దీవింప అప్పుట నున్న వా రెల్లరు స్మితవదనారవిందులైరి. మీ బావగారు చేతు లెత్తి యొడించుకొని యాయాశీర్వాదమును శిరమున ధరించిరి అటుపిమ్మట నాయనగా రిట్లు నుడివిరి:—

"వత్సా! పండ్రెండు వత్సరములు నాకు సేవ జేసితివి. వేదశాస్త్రముల నభ్యసించితివి. నీవినయవిధేయతలు, సత్యనిరతి, కార్యనిపుణతకు మెచ్చి కాళ్లు కడిగి కన్యక నిచ్చి వివాహ మొనర్చితిని. ధన్యుడనని తలంచితిని. కాని గురుదక్షిణ నప్పుడు కోరలేదు నీ వీయలేదు. ఇప్పుడు కోరుచున్నాను. గురుదక్షిణ నిమ్ము."

అన నటనున్న వా రెల్లరును నొక్క మారుగ మీ బావగారికేసి నిశ్శబ్దముగ విలోకింపుచుండ ఆయన లేచి మూమ్మారు గురుదంపతులచుట్టు తిరిగి సాష్టాంగపడి "నాప్రాణమును మీకర్పించుచున్నాను గైకొనుడు" అన అమ్మ లేచి యల్లుని లేవదీసి కూర్చుండబెట్టెను. అప్పుడు నాయనగా రిట్లనిరి: "వత్సా! నాకు గావలసినది నీధనైశ్వర్యము కాదు, నీవు కాదు; నీపుత్రికల నాకొసంగుము. అదియే గురుదక్షిణ. గురువును సంతృప్తిపరచవా, రౌరవాది నరకముల బడుదువు. జాగ్రత్త. నీబిడ్డల నిర్వుర మాకొసంగనంత వరకు మేము భుజింపము. ఈవిరావనమున మరణించుట తప్ప గత్యంతరము లేదు."

అనుచుండ నటనుండు వారెల్లరు నిశ్చేష్టులైరి. మామ యల్లుండ్రిరువురు సమానపండితులు, తపోనిష్ఠులు. అందువలన ముందేమి జరుగునో యని నిశ్శబ్దముగ రెప్పవాల్పక చూచుచు కూర్చుండియుండిరి. పెదవి పెదవి కదపకుండిరి. చంటిపిల్లలుగూడ కొయ్యబొమ్మలవోలి యాదృశ్యమును విలోకింపజొచ్చిరి.

అప్పుడు మీ బావగారు లేచి నిలిచి యటనున్న వారికెల్లరకు నమస్కరించి వేదగాన మొనర్చుచు అమ్మ నాయనల చుట్టు మూమ్మారుదిరిగి సాష్టాంగదండప్రణామం బాచరించి లేచి సమ్ముఖమందు కూర్చుండి మహా క్రీడవించిన వినయవిధేయశీలా యని చూపరులు తలంపుచుండ ఇట్లు నుడువం దొడంగిరి:—

"గురువతంసమా, పూర్వజన్మ సుకృతమువలననే మీకు నేను సేవజేయు భాగ్యమబ్బినది. ధన్యుడను. మీకు గురుదక్షిణ నిచ్చుటకంటెను నేనొనర్పదగిన సత్కర్మ మేమున్నది. అన్నిటికంటెను ప్రియమైన పదార్థమును గదా గురుదక్షిణ యొసంగవలయును. నా ప్రాణముల గైకొనుడు. సంతసముగ నొసంగుదును. పరమసంతోషమున నిత్తును. కాని నన్ను సంకల్పవిచ్యుతునిగ జేయవలదు. సంకల్పచ్యుతుడగు వానికంటెను దరిద్రుడు మరియొకడుండబోడు; నీచుడు గానరాడు. శిష్యుడొనర్చు పుణ్యపాపములు గురువర్యునకుగూడ జెందును. సంకల్పమే గదా సర్వధర్మములకు మూలము. కావున శిష్యుని సంకల్పము నెరవేరుగాక యని యాశీర్వదింపుడు. మీరు నాకు పార్వతీపరమేశ్వర తుల్యులు. అందువలన నను క్షణము మీచరణధ్యాన మొనర్చుచుందును. మిమ్మారాధింపుచుందును.

"పండితాగ్రణీ, మీహృదయవేదనను నే నెరుంగుదును. గురువర్యుని కలవరపెట్టుచున్నానని నిరంతరము విలపించుచుందును. కాని చేయునది యేమి? ఆరుమాసముల నుండి నాహృదయమున మహత్తరసంగ్రామము జరుగుచున్నది. అది రామరావణయుద్ధమును మించినదనుట యతిశయోక్తి కాదు. విచారించితిని. వివేకమునకు బట్టముగట్టితిని. కాని నాసంకల్పము మాత్రము చెడలేదు. దృఢమగుచున్నది. ఇప్పటికొక వత్సరముగ నాకు నిద్దుర లేదు. నిరంతరము నన్ను కలవరపరచుచున్నది. 'నాధర్మమేమి? నాధర్మమేమి?' అను ప్రశ్నయే. ఆడుపిల్లలవివాహవయము మనమునకు వచ్చినప్పుడెల్ల వేనవేలు శంకలు గలుగుచున్నవి. వాని సంఘట్టనమున వివశుడనగుచుంటిని. కాని సమస్తమును భగవానున కర్పించుటతోడ శాంతి చేకూరుచుండెను. ఇంతకును భగవత్సంకల్పమున నాసంకల్పము విలీనమగునప్పుడే గదా యది యదార్థమగును. లేనిచో నది భ్రమ కావచ్చును? కాకపోవచ్చును. కాని యిపుడిత్తు మని నిర్ణయించు టెట్లు? భావరాగతాళముల సమ్మేళనమే గదా సంగీతము. పిల్లల వివాహవిషయము మనమునకు వచ్చినంతనే సంతసము గలుగుట లేదు. దుఃఖము వచ్చుచున్నది. పల

శంకలు పుట్టుచున్నవి. బాల్యవివాహము లీకాలమునకు పనికిరావని నాయంతరాత్మ బోధింపుచున్నది.

"ఇది గతితంత్రయుగము. కావున సమస్తమును గతితంత్రానుసారముగ జరుగవలెను. అందువలన యుక్త వయస్సురాని బాలికకు నేనెట్లు వివాహమొనర్తును? తగినంత లోకజ్ఞానము; యుక్తాయుక్త విచక్షణయును కలిగించి వివాహము చేసికొన దలచినప్పుడు తగినవరుని యెంచు కొనుటయే నాధర్మము. కాని పన్న్యస్తములలోని యొకవ్యక్తిని యింకొకని హస్తమున నిడుటకు నాకెట్టిహక్కును లేదు. ఉన్న దనుకొనుట భ్రమ. గతించినకాలమం దట్టి హక్కు పురుషున కుండిన నుండవచ్చును, లేకపోవచ్చును. కాని ఈయుగమున మాత్రము అట్టిహక్కు లేదు.

"గతితంత్రమునకు వ్యక్తిస్వాతంత్ర్యము ప్రాణము. ప్రాణము సుస్థిరముగ చేర్చినగాని గతితంత్రసౌధ మేర్పడదు. అప్పుడుగాని వ్యక్తి, సంఘము, జాతి, దేశములు సంపూర్ణస్వాతంత్ర్యమును పొందజాలవు. కావున నీయుగధర్మమునకు భిన్నముగ నెట్లు ప్రవర్తింతును. సత్యముగ మెలంగవలయుననిన యుగధర్మమున భాసిల్లవలయును. అందువలననే నాకర్తవ్యమేమి అను ప్రశ్న తనంతట తానుగ నుదయించుచున్నది. సంఘనాశన కారణములలో ముఖ్యమైనది బాల్యవివాహమని నాయంతరాత్మ బోధింపుచున్నది.

"పండితాగ్రగణ్యా! ఇట్లనుటవలన బాల్యవివాహములు తప్పనుచున్నానని తలంపవలదు. ఒప్పనుచున్నానని యెంచరాదు. ఈయుగమునకు బాల్యవివాహములు పనికిరావని నానమ్మకము; విశ్వాసము; శాస్త్రసారము ఫలితము; వివేకమువలన గలిగిన యుపలబ్ధి. అందువలననే నాసంకల్పము భగవత్సంకల్పమున నిలిచినదని విన్నవించుకొనుచున్నాను. బ్రహ్మవాదిని యటులనే చాటుచున్నది. విశ్వకవి యటుల గాన మొనర్చుచున్నాడు. మహాత్ముడిటుల నడుపుచున్నాడు. అంతేకాదు, ఆజ్ఞాపించుచున్నాడు. మానవకోటిని పట్టి పీల్చి పిప్పిచేయుచున్న సమస్తసమస్యలకు సమన్వయము మహాత్మునికోట కేవలా వెల్లడి విశ్వప్రకృతియందు నిలిచెనై సజీవమానవ హృదయఫలకములయందు నంకిత మగుచున్నది. కావున మహాత్ముడు యుగావతారము. నాకున్న స్వల్పశాస్త్రజ్ఞానము, విచారణశక్తితోడ సాధించితిని. వివేకము నుపయోగించితిని. పరిశీలించితిని. కాని యుగధర్మము ప్రాశయింపక తప్పదు. ఇట్లనుటవలన శాస్త్రములను దూషింపుచున్నానని గాని, శాస్త్రకారుల దూలనాడుచున్నానని గాని తలంపరాదు. త్రికాలజ్ఞులగు మహర్షులు శాస్త్రకారులు. వారెప్పుడును వర్తమానమును మరువలేదు. తిరస్కరింపలేదు. అందువలననే యాయా యుగములకు సంబంధించిన నూతనముగా ఆ మహర్షులు నిర్ణయించిరి. కాదనుకొట్లు? పలు ధర్మశాస్త్రము లుండుటకు కారణ మేమి; ఇతరత్ర అధికారభేదము ననుసరించి ధర్మశాస్త్రములు రచింపబడినవి. ఇప్పుడు వ్యక్తిస్వాతంత్ర్యమును బహాటముగనైగాని ధర్మశాస్త్రములు రచింపబడవలయును. యుగప్రభావమునకు లోబడి మానవులు నడచుచుందురు. మానవసంఘమునకు గమనమునకు క్షేత్రముగలిగించుటకు ధర్మశాస్త్రము లేర్పడుచుండును.

"పండితోత్తమా! తమకు తెలియని దేమున్నది! తమకంటెను అనుభవజ్ఞు లెవ్వరున్నారు! కాలమే యన్నింటికి లేకున్న పరిమితుడను మాట్లాడుచున్నది. నేటినాడు కొండను మోయుచున్నాను. శ్రీ మహావిష్ణువు క్షేత్రముల దిరచుచున్నారు. ఇక్కాలమున మన కర్తవ్యమేమి! సర్వజ్ఞులగు తామే నిర్ణయింపుడు. జయ జగన్నాథా యని జయజయధ్వానము లొనర్చుచు జగన్నాథుని రథము నీడ్చుటయా; లేక యాయుగ రథచక్రముల క్రింద బడి నలిగిపోవుటయా! కర్తవ్యమేమి!

"పరమానందముగ నేను వర్తమానకాల ప్రవాహమునబడి మునిగెదను. మంచి చెడుగుల విచారణతో పనిలేదు. నిందాస్తోత్రముల చెవి దూరనీయను. కలిగో త్రముల దర్శింపగలను. అప్రియమైనను ప్రియమైనను భగవత్ప్రసాదముగ స్వీకరింతును; శంకింపక భ్రమింపను. కర్తవ్యకార్యము నోకప్పితినని సంతసింతును. పరమానందముగ ఫలితము ననుభవింతును.

"గురువర్యా! తాము పెద్దలు. సమస్తశాస్త్రపారంగతులు. తపోధనులు. మీతో దర్కవాదమా! శాస్త్రవాదమా! వాదిదౌర్బల్యముగాని వాదదౌర్బల్య మెందయిన గలదా? తమ రొనర్చు శాస్త్రవ్యాఖ్యానము ను ప్రతివాక్యమును సంపూర్ణముగ విశ్వసింతును. ఋషుల లోకకల్యాణవాంఛను గాంచి మైమరచుచుందును. కాని యాధర్మగ్రంథము లీయుగమునకు సంబంధించినవి కావు. మానవకళ్యాణమును గోరి యీయుగమునకు తిరిగి ధర్మశాస్త్రముల రచించుకొనవలయును. యుగాంతరణ ప్రారంభమైనది. ఇది తీవ్రమైనకాలదిని పురాతన సంతరించును. నవ్యశాస్త్రనవ ప్రారంభమగును. కాని యెందు శాస్త్రములు పుట్టునో?

"మానవకోటి యుగసంధి నతిక్రమింపబోవుచున్నది. ఆయువు కాంక్షలవలన జాగృత స్వర్గకాంక్షల నీనుచున్నది. పక్షులు మృదుమధుర గీతానినాదము లొనర్చుచున్నవి. శైలమందలు చెంగు చెంగున దుముకుచు పరుగిడుచు సంగీతమందు విరామమువలెనే కమరెప్ప పాటు నిలిచి పలుదిక్కుల బరికింపుచు నేత్రపర్వం బొనర్చుచున్నవి. విశ్వశ్రుతియందు గలిపి బాలబాలికలు పాడుచున్నారు. ఆడుచున్నారు

"మానవుడేకార్య మొనర్చినను వర్తమానమున స్ఫురింపగలయవలదా? వర్తమానమున జీవించరా? భూతకాలమును గూర్చి యోచింపరా? గతించినది గతమే కాని భూత కాలము వర్తమానకాలము కాదు. కాజాలదు. అయినను భూతమును గమనింపుచు స్థిరచిత్తమున వర్తమానకాల ప్రవాహమందు నిలిచి భవిష్యత్తును తిలకించుటకు తీవ్రతపమున మున్ముంగవలయును. ఇదియే మానవ ధర్మము.

"కావున నేటియుగధర్మము నాశ్రయించెదను. అందువలన గలుగు సమస్తకష్టములను పరమానందముగ భరించెదను. సంఘము-దేశము-మానవకోటి-నేనియున్నతికి కష్టపరంపర లేగదా సాధనములు; దివ్యబృందావనమును చేరుటకు సోపానములు. కావున మీమనోవ్యాకులతను తీరుడు. నన్ను నిశ్చయము వేడుకొనుటకు ప్రయత్నింపకుడు. సంకల్పమ్ముతుదిగ జేయవలచిన దీక్షమీద నాశీర్వదింపుడు.

"నేటియుగధర్మము నాశ్రయించెదను. అందు వలనమైపోదును. దీనిని పచ్చికలి యనుడు, లేక స్వర్గయుగమనుడు-నాకు రెండును సమానమే. సమానాదరణీయములే. ఈరెండు నొక్క మూర్తియొక్క ముఖములుగావా? భూతకాలమునందుమాత్రమే దృష్టినిల్పి వర్తమానకాలమున జరుగు తీవ్రమనుమార్పులకు జంకుచు, భయపడుచు, భవిష్యత్కాల సందర్శనమున కాతురతలేనివారి కిది కలియుగము; ఘోరకలియుగము. వివేకవిచారము లెరుంగక సామాన్యమనస్తర్కము నాశ్రయించి యాందోళనమున గడపువారికి భారతవర్షము నరకకూపము. విదేశములు స్వర్గతుల్యములు. శిశిరఋతువునందు వసంతమును గాంచి యానందించు కవిసార్వభౌముని బోలి వర్తమానమున భవిష్యత్తును సందర్శింపుచుండువారి కిది స్వర్గయుగము.

"కాని ప్రతియొక్కసిద్ధాంతమందును సత్యమున్నది కాని యది పూర్ణసత్యముగాదు. భూతభవిష్యద్వర్తమానముల సంకేతధారగ ప్రకాశించునదే దివ్యసత్యము; పూర్ణసత్యము. అందు శ్రుతిగలుపగలిగినవారు మాత్రమే భవిష్యత్తును సందర్శింపగలరు. వారికి విశ్వరూప సందర్శనమగును. ఆ మహాదృశ్యమున అధోగతినొందుచుండు అనంతజీవరాశుల దిలకింతురు. ఊర్ధ్వగతిని పరువిడుచు పకపకనవ్వుచుండు జీవకోటినిగాంచి చరితార్థులగుదురు. అప్పుడు సమస్తసంశయములు తీరును. ఇక శంకలకు తావెచ్చట?

"గురువర్యా! భారతవర్షమే నాకు స్వర్గము-మోక్షము-భారతవర్షమంతయు నాకాదరణీయము. భారతవర్షదాస్యవిముక్తికే నేకార్యమునైన నొనర్తును. నాసర్వస్వ మర్పించితిని. ఈ ప్రాచ్యపాశ్చాత్య నాగరికతాయుద్ధమున ఉడుతమాత్ర ముపకరింపగలిగిన నేను ధన్యుడను. నాగృహము-వంశము-సంఘము ధన్యము. కల్పిత నాగరికతాశిఖరముల పటాపంచలుగ నొనర్చు ప్రజాయుద్ధమును ధిక్కరించు రాటమును చేబూనితిని. ఇదియే నాకును నాదేశమునకును మోక్షమువిచ్చును. స్వాతంత్ర్యమొసంగును. పండితోత్తమా! మీరు కన్నదెరచిన నే నెంతటివాడను. మీరు నాకు మేనమామలు. తలిదండ్రులు

గతించిన నన్ను దగ్గర దీసి పెంచి పెద్దవానిగఁ జేసి విద్యా బుద్ధులు చెప్పితివి. కుమార్తె నిచ్చి వివాహ మొనర్చితివి. అట్టి మీయాజ్ఞలను శిరసావహించుట నాకును పరమ ధర్మము, న్యాయము. కాని యేమిచేయుదును; తామ జనింపించిన స్వల్పజ్ఞానముతోనె యోచించితిని. పరిశీలించితిని. ప్రతివిషయమును శ్రద్ధగ గమనించి మనన మొనర్చితిని. భారతవర్ష మందలి మన ప్రతీకములైన పెద్ద పండితులందరి కాలదికాలము వారితోడ సాంగత్య మొనర్చితిని. ప్రాచ్యపాశ్చాత్యసాంఘిక, ఆర్థిక, నైతిక, మానసికవిషయములగూర్చి యుపన్యసించు పండితులలో ముఖ్యులకడ కొన్నిదినము లుండి వారి సిద్ధాంతములను సమన్వయపూర్వకముగ గమనించితిని; గ్రహించితిని. వారి మనోవేదనను వ్యాఖ్యలుగ నెఱింగికొంటిని. నాకు తెలియునంతవరకు చిన్నపెద్దయను భేదము లేక గ్రంథముల నన్నిటిని చదివితిని. ఫలిత మేమి? పర్యవసాన మేమి! కాలమునకు లోబడి కాలాతీతులముగా భ్రమిల్లింపబడుచుండుట మహత్తరకోపముగ తోచినది. ఆ వేదనలు, సంశయములు శోధనము చేయుచు వ్యక్తిగా వ్యారమున ఫలము నపుణ్యలబ్ధి కొంటిని. కర్తవ్యమేమో నాకే ము, నామాతృదేశము, నా పుణ్యదేశము శ్మశానతుల్యమైనది. ఈమహాశ్మశానమునుండి యేగదా శక్తినిబుట్టింప వలయును. అందువలననే భారతజాతీయ మోక్షమునకు తపమాచరించుచున్నాము. పరోక్షమై ప్రత్యక్షింపజేయ చున్నాము".

అని మనువురు కన్నీరు కాల్వలై పారుచుండ "జయము. భారతవర్షమునకు జయము". అని మనువును నాయనగారి పాదములపైన బడెను. ఈ దృశ్యమును చూచుచున్న యీ కాల్యాదపతితలు శోధనము చేయ జొచ్చిరి.

"పండితాగ్రగణ్యా! క్షమించుము. క్షమించుము. ఈ బాలుని తప్పులను మన్నించువారెవ్వరు? సంకల్పవిచ్యుతునిగ జేయకుము. స్వయముగ వెలిగించిన జ్ఞానదీపమును స్వహస్తములచే నార్పుటకు ప్రయత్నింపకుము. నా ప్రాణములు పైకొనకుము. అవహేళనచేయకుము. దరిదాపున నుంచుము. కాని బాల్యవివాహములు చేయుమని యడుగకుము. నిర్బంధింపకుము. శపించకుము. ఆశీర్వదింపుము."

అప్పటి దృశ్యమును మాచితీకారులలో నేగాని వర్ణింపగలవి గాదు. అప్పు డెమ్మ నాయనలు లేచి మీ బావగారిని లేవదీసి కౌగిలించుకొనిరి. అమ్మ యూళ్లని కన్నీరు తుడిచెను. నాయన "వత్సా, భగవదాజ్ఞ మహాకార్య సత్యము దప్పక ప్రవర్తింపుము" అని యాశీర్వదించెను. మంటపమున పూలనుండి హర్షధ్వనులు మిన్నుముట్టెను. పెళ్లిపిలుపుమండపములు చిరునవ్వుతో గూడిన గాంభీర్యమున వెలగొందెను. అప్పుడు మీ బావగారు చిరునవ్వుతో కంకణమున నున్న మంగళ సూత్రమును నాయనగారి చేతియందుంచి "కాలముపాడిపడుటలను వర్జించితిని. క్షమించగోరెదను" అని నాయనగారు పాదములపై బడెను. "సుముహూర్తము గొంటిని. సంపూర్ణ ప్రతిష్ఠుడవైతివి. చిరంజీవివై వర్ధిల్లుము," అని యాశీర్వదించి నా చేతి మీది సంతు ప్రయత్నములు చేయుచుండిరి. అప్పటికే పగలు పట్టణమంతట వార్తలు పరమానందస్వరూపము లేచెను. మిత్రులవారి కన్నులలో యానంద భగవద్విలాసముగా బలపా యుండిరి.

అప్పుడు దివ్యతేజోమయముగా కిరణ వెలుగుచున్న మీ బావగారు పెద్దలగాంచుచు నిట్లు నుడువ దొడంగిరి: "పెద్దల సంప్రదాయ పరంపరలని నాకి జన్మవృత్తము. కాని యేమిచేయుదును! సందర్భవశమున గమనించుచున్నాను. పిల్లవివాహము తలంపునకు కల్పింపగనే ప్రకృతి సన్నద్ధగించుచున్నది. కలవరపరచుచున్నది. భగవత్సంకల్పమున నా ప్రయత్నము విలీనముగాకుండుట వలన నిశ్చయనిగాదము వ్యాఖ్యానము తీవ్రమైనది చున్నది. గత్యంతర మేమి? ప్రకృతి నిరంతరము మారుచున్నది. అటులనే మానవుడు నిరంతరము మారుచున్నాడు; అభివృద్ధి గాంచుచున్నాడు. అది నేటితోడ నాగునని కాని, యాగినదని కాని, తలంపజనునా?

"మానవుడు మహాజలధియందు నాడి యాడి, మహారత్నములయందు దరిసి తిరిగి, దుర్గమకంటకమార్గములందు ప్రవేశించి ఆకాశమునందు నానందముగ సంచరించి, తన

యందు మునింగిన కాలందిని పురుషుడు స్వేచ్ఛాచారియై రక్షణయను నెపమున తనంతట తానుగ స్త్రీరక్షకుడై యుద్ధములు మొదలగు వానియందు ధనకనకవస్తువాహనములతోడ స్త్రీలనుగూడ కొంగిలించు రాక్షసవృత్తికి దిగినకాలందిని స్త్రీలు దాసురాండ్రైరి.

"రెండవపాదమున స్త్రీ పురుషునిచేతి కీలుబొమ్మయై, బొంగరమై, పణ్యద్రవ్యమై సంపూర్ణముగ స్వశక్తిని గోల్పోయెను. పురుషుని దౌర్జన్యము మిన్నుముట్టెను. పురుషుడు కర్త, భర్త, హర్తయై ప్రవర్తింప సాగినదనుటకు రామాయణ భారతాది గ్రంథములే ప్రబల నిదర్శనములు.

"ఇప్పుడు మానవుడు తృతీయపాద ప్రవేశమందున్నాడు. ఇక నిమ్నోన్నతముల కవకాశములేదు. ధనికుడు, నిర్ధనుడు, కూలి, యజమాని, ఉత్తమకులము, హీనకులము, అస్పృశ్యత, దృష్టిదోషము, తెలుపునలుపు రంగులు ఇక మానవసంఘమును విభజింప జాలవు. ఒకదాని కొకటి యనాక్రోశ్య లేదు. స్త్రీని అబలయని, మూర్ఖురాలని, స్వాతంత్ర్యములేనిదని నుడివి పంజరమందుంచుకాలము దాటిపోయినది. స్త్రీ స్వాతంత్ర్యమును హరించుటవలన గలిగిన నష్టమును పురుషు డిప్పుడిప్పుడు గ్రహింపుచున్నాడు. ముఖ్యముగ మనదేశమందు స్త్రీని విడచి పురుషుడే సమస్తకార్యముల కొంటరిగ కేయ గడంగుటవలన ఆయాకార్యముల నిర్వహింపజాలక మానవకోటి దృష్టికి వధముగాకెను. అందువలన గలిగిన నష్టము నిప్పుడు పురుషుడు గ్రహింపుచున్నాడు. స్త్రీచాపము వంచింపుచుండినగాని వింటబాణమును సంధించి గురితప్పక కొట్టుటకు వీలులేదని పురుషుని యనుభవమునకు వచ్చెను. మానవకోటి వికాసమునకు స్త్రీ పురుషు లిద్దరు సమాన భాగ్యులని గ్రహించిన కాలందిని స్త్రీల బంధనములు పటాపంచ లగుచున్నవి. నారీమణి తల యెత్తి యనంతాకాశమందలి గ్రహనక్షత్రముల దిలకించినకాలందిని హృదయము ఉప్పొంగ దివ్యగీతముల బాడుచు మాతృప్రాణిష పుష్పరయను మెరుపుచున్నది. కావున నిక బంధింపబడి యుండదు, ఉండగాదు, ఉండలేదు.

గార్గి, మైత్రేయి, సత్యభామ, సావిత్రి, ఝాన్సీబాయి, కుమ్మరమొల్ల మొదలగు మహానారీమణులు తిరిగి భూమండలమున దవతరించి విశ్వవేదనను హృదయంగమ మొనర్చుకొని బృహత్తర మానవరూపము నుపలబ్ధిగొంది మృదుమధుర గీతానినాదము లొనర్చుచున్నారు. ఆ గీతానినాదము మానవలోకమును తట్టిలేపి చెప్పుచేయుచున్న దుర్ఘటనమస్యలకు స్వస్తి చెప్పుట కాదా! స్త్రీలు స్వశక్తిమీదనే యాధారపడుచున్నారు. స్వీయాభివృద్ధి కాటంకములు కలిగించు వాటినన్నిటిని స్వశక్తితోడనే యెదుర్కొనుచున్నారు. బాహుబల జ్ఞానబలముల నద్వితీయలై ప్రకాశించెదరు. ఆనాడనవే మానవసంఘమందలి యం దెన్నడుచూచినను గాన్పింపరాన్నది.

"ఇక నాకర్తవ్యమేమి? నా ధర్మమెట్టిది? మహాకాలగర్భమునందు బడిపోవుచుండు కామధేనువునైన నను రక్షించుటకు బ్రయత్నింపను; విచారింపను; చింతింపను. భగవద్విధానము నద్దగించువాడెవ్వడు? కాలమే మృత్యువు; కాలమే జీవితము; కాలమే స్వర్గము; కాలమే యనంతపథమున పయనించుటకు రాజమార్గము. పలురంగులు పలుపేర్లుగల చిల్లముక్కలను గలుపువాని యుద్దేశ్యమేమి? తిరిగి ప్రస్తరించుటకే గదా? జగజ్జనని మానవులనందర గలుపుచున్నది. ఎందుకు? తిరిగి ప్రస్తరించుటకే గదా? ఆవికసనము పూర్తియగుటతోడ మానవత్వము పరిపూర్ణమగును. సార్థకత నొందును. తదనంతరము — .

"పండితాగ్రగణ్యా! బొమ్మల పెండ్లిండ్లు చేయుచుందురా? లేక ఈ మహాప్రళయమునుండి తీవ్రవేగమున భవిష్యత్తు నాకర్షించుటకు స్వేచ్ఛగా విహరింప నీయుదురా? తమ యాశీర్వాదమువలన హిందూసంఘ రక్షగాను, భారతవర్ష స్వరాజ్యప్రాప్తికి నా సర్వస్వ ముత్సర్గ మొనర్చితిని. అందు నాసంతానము గూడ ఇమిడియున్నదని వేరుగ నుడువుట యనావశ్యకము. నాపుత్రికల కిద్దర కిరువది వత్సరములు వచ్చువరకు తగిన నడవడికను, కష్టపడి పనిచేయుటయును, స్వశక్తిమీద నాధారపడి లోకకల్యాణమునకై నిరంతరము కృషిసల్పువారినిగ జేయుట నా కర్తవ్యము, నా విధి.

"ఇంతవరకు మనము ఖండసత్యమును దిలకించితిమి. ఇక పూర్ణసత్యమును దిలకింప వలయును. ఇందు "నేతి" యను పదమునకు తావు లేదు. ఒకసంఘమును వీడి మరి యొకసంఘము, ఒకజాతిని వీడి వేఱొకజాతి పూర్ణ సత్య మును గ్రహింప జాలదు. అట్లు గ్రహించితిమనుట మనః కల్పన; భ్రమ.

"గురువర్యా! పరితపించుచున్న శిష్యున కిదమిత్థ మని చెప్పి కర్తవ్యమును జూపుట ధర్మముగాదా? నా పుత్రికలకు నేను వివాహము చేయను. వివాహ మొనర్చు కొనవలచిన వలదనను. సాంఘిక రాజకీయ ఆర్థిక నైతిక విషయజ్ఞానమును గల్గించుటకు బ్రయత్నింతును. జాతీయ వ్యక్తిత్వమును యోధనపద్ధతియు వలవదంవట్లుల చూతును. నారీలోకోద్ధరణకు నా పుత్రికాద్వయమును నర్పించుచు న్నాను. అందుకు తగినట్టుల వర్తింపగలవారినిగ జేయుట కహోరాత్రములు పాటుబడుదును. 'జయ జగన్నాథా' మానవకోటి పాపభారమును నాశిరమున మోపుము. ఆభారమువలన గ్రుంగి కృశించుచు సంతసింతును. పలు బాధలకులోనై పరితపింపబడు మానవులకు శాంతి గల్గు గును" అని తిరిగి గురుదంపతుల పదకమలములమీద బడిరి. నాయనగారల్లుని ఆనందబాష్పముల నభిషేక మొనర్చుచు "తథాస్తు" అని ముమ్మారనిరి. సదస్యులు హర్షాశ్రువులు నించిరి. అప్రయత్నముగ జయజయని నాదము లొనర్చిరి.

మీ బావగారు కర్పూరమును పళ్లెమున వెలి గించి శ్రీరామచంద్రమూర్తి సమ్ముఖమున నిలుచుండ ఆయన కిరుప్రక్కల నిద్దరుపిల్లలు నిలిచి మంగళహారతి బాడజొచ్చిరి. అప్పుడు అమ్మ నన్నుపిలిచి యల్లుని కుడి ప్రక్కను నిలుచుండబెట్టెను. నావెనుక నామె నిలు చుండెను. నాయనగారల్లునివెనుక నిలిచిరి. అప్రయ త్నముగ నేను "జయతి జగన్మంగళం హరేర్నామం" అను మహాగానమును బాడజొచ్చితిని. ఎల్లరును లేచి నిలిచి చప్పట్లు చరుచుచు మైమరచి హరినామస్మరణ చేయ జొచ్చిరి. టెంకాయలు గొట్టిరి. పరస్పరము కౌగి లించుకొనిరి. హృదయముల విప్పి మాట్లాడుకొనిరి. ఒకరి

నొకరు దోష విరహిత దృక్కుల దిలకింపజొచ్చిరి. అప్ప టికి సాయంతనము మూడుగంట లాయెను. మా గృహ మున శాంతి తరంగములు మిన్నుముట్టజొచ్చెను. మృత్యు వును తృణప్రాయముగ చూడగలిగినవాడే గదా మృత్యుం జయుడగును. గరళమును చవిచూడగలిగినవాడే గదా యమృతమును చవిచూడగలుగును!

రాజ్యలక్ష్మీ! ఏమిచెప్పుదును; వ్రాయు టెట్లు? అప్పటి యానందము, ఆసంతసము- అనిర్వచనీయము! సాక్షాత్ అన్నపూర్ణనుబోలి యమ్మగారు జొనకొంట నవ్వుచు వంటయింట ప్రవేశించిరి. ఏడుగంటలకు వంట సిద్ధమాయెను. స్త్రీపురుషులు ముప్పదిమందివరకు భోజన మునకు గూర్చుండిరి. పిల్లలిద్దరు స్నానమొనర్చి వ్రేలు ముడులు వీపుమీద తాండవమాడుచుండ మోమునందలి చంద్రరేఖకు కాటుక కన్నులకమనీయకాంతి వన్నె దెచ్చు చుండ ప్రతియొక్కని సమ్ముఖమునకు పిండితోడ అష్టద ళపద్మములను, షోడశదళపద్మములను రచించిరి. శిల్ప నైపుణ్యముతోగూడిన హస్తకౌశలమువలన పదినిమిష ములలో పద్మములువేసిరి. వానిమీద విస్తళ్లు పరచితిని. ఇంతలో దేవతార్చనలు జపములు పూర్తియాయెను. వేద గానము జరిగెను. పిమ్మట మీ బావగారు రామచంద్ర మూర్తికి మహానైవేద్యమును బెట్టిరి. మంగళహారతు లిచ్చిరి. భోజనమునకు గడంగిరి. వంతులువేసికొని కృష్ణ కర్ణామృతము, రామకర్ణామృతము, గీతగోవిందము, శ్రీకృ ష్ణలీలాతరంగిణియందలి శ్లోకముల చదువుచుండిరి. ఇద్దరు పిల్లలును, మీ బావగారును విసనకర్రలతోడ విసరుచు కావలసినపదార్థముల నడుగుచు, సరస సల్లాపములు చలోక్తులు మొదలగువాని ద్వారమున భగవానుని లీలా విలాసముల వర్ణింపుచుండిరి. భగవన్నామ స్మరణవలన గృహమంతయు ప్రతిధ్వనింపుచుండెను. ఎల్లరును లేచి చేతులు కడుగుకొనివచ్చి పంచయరుగులమీద గూర్చుం డిరి. దక్షిణ, తాంబూలముల నిచ్చినపిమ్మట మీ బావ గారును, పిల్లలును, మేమును భుజించితిమి.

అప్పటికి రాత్రి పదిగంటలు దాటెను. చంద్రో దయమాయెను. తను మంత్రస్థితి ముగుచుండెను. పనివా డ్రకు భోజనము పెట్టితిని. జోడుగోడెల సవారిబండి సిద్ధ

మాగ నుండెను. లేగలతోడి నాలుగు పాడియావులను తోలుకొని యిర్వురు పాలేళ్లు బయలుదేరిరి. అప్పుడు నాయన పెండ్లినాటి స్ఫటికహారమును సువర్ణరుద్రాక్షమాలను అల్లుని మెడయందు వైచిరి. వెండి సింహతలాటపు మురుగులు రెండు చేతులకు దగిలించిరి. చెరువుక్రింది పదునారు ఎకరముల భూమిని ఇద్దరు పిల్లలకు నిచ్చితి మని చెప్పి నాలుగు పాడియావులు నా వని చెప్పిరి. రామచంద్రునకు వ్రేలికొక యుంగరమును బెట్టిరి. నే మిచ్చిన నూతనఖాదీవస్త్రములు ధరించి బండి యెక్కబోవుచు పిల్లలనువ్వుర నెత్తుకొని ముద్దాడి యానందబాష్పములు గురియుచుండ రామస్మరణచేయుచు బండిమీదఁగూర్చుండిరి. చూచుచుండగనే యాబండి పండువెన్నెలయం దదృశ్యమాయెను.

రాజ్యలక్ష్మీ! భగవల్లీల లచింత్యములుగదా! ఆదివారమునుండియు నాయనకు వ్యాధి యంతరించినది. మీ బావగారు భాగవతము పీడి యాయనకడ కేగువారల కచ్చేవిషయములు చెప్పుచున్నారు. నేను విశ్రాంతిగ కాలముగడుపుచున్నాను. పిల్లలానందముగ ఆడుకొనుచున్నారు. చదువుకొనుచున్నారు. పిల్లలవివాహవిషయము నాహృదయమునుండి తరలిపోయినది. సమస్తమును భగవానున కర్పించినాను. బాలకృష్ణునిగాంచుట కాతురపడుచున్నాను. కొలదిదినములలో భగవదనుగ్రహమువలన బయలుదేరగలననుకొనుచున్నాను.

"జయతి జగన్మంగళం హరేర్నామం".

ఇట్లు ఆశీర్వదించు
పెద్దక్క రామలక్ష్మి
[సి. పద్మావతీదేవి.]

దురదృష్టము

మంగిపూడి శ్రీరామచంద్రశాస్త్రి గారు

జనని యంకాన నేనున్న సమయమందె
కాంచి కామించి పొంచి వరించి మించి
యుగ్ర దురదృష్టదేవత యోర్వలేక
ప్రేయసీ! వేరుజేసె నీరీతి మనల.

కనులకుం గానరాకయే నను కరాళ
పీనలోహార్గళోపమాభీల నైజ
కరసహస్రమ్మునం బిగ్గ గౌగిలించి
విడువకున్నది సర్వదా వెంటనంటి.

దేవి! యీ దృఢముగ నాదు జీవితంబు
తావక మనోజ్ఞ బాహు బంధమున గాక
దుష్ట దురదృష్ట దేవతా దోస్సహస్ర
గాఢతర పీడనంబున గడుపనాయె.

బాల్య యౌవన లహరీ ప్రపాత పూతె
మైన యిరువదినాలుగు హాయనముల
ప్రాయమును దాని కర్కశ బాహుబంధ
మున నె గతియించె నెన్నొ బాములను బడుచు.

తత్కర విముక్తి గాంచు విధాన మేమొ?
లేదు! తెలియంగరాదు నా ప్రేమహృదికి
తావకీన దృఢాశ్లేష తన్మయత్వ
గరిమ సుఖయించు భాగ్యంబు గలుగకుంట.

(ప్రేమగానము నుండి)

౧

మాది పండితవంశము. మా ముత్తాత ముత్తాత రాజునొద్ద ఆస్థానపండితుఁడై, అపారధనము నార్జించి, వంశీయులవశముచేసి మఱి దివికేగెను. ఆయన కుమారుఁడు జనకునికిఁ దీసిపోని ప్రతిభావంతుఁడైనను, వేదాంతాధ్యయనమునందే మనసు లగ్నముచేసి, దాన ధర్మములకే తన సర్వస్వమును ధారవోసి, దరిద్రుఁడ య్యెను. పిదప తరువాతివారు అట్టి విద్యావిభవములను నోఁచుకొనకున్నను, అంతటి ప్రజ్ఞావంతుల వంశమువార ననుగర్వము మాత్రము విడనాడలేకుండిరి. కస్తూరి కట్టిన పుట్టమువలె, మా వంశము నిరతము సుగుణసౌజన్య ములకాకరమై, ప్రజల మన్ననల నందుచుండెను.

మా పై వంశకర్తలలో రెండవవారు సమర్థులు, జ్ఞానసంపన్నులును. తమ వంశీకు లెన్నఁడును జన్మస్థానము విడిచిపోవలదని వారు శాసించిరఁట! వారిమాట జవదాఁటకయె సామాన్యముగ మా కుటుంబములోనివారు మెలంగుచు వచ్చిరి. కుటుంబములు పెరిఁగి, మడిమాన్యములు సన్నగిల్లిన కొలఁదిని, ఈ గ్రామనివాస మతిదుర్భరము నయి వచ్చినను, మా వంశీయులు 'ఆజ్ఞాం పితురాచారం' అను వాక్యోక్తి ననుసరించి యీపాటివఱ కంటిపెట్టు కొని, దరిటులో జీవితయాత్ర నడుపుకొనుచున్నారు.

మా యీ పూర్వికుఁడు తనకు మిగిలిన ధనరాశి నెచటనో నిక్షేపించి, అది తన వంశము వారికే లభింపఁజే యుట కుద్దేశించి, వారి హృదయములలోని నైకీభావమునఁ గట్టి గాఢప్రేమ సూత్రముగ నుండుటకే పై నియమము నేర్పఱ చెననియు, కావున మా వంశమువా రెప్పుడును ఇంటిపట్టు ననే యుండినచో, కర్మపరిపాకమైన తరుణమున మా ప్రాప్తిఫలధనము మరల మాకు చేఁజిక్కఁగలదనియు, మా వంశమున గాఢవిశ్వాసము కలదు. కాని యెంత పరిశోధించి నను, మా గృహములందు నిధినిక్షేపముల జాడలేమియుఁ గానరావయ్యెను!

౨

ఒకనాఁడు నే నధిక మనస్తాపమున కగ్గమైతిని. నా సంతుకు వచ్చిన చిక్కుడుచేలయు మఱువురు కూఁతుల పెండ్లికొఱకు కుదువపెట్టితిని. ఇరువురు పుత్రులును చదువు సంధ్యలులేక, పీడలందల్లాడుచుండిరి. పట్టణమేఁగి దేశీ బడియో పెట్టుకొందుమని యొకఁడును, పొరుగూరి సందులి యే కాఫీశాలలోనో చేరి పొట్టపోసికొందుమని యొకఁడును జెప్పి, కుమాళ్లు నా యనుమతికై వేధింపఁ జొచ్చిరి. ఇంటికిఁ గావలసిన వస్తువులపట్టి,—ద్రౌపది అక్షయపాత్రవలె వసంతమనుకదె యొకటే; గృహిణి నా మందుఁ బడెను! శ్రీ త్రిపురనేనిలు సాత్వికముని గారాబు కూఁతురును, విద్యల సామ్రాజ్యమని వెంకయ్యకొట్టె యును దీర్ఘోపవాసములు గావించి యపుడె నిష్క్ర మించిరి.

ఈ కష్టములనుండి విముక్తి యెట్టులా యని విసిగి కొని, ఏమియుఁ దోఁపక, ద్వారబంధపు కమ్మిమీఁద చేయి వైచి, అందుండు నొక తాళపత్ర గ్రంథమును దీసి చదువఁబోయితిని. పక్కపులు అక్షరములమీఁద మన్ను మనస్సుమాత్రము విక్షిత హరిణమువలె దిక్కుతోఁచకుండ చేయుచునే యుండెను. అదిఖదిపద్యముల యర్థము నాకు వచ్చు చున్నను, మనోవేగము నరికట్టుటకును, నన్నావరించిన కష్టములు మనస్సునుండి దోఁపకుండుటకును, పుస్తక కాలక్షేపము నా కుపకరించెను. అంత నాకన్నులకు వింత దృశ్యమొకటి గానవచ్చెను. ఒకానొకచోట చివర పద్యసంబంధములేని విడి యక్షర మొకటి యుండెను. ఆ యక్షరమునకును, ముందువెనుకటి పత్రములలోని సంగతులకును, యోత్రిక పొత్తు కలియకుండుట కాశ్చర్యపడి తిని. కథాసంవిధానమున నా మనస్సు లగ్నమై యుండ నచో, ఆ విడియక్షరమును నా కన్నులు పరిశోధింప కుండెనేమో. కాని, నేను పనిలేకుండిన హేతువున ఈ పల్లవిమయు మే నామనస్సున పట్టుకొని ప్రాఁకులాడుచు

దెను. నవీనముద్రణ పుస్తకములవలె నీప్రాచీన తాళపత్ర గ్రంథములు లేఖక ప్రమాదముల కంతగఁ జోటీయవు. కావున నా యాశ్చర్యము ద్విగుణమై నే నంత పత్రములు తిరుగవేసి, యట్టి యసంబద్ధాక్షరము లింకెచటనైనఁ గలవాయని శోధింపఁజొచ్చితిని. అంత నా యాశ్చర్య మేమని చెప్పను! కొన్ని పుటలు దాఁటినవెనుక నింకొక చిడి యక్షర మిట్టిదియె కానవచ్చెను. అంతట వెనుకటి పుటలు త్రిప్పి చూడఁగా నిట్టి యక్షరములె ప్రత్యక్షమయ్యెను. వీనియన్నిటి నొక పత్రమున వరుసగాఁ గూర్చి వ్రాసితిని. కాని యీ యక్షర సముదాయము అర్థరహితముగ నుండెను. ఈ సంజ్ఞాక్షరముల యర్థపరిశోధనమునందే నే నాదినము గడిపితిని, నాకు లాభ మేమియుఁ గలుగ లేదు. తమ కార్యార్థము నాయొద్దకు పలుమారు వచ్చి నాకు చిరాకు గల్పించెడి నా కుమారుల నంత నే జూచి, "మీ రీయక్షర సమామ్నాయమునకు సమన్వయముచేసి యర్థము తేల్చితిరా, ఎట్లో మీ యభీష్టము నెరవేర్చెద!" నంటిని. అంత కొన్ని దినములవఱకును తండ్రియు, తనయులును ఈ క్రొత్త వ్యాపృతిని మునిఁగి యుండిరి. ఈలోపుగ మా యింటఁ గల తాటియాకుల పుస్తకములన్నియు నేను తిరుగవేసితిని. ఎందును నిట్టి వ్యర్థాక్షర ప్రయోగము గానరాకుండెను. అంత నొకనాఁడు నా చిన్న కుమారుఁడు ఈ యక్షరములనిక్కు విడఁదీయు నుపాయము మాకు చెప్పెను. మొదటియక్షరము పిమ్మట నొక యక్షరము, రెండవ దానివెనుక రెండక్షరములు, మూఁడవసారి మూఁడక్షరములు, ఇవ్విధమున వరుసగా విడిచిపెట్టి చివరయెడల, మిగిలిన యక్షరములు అర్థవంతమయ్యెను! అవి వరుసగా కూర్పఁగా నిటు లయ్యెను: "నిక్షేపము పెరటిగుడిముందు పెద్దచింతక్రిం—!"

గ్రంథపారాయణమున కథామధ్యమున నెవ్వరుగాని నిలువరు. ఆ మఱునాఁటినుండియు నా కుమాళ్లు ఈ నిక్షేపాన్వేషణ కార్యము సర్వవిధముల సాధింపఁబూనిరి. నాయొద్దనున్న తాటియాకుల పుస్తకము అసమగ్రముగ నుండెను. దాని రెండవభాగము మా బంధువులలో నొకరి వంశమున వచ్చియుండుటచేత, మా చిన్నవాఁడు దాని నొకపరి చదువుటకుఁ బుచ్చుకొని, దాని లోఁగల యధికాక్షరముల నీవొప్పువనే కూర్చి, మొత్తమువిూఁద తేలిన అక్షరసమామ్నాయము నిట్లు చదివెను:

"నిక్షేపము: పెరటిగుడిముందు పెద్దచింతక్రింద, తూర్పుదిక్కున తొమ్మిదిమూరలదవ్వున!"

3

అప్పటినుండియు మా యింట నెన్నఁడును లేని దైకమత్యము కుదురెను. తేనెలూరునట్లు మా హృదయములు ఈ నిక్షేపాన్వేషణమునందు లగ్నమై యుండెను. మాకందఱికిని కొన్ని దినములవఱకును కనులయందును, కలలందును ప్రాఁతగుళ్లు, బంగరు పెరళ్లును నాట్యము సలుపసాగెను!

"పెరటిగుడి" అను పదసమష్టి దుర్గ్రాహ్యముగ నుండెను. గుళ్లుగోపురములును పెరళ్లలో నుండునా? మా వంశపు వారలకు విశాలమగు పెరళ్లు గ్రామమునఁ గలవు. వాని యందు దేవాలయములు లేవు. ఊరఁ గొన్నిగుళ్లు గలవు కాని యవి యిండ్లకు దూరమున వీధులలో నుండునట్టివియె. కావున మా కృషియంతయు వ్యర్థమై, యీ నిక్షేపమునుగూర్చి వలీజాక్షరములెల్లను బీజాక్షరములుగనే యుండవలసివచ్చునట్లు తోఁచెను! అంత గ్రామమునఁ వృద్ధుల నడుగఁగా, పూర్వమెప్పుడు ఈ గ్రామము వేరుప్రదేశమున నుండుచు వచ్చినట్లును, అచట చోరులయొక్క విప్లవము సంభవింపఁగా, జను లందుండి లేచివచ్చి, యిక్కడ నూతనగ్రామ మేర్పఱచుకొనిరనియును, చాల కాలము క్రితము వఱకును గ్రామప్రదేశము "పాటిపెరడు" అని వ్యవహరింపఁబడు చుండెననియును తెలిసెను. కాని, యక్కడ గుళ్లేవియు లేవే! నే నొకనాఁడా ప్రదేశమున కేఁగి, నలుదెసలఁ బరికించి చూచితిని. ఎచటను పాడుగుడి జాడలు గానరాకుండెను. అందొక చెట్టుక్రిందఁ గూర్చుండి, యాలోచనలలో మునిఁగియుంటిని. చేరువ నుండి మేఁకలను మేపుచు ముసలిగొల్లవాఁడొకఁడు పోవుచుండఁగా, వానితో ముచ్చటింపఁదొడంగితిని. పాడు

గుడినిగుఱించి వారిని ప్రశ్నించితిని. శిథిలమైన గుడియొకటి చిరకాలముక్రిందట నిచట నుండెననియు వాఁడు వాకొక



ప్రదేశము చూపించెను. అందిపుడు గుడి లేకున్నను, గుడి యానవాళ్లు లేకపోలేదు. పైరాళ్లన్నియు చెదరిపోయి అందిపుడు అడవిచెట్లలముకొనియున్నను, కఱ్ఱతో గొట్టినను, కత్తితోఁ బొడిచినను, నేల 'ఖంగు'మని మ్రోఁగసాగెను. అంత నేను చింతను గుఱించి ప్రశ్నించితిని. తా నాచెట్టు చూడలేదుకాని, పెద్ద చింతయొకటి యచట పూర్వ ముండుచుండెనని చిన్నప్పుడు పెద్దలవలన వినుచుంటిననియతఁడుచెప్పి నాకొకప్రదేశము చూపించెను.

ఎన్నఁడు నేను, నా పుత్రులు నింత జాగరూకతతోఁ బనులు సలుపుచుండువారము కాము. "దరిద్రునికి మనోరథము లధికము." మనోరథసాఫల్యమె మా దారిద్ర్యవిచ్ఛేదమునకు ముఖ్యసాధనమని నమ్మి, నే నమితోత్సాహముతో ఈనిక్షేపాన్వేషణకార్యము సాధింపఁ బూనితిమి.

౪

మా యూరుగపాదున కీప్రాంత పాటిపెరడు సుమారొక క్రోసుదూరమున నున్నది. పాటిపెరడు, దానిచుట్టు నుండు ప్రదేశమును వేఁటినంబరు మా వంశపువారి భుక్తములో నుండినను, పగటిపూఁట బహిరంగముగ నేమియుఁ ద్రవ్వ వలను పడదుగదా. జ్ఞాతులు, లోకులును మాపని కడ్డంకులు చేయక పోయినను, దాని కనవసరముగు ప్రకటన గావింతురనుట స్పష్టము. అందువలన మా యుద్దేశమునకు విఘాతము సంభవింపఁగలదు. కావున రాత్రులనె మే మీకార్యమును సాధింపఁ దలంచుకొంటిమి. మా కీవిషయమున నెంతో శ్రమగలిగెను. త్రవ్వపని యొకపూఁటలో తెమలునది కాదు. రాత్రిపూఁట పాటిపెరడు అరణ్యసదృశముగ కనఁబడినను; పగలు సేద్యగాండ్రు, పశులకాఁపరులును అచట సంచరించుచునే యుందురు. వీరందఱును అసంపూర్ణముగు మా పని కనిపెట్టలేని, తిమ్మ్రవేశ్లందుఁ జొప్పింపక పోయినను, ప్రజలకది ప్రకటింతురనుట స్పష్టము. పగటివలెనే వెన్నెలరాత్రులును మా పనికి విఘ్నకరమె. చీఁకటిరాత్రులందును మాకు చిక్కులు లేకపోలేదు—దీపము లేనిచో నెదుట కనులే కనఁబడవుగదా. పురుగు పుట్టలతో నిండియుండు నిర్జన ప్రదేశమున వెలుఁగు లేక పని యెట్లు సాగును! ఇఁక దీప ముండినచో దూరమున నుండువారు సయితము దాన్ని కనిపెట్టరా! ఏమని యెట్టి విమర్శనముచేసి పరిష్కారమునకైనను సాహసకార్యమె ప్రబలసాధనమని నేను కార్యనిర్వహణమునకుఁ గడంగితిని.

అమావాస్యనాఁడు రాత్రి రెండుజాములప్పుడు నా కుమాళ్లతో గ్రామమునుండి బయలు దేఱితిని. కాళ్లకు మెత్తని చెప్పులు తొడుగుకొని, చేతులందు త్రవ్వు పని ముట్లు, కిరసనాయిలుబుడ్డి, అగ్గిపెట్టెలు నుంచుకొంటిమి. మేము ప్రాంతగుడిప్రదేశముఁ జేరి మ మ్మెవరైనఁ గనిపెట్టుచుండిరేమోయని యిటునటు పరికించితిమి. కాని చుట్టు ప్రక్కలంతటను నిశ్శబ్దముగ నుండెను. మేము దీపము వెలిఁగించి చూచితిమి. జిల్లేడు, కసింద, నేపాళము మొదలగు మొలకల దొంతుటాకులు గల గల మనెను. నిద్దుర కలఁతపడిన తొండలు, ఉడుతలు మొదలగు

సింగము బిడుసటం చాలిపోయెను. ఆనాటి ప్రదేశము నకు గ్రామస్థులు చీకటి పడకముందే వాకిళ్లు మూసికొను రు, మనుష్యులు చీకటి పడినప్పటినుండి, అక్కడ కోడికూతను మనుజులు చూడలేదని చెప్పుదురు. ద్వారకా పట్టణము నుండి మేము బయలుదేరితిమి. ఆ ప్రదేశమున కోసము మేము మాకు ప్రయాణము స్థల నిర్ణయము చేసికొంటిమి. పెద్దవారికి సమాచారమిచ్చి గొల్లవారు చూపిన ప్రదేశమున మేము ప్రవేశించితిమి. పిల్లలు తల్లి యొక్కవారు గానబడలేదు. చిరకాలముగ పడిపో వుటచేత తల్లి మొట్టమొదట మాకిపోయి యుండవచ్చు నని యెంచి, శవమో యని మేము ప్రవేశించుట నిశ్చయించితిమి. అప్రదేశమున సుత్తి దక్షిణముగా మేము ప్రవేశించితిమి. వాని పిల్లలను మా కేమియును గానబడలేదు. అప్పటికి తూర్పు తెల్లవారుచున్నది. కొండచరియలందు, పొదలక్కడ నిశ్శబ్దముగా వెలుగు కనబడుచున్నది. కాని పిల్లలనందరును ప్రవేశించి మట్టి కొండలలో త్రవ్వి, కోయ ప్రాంతములోని బయలుదేరి యింటికి చేరితిమి.

మరునాటి రాత్రియు వరుసగా మూడు దినములు మేము మువ్వురమును ఇల్లు విడిచితిమి. కాని, యీనాడు మా పిల్లవాడు దయనీయస్థితిలో వున్నట్లుగా పిల్లలు పడి దెబ్బలు తిని, దీనితో కొంతసేపు. దానిపై మేము మూడు సంవత్సరములుగా బాధపడుచుంటిమి. వంటలు చేయుటకు పాలు నీళ్లు, ఆవులు, పశువులు చీకటి,—ఇవియే కదా మా పనికి సహకారులైన పరిస్థితులు!

"సాధనముగా నిశ్చయము యింటికి వెళ్లినట్లయితే మంచిదని వారు పిల్లవానికి చెప్పిరి!" యని పెద్దవాని తరఫున మేము మాట్లాడి చెప్పితిమి. ప్రశ్న ప్రశ్న, "ఇక లాభము లేదు. తెల్లవారుచున్నది. ఇంటికి పోవుదము!" అని మేము అనుకొనుచుండగా చిన్న వాని సుసమృద్ధి 'గంట' మను శబ్దము చెవిలో నుండి వినబడెను. అది విని యాశ్చర్యపడి మేము ముగ్గురము నోటిపై చేయి పెట్టుకొనుచుంటిమి.

ఇంటిలో మా కార్యము కొనసాగించ మా తాతగారి కొంతసేపటినుండి మా తాతగారి తీయని మాటలు మా దగ్గర నుండి వినబడుచున్నట్లు మా పెద్దవారు ధనమూల పడియుండెను. అది నిశ్చయముగా నీ కెంత చెప్పినను వారు వినక, అమ్మమ్మ చెప్పిన కథలు వినిన యొక్క మాటలు, తల పాతిక సంవత్సరముల మాటలు, పలువిధములైన ఈ కలలను చెప్పిన విధముగ నిలిచిన యొక్క విశిష్టమైనది మా పెద్దవారు అనుమాన పడుచుండిన దిక్కునుండి మా కొరకై వినవచ్చి, సుందరమైన కల్లుమను—"వేగ ముగ కోయ ప్రాంతమున్న" దని యొకరమును, "సుసమృద్ధి తీరుమా" యని మరి యొకరమును కేకలిడితిమి. అంత మా ప్రయత్నము నుండి పలికించుటకు అనుమతించి, భయము పెల్లు కాపాడిక విడవచ్చెను! దానికి దారిచూపుటకు మా విధానము తీరుచున్నట్లుగా కోరి, ధనప్రాంతములన్నియు నిశ్శబ్దముగా పోతిమి. కాని, యెంతో స్థైర్యము తెచ్చుకొని పరి శీలింపగా ఆ యంత్రము నొక్కపని చేసినది. మేమంత తీరాదేశముగ నిల్చుచున్నారు, వానిని వదిలి బైటికితిమి. ఈ నిద్రపోయిన సమయము ప్రయత్నించినారము మా పరా క్రమము పారద్రోల గలుగునది!

౫

చీకటేమి కాని, సుసమృద్ధి ప్రయోగించి నిద్ర లేమికే! పరిపంధి మనుష్యులైన మాకు రేపు బంగారు కొండ కొరకని మేము మిన్నకుండ సిద్ధపడుచుంటిమి మూడును పడుగ్రామములు ముగిసిన మూడుసంవత్సరములు మరు పటి ముగ్గురైనను, కొండలు ధనములో దాని పేరుగల బంగారు ముద్దగ తిని వదలక వినియోగించుటకు యుండెనని చెప్పెను, తన స్మృతిప్పటికి పలికి సంతోషమున్న విచ్చిన్నమని తలచెను. ఇన్నిదినము లను ఇంటిపని చేయుచుండెనే! ఇక నిర్ణయము లేక ఉత్కంఠ సిద్ధమైయున్న మా మనస్సు ఇట్టి మోసము విని యూరకుండునా? ఏనాడు ఏకోశము నుండియో ఆశాని కాదను మా వీధి సూచి మరలి పోయెను. ప్రాణముల పెద్దయు సర్వము తీసివేయబడుచుండ, చిరకాలమునుండి పేరుపొందిన ప్రశస్త స్వర్ణమును పోగొట్టుకొని, కర్మము



పల్లవశాసనము-సంగమేశ్వరము-మొదటిప్రక్క



పల్లవశాసనము-సంగమేశ్వరము-రెండవప్రక్క

(చూడు, విభవ సం, కార్తికమాసపు భారతి, పుటలు ౪౯౪-౪౯౭)



బాణశాసనము-సన్నమూరు

(చూడు, విభవ సం. కార్తికమాసపు భారతి, పుట ౪౯౬)



౫. విషూచిదేవత కొలుపు-నంద్యాల

లకు కాంచన కుండలములు చేయూటయు — ఇవియె నాకుఁగల కోరికలు!

కుండ నడిచి మొలకల యూఁకులు, బొమ్మలు నందుపైన బెలిచి, రాగిగొట్టము చేతఁ బుచ్చుకొనిరి. ఇప్పుడె దిశ



ఈ కోరికల కన్నిటికిని కల్పతరువగు మహావస్తు విపుడు నాకమలఁ బడియున్నది. ఆపదార్థమెంత విస్తీర్ణముగనుండునో యని నివ్వెఱపడుచు, నలుదిక్కులను త్రవ్వి, దాని నట్టికేలకు వెల్లగించితిమి. కాని, అది నా పిల్లవాని పిడికిలిలో నిమిడిపోయిన చిన్న రాగిగొట్టమె! ఈ యాశాభంగమునకుఁ గుప్పగూలినట్లు క్రుంగిపోతిమి. నే నంత ధైర్యమవలంబించి, "నాయనలారా! ఇఁక చుట్టును మఱి యొకమాఱు త్రవ్వి చూడండి. ఇంకే పెద్దవస్తువుగాని కానఁబడనియెడల, ఈ రాగిగొట్టమును యథాస్థానము నందు పూడ్చివేయుఁడు. దీనివలన మనకుఁ గాకపోయిన ముందువారికైనను మనస్సంతృప్తి గలుఁగవచ్చును!" అని నేను పిల్లలను హెచ్చరించితిని. నా మాటలు మాత్రము వారలకు నచ్చలేదు. వారు చుట్టును త్రవ్వి, మఱి యే వస్తువుగాని యచట లేదని నిశ్చయించుకొని, త్రవ్వినమట్టి వెనుకటి ప్రదేశమునఁ జేర్చి, ఇరువురు లాంతరు పట్టి కొనుచుండెడి చీఁకటిగములవలెనే మేమును చిన్నవోయిన మొగములతో నింటిమొగము పెట్టితిమి.

౬

ఇంకఁ జెప్పవలసినదేమున్నది? సొమ్ములంతయు దొంగలు కొల్లగొనిన నప్పటివలె, ఆ దినమున మా యింట నందఱును విషణ్ణవదనులై యుండిరి. నేను మాత్రము పూజ్యులగు మా పూర్వికులు లోఁగిన యీ రాగిగొట్టమున కభిషేకము చేసి విధ్యుక్తముగ దానికిఁ బూజా పురస్కారము లొనరించి, పిమ్మట దానిచీల లాగఁదీసి చూచితిని. చిన్న రాగితీఁగచేఁ గూర్చఁబడిన రెండు రాగిరేకు లందుఁ గానవచ్చెను. ఆరెంటింటి మీఁదను ఈ శ్లోకపాదములు చిత్రింపఁబడియుండెను:—

"ఆశా పరమం దుఃఖం"

"నిరాశా పరమం సుఖం"



మడిలోనున్న నా చేతినుండి చివాలున ఆ రాగి రేకులజతి నూడఁబెఱికి, నా చిన్న కూఁతురు "ఈలీఁగ వెండి దైనను, తమ్మెట్లు చేయించుకొందును సఖీ!" యని దైన్యమున విలపించెను. ఏవేమనుకొన్నను, నేను మాత్రము చిగులుపడక, మహైశ్వర్య సంపన్నుఁడైన మా పూర్వికుఁడు సాహసమున తన ధనరాసులు దానధర్మములకు వినియోగించి, తన యమూల్యానుభవమును మాత్రము వంశమువారికి శాశ్వత కట్నముగ నొసఁగె నందు కెంతయు కృతజ్ఞుఁడనై, ఈ కార్యసాఫల్య విషయమై నా ధర్మము నే జేసి ధన్యుఁడనైతినని యుప్పొంగితిని. నేటికిని దేవతార్చనా సమయమున నే నాపవిత్రపేటికను భక్తిశ్రద్ధలతో పూజించుచున్నాఁడను. మనపు పూర్వులొసఁగు కాంచనాదులు క్షణభంగురములు; వారు చేసెడి ధర్మోపదేశము మాత్రము శాశ్వతజీవము గలిగి తదనుసారులకు వారలను తప్పక తరింపఁజేయును.

దశకంఠరావణతత్త్వము

శ్రీ విక్రమదేవవర్మ గారు

పదుగురి గొంతులపగిది ధ్వనించుటన్ దశకంఠరావణ నామ మబ్బె
నగముపేరనుగూడ జగమున వాడుటన్ దశకంఠ యని రావణా యనుచును
బిలువంబడుచు నుండ నల కంఠపర్యాయము లగు గ్రీవాకంధరలును జేరెఁ
దరువాతఁ బదితల లిరువదిచేతులు కల్పించినాఁ డాదికవివరుండు
గానిచోఁ బాదయుగ మంత కాయభరము- మోయఁగల్గెనె? యటువంటిబూచిఁ గనిన
జనని మని మతి పిల్లలం గనెనె జగతి? -నట్టేఁడు జనించిన నపుడ గిట్టకున్నె?

విమానం

భమిడిపాటి కామేశ్వరరావు గారు

కొంతకాలం కిందట ఓ విమానం రాజమండ్రీ వచ్చి గోదావరిలో దిగింది. ఇటీవల ఓ కోడా విమానాలువచ్చి గోదావరి తిప్పమీద వంతెనకి ఉత్తరంగా దయచేశాయి. వెనకటిది జలంమీంచి ఎగిరేదికాని, ఈ రెండూ భూమిమీంచి గాంబంధుల్లాగ ఎగిరే రకం. అసలు విమానంలో దేవతలు షైటాయించవలసిందిగాని, తీరా చూస్తే కార్లే ఉన్నారు. వర్ణసామ్యంబట్టి కార్లు దేవతలేగా మరీ! ఆమాటకొస్తే విమానం ఎవరెక్కిన వారు నెత్తిమీది వారే అవుతారు. ఆ వచ్చినవారు వ్యాపారంమీద వచ్చినవారవడంచేత, ముందు రాజమండ్రీలో దిగుదామా, బెజవాడలో దిగుదామా, 'విశాఖపట్నములో దిగుదామా, అనంతపురములో దిగుదామా, ఖాళీవాడంలో దిగుదామా అని గుణకారాలు ప్రారంభించుకోలేదు. వేర్వేరు గుణకారాలకి ఏకఫలితం ఉండడం చాలా అరుదు అనో, దీర్ఘాలోచనమీదట విమానంకంటె ముందు వ్యాపారమే ఎగిరిపోతుందనో గావును- ఏదో ఏర్పాటుమీద వీలు చూసుకుని వారు రాజమండ్రిలో దిగేశారు. విమానం ఆకాశంలో వెళుతూన్నప్పుడు జనం చూస్తోచ్చినందుకు మాత్రం వీరు టిక్కెట్టు పెట్టలేదు. అది నేలమీద వాలి ఉన్నప్పుడు దాని దగ్గిరికివెళ్లి దాన్ని పరకాయించడానికి ఓ పావలా టిక్కెట్టు నిర్ణయించారు సర్కస్ జంతువుల్ని చూడడానికి వీలునుబట్టి ఓ అణా పెట్టినట్టు. ఇదిగాక, చిన్న ఎగురుకి పదిరూపాయలూ, పెద్ద ఎగురుకి పాతికరూపాయలూ, ఇంకా కావలిస్తే దామాషాయాని మైలుకి రెండున్నర రూపాయలూ-రేట్లతో వీరు చాలా మందిని ఎగరేసి, తిప్పితిప్పి నేలమీద దిగవిడిచారు. చిన్న ఎగురు అయిదారు నిమిషాలు; పెద్దది పది పదిహేను — టిక్కెట్టురూపాయలు లెక్కచూసుకున్నంత సేపులేదు. దిగింది లంకమీద గనక పడవలకీ స్టీమరుకీ కొంత తీసె తగిలింది. జనం తీర్థానికి ఇంత రద్దీగా వెళ్లరు. వెనక ఓలంకమీదికి దిగంబర స్వాములవారు వేంచేసినప్పుడు స్త్రీపురుషులు ఇంతకంటె భక్తితో వెళ్లినా, ఇంత తప్పనిసరిగా ముడుపు చెల్లించలేదు.

కొత్త పరిస్థితుల్లో, ధనంకంటే సాహసమే ముందుకొచ్చి పడుతుంది. అందుకని చాలాడబ్బున్నవాళ్లు, పొడుగుపాటి బేరాలుచేస్తూ ఆగిపోగా, సాహసులు— (వీరిలో కొందరు అణాగిళ్ల మాత్రులు) మొదట్లోనే ఎక్కి షికారు తిరుగుతొచ్చారు. స్త్రీలు కొద్దిమంది మాత్రమే ఎక్కవచ్చారట. ఒక ముసలమ్మ తన ప్రాణానికి తెగించి కర్రతోసహా ఎక్కిందట. ఆ "ట్రిప్పు" లోనే ప్రమాదాలువచ్చి ముసలమ్మలు పోరు గదా అనే ధైర్యం కొద్దీ, ఇద్దరు ధీరులు దెబ్బలాడి ఎక్కారట. లంకమీదికి వెళ్లలేనివాళ్లు, విమానం ఊరుమీద తిరిగేటప్పుడు బయలుదేరే హోరుకి ఇవతలికి వచ్చి పైకిచూసి సంతోషించేవారు. అనగా, విమానం పూరేగ వచ్చేసరికి జనానికి ఊర్ధ్వదృష్టీ, ఊర్ధ్వశ్వాసా బయలుదేరాయి. ఇది ఎన్నిసార్లుచూస్తే అంతేసునతి అనుకుంటారని గావును, "అబ్బో! నేనెప్పుడే పరోమాటు ఇదిచూడడం!" అని కొందరు బడాయి కొడుతూండేవారు. పాలకొల్లుకేసి ఇది సబురు తిరిగేటప్పుడు ఇది ఒకగ్రామం మీంచి పోతూంటే, అక్కడ తద్దినం జరుగుతోందిట; భోక్తలు భత్యాలు విరుస్తున్నారట, కర్త పారణ కలుపుతున్నాడట, ఈవిమానపు హోరికి యజమాని వీధుల్లోకి ఎగడి పక్షివటుగా ఎగిరిపోతూన్న విమానాన్ని చూసి, పితృదేవస్థానంలో కూర్చున్న గోపాలాన్ని రెక్కలంకించుకుని మొర్రో మొర్రో అంటూండగా చేతిలో గారెపళ్లెంగా ఆయన్ని వడివీధిలోకి ఈడుస్తూ, "ఇంకా చూస్తావేమిటి గోపాలం, ఎగిరింకా! తద్దినం మళ్లీ వచ్చేదే" అని కసురుకున్నాడట. ఇది అశాస్త్రీయం అంటే ఏంప్రమాదమో అని మంత్రం చెప్పేఆయన, "ఇక్కడికి మీనాన్నగారి ఆత్మకి విమానదర్శనం చేయించారు, ఏమి పితృభక్తి" అని మెచ్చుకున్నాడట. అల్లాగా, అందరూకూడా ముందు దీన్ని చూసి, తరువాత మరోపని చేసుకునేవారు. ఇది ఒక అమ్మవారైపోయింది. దాని ధ్వనిలాంటిధ్వని ఏది వినబడ్డాసరే, జనం ఇవతలికివచ్చి చూడడం పరిపాటై

పోయింది—రాజా రాజవీధిని ఏగుదెంచుకొంటే పుర స్త్రీలు ఏపనిలో ఉన్నవాళ్లు ఆపట్టుగానే వచ్చి అతణ్ణి తొంగి చూశారని ప్రబంధకవులు వర్ణించినట్లు ఇంట్లోంచి విమానధ్వని విని కొందరు కొందరు తెరువీధిలోకి వచ్చేటప్పటికి అప్పుడే అది తోకముడిచేది. ఇతర ఊళ్లనించి కేవలం ఈపనిమీదే ఇక్కడికివచ్చి "వేరేవ నుండీ వచ్చాం లెండి" అని జబాయిస్తూండడంకొంతనుంది. రెండు మూడురోజులు గడిచేసరికి ఊళ్లో విమాన విశేషాలు విజృంభించాయి. "మనుష్యుల్ని అందులోకి ఎక్కించి గానుగెద్దుకి కట్టినట్టు కళ్లకి గంతలు కడతార్ట, ఏమీ కనిపించదుట, అల్లాంటప్పుడు ఇహ ఈ రకంవారీగాళ్లు ఎక్కి ఏం లాభమో!" అని ఒకరు. "మనిషిని తోలు పటుగా బెట్టి బిగదీసి రెక్కలు విరిచి విమానపు రెక్కలకి కట్టేస్తారట" అని ఒకరు. "పైకి వెళ్లడం అంటే పైకి వెళ్లడమే. ఎక్కడిమాట! ఈ ఎక్కేటీసులు విల్లురాసేసి మరీ ఎక్కడం మంచిది" అని కొందరు జాగ్రత్తపరులు. "ధనిష్ఠాపంచకాలు చిక్కు లేకుండా కాస్త ఏకాదశి లాంటిది చూసుకుని ఎక్కడం వల్ల మోక్షంకూడాను" అని కొందరు భక్తిపరులు. "ఇది ఇంతాకా మాయింటి మీదించే వెళతా—దానికింద చెక్కినక్షత్రాలు కూడా చదవడానికి వీలైంది. నేను ఇహ ఎక్కి దల్చుకోలేదు" అని ఒక వర్తాపురుషుడు. "కళ్లు మరీ చురుకుగా ఉన్నాయి, నేను పగంరేట్లు అయింతరవారిగాని ఎక్కను" అని ఒక చేరగాడు. "ఇది దిగిన లంకమీద ఇన్స్యూరెన్సు కంపెనీ ఏజెంట్లు మకాంచేశారట, పిల్ల సంవత్సరాలు ఇరై పోయా, ఓపూయిత్యంపడాను! నా ఎడెంకన్నా అదురుతోంది నేను రాను బాబూ!" అని ఒక శకునప్రధాని. "మొన్న ఓకోమట్లబ్బాయి విమానం ఎక్కి అదికదలలో యేవేళకి ధర్మునజోక్యన్నాట్రమ్యకూ వంత పనిజరిగేదట. ఎందుకొచ్చింది!" అని ఒక ధైర్యశాలి. "ఆజోక్యడింతో తెమల్లేదుట" అని ఒక జోకిలిఅబ్బన్న. "అంచేతే ఆ అబ్బాయి దగ్గిర మరి పది రూపాయలు వసూలు చేశారట" అని ఒక ప్రత్యక్షవాది. "తుదకొగ్గి నేలమీద కాలెట్టిందాకా నమ్మకం లేదుట. ముందేడబ్బివ్వడం దండగేమో!" అని ఒక గడసరి తనస్నేహితుడికి సలహా ఇవ్వగా, ఆస్నేహితుడు, "అల్లాగనక జరిగితే తరవాతే ఇస్తానంటాను ఎంకేస్తారేమిటి?" అన్నాడు.

రాజవీధిని పోతూన్న విమానాన్ని మెడసాగపెట్టి సరకూ చూసి, ఒక బాటసారి తనపక్కనున్న పెద్దమనిషితో, "ఏమండీ అయ్యా! పైకి వెళ్లేసరికి గాలి మారడంవల్ల ఎవరికో మూగాడికిమాటలు వచ్చాయంటున్నారు. ఏమిటి మీ ఊహ?" అన్నాడు. అంటే ఆ పెద్దమనిషి, "ఏం? మీయింటో ఎవరికేనా మూగా?" అన్నాడు. అందుకు బాటసారి, "మరేనండి, మా యింట్లో దానికే" అని జవాబు ఇచ్చాడు. ఆపైని, పెద్దమనిషి, "అదృష్టవంతులే. ఇహను ఆదుర్దా ఎందుకూ?" అన్నాడు. బాటసారి, "నయం అవుతుందంటారా?" అని అడిగాడు. పెద్దమనిషి, "ఏమోగాని, టికెట్టుభాగ్యానికి పాతికేసి వసలదంవల్ల తీరిన రక్తం మీకుకూడా పాటపోతుంది." అన్నాడు. ఈలాగ్గా చిత్తానుసారం వృత్తాంతాలు చెలరేగి పాకడం ప్రారంభించాయి.

తరుణం వచ్చినప్పుడు ఉపన్యాసకుడు అమాంతంగా మొలుస్తాడు. ఎల్లాగో సందుచేసుకుని ఒక సందర్భములో వెంకయ్య అనే ఒకాయన విమానాన్ని గురించి లెక్చరు కొట్టాడు! "ఇప్పుడంటే ఎవరో ఆకాశపు ఘటాలు 'ఈరి పేస్', 'ఈరి పేస్' అంటూ ఎగబడుతున్నారు గాని, మనపూర్వంతానిది లేవుటండీ? పెద్ద విమానాలన్నీ పురాణంలో లక్ష ఉన్నాయి. అదివి, విశ్వకర్మకి చాలా తీరుబడిగా ఉన్నప్పుడు అతడిచేత కత్తిలేని ఒక విమానరాజం బ్రహ్మచేయించాడు. ఆసంగతి కుబేరుడికి తెలిసి వచ్చేసరికి అతను బ్రహ్మగారింటికి వెళ్లి అభోజనం పడుకుని అతని దగ్గిర్నించి అది కాస్తా పట్టించుకు వక్కాపోయాడట. ఈమాట రావణాబ్రహ్మ విని కుబేరుణ్ణి పక్కలు విరగతన్ని అది తనింటికి పట్టుకుపోయాడట. లంకలో ఆంజనేయులవారు చూసింది అదేట. ఆరావణాసురుడి తలకాయ లొంగక చివరకి వాడి హృదయం చీల్చిన తరువాత రాములువారు సీతామ్మవారితో కలిసి దానిమీదే అయోధ్య వెళ్లారట. 'మళ్లీకావలిస్తే కార్డు వ్రాస్తాం పో' అని రాముడు అన్నమీదట పోదముడు లేకుండానే అది అలకాపురం నిష్క్రమించిందట.

అదీగాక, పకలలో కాలలోనూ ఉంటూండే జట్టీలు తెలుసుకుంటూవడానికి నారదులవారికి బ్రహ్మగారు ఓ విమానపు లైసెన్సు మొదట్నించీ పారేశారట—(కొడుకు గనుక మామూలు లంచం లాగకుండానే ఇచ్చారట ఆ లైసెన్సు మాత్రం). ఇంద్రజిత్తులవారు మాయ చేశారంటారుగాని విమానంమీంచేట యుద్ధం గావించింది. పూర్వం ఒక హింమారాజుతో ఒకయవనుడు పేచీపడి, తరవాత మైత్రనిమాటలుచెప్పి ఆరాజుని విమానపుసి కారు చేయిస్తానని పైకి కొట్టుగెళ్లి, విమానం మూంచి వేగంలో ఉన్నప్పుడు రాజుని శిఖ్ఖముక్క గిరవటేసినట్టు కిందికి గిరవాటేశాడట. వెనక మరోకరాజు పెళ్లానికి పురుడురోజులట, ఆవిడ అక్కడికి చాలాదూరాన్ని ఉన్న ఒకచోటికి వెడితేగాని నీళ్లాడనని కూచుందిట, ఆమట్టున అతి వేగంగావెళ్లే వాయువిమానం కట్టి ఆవిణ్ణి ఆప్రకారం చిటికెలో తీసుకువెళ్ళవలసిందిగా ఆరాజు తన ఆస్థానశిల్పుల్ని ఆజ్ఞాపించాడట: భోజుడు వర్ణించినదాల్లోకూడా ఏజంతువు ఆకారంలోనైనా సరే విమానం నిర్మించవచ్చునిన్నీ, ఇనుపగుళికలో పాదరసం ఎక్కించి దాన్ని వేడిచేస్తే యంత్రం పైకివెళ్లి, వేడితగ్గిస్తే కిందికి చేరుతుందనిన్నీ ఉంది. వెనకట్లో మనవాళ్లు! సామాన్యం అని చూస్తున్నారా ఏమిటి? హేం."

ఇల్లా, చాలామంది వెనకచూపుచూసి హిందువుల పూర్వప్రతిష్ఠ చెబుతూండగా, కొన్నికొన్నీ చోట్ల, విమానం ఎక్కివచ్చినవాళ్లకీ ఎక్కని వాళ్లకీ సంభాషణలు జరుగుతోచ్చాయి. విమానం ఎక్కినవాళ్లల్లో ఎవడైనా ఇతరగ్రామం వనుండి వెళ్లివస్తూడు అతగానిని ఓ పెద్దకథానాయకుడుగా కట్టి జనం విరగబడి చూడరావడం జరుగుతోచ్చింది—అతను అదెక్కివచ్చరవాత అతని ముఖంలో ఏమన్నా మార్పు ఉందేమో అన్నట్టు. ఒక్కొక్కప్పుడు ఒక్కొక్కణ్ణి ఇల్లా మోస్తూంటారు లెండి. ఇదివరదాకా మోటారుడ్రైవర్ని చక్రధరుణ్ణి చూసినట్టు చూడలేదూ? ఇప్పుడంటే ఇల్లా అయిపోయిందిగాని, ఇదివరదాకా బి. ఏ. లని సరస్వతీవిగ్రహాలని పొగడలేదూ? అల్లానే ఇదీగావును. విమానం ఎక్కినవాడు కొండయ్యఅయిపోతే, ఎక్కనివాడు నేలయ్యగానే ఉంటాడు.

అల్లాంటివారికి ఈదిగువ ప్రసంగంలాంటివి నిరంతరంగా జరుగుతోచ్చాయి:—

నేలయ్య—తమరు మహా ఎగురుతున్నారుట మన ఊరుమీద, నిజమేనా?

కొండయ్య—ఎవడా అన్నది?

నే—అదిగాదయ్యా, విమానంలో కొండెక్కారటగా! విశేషాలు!

కొం—మీకూ తెలిసిందీ, అప్పుడేను?

నే—తెలియకేంజేస్తుంది! ఆకాశసంభవాలు రహస్యంగా జరగవ్.

కొం—అల్లాగేమరి! నేనూ విమానంకి ఎక్కదర్శించాను, పదిరాళ్లు! అక్కడితోగాని తీరలేదు బులపాటం.

నే—ఎల్లాఉంది?

కొం—బాగానే ఉంది!

నే—అంటే?

కొం—ఏం చెప్పనూ? ఆకాశంలో ఎగురుతూన్నట్టుంది!

నే—ఏడిసినట్టేఉంది. అదికాదు, నీకు భయం వెయ్యలేదూ?

కొం—దానికేమిటి? అది, మనిషిని బట్టి ఉంటుంది.

నే—అహమం, కళ్లేనా తిరగలేదూ!

కొం—అదీ అంతే, కొందరికి అరుగెక్కి కిందికి చూస్తేనే కళ్లు పచ్చులుగమ్మి చెవులు గడియలడతాయట. ఎక్కడికి?

నే—కుదుపు ఏమాత్రం ఉంది?

కొం—కుదుపుకి మోటారుబస్సు ఫస్టు. విమానానికి ఆమాత్రం ఎక్కడిదిసింది? విమానప్రయాణం పడవ ప్రయాణముక్కంటె మెత్తన.

నే—అయితే, ఇది నేల ఏరీతిగా వదుల్తుంది?

కొం—మోటారులాగే నేలమీద ఓ అరమైలు పాకి ఆవేగంలో నేల వదిలి కిట్టేసి లేచిపోతుంది.

నే—అంతేగాని గాలిలోకి అట్ట గమ్మత్తు మని నిటారుగ్గా ఉన్న కోట్నించి ఎగరలేమా? ఇంకా వేసే కాలైతే!

కాం—సినయుల్ల విమానకర్తలు ఇంకా అంత మట్టుకి రాలేదు.

నే—సరేగాని, పైనించి చూస్తూంటే నేను కనబడ్డామా?

కాం—ఆ, సరీగ్గా నువ్వులాగే కనపడ్డావు. అంతాకూడా అల్లాగే ఉన్నారు. జంతువులు నువ్వులాగే ఉన్నాయి. ఇదివరకు నేను ఎరుగున్న బ్రాహ్మలూ అబ్రాహ్మలూ, హిందువులూ మహమ్మదీయులూ, పవిత్రులూ ఐశ్వర్యవంతులూ—వీళ్ల వయిరం తెలియకుండా కనిపించింది. పైకివెళ్లి కిందికి చూసేటప్పటికి భూమిమీద మానవులు పెట్టుకునే భేదాలు వారివారి చక్షువులకే అంతరించాయి. విమానంలోంచి చూస్తూన్నప్పుడు మానవుని అఖండత్వం, కిందికి చూస్తూన్నప్పుడు మానవుని అల్పత్వం కనిపించాయి. నేను చేతిరుమాలు కన్పించాను నువ్వు చూశావా?

నే—లేదుగాని, లోపల గాలి ఉంటుందా?

కాం—వెచ్చగా ఉంటుంది కాని, పక్కల్ని ఉండే అద్దాలు ఒత్తిగించి వేలుబయటికి పెడితే గాలి యొక్క జోరుకి వేలు తెగిపోతుందా అనిపిస్తుంది.

నే—సరేకాని, విమానం ఎక్కడేనా మనుష్యు తిరిగేటప్పుడు రామస్మరణ మంచిదంటారు, నిజమే?

కాం—కొంచెం ఒరుసుకుంటుందికాబోలు మరి, అందుచేత అల్లా అంటారు. కాని, ప్రతీయంత్రంకూడా మనుష్యులో అంతే. ఈయంత్రం నుంచి జనంయొక్క ప్రత్యేకత్వం ఏమిటంటే, ప్రమాదానంతరం శరీరమే కనపడదేమో అనుమానానికి తావివ్వడం దీన్ని అని.

నే—పోనీ మనవూళ్లో పెద్దభవనం ఎల్లా ఉంది?

కాం—అగ్గిపెట్టెలా ఉంది.

నే—పెద్దబావి ఏరీతిగా ఉండుకుంది?

కాం—సొయ్యిలాగ ఉంది.

నే—గోదావరి సంగతేమి!

కాం—భీముడిచేతులో ఉండే ధప్పళపు గంటె కాడలా ఉండుకుంది.

నే—లోపల జనం మాట్లాడుకో వచ్చా?

కాం—ఆ, చెవులో. సిల్లో వాళ్లకే అంతధ్వని వినిపిస్తే అందులో వాళ్లకి నిశ్శబ్దంగా ఉంటుందా? అందుకనే, దమయంతీ స్వయంవరానికి ఇంద్రాదులు బంగారు విమానాలమీద భూమికి వాలేటప్పుడు మేఘగర్జనలాంటి ధ్వని అయిందట.

నే—అల్లాయితే, విమానంలో పోతూన్న రంభా నలకూబరులమాటలు కిందున్న కలభాషిణికి వినిపించాయి అని సూరన్న రాశాడే? కోతలన్నమాట!

కాం—పూర్తిగా కొట్టలేరు. అందుకు సరి కారణం ఒకటి చెప్పాగా ఆలోచించి పట్టుకున్నాను. సూరన్న మాటికి అట్టేవెళ్లకు. అతను, కోహంచావో, గంధర్వుల్లో చూసో, పెద్దలవల్ల వినో రాసిన మానవసృష్టి మానవశక్తుల కాలు సిద్ధించలేమా నేను? భోజుడు చెప్పిన విమానాల మాట అతగానికి మనస్సులో ఉండి అల్లారాశాడేమో? వాటికి హారులేదేమో!

నే—సరే, వీటికేంగాని, నువ్వు ఎక్కిచూసావుగదా, భూమిగుండ్రంగా ఉండడంగురించి నువ్వు ఏమి "సెటిల్" చేసుకున్నావు?

కాం—ఏమో! ఈమాటు పూర్ణంగా చూడాలి.

నే—పోనీ, సూర్యుడు ఏపైజాలో కనిపించాడు.

కాం—నాకుకూడా పనిలేదనుకున్నావా ఏమిటి?

నే—(వాడు వెళ్లిపోతూండగా) ఒహో! ఎల్లాగ లేంసుమా! ఇదంతా నాకు తెలుసు. "పుష్పకైలంబులు బొమ్మ..."

ఈలాంటి ప్రశ్నోత్తరాలకి అంతులేదు. కిల్లెడాను గారైన మాన్స్లీహికెడొకడు తను విమానంలో తిరుగుతూన్న సమయంలో కృష్ణుడువచ్చే నాటకం ఏదీకూడా కింద జరుగుతూ ఉండదని తనకి తెలిసి ఉండడంవల్ల లాభం లేదని ఊరుకున్నాడటగాని, లేకపోతే గరుడుడుతో చెప్పేసి ఓ నిక్షేపణం చేసేసి ఉండేవాడట. "ఇక కొన్ని ఏళ్లల్లో జనం యావన్మందీకూడా ఎగిరిపోవడం రూఢి. ఈలోపల నే అన్నాను చూడండి!" అని ఒక కోతి

ఒక్కడు సిద్ధాంతం చేశాడు. "విమానం వచ్చిం తరవాత ఇక మోటారుకారుపక్కదుట్టుకు పోయింసన్నమాటే!" అని ఒక కారు ప్రియుడు దుఃఖించాడు. "ఈవిమానం తాలూకుకూడా కొన్ని ఇంగ్లపదాలు తెలుగులో చేర వలసి తెలుగు ఇంకాపాడవుతుందిగదా!" అని భాషా శ్రోత్రియుడు ఒకాయన అనుమానం చేశాడు. "సృష్టించిన ప్రామిసరీ నోటు కేసుల్లో ప్లీడరు సాక్షిని, 'ఆవేళ నువ్వు మీ ఊళ్లో ఉన్నానంటున్నావుగదా, ఆవేళే అంత దూరాన్ని ఉన్న ఊళ్లో సంతకం ఎల్లా చేశావు?' అని అడగలేదు ఇకమీదట" అన్నాడు ఒక కోర్టు గబ్బిలం.

చలనం జీవలక్షణం. గమనం ఇంకా ఎక్కువ జీవానికి తార్కాణం. గమనవేగం మరీ ఎక్కువ జీవానికి లక్షణం. గమనవేగాంతరం అతీతమైన శక్తికి చిహ్నం. జంతువులలో వేగంలేడిది, పక్షులలో మహావేగం వాన కోయిలది. అది గంటకి 200 మైళ్లు. మోటారుకారు యొక్క మహత్తమవేగం, ఇంతవరకు, గంటకి 207 మైళ్లు. వాయువేగం గంటకి 250 మైళ్లు (సుమారు). విమానం యొక్క మహత్తమ వేగం గంటకి 318 మైళ్లు. కాలం యొక్క ప్రాధాన్యమును గణించడం నాగరికతకు తెలుసును కాబట్టి అది ఎప్పుడూ వేగమే కోరుతుంది. బలం దేశాన్ని జయించగలదేకాని, వేగం దేశకాలాల్ని జయిస్తుంది. వేగసిద్ధికి యంత్రమే దిక్కు. ఇవకటి మాటలటుంచి, ఇప్పుడు యంత్రం హైందవేతరుల సొమ్ము. అందువల్ల, ఇతరులు గమనవేగంకోసం నిరంతర యత్నం చేసి, విశేషధనం వెచ్చించి,నూతన యంత్రాలు నిర్మించి, తంటాలు పడుతూన్నమాట నిజం. ఆయంత్రాలలో ఈ విమానం ఒకటి. ఇప్పుడు ఇతర దేశాల్లో విమానాల మీద పడకలు,భోజనాలు, అల్పాహార విందులు,పురుళ్లు, టెన్నిసు ఆటలు,యుద్ధాలు, జననష్టంకూడాఅవుతూన్న విలాసయుద్ధాలు — ఇల్లాగ్గా సమస్తమూ జరిగిపోతున్నాయి. ప్రస్తుతకాల హైందవులు మాటలు చెప్పుగుని గాలిమేడలు కడుతూంటే, నేటి ఇతరదేశీయులు గాలి ఓడలు కట్టుగుని మూడేసి వందలమంది ఒకేసారిగా ప్రయాణాలు చెడుతున్నారు. కాని, మనం ఇల్లా అనుకోవచ్చులెండి, "వాళ్ల దేశం ఇరుకు గనక వాళ్లు దేవుడా అని పైకి లేచిపోతున్నారు. మన దేశం విశాలం గనక — (కొందరు అను కుంటున్నారు) మనం కాళ్లు పారజాచుకుని పడుకోవచ్చు!" అని. ఏమైతేం, ఇంకా ఎక్కువ వేగం సంపాదించాలని ఇతరులు శ్రమపడుతున్నారు. గంటకి వెయ్యిమైళ్ల పైచిలుకు వేగం సిద్ధించితే భూప్రదక్షిణం ఒక్కరోజులో చెయ్యడం వీలుపడునుగదా అని కొందరు చూస్తున్నారు. ఇందులో ఖర్చు పడేటటువంటి "పెట్రోలు"విసర్జించి ప్రమాణాలు కూడా లేకుండా అయస్కాంతంతో పని జరిగేటట్టు కల్పనలు కొందరు చేస్తున్నారు. రాత్రికాలంలో విమాన ప్రయాణం వీలుగా ఉండేటందుకు కొన్ని మైళ్ల కాంతి స్తంభాన్ని నిటారుగా ప్రసరింపచేసేటట్టి వాయువుని ఒకాయన కనిపెట్టాడు. కొందరు ఉత్తర దక్షిణధ్రువాలదగ్గిరికి విమానాలమీద వెళ్లాలని చూస్తున్నారు. "అక్కడేముందీ, బావుకోడానికి! వీళ్ల మొహం! ఇంటో కూచోకూడదూ, ఏమో ఇంతతీట!" అని ఒక ముసలాయన కొట్టొచ్చాడు ఈసంగతి ఆయనతో చెప్పేసరికి. చాలమంది ఎవరెస్టు శిఖరం లాంటివి ఎక్కాలని చూస్తున్నారు. "వీళ్లు తీరాచచ్చి చెడి ఎక్కేసరికి, అక్కడ ఏ అయ్యర్ కాఫీ హోటలో ఉంటుంది. ఎందుకు వీళ్లకీ శ్రమ!" అని కొందరు దప్పరించేశారు. మరి కొందరు భూమి వదిలి పైకి ఎంతదాకా వెళ్లగలమూ అని చూస్తున్నారు. ఒకాయన నాలుగుమైళ్ల ఎత్తుకి వెళ్లే సరికి, అక్కడిగాలి పీల్చుకునేటందుకు చాలక, ఆయనకి ఉక్కిరి బిక్కిరి అయిందిటగాని విమానం మాత్రం ఇంకా ఎగబాకుతూనే ఉందిట. ప్రాణవాయువు సప్లైచేసేయంత్రం చేత్తో పట్టుగుని మళ్లీ ఎక్కిక మాననుగా అనుకుని ఆయన దిగి పోయాడట. వాయువులేని చోటకూడా విమానం వెళ్లగలిగినా, లేక గాలిలేనిచోట వెళ్లగల యంత్రం మరోటి ఏదైనా బయలుదేరినా, ఎప్పుడో ఒకప్పుడు మానవుడు ఇతర గ్రహాల్ని ఓ దెబ్బతీస్తాడు, అది ఆక్రమించుగోడానికి ఐరోపీయులంతా కొట్లాడు కుంటారు. ఆదెబ్బతోటి, నరుడికి గ్రహచారం వదలిపోయి, గ్రహాలకి నరచారం

పట్టుకుంటుంది. విమానోపయోగంతోటి మానవులకి గొంపకి భూమికి తారం అన్నంత అస్థిరలిపి పట్టుంది.

ఇది చుట్టు పక్కల సంగతులు. మనదేశంలో విమానపు రైస్త్యాలు ఇంకా ఆశ్చర్యాలు. హిందువులు ఇంకా కొంతకాలం తోకలిబండిల్లాగ నేల బారుగాకే బతకవలసిన వాళ్లలో సిక్లకి విమానపు రైస్త్యాలు ఇప్పట్లో కొరకవు అనుకని, టిక్కెట్టు కొను క్కుని కొట్టుతెచ్చిన అప్ప విమానం ఎక్కినపెట్టి, లేక, విమానం ఎగురుతూన్నప్పుడల్లా తెల్లపోయి చూస్తూ, మాటలలో మాత్రం, "మామా ఉండేవట. మా పకోడప్ప ముత్తాతకి ఇంటక్కని విమానం ఉండేదట. అందులో ఆయన ఓకారు ఎక్కేనాట్ట. వేసు మా విమానాలు ఎక్కేంతలోకెరు దూరాను మాపుస్తకాల్లో" అని చెప్పుకుంటూ మురిసిపోతూ, పిలిచిపట్టిన అన్నంగా కనిపిస్తోంది ఇవ్వాళ్లకి. (1౽-9-28)

ఉభయభాషాప్రవీణ మిన్నికంటి గురునాథశర్మగారు

చెఱకు

నఱుకంగా నగుఁ దుండెముండెములుగా నత్వత్స్వరూపం బటన్
గఱకుం గానుగ నైనఁ గావలయు నిష్కారుణ్యతం గాదిచో
చెఱకా! బెల్లము వెట్టు మందు సరుఁదుం జేసాఁపఁగాఁ బెట్టుదే?
వెఱపుం గొల్పినఁ గాక సామమున నుర్విం గార్యముల్ సాగునే?

ఒరులకుఁ గాఁగ బాధపడుచుండి వికారశరీర మైన ని
న్నరసిన వాంఛనీయ మయి భంగములందును గూడ మాధురీ
స్ఫురణము పూని పొల్చెదవు పో! చెఱకా! మరుభూమి వృద్ధినిం
దొరయుచ టన్న నెవ్వరిది దోస? మహాత్మలు నేల దమ్మెడిన్.

భళిరే! ఇక్షువ! స్వస్వరూపమున సర్వప్రాణులం బ్రోతువన్
పలుకట్లుంచు, కఠోరచిత్తులు నినుక్ బాధించుచున్నన్ దినో
జ్జ్వల రూపంబును, ఫాణితాకృతి గుడాంచచ్ఛర్కరాకారముల్
వెలయం దాలిచి మేలు సేసెడి భవద్వృత్తిం బ్రశంసింపెదన్.

ఓరి శూన్యహృదయ! త్వ-క్సారా! నేఁగూడఁ దుంగకాయుఁడ నని ఫీ
నీరంధ్ర మ్మగుమంత - స్సారము గల చెఱకుతోడ జగడంబటరా!

కట్టెడి వల్వ చెయ్యులకుఁ గారణముల్ గనుపట్టకుండఁగా
అట్టి రసార్ద్రచిత్తునకు, నట్టి మహోన్నతభావశీలికిన్
బుట్టుకఁ దొట్టి మానవసమూహసపర్యలఁ జేయునట్టి నీ
కొట్టిడివట్టులో చెఱకు! యొక్క ఫలంబును నీయఁడా యొగా!

పాప మితరులఁ బోరుగువారలం జూచి యర్కైన ఫలము గల్గనన్న యాన
చే "రసాల" మన్న పేరుఁ దాల్చితి వట్టులైనఁ గూడ ఫలము నందవైతి.
(అనవిపూలు)

౧

అక్బరు పాదుషా ఉద్యానవనము

[అక్బరుసమక్షమున గాయనీగాయకులు పాడుచుందురు. తాన్సేను ప్రవేశించును.

తాపున రసాలముపై కోకిల కూయును.]

అక్బరు

ఓయువకుఁడా! ఎవరవు నీవు?

తాన్సేను

రసికవతంసులు పాదుషావారిని దర్శింప వచ్చిన యొక గానకళార్చకుఁడను.

అక్బరు

నీ పేరేమి?

తాన్సేను

నన్ను 'తాన్సేను' అందురు.

అక్బరు

ఓహో!నీవేనా! —ఏదీ, నీనైపుణ్య మింత చవిచూపుము.

[కోకిల కూయును.]

[తాన్సేను పాడును. సభయంతయు పారవశ్యమున మున్గును.]

'ఏ యమృతపుఁ లోఁతు తెలిఁగె నీ యుపవనముల్
ఈరోడ కోటికలువు లోలుక త్రావయు కవనముల్
కనుమాఁటలపడియు పడవ్రు నసువారిము లోపలనడర
తనినోయివ మనసు తపియు తడవ తపనముల్
అందమ్ములు తావిగరులు వక్కాణపుంగులుపుఁదములు
విందు లోలయ వినుతించెడి విభునరు వోకవిక్.'

[విశ్వజ్యోతి]

అక్బరు

(గద్దె దిగి, తాన్సేను చేతులు పట్టుకొని) గాయకాగ్రగణివై నాయాస్థాని నలంకరింపుము తాన్సేన్!

[కోకిల కూయును.]

[తాన్సేను స్వీకారము చూపును, కోకిల ఎగిరిపోవును.]

అక్బరు

ఓ ధన్యుఁడా! నీగురు వెవ్వరు? నీగానమే యింతమధురము: నీగురుని గాన మెంతలలిత మోహనమో కదా! నీగురు వెవ్వరు?

తాన్సేను

హరిదాసస్వామి మా గురువు. వారు బృందావన ప్రాంతమున వసింతురు. వారి కీలోక మలఁతి. వారి గానము స్వర్గతుల్యము.

అక్బరు

నా కానందము గూర్ప నోల్లరా వారు?

తాన్సేను

దేవా, యెట్లు?

అక్బరు

ఇట నేతెంచి.

తాన్సేను

దేవా, అది వీలుపడదు. ఒకరాజు నానతి కడఁకువ దాల్పని యమేయ ప్రాభవము నా గురునిది.

అక్బరు

నేనే వచ్చిన?

తాన్సేను

అట్లయినను సందియమే ప్రభూ! రాజదర్శన మాతపోదర్పమును రెచ్చఁగొట్టఁగలదు.

అక్బరు

మారువేసమున నీ బానిసగా వచ్చిన?

తాన్సేను

చక్రవర్తీ!—ఉపాయాంతర మగపడదు!

2

బృందావనప్రాంతము

పచరుచెట్లు, పూఁదీవలు నలంకరించిన

యమునాతట వనప్రదేశము

[తాన్సేను, సేవకునివలె గుఱ్ఱమును నడిపించుచు అక్బరును వత్తురు. ప్రశాంత విశాలదృష్టితో శూన్యముఁ జూచుచు నిలిచియున్న హరిదాసస్వామి పాదముల కిరువురు వ్రాలుదురు. ఆతఁడు వారిని దీవించును.]

తాన్సేను

(అంజలిబద్ధుఁడై, తల వంచి) సృష్టికంతకును జీవనమైన తమజీవనామృత పూరమున నాకొక మునుక లభించినది: ధన్యుఁడను. పాటతీవుల కలరి ప్రకృతి సాఁగిలి మ్రొక్కు మృదుల పదపల్లవము లంటుభాగ్యము గలిగె, మరల నెన్నాళ్లకో!

[పాదము లంటును]

నాద నిధానము, రసపరిప్లుతము, ఈశ్వరుని వాత్సల్య ప్రవాహ మన వెలయు మధుర గానము మరల వినవలచి వచ్చిన యీ యంతేవాసి నన్నుగ్రహింపుఁడు.

హరిదాసస్వామి

(అక్బరుదెసఁ జూచుచు) అక్బరు వేఱొక వేసమున వచ్చిన నాయాత్మ ప్రసన్నము గాకుండెడిది. ఆతని వినయము నచ్చినది. వచ్చినకోర్కె నెఱవేఱఁగలదు.

[నిండైన నిశ్శబ్దత ప్రబలును. కొంతవడికి జుమ్మను తుమ్మెదరొదవలె నొక యుచ్చైస్స్వర నాదము వెలువడును. స్వామి కంఠము 'మాల్కోసు' రాగ మాలపింపఁ దొడఁగును.

యమునాతరంగిణి ఆఁగిపోవును. ఆకసము నిర్మల మగును. పెనుగాలి సన్నగిలిపోవును. పిట్టల పాటలు సద్దణఁగిపోవును. అడవిజంతువులు స్తబ్ధములై పోవును. అక్బరు తాన్సేనులు మైమఱచిపోవుదురు. హరిదాసస్వామి నేలిసేరి లేలి, అదృశ్యుఁడై పోవును.]

* * * *

అక్బరు

ప్రకృతిని శాసించినారు - యథార్థముగ చక్రవర్తి వీరు!

[తాన్సేను గుఱ్ఱమును నడపును; ఇరువురును వెడలి పోవుదురు.]

3

అక్బరు జనానా

[నాట్యము]

'నీ దరహాసితము నిలుపు పాలపుగన
మనమున మెఱసెను రాజిలుపుల్
జిలిబిలి పలుకుల జిలుఁగు వెలుఁగులో
జలజలజల స్రవి మలఁగి చనుల్
(ఝణ ఝణ ఝణ ఝణ ఝణాం) ప్రియా! శ్రీ
గ్గుణగణగానము సంబర మౌ
ఫణి ఫణా రుచిర మణిగణార్చులవలె
ఆనఁగి మునఁగి తోఁచారు లికుజ్
(తకథై తకథై) లీలా లలితా!
మధుర విలసన మురాకలితా!—నీ
లాలన పాలన ఖేలనములు హృదిఁ
గలయఁగఁ బులకలు నిలుపఁ బ్రియా!

చిఱు వెలుంగులకు తెరఁగలు కట్టెను
చిఱు చిఱు వెలుంగుల లలితల విరులవలె
నీ యుపాంగముల నిరతము సరసర
ప్రగాయప్రకీలలు పాఱుచుగా!
ఇలఁ గల మృదు కోమలతలు సకలము
తీవ్రశిఖలు నీలోనన్
కరఁగి కరఁగి రొయిదె తెలుఁగక యాడెదు
చిఱుతెకన్నియలు కే కే కే

[తాన్సేను గాయకబృందముతో ప్రవేశించును.]

అక్బరు

తాన్సేన్! మీ గురుదేవులవలె నొక్కటి పాడుము.

[తాన్సేన్ 'మాల్కోసు' పాడును.
అక్బరు-తక్కిన సభాసదులును పరవశు లగుదురు.]
[నిశ్శబ్దత]

అక్బరు

మీ గురుని వలె నంతటి యానంద మేల కూర్పవు?

తాన్సేను

హుజూర్! నేను మీ కొఱకై పాడుదును. నా గురువు పరమేశ్వరుని కొఱకై పాడును.

అక్బరు

తాన్సేన్! 'దీపక' రాగము పాడుము.

తాన్సేను

దేవా! అది అగ్నిమయము, క్షమింపుఁడు.

అక్బరు

ఆ చిత్రము చూతము, పాడు!

తాన్సేను

ప్రభూ! అది విషోపానము!

అక్బరు

వినను వినవలతును.

[తాన్సేను గురునిఁ దలఁచుకొని 'దీపక' రాగము పాడ మొదలిడును. పైని వ్రేలాడుచున్న గుబ్బలలోని వత్తులన్నియు వెలిఁగి, కాంతులు చెక్కుల కపోలముల ప్రతిబింబించును. క్రమముగా తాన్సేనుహృదయమున వహ్ని రగిలి బొబ్బల మంటలు వెలువడును.]

తాన్సేను

ఓహో! ఇది సౌందర్య దేవతయా, ప్రళయ దేవతయా!

(పడిపోవును.)

౪

నదియొడ్డున నించుకదూరముగ నొక బావి

[తాన్సేను మంటలతో వచ్చును. నగరస్త్రీలు బిందెలతో నదికి నీళ్ళకు పోవుచుందురు. కన్య మీరా తన చెలికత్తెతో తోఁటలో నరయాంచు స్నానమాడి పిదప బావికడకు వచ్చును. చెలికత్తె మీరా బిందె నీళ్లతో నింపును. తాన్సేను బావికడకు వచ్చి నీరిడుమని వేఁడుకొనును. మీరా జాలితో నతని చాఁచిన దోసిట నీరు పోయును. మంటలకు జడిసి చెలికత్తె మీరా చీరలకు లాగఁబోవును. తాన్సేను మీరా సౌందర్యము నచ్చెరువుతోఁ గాంచుచుండును. మీరా దల్లడిమాడ్కిలతో ప్రత్యుత్తర మిచ్చుచుండును.]

చెలికత్తె

(తత్తఱతో) మీరా! ఇక్కడ జాగు చేసెద వేల? ఈతఁ డిట్లు మండుచున్నాఁ డెందుచేత?

మీరా

(జాలితో) 'దీపక' రాగాగ్నిచే మండు చున్నట్టున్నాఁడు, పాపము.

చెలికత్తె

ఐన నీవు 'మలహారి' పాడి శమింపఁజేయ రాదా?

మీరా

సూర్యునివలె ప్రకాశించుచున్నాఁడీ తేఁడు: చిన్నదానను, నేనేమి చేయఁగలను?

చెలికత్తె

భయములేదు మీరా! ఈతేఁడు సూర్యునివలె ప్రకాశించుచో నీవు చందమామవలె వెలుఁగుచున్నావు.

[తుద కామె పాడ నంగీకరించి మాతి మెట్లపైఁ గూరుచుండి, చెలికత్తె మెడకు చేతులు చుట్టి, 'మలహారి' ఆలపించును. తాన్సేను తన్మయుఁడై వినుచుండును. మేఘములు గవిసికొనును. ఉఱుము లుఱుమును. మెఱపులు మెఱయును. వాన కురియును. మంట లంతకంతకు చల్లారిపోవును.]

తాన్సేను

(మీరా యొద్దకు వచ్చి) తరుణీ! నీ ఋణము తీర్చుకొన నాకడ నేమియు లేదు. నా యీ ఆర్ద్రహృదయము మాత్ర మింక నీయదియే.

[మీరా సిగ్గుతో మెత్తపడి కండ్లు వాల్చును.]

చెలికత్తె

అట్లు పలుకు నేమి యతఁడు?

[తాన్సే నింకను దగ్గఱి మీరా చిన్నిపాద మంటఁబోవును. మీరా వినయమున వారించును. అతఁ డామె చేయి ముద్దుగొని తనయురమున నద్దుకొనును. మీరా సిగ్గుబరువున మొగ మావలికిఁ ద్రిప్పుకొనును. చెలికత్తె కంగారుపడి యఱచును. పౌరులు వచ్చి చూతురు.]

పౌరులు

ఋషికన్యవలె నుండు మీరాయే యిది!

మీరా బంధువులు

ఎంతపని!

[మీరా ఒకచేతితో మొగము గప్పుకొనును. చెలికత్తె ఒకచేత నామెను బట్టుకొని, రెండవచేత కోపముతో తాన్సేనును జూపును. పౌరు లాతని చుట్టు ముట్టుదురు. తాన్సేను పాఱిపోవును. ఇంతలో మఱికొందఱు వత్తురు. వా రల్లరు తాన్సేనును బాధింప సమకట్టుదురు. మీరా చెలికత్తెచేతులందు మూర్ఛిల్లును. ఇంతలో అక్బరు తాన్సేనును వెదకఁ బంపిన సేవకులు చేరుకొని పౌరులఁ బోఁద్రోలి, తాన్సేనును గొనిపోవుదురు.

[తెఱవెనుక మీరాను చెలికత్తె తీసికొనిపోవును.]

ద్వారక: శ్రీకృష్ణాలయము

[సన్న్యాసిని మీరా ప్రార్థన సలుపుచుండును.]

'నీ కంటికొనల నే చేరిన జా
లులె నా యెడఁద వెలుంగులు దేవా!
నీ యూర్పు కొన మునింగిన నా గా
నము తీపులు కావ్యగానము దేవా!
నీ తాఁకిన మధు నిర్భర మధురభా
వసుమము లివి యుప్పెనములు దేవా!
ఈ మలీమసపు టెడఁద యద్దమున
నీ యందము గమనింపుము దేవా!'

[తాన్సేను వచ్చును.]

'ఎటఁ జూచిన నీ యిద్ధ తేజమే
దోబూచుల కారతు లొలుకు దేవా!
కడు భూతికోటి గండురొదల నీ
నగు సుంతనము వినంబడు దేవా!
నీదు రూపులేని మహద్ద్యుతికి ను
పాధి వెదకు వెఱిభావము దేవా!
లోన నెలకొను వెలుంగుల చాయలు
వెలిఁ గని మది పులకించును దేవా!'

ఓయన్న! చలి యడంగెనె? - నీ యంగము స్వాస్థ్యముం గనియెనే? హర్ష
శ్రీయుతుండ వైతె? నా కిఁక - నేయానతి నిత్తు, వేగ నెఱిఁగింపఁగదే?

అనుటయుం గిరాతుండు వినయావనత మస్తకుం డై.

ఏ గతి నీ ఋణభారం - బీఁగెదనో సదుపకార మిట్లు సలిపి నా
యీ గండముఁ దప్పించితి - నీ గొప్పఁదనంబు నెన్న నేరఁ బతత్రీ.

ఈ చిదుగు లెట్లు వడసితి? - యీచిచ్చట లభ్యమయ్యె? నిందులకై నీ
వేచిక్కులఁ జిక్కితివో! - నీచాత్మకు నివ్విధిఁ గరుణింతువె నన్నున్?

జ్ఞానము నుపకారేచ్ఛయు - మానవగణమందె కాదు మఱియుఁ ఖగసం
తానమునందుం గలవని - నే నెఱిఁగితి నేఁడు నీపునీత చరిత్రన్.

కొంగరవోయిన నాన - ర్వాంగంబులుఁ దిన్నవయ్యె నలజడి యుడిగెన్
భంగంబు నందె నీతు విఁక - కం గోరికి నా కొకండు గలదు ఖగంబా.

నీకొలందిదే నెఱింగియు - నా కర్కశత్వం దలంచి నయభూషణ! ని
న్నీకోర్కి కోరఁ దొడఁగితి - నేకరణిన్ దీనిఁ దీర్చి కృపఁ జూపెదవో.

అనిన నక్కపోత మబ్బోయ కిట్లనె - నేల సంశయింప, నెఱుకుమిన్న!
ఎద్ది నీయభీష్ట మెఱిఁగింపు మద్దానిఁ - దీర్తు నిపుడ పొసఁగు తెరువ యున్న.

అనుటయు నతండు పారావతంబునకు.

వందన మాచరించి శ్రితవత్సల! యేమని విన్నవింతు మత్
తుందమునం దమందగతితోఁ జెలరేఁగె క్షుధానలంబు దీ
నిం దగురీతి నార్పి కరుణింపుము పెంపుమ నీయశంబు నే
మందును మేర కన్పడద, యాసకు నెన్ని విధాలఁ జూచినన్.

రవి నభోమధ్యసీమఁ జేరకయమున్న - వేఁట నడిగి తొల్లిటియట్ల వెడలఁ దలఁచి
కుడువకయ వచ్చితిం జల్దికూటినైనఁ - దుదకు నాకోర్కి తీవ లిట్లు తెగిపోయె.

“తా నొకరీతిం దలఁచిన - మానవు - దైవంబు వేఱు మార్గము ద్రొక్కున్;
దీని నెఱుంగుఁ” డటంచు ను - ధీనిధు లను పల్కు గుణనిధీ! వృథయగునే?

ఆదరమేదురబుద్ధిఁ - నా దీపము వెలుఁగఁ జేసినాఁడ విభుఁడు నీ
వో దీనబంధు! దీనిం - బ్రోది యొనర్పఁగదె యారిపోవక యుండన్!

అనవుడు వర్తిమని యొఱ - విని గుండె "గుభాలు" మనఁగ విహగము ధైర్యం
బును గోల్పడి గద్గదికా - స్వనమున నీరీతిఁ బల్కె శబరునితోడన్.

మా కూడును మాగుడ్డయు - మా కలిమియు మా కొలంబు మరియాద లవో
నీ కొలుక లేక యున్నవె? - యీ కోరిక నెట్లు తీర్తు నిత్తఱి నతిథీ!

ఏమొదఁ జిక్కిన మేఁతల - నామొదఁ గలిగించి యచట వచ్చుట మనుగుం
దోయములఁ ద్రావి గూటికి - హాయిగ నేతెంచుఁగద విహంగములెపుడున్.

ఏపూఁటకూటి విషయం - బాపూఁటన తలఁచుఁ గాని "యవ్వలిపూఁటన్
లోపంబు లేక గడపుట - యే పగిది" నటంచుఁ బుల్గు లెంచునె? చెపుమా.

ఏవేళ యెట్టిదో యని - భావంబున నెంచి గూటఁ బెట్టెదరా జే
కావలి యుంతుమె? మే మ - ప్పా విసవో, కసవో, మాదు బండారంబుల్?

తాఁ దిన "దేహి" యటంచను - పేదకు వడ్డింప నతిథిబృందమునం ద
త్యాదరము సూప నెల్లర - కాదరువై వెలయు నితఁడు హాలికుఁ డొక్కఁ.

ఎండకు వానకు జంకక - పండించిన ధాన్యమెల్లఁ బాఁతఱలందున్
నిండించి తినుచుఁ బెట్టుచు - నుండెడి కర్షకుఁడ ధన్యుఁ డూహింపంగన్.

అయ్యయి ప్రాఁకులకుం జని - తియ్యని పండులను ద్రుంచి తెచ్చుట కకటా,
యియ్యది జడికారుకదా - యెయ్యది కర్తవ్య మిప్డు దెలిసెగిం పవనా.

ఏదారిఁ ద్రొక్కినైనన్ - నీదు బుభుక్షానివృత్తి నెఱపనిచో నన్
గాఁ దంచు నింద సేయరొ - కో ధర్మాధర్మవిదు లకుంఠితరీతిన్.

కలరవరాజ మిట్టులు మొగంబున దైన్యము దోఁప నాఁకటన్
"మలమల" మాఁడుచున్న కసుమాలపు బోయకు విన్నవించి తాఁ
దలఁపున నివ్విధిం దలఁచె "దైవమ! యేవగ నీ విపన్ను నాఁ
కలి దొలఁగింపనేర్తుఁ? దగు - కర్జ మిఁకెయ్యది పూని సేయఁగన్.

ఇట్టులంబగు నాఁకంట నట్టుమెట్టు - నతిథికిం దగు నన్నపానాదు లొసఁగి
లేశమేనియు మే ల్నేయులేని యనద - బ్రదికి యేటికిఁ బుడమికి బరువుచేటు.

అతిథుల నాదరించి శరణార్థుల భీతిఁ దొలంచి దీనసం
తతిఁ గరుణించి బాంధవజనంబులఁ బెంచి రహించువాని నౌ
బ్రతుకు భవంబు వంశమును భాగ్యము భోగము యోగమున్ జగత్
త్రితయము మెచ్చు వానిని వరించెడు ముక్తివధూవతంసమున్.

కూట నెర లేదు; వేఁటొక చోటికిఁ - జని దానిఁ దేరఁ జొప్పడ దంచున్
కూటి కిటు దేవురించు న - నాటు హతాశునిఁ బోవర్చ ననుచితము గదా.

కావునఁ దప్పక నీనికి, నీ వలె - నాహార మిచ్చి డిందులకై యొ
క్కావంతయుఁ జింతింప క - నాఖిలభావంబుతో మదంగము నిత్తున్.

ఉర్విని బెక్కునాళు లిటు లున్నను గల్గుఫలం బదేమి? నీ,
చర్విత చర్వణంబ కద, సంసృతి; మిత్తియు వెంట నంటి తా
గర్వము మీఱ మ్రింగుటకుఁ గాచియ యున్నది భీకరాస్యమున్
సర్వము విప్పి; రేపయినఁ జావున కొల్లక డాఁగవచ్చునే.

మలభూయిష్ఠం బతిచం - చలమగు మేనన్ బవిత్ర శాశ్వతతమ కీ
ర్తి లభించు నింతకంటెన్ - గలదే లాభంబు, చక్కఁగాఁ దలపోయన్.

పరహితమున కెవ్వఁడు దన - శరీర మర్పించు నతఁడె శాశ్వతలోక
స్థిరవాసి యంచు ధార్మిక - శిరోమణులు సెప్పరే? విశిష్టచరిత్రుల్.

ఇట్లు నిశ్చయించి తన ప్రాణప్రయాణసన్నాహంబు నర్ధాంగికిం దెలుప నెంచి వాగురా
బద్ధుఁడై తన మొగమ్మునందె చూడ్కి నిలిపియున్న యిల్లాలిం జూచి.

ప్రేయసి! బోయవాంఛితము వింటివె? సీతం వడంపఁ గూటికిం
దోయిలి సాఁచె నీఁ డితని దుర్భరపుం గొదఁ దీర్చ కూటియుం
దేయశనంబు లేదుగద! యింటికి వచ్చిన విందు నిష్ఫలున్
బోయిన సర్వపుణ్యములుఁ బోవక నిల్చునొకో తలంపఁగన్!

అట్లగుట నిక్కి-రాతు నాహారమునకు-నప్పన మొనర్తు నాదు హేయంపుఁదనువు
వగవకుము నా వియోగంబు వగచి వగచి-పరమధర్మజ్ఞ! నీకుఁ జెప్పం బనేమి?

ఓ వనిత! బోయచే నీ-వీవిధమున నేని నమసె దిపుడో రేపో
కావున నా వెనువెంటన-నీవును రాఁగలవు నీకు వెగులింకేలా?

అస్మ దక్షిణద్వారాగళితాశ్రుకణము-లబల! నీ కెఱిఁగింతు నా యరుగునరణి
లలితలావణ్యముక్తాఫలంబులట్లు-చెలువు గుల్కుచు లేఁతపచ్చికబయళ్ల.

అనిన నప్పెంటిగువ్వ దుస్సహ దురంత దుర్దాంత భర్తృమరణ వృత్తాంతంబు నాలించి
వెనువెంటన.

అతిదుఃఖప్రభవంబును-ప్రతిబద్ధేంద్రియము నగుచు భాసిలు మూర్ఛన్
బతిమరణంబుం జూడక-స్మృతి చెడి పడియెన్ గృతోపకృతిచందమునన్.

అంత నమ్మగపావురం బిదియ యదనని తలంచి యతిథిం బాడఁగాంచి వానికిట్లనియె.

అన్నా! తోఁచె నుపాయ మొండు భవదీయ క్షుద్వ్యథన్ దీర్ప; నిం
క న్నీ విం చుకయుం దలంకకుము నా కాయంబు నర్పించి యా
పన్నున్ నిన్నలరింప నెంచితిఁ గృపాభావంబునన్ దీనిఁ గొ
మ్మెన్నం డే నిటువంటి వంటకము నీ కేరే సమర్పించిరే.

అని పల్కి.

తడయక మండునగ్గికిఁ బ్రదక్షిణపూర్వకమైన వందనం
బిడి భవబంధము ల్దెగ నొకించుక జంకును గొంకు లేక న
గ్గిడలను దేజిచూచి విహగంబు "శుభా"లను మంటలోపలం
బడె, వనవృక్షకోటి హిమబాష్పకణంబుల విజ్జ రాల్పఁగన్.

సర్వమలయాబ్జభవ కం-దర్పగురుప్రముఖ దేవతాగణ మ్మబ్బం
బేర్పడ మెచ్చ ఖగం బా-త్మార్పణ మొనరించె నిట్టు లతిథికి నదిరా!

(సశేషము)

చీనా జాతీయ ప్రభుత్వ విజయము

జయంతి వెంకట కిరీటిరావుగారు

ఇరువదేండ్లు ఏకదృష్టితో కృషిసల్పి, అంతఃకలహముల దిగవిడిచి, హోరాహోరిని పోరాడిన పిమ్మట చీనాయందలి జాతీయపక్షము ఉత్తర భాగమును గూడ జయించి, పికింగు నగరము నాక్రమించి జాతీయప్రభుత్వమును స్థాపింపగల్గెను. ఇంతవరకు అంతఃకలహములకు ప్రోత్సాహ మొసంగుచు, స్వాంతవ్యాపారముల సంరక్షణాపేరిట సైన్యములను సిద్ధపరచి ఆర్భాటముచేయుచుండిన విదేశ ప్రభుత్వములు ఇప్పు డీచీనా ప్రభుత్వమును గుర్తించి తా మిదివరకు అనుసరించుచున్న సంధిమరతులను మార్చుకొని, ప్రత్యేక సౌకర్యములను విడువవలసిన అగత్యము కల్గెను.

ఉత్తరదేశ దండయాత్ర

పికింగునందు 'మంచు'వంశీయ రాజ్యపరిపాలన అంతరింపజేసి ప్రజాపరిపాలన స్థాపించిన డా॥ సనుయటు సేనుగారి జాతీయపక్షము దక్షిణమున కాంటను నగరము కేంద్రస్థానముగ జేసికొని, సామాన్య ప్రజలయందు జాతీయ ప్రబోధము కల్గించి, కార్మిక కృషీవలుల సహాయము పొంది, యావద్దేశైక్యమునకును, ఏక ప్రభుత్వ సంస్థాపనకును ప్రతిబంధకముగనున్న ఉత్తరదేశ సేనానుల నోడించి, ఎన్నటికైన చీనాయంతటిని వశపరచుకొని జాతీయప్రభుత్వ సంస్థాపన మొనర్చి, విదేశీయ ప్రభుత్వముల నిరంకుశ చర్యలకు స్వస్తిచెప్పి, చీనా భాగ్యాభివృద్ధికి తోడ్పడవలెనను పవిత్రోద్దేశముతో కృషిసల్పుచుండెను. ఈ కృషి యంతయు నిదివర కీపత్రికలో మున్నొకసారి వివరించుట యైనది.*

కాంటను జాతీయ ప్రభుత్వముక్రింద మొదట దక్షిణ భాగమునందలి మూడు రాష్ట్రములే యుండెను. ఈ ప్రభుత్వ సేనానియగు చియాంగు కాయిషేకుగారు కడు నిపుణులు. వీరు ఉత్తరదిక్కునకు దండెత్తిపోయి క్రమేణ ముఖ్యనగరములన్నింటిని ఆక్రమించుకొనిరి. గత వత్సరమున వీరు అత్యద్భుత విజయమును బడసిరి. నిరుడు జనవరి మాసమున బ్రిటిషువారి స్వాధీనమునందుండిన హాంకో నగరము వీరి వశమయ్యెను. అప్పుడున్న బ్రిటిషు అధికారులు పురమును పూర్తిగ ఒప్పగించిపోయిరి. బ్రిటిషు ప్రతినిధియగు ఒమల్లేగారు కాంటను ప్రధానియగు యూజను చెనుగారు మార్చిలో నొక ఒడంబడిక గావించుకొనిరి. పిదప జాతీయ ప్రభుత్వ సేనలు నాంకింగు నగరము నాక్రమించినవి. నాంకింగు నాక్రమించినపుడు అప్పుడున్న బ్రిటిషు ప్రతినిధి కార్యాలయమును జాతీయ పక్షసేనలు ముట్టడిచేయుటలో బ్రిటీషు వారికి చాలనష్టము కలిగెను. కొందరు బ్రిటిషువారు కూడ చంపబడిరి. నాంకింగు దుర్ణయములవలన కలిగిన నష్టపరిహార విషయమున బ్రిటిషువారికిని, నాంకింగు ప్రభుత్వమువారికిని సంధిసన్నాహములు ఒక సంవత్సరమువరకు జరుగుచునే యుండెను. చియాంగుకాయిషేకుగారు నాంకింగునందు జాతీయప్రభుత్వమును స్థాపించి, యిక ఉత్తరదేశ ప్రభుత్వసంహారమునకు యత్నించుచుండిరి. హాంకో యందున్న అధికారవర్గమువారు జాతీయపక్షమునకు చెందినవారే అయ్యును, రష్యా కనుకూలమగు అతివాదుల తెగవారగుటచే హాంకో నాంకింగు ప్రభుత్వముల మధ్య చీలిజగడము బయలుదేరినది. ఇది యదనుగ గొని విదేశీయులు రెంటికిని వైరము పెంపొందింపజూచిరి. కాని అధిక సైన్యాధికారము గల చియాంగుకాయిషేకుగారి మాటయే నెగ్గెను.

నాంకింగునందు స్థావర మేర్పరచుకొనిన పిదప నింకను అధికబలము చేకూర్చుకొని వీరు ఉత్తరదేశముపై దండెత్తుటకు ఈవత్సరము ఏప్రిలుమాసమున ప్రారంభించిరి. షాన్సిరాష్ట్రి నాయకుడగు యను షియానుగారును, హోనాను నాయకుడగు ఫెంగుయు

* 1927 మార్చి, జూనుమాసముల "భారతి" సంచికలు.

సియాంగుగారును చియాంగుకాయిషేకుగారికి తోడ్పడిరి. ఉత్తర భాగమున పీకింగు నగరాధికారమునందున్న మంచూరియా నాయకుడగు చాంగ్ ట్సొలిను సేనాని వీరి ముఖ్యశత్రువు. ఇతనికి జపాను ప్రభుత్వ సహాయము గలదు. చియాంగుకాయిషేకుగారి పోకడల కనిపెట్టి, జపాను ప్రభుత్వము స్వదేశీయుల సంరక్షణార్థము తమ కిబ్బందిని షాంటంగు నగరమునకంపెను. ట్సినాన్ఫూ నగరమునందు జాతీయపక్ష సేనలకును, జపాను సేనలకును గొప్పయుద్ధము జరిగెను. చివరకు ఫెంగుయూసియాంగు గారు ఆనగరమును వశపరచుకొనగల్గిరి. జపానువారు ఇంకను అధికముగ సేనలను చీనాకు పంపుచుండిరి. జపాను చీనావిషయములందు తటస్థముగ నుండునట్లు ప్రకటించెను. అట్టిదైన మితిమీరిన సేనలను పంపుట చైనీయులకు భీతిగల్గించెను. జపానుసేనల దుర్ణయములు నాంకింగు ప్రభుత్వమువారికేకాక, పీకింగు ప్రభుత్వమువారికికూడ కోపకల్గించుటచే, ఉభయ ప్రభుత్వములు గలసి నిరసనపత్రిక నంపి, జాతిసమితి వారికి విన్నవించుకొనిరి. చాంగ్ట్సొలినుగారుకూడ అవసరముగ దాము అంతఃకలహములు మానెదమనియు ట్సినాన్ఫూ నగరమునందలి జపానీయుల దారుణకృత్యముల గూర్చి యేదోవిధముగ తెగదెంపులు చేయవలెననియు ప్రకటించిరి. అంతట జపాను వెనుకకు తగ్గి, షాంటంగునందలి సైన్యమును ఉపసంహరించుకొనెను.

పీకింగునగరము వశమగుట

జపాను అంతటితో మారకుండగ, జాతీయపక్ష విజయము నరికట్టుటకై మరల చాంగ్ట్సొలినుగారిని రహస్యముగ బుజ్జగింపసాగెను. అయినను నాంకింగు ప్రభుత్వసేనల దాడికి అడ్డుచేయలేదెను. వారి విజయపరంపరకు జెకచి ఉత్తరభాగపు సేనలు శీఘ్రసంఘట్టనమునకు గడంగగరయే తావిచ్చుచుండెను. ట్సినాన్ఫూ వశమైన పిదప, టీంట్సిను నగరము జాతీయసేనల వశమాయెను. అప్పుట నున్న చాంగ్ట్సొలినుగారిమిత్రుడగు షమనంగుఫాంగు సేనాని తన అధికారపదవికి రాజీనామా నిచ్చి వెడలి పోయెను. అంతట పీకింగునగరము ముట్టడి అతిసులభమాయెను. జూనై మాసమున జాతీయసేన లొకటైపునంది పీకింగునగరమున ప్రవేశించుచుండ, తత్పూర్వమునను చాంగ్ట్సొలినుగారు వేరొకమార్గమునుండి సైన్యపరివారసమేతముగ అధికార పరిత్యాగమొనర్చి మంచూరియా యందున్న ముక్డెను నగరమునకు వెడలిపోవుచుండెను. ఆ సమయమున వారిరైలుపై బాంబు విసరిరి. వారు గాయపడి పిమ్మట కొన్నాళ్లకు మరణించిరి. చాంగ్ట్సొలినుగారు అంతరించుటతో చీనాయందు సేనాధిపతుల అధికార మంతరించినదని చెప్పవచ్చును. చియాంగుకాయిషేకు గారు పీకింగు నగరమున జాతీయప్రభుత్వ సంస్థాపన మొనర్చి, నూతన రాజ్యాంగ విధాన మేర్పాటుచేసిరి. షాంసియందు యనుసియాంగారు, హోనానునందు ఫెంగుయూసియాంగుగారు వీరికి సామంత ప్రభువులుగ నుండిరి. దక్షిణభాగ మదివరకే వీరిదయ్యెను. ఎట్టకేలకు చీనాయందు ఏక ప్రభుత్వము స్థాపింపబడెను. పదునెనిమిది రాష్ట్రములందు జాతీయపతాక మెగురుచున్నది. అనతి కాలములో తక్కిన మూడు రాష్ట్రములు, జపానీయుల ప్రాబల్య మధికముగనున్న మంచూరియాతో సహా, ప్రభుత్వముక్రింద చేరగలవు.

నూతన రాజ్యాంగ నిర్మాణము

అక్టోబరు మాసమున స్థాపింపబడిన యీ నూతన ప్రజాప్రభుత్వముయొక్క అధ్యక్షుడు చియాంగుకాయి షేకుగారు. వీరే సేనానాయకులుగూడను. కార్యనిర్వాహక, శాసననిర్మాణ, న్యాయ, పరీక్ష, అధికారశాఖలు యువానులను పేర నుండును. పంద్రెండు లేక పదునైదుమంది స్టేటుకౌన్సిలరు లనబడు సభ్యు లుందురు. వారిలోనుండి యీ విభాగముల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఎన్నుకొనబడుదురు. కార్యనిర్వాహక శాఖ తక్కినవానికన్న ముఖ్యమైనది. ఇదియే మంత్రి వర్గముల నేర్పరచును. శాసన నిర్మాణశాఖయందు ఆర్థిక విషయములు, యుద్ధము సంధివిషయములు మున్నగునవి నిర్ణయింపబడును. న్యాయశాఖవారు న్యాయపరిపాలన జరుపుదురు. పరీక్షాశాఖ ప్రభుత్వోద్యోగములకు తగిన వారిని పరీక్షచేసి యెంచును. అధికార నిర్వాహకశాఖ

వారు ఆసిటు, శిక్షల నవలు జరుపుట మున్నగు పనుల నిర్వర్తింతురు. పలహాసభ్యులుగ నియమింపబడిన పదునైదుగురిలో చాంగ్ట్సొలినుగారి కుమారుడగు చాంగుషులియాంగుగారినిగూడ ఒక సభ్యునిగా చియాంకాయిషేకుగారు నియమించిరి.

విదేశప్రభుత్వముల సంపర్కము

చీనాయందలి ప్రతి అంతరంగిక పరివర్తనకును అంతర్జాతీయ ప్రాముఖ్యముగలదు. పెకింగునగరము ముట్టడి చీనాతో సంబంధముగల జాపాను, ఇంగ్లాండు, అమెరికాలకు కలవరపెట్టెను. ముఖ్యముగ జాపాను సన్నిహిత రాజ్యమగుటచే యెక్కువ క్షోభ్యము కలిగించుకొనెను. దాక్షిణాత్యులు వచ్చుచున్నారని విన్నతోడనే వారి దండయాత్ర నరికట్టుటకై షాంటంగునకు సేనల నంపియు, చాంగ్ట్సొలినుగారిని ప్రోత్సహించియు, నిరంకుశదారుణ చర్యలకు గడంగి చివర కెటుల విఫలమై యెల్లరిచే నిరసింపబడినదియు పైని జూచియున్నాము. కాని జాపాను దేశస్థితినిబట్టి మాచిన చేరాకరీతిని జేయుటకు వీలు లేదని తోపకమానదు. జాపాను బాగుగ నభివృద్ధిచెందిన యెక్కువ జనసంఖ్యగల చిన్న రాజ్యము. అందుచేతనే కొరియా నాక్రమించుకొనెను. ఆదినుండియు మంచూరియాయందు కొంతభాగము సంపాదించి, కొంత జనసంఖ్య నక్కడ కనుమతిచేయుటకు జూచెను. కాని జాపానీయుల కచ్చటి దేశపరిస్థితులు సరిపడక ప్రభుత్వమువారి యత్నములకు తగుచేయూత నొసంగకుండిరి. కావున అధికముగనున్న జనమునకు తగు జీవితాధారము కల్పించుటకై వర్తక వాణిజ్యము లభివృద్ధి చేసికొనవలసియున్నది. అందుకొరకు మంచూరియాను, చీనాలో వీలగు నన్ని నగరములను తమవశమునం దుంచుకొని ప్రత్యేక సౌకర్యము లనుభవించుచున్నారు. మంచూరియాయందు సొంతముగ నొక రైలుమార్గమునుగూడ నిర్మించుకొనిరి. చీనాయందు జాతీయ ప్రభుత్వము స్థాపింపబడినచో, తమ ప్రత్యేకసౌకర్యములకు భంగము వాటిల్లకుండుటకై జాతీయపక్ష విజయమునకు జాపాను ప్రతిబంధకము లేర్పరచు చుండెను. చాంగ్ట్సొలినుగారు చనిపోయిన పిమ్మటగూడ, వారి కుమారుడగు చాంగుషులియాంగుగారిని సేనానిగ జేసి జాతీయప్రభుత్వములో చేరకుండుటకు ప్రోత్సహించెను. కాని ఆతడు వారి మాయలకు లోనుగాలేదు. తనతండ్రికి పరమ శత్రువగు చియాంగుగారి ప్రభుత్వమునందే ఒకసభ్యుడుగ నెన్నుకొనబడెను.



చాంగుషులియాంగుగారు

ఇకమీదటగూడ జాపాను చైనీయుల ఆగ్రహమునకు గురియగుట భావ్యముగాదని యెంచి గౌరవహానిలేని సంధి షరతుల కంగీకరించి, తన స్వాధీనమునందున్న మూడు రాష్ట్రముల ఫలముల్నైన అనుభవించుటకు సుముఖులై యున్నట్లు తెలియుచున్నది.

భారతదేశమునకు ఈస్టిండియా కంపెనీవారు వచ్చిన పిదప దేశీయసంస్థానములతో బ్రిటిషువారు చేసికొనిన సంధినియమములవలె, చీనా చారిత్రయందుగూడ అచ్చట వర్తకమునకై పోయి స్థావర మేర్పరచుకొనిన అమెరికా, ఇంగ్లాండు, ఫ్రాంసు, రష్యా మున్నగు పాశ్చాత్యదేశములు గూడ కొన్ని సంధి నియమము లేర్పరచుకొనెను. పిదప యుద్ధానంతరము వాషింగ్టను సంధి సంప్రతింపు

లలోగూడ చీనా విషయమే ప్రాముఖ్యము వహించెను. ఆషరతు లిప్పటిపరిస్థితుల కనుగుణ్యమైనవి కావు. వాటికి నేటికి చీనాయందె చాలమార్పులు జరిగెను. జాతీయ పక్షప్రబోధమువలన ప్రజలందరు మేల్కాంచిరి. ప్రజాశక్తి 'ధవరు' విదేశ వ్యాపారసామ్రాజ్యాధికారులకు గూడ తగిలెను. అందుచే సంధిషరతులు మార్పవలెనని విదేశ ప్రభుత్వములు గూడ సంగీకరించినవి. పాశ్చాత్యదేశములలోకెల్ల రషియా ఆదికిముందు తన ప్రత్యేక హక్కులను విడనాడి ప్రజాపక్షము వహించి, యితర సామ్రాజ్యాధికారముల పడగొట్టుటకు విశేషకృషి సలిపెను. ఏకప్రభుత్వము లేనందున షరతులు మార్చుటనుగూర్చి యెవరితో సంప్రతించుటయు తెలియదను మిషచే ఆలస్యము జేయుచు, లోలోన అంతఃకలహముల పెంపొందించుచు, ఇంగ్లాండు కాలము గడుపుచుండెను. ఇప్పుడు చియాంగుగారి ప్రభుత్వస్థాపన జరిగిన పిదప జూలయి 15 తేదీని పరరాజ్యములకు సంధిషరతుల మార్పవలసినదనియు, నికముందు తమ్ము సరిసమానులుగ జూచుకొనవలెననియు గోరుచు జాతీయప్రభుత్వమువారు ఇతర ప్రభుత్వములకు, తాకీదు నంపిరి.

పరరాజ్యములకు గల ప్రత్యేక హక్కులలోకెల్ల ఆర్థికసౌకర్యములు ప్రాముఖ్యమయినవి. చీనా యిపుడు పునరుద్ధరణకు గడంగినందున ఆర్థికసమర్థత లేకున్న పనిగాదు. అందుచే టారిఫ్ (స్వదేశపరిశ్రమాభివృద్ధికయి వేయబడు పన్ను) విధించు హక్కు విదేశీయులనుండి జాతీయప్రభుత్వమునకు మారవలసియున్నది. దీనితోపాటు దిగుమతిపన్ను, సుంకములు విధించు అధికారముగూడను. ఈ రెండు చేజిక్కిన ఆర్థిక సంస్కారమునకు గడంగి తగు విధానమేర్పరచుటకు ఆర్థికమంత్రి టి. వి. సూంగ్సుగారు సిద్ధముగనున్నారు. ఈవిషయమున జాతీయ ప్రభుత్వము చాల యుక్తిజూపెను. అమెరికాప్రభుత్వము టీంట్సినునం దుంచిన తనసేనలో 15,000 మందిని తగ్గించి, సంధిషరతుల మార్చుటకు సిద్ధముగనున్నామని తెలియజేసెను. జూలయి 25 తేదీని పికింగులో సంధిసంతకములైనవి. అమెరికా చీనాకు సంపూర్ణముగ టారిఫ్ స్వాతంత్ర్యము (1929 జనవరి నుండి) ఒసంగుచు, జాతీయ ప్రభుత్వమును స్థిరప్రభుత్వముగ గుర్తించెను. ముందుగ ధర్మపథమునమసరించెనను గౌరవము అమెరికాకు చెందెను. అంతవరకు ఆలోచించుచు నేయుండి, 1927 మార్చిలో నాంకింగు దుర్ణయముల ప్రతిహారము గూర్చియే సాధించుచుండిన ఇంగ్లాండు, అమెరికా యిట్టిసంధి గావింపగనే, ఆగస్టు మాసమున తాను గూడ చీనాప్రభుత్వముతో రెండు ఒడంబడికలు గావించుకొనెను. మొదటిది నాంకింగు వ్యవహారముగూర్చినది; రెండవది ప్రాతసంధిషరతుల మార్చుటకు ఒప్పన్నము.

దేశపరిపాలన పునరుద్ధరణయందు జాతీయప్రభుత్వము అధికారము చేజిక్కినదాది అభిలాషజూపుచునే యుండెను. ఆర్థికసభయొకటి నాంకింగులో జరిపి అనవసర సేనల తగ్గించుట, సెంట్రలు బ్యాంకు స్థాపించుట, నాణెముల విధానము లికినపన్ను తీసివేయుట మున్నగు విషయము లాలోచించెను. రైల్లు, రోడ్లు నీటిసరఫరాలు, విమానసౌకర్యములు, ఇరిగేషను మున్నగు విషయములన్నింటినిగూర్చి తగు నేర్పాటులు జరుగుచున్నవి.

భావి సూచనలు

ఈ ప్రభుత్వ స్థిరతనుగూర్చి పలుతావులందు సందేహము కలుగుచున్నది. "కుమింగుటాంగు" అను పేర ఈ జాతీయపక్షము ఆదిని డా॥ సనుయటుసేనగారిచే నేర్పాటుచేయబడినది. డా॥ సనుగారు నిర్ణయించిన ముఖ్యాదర్శములు మూడు: (1) జాత్యైక్యము, (2, అధికార నిర్వహణము, (3) సుఖజీవనము. ఈ ఆదర్శముల బడయుటకు వారు సూచించిన పద్ధతులు మూడు గలవు: (1) సోవియటు రషియాతో సహకారము, (2) చీనా కమ్యూనిష్టులతో (సాంఘికసమానత్వముగోరువారు) సహకారము, (3) కార్మిక కృషీవలుల ఉద్యమముల బలపరచుట. ఈ పక్షముయొక్క జీవితము, మార్పులు ప్రస్తుత స్థితి తెప్పవలెనన్న వేరొకవ్యాసమగును. కావున ఇప్పటికవసరమగునంత క్లుప్తముగ వివరింతును.

కుమింగుటాంగుపక్ష మధికారమునందున్న కాంటనుప్రభుత్వమునం దివన్నియు అనుసరింపబడుచుండెను. సనుయటుసేనుగారి సతీ పుత్రులు, ప్రధాని యోజను

ఏల మీరు కామినియాతైలమునుమాత్రమే వాడవలెను?

(రిజిస్టరు చేయుబడినది)



ఎందుకనగా:

కామినియాతైలము వెంట్రుకలకు చాలలాభకరమైనది.

కామినియాతైలము వెంట్రుకలు ఊడిపోవుటను ఆపును.

కామినియాతైలము వెంట్రుకలు పొడవుగాను, దళముగాను కాంతిగాను పెరుగుటకు తోడ్పడును.

కామినియాతైలము సువాసనతైలము మాత్రమే కాదు. అయితే వెంట్రుకలు పెరుగుటకు కావలసిన ఓషధులు ఇందులో గలవు.

కామినియాతైలము పుర్రెకు చల్లదనమును గలిగించి మెదడుకు విశ్రాంతి నిచ్చును.

చదువుడు, ఆలోచింపుడు, ఆర్డరును పంపుడు.

కలకత్తాలోనున్న ఫార్వర్డుపత్రిక తెలిపినది:—"ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీవారిచే పంపబడిన అత్తరులు, వాసనతైలములు విభజింపబడి, పరీక్ష చేయబడుటవలన అందులో హానికరమైన వస్తువులు లేదని రుజువుపరచబడినది. కామినీయా వాసనతైలమునందు మనోహరమైన అత్తరు చేర్చబడినది. మెదడుకు చలువను గలిగించును."

పి. యం. ఆర్. కార్వల్లో, ఎస్. ఏ. షర్జను, పెరా ద్వీపమునుండి వ్రాసినది:— "కామినియాతైలము మిక్కిలి మంచిదనియు, తృప్తికరమైనదని నిస్సందేహముగా కనుగొంటిని. ప్రత్యేకముగా చుండుకు, పుర్రెకు త్వరలో గుణమును గలిగించును. ప్రస్తుతము వాడుచున్న నా రోగులకందరికిని దీనిని శిఫార్సు చేసితిని."

బుడ్డి 1 కి ధర ర్సు. 1—0—0 వి. పి. ఖర్చులు ర్సు. 0—6—0

బుడ్లు 3 కి ధర ర్సు. 2—10—0 ,, ,, ,, 0—12—0

హెచ్చరిక:—ప్రతిపట్టణమునందును, గ్రామమునందును యున్న సుప్రసిద్ధమైన దుకాణములందు కామినియాతైలము విక్రయించబడుచున్నది. మీరు అడుగునట్టి దుకాణమునందు దొరకనిచో అతని పేరును మాకు తెలుపుచూ, ఆర్డరును మాకు నేరుగా పంపుడు. కొందరు వర్తకులు ఎక్కువలాభమునకై ఆశపడి పేరులేని వర్తకుగుణములు గలవి, తక్కువరకమువి "శ్రేష్ఠమైనదని" తెలుపుదురు. గనుక అట్టి తంత్రములను నమ్మి మోసపోకుడు. ఎల్లప్పుడును కామినియాతైలమునే పట్టుపట్టి తెప్పించి వాడుడు. ఇతరమైనవాటిని తెప్పించవద్దు.

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ.

285, జుమ్మామసీదు, బొంబాయి.

చెనుగారు మున్నగువారు ఈ ఆదర్శములను, పద్ధతులను తూచా విడువకుండ అనుసరింపకోరువారు. కాని అట్లను సరించుటవలన సోవియటురషియా ప్రాబల్య మధిక మయ్యెను. చైనీయుల స్వతశ్శక్తి అంతరించునను భయము కలిగెను. దౌర్జన్య మధికమయ్యెను. రషియా యితర దేశములన్నింటిచే నిరసింపబడుచున్నందున, నితర దేశములతో నెక్కువ సంపర్కముగల చీనాగూడ, కేవలము రషియాపై నాధారపడి అన్ని దేశముల నెదుర్కొన వలసివచ్చినచో, తమ కార్యము నెరవేరదని చైనీయులలో నెక్కువమందికి అభిప్రాయము గలిగెను. చియాంగుకాయి షేకుసేనాని గూడ ఈ తెగలోనివాడే. వీరిట్లునూరుటకు ఆంగ్లేయుల ప్రోద్బలము గూడ కొంతవరకు కారణమందురు. ఎట్లయినను సరే, మంచికో చెడ్డకో—మంచికేయని చెప్పవచ్చును—చియాంగుగారు మితవాదులైరి. వీరు సైన్యాధిపత్యమునందుండుటచే అల్పసంఖ్యాకులగు అతి



చియాంగు కాయిషేకుగారు - నూతన ప్రభుత్వాధ్యక్షులు

వాదు లెదుర్కొన లేకపోయిరి. సన్యటు సేనుగారి భార్యయు, యుజనుచెనుగారును గూడ రషియాకు వెడలిపోయిరి. నిజము గుర్తించి, యావద్దేశైక్యమే ముఖ్యముగ నెంచి, కాలానుగుణ్యముగ ప్రవర్తింపనెంచిన చియాంగుగారు కీ॥ శే॥ డా॥ సనుగారి ఆదర్శపద్ధతులలో ఆదర్శములకే యెక్కువ ప్రాముఖ్యము నొసంగి, వారిపద్ధతులను మార్చి ప్రవర్తింప సాగిరి. నాంకింగు ప్రభుత్వము స్థాపించినప్పటి నుండియు వీరు రషియా కమ్యూనిష్టు పద్ధతుల తీవ్రముగ నెదుర్కొనుచు, అతి వాదవర్గముల ఆందోళన అణచివైచి, ముఖ్యముగ తన సైన్యబలముచేతనే విజయము గాంచగల్గిరి. కుమింగు టాంగుపక్షమునందున్న యువజనులు కార్యాచరణకన్న ఆలోచనా సామర్థ్య మెక్కువ గలవారగుటచేతను ఉన్నతాదర్శములు గల్గియు, అనుభవము తక్కువగుటచే అనుకూలపద్ధతుల నెరుంగకయు,దూరపుకొండలు నునుపన్నట్లు అవ్యక్తమగు సోవియటు రష్యావిధాన వ్యామోహితులై చియాంగుగారి పద్ధతులతో సంతృప్తిచెందకున్నారు. అధికారము సేనానాయకుని చేజిక్కినందున నితడు గూడ వేరొక నిరంకుశప్రభు వగునను భయము కొందరికి గలదు. కాని ఆతడు కేవలము సైనికుడేయని యెంచుటకు వీలులేదు. వారి యితర సమర్థతలను జాతీయ ప్రభుత్వనిర్వహణమే మున్ముందు రుజువుచేయ గలదు.

విదేశీయులు స్వార్థపరతతో లోపములను గోరంతలు కొండంతలుచేసి పత్రికలద్వారా ప్రతికూల ప్రచారము జేసి నిరుత్సాహమును పెంపొందించుచున్నారు. కాని, అధికారము చేజిక్కిన పిదప పీఠాధిపత్యము వహించువ్యక్తి యుక్తిపరుడును, సమర్థుడును, శక్తివంతుడు నగుటచే నిట్టివి సరకుచేయక తనయధికారమునకు స్థిరత చేకూర్చుకొని, ఐకమత్యము పెంపొందించి దేశాభివృద్ధికి తోడ్పడుననియే యెంచవచ్చును.

నాఁటికి నేఁడు

పింగళి లక్ష్మీకాంతం గారు
కాటూరి వేంకటేశ్వరరావు గారు

ఎన్నఁడు పాడుకొంటిమొ కదే! ప్రమదావన దర్శనంబునన్
స్విన్నము లై, కరంగి, వికసించు నెడందలు కౌఁగిలింతలన్
గన్నులు మోడ్చి సౌఖ్యపుఁ దొలుకారున, నీ పుల్కఁ జప్పరమ్మునన్
కిన్నెర మీటి నీవు చిలికింపఁగఁ బెంజడి పూవుఁ దేనియల్.

నవనవలాడుచున్ నికవనం బాకయింతయుఁ గోలుపోవ, పా
వనికల మై తపింపఁగ, కృపాపరిపూర్ణము లౌచుఁ, జింతలన్
జివ్వుకొన, రెక్కలున్న మనచిత్తము లబ్బులు పాప మింటికిన్
దివ్వటులు పెంచుకొన్న యల దివ్యముహూర్తము లెందుఁ బోయెనో?

చింతిలపెల్లునన్ జదికి చేస్పది యున్న మనంబునందు, వా
సంతిక పెండ్లిముచ్చటలు, చక్కన తొయ్యలి యూజసింపు, సం
క్రాంతివినోదముల్ తలఁపురా, గుఱుతించియుఁ బోల్పలేక, జ
న్మాంతర వృత్తసంస్మరణ లౌ! యని నివ్వెఱపాటు తోఁచెడిన్.

దుమదుమ చిమ్ముఁ దుంపురులతోఁ దొలుకారు లెపు డేఁగె, శారదా
గమములు నెన్ని పోయె, సుమకాలము లెన్ని గతించె, వెండి, వ
ర్షమె, మఱి మేఘగర్జనమె, చంద్రికయో, చివురించుటో, కటా!
వమసెను సర్వమున్; మదికిఁ జక్కిలిగింతయె రా దొకప్పుడున్.

సోలినమోముతో, నిదురపొక్కులు వ్రేలెడి కన్నుదోయితో
కేలుఁబవల్ వృథా పలవరించుచు నుంటిని, నింకనైన, సు
స్మేలనసుందరమ్మయిన నీముఖమండల చంద్రికాప్రభా
జాలము విసి, యంధతమసచ్ఛటలన్ విరియింపఁ జెల్లదే?

ఏల విలంబనమ్ము, హరియించెడి ప్రాయపుఁదీపు, లెన్నఁడో
కాలమునాఁడు మూల నిడి, గాసిన గప్పిన యా విపంచికన్
ధూళి విదల్చి చేకొనుము; తొల్లిటి సుస్వరమేళనక్రియా
పాలనఁ జాలియున్నదొ, యపశ్రుతు లీమనో, చూడఁగావలెన్.

రషియా కార్మికస్మృతి

జరుగుమిల్లి సాంబశివరావు గారు, బి. ఏ

రషియా పరిస్థితులను గూర్చి చాలవరకు ప్రతికూలముగనే వినుచున్నారము. ఏ జవహరులాలు నెహూరూగారో, పండిత మోతీలాలు నెహూరూగారో, శ్రీనివాసయ్యంగారో ప్రత్యక్షముగ జూచివచ్చినవారు నిజపరిస్థితులను దెలిపినను, వారు పాక్షికబుద్ధితో దెలుపుచున్నారని ఇంపీరియలిస్టుల వాదము. రష్యా అంత భూలోకస్వర్గము గాకున్నను, అచ్చటి వారుసర్వసాధారణముగ దుర్యోధనసంపదతో తులదూగుచున్నారని చెప్పుటకు ఆధారములు లేకపోలేదు. దీనిని నిరూపించుటకు నాకున్న ఆధారప్రమాణములు డబ్ల్యూ. జే. బ్రవునుగారి వ్రాతలే. నేటివరకు ఇంపీరియలిస్టు ప్రభుత్వము వారు ఎవరును వాటిని అబద్ధమని ఆక్షేపింపలేదు. ఆ వ్రాతలను బహిష్కరింపలేదు. కాన విశ్వసింపరాదని ప్రకటింపబడువరకు వాటిని మనము విశ్వసింపవచ్చును.

వేతనములు

కార్మికసమస్య లన్నిటికిని వేతనములే ప్రధానబీజమని వేరుగ జెప్పనక్కరలేదు. ఆ వేతనములు న్యాయముగ లేకపోవుటచేతనే గదా, ప్రపంచములో ఏ మూలజూచినను సమ్మెలను, లాకవుటులను కని వినుచున్నారము. లాకవుటులనగా, యజమానులు పనివాండ్ర కోర్కెల నంగీకరింపనపుడు వారిని పనిలోనికి రానీయకుండ కర్మాగారములను మూసివేయుట. పనివాండ్రు లోబడువరకు అటులనే యుంచెదరు. ఒక్క ఇటలీలో మాత్రము సీనీరు ముసోలినీగారి ధర్మమాయని సమ్మెలు, లాకవుటులు అక్రమములని నిర్వచింపబడి శిక్షార్హముగ శాసింపబడినవి.

రషియాలో వేతనములు

ప్రభుత్వమువారే కనీసపు వేతనములను నిశ్చయించెదరు. అంతకు తక్కువగా ఎవరును వేతనము లీయరాదు. మామూలుకంటె ఎక్కువ గంటలు పనిచేయువారికి మామూలుగ పనిచేయునపుడు ఇచ్చు వేతనముకంటె మొదటి రెండుగంటల అదనపుపనికి 1½ రెట్లు వేతనముల నిచ్చెదరు. ఆ తరువాత గూడ పని చేయుచో ఎంతకాలమైననుసరే రెండు రెట్లు ఇచ్చెదరు. సెలవురోజులలో పనిచేసిననుసరే ఇదేప్రకారము ఇచ్చెదరు. ప్రతి సంవత్సరము పనివాండ్రకు సెలవుల నిచ్చుటకు ముందుగనే వేతనము లొసంగబడును. చిల్లరగా పనిచేయు వారికి (చిన్నపనులకు) మామూలుగా పనిచేయునపుడు ఇచ్చు వేతనముల చొప్పుననే ఇచ్చెదరు. అంతకు ఎక్కువయున్న ఉండవచ్చును గాని తక్కువగామాత్రము ఇవ్వరాదు.

పనివాండ్రను బదలాయించుట

పనివాండ్రను ఒకయూరినుండి ఇంకొక గ్రామమునకుగాని, స్థలమునకుగాని బదలాయించినపుడు ఆ ప్రదేశమునకు పోవుటకగు ఖర్చులను యజమానులే భరింపవలెను.

శీతప్రదేశములందు బట్టలు, పాదరక్షలు త్వరగా చినిగిపోవుట, అరిగిపోవుట తటస్థించుచో యజమానులే వారికి వస్త్రములను పాదరక్షలను సప్లయిచేయుచుండవలెను. లేదా వాటిని కొనుక్కొనుటకు వాటికగు డబ్బునైన వారికీయవలెను. ఏ కర్మాగారమువారైనను పనిని కట్టిపెట్టుచో కట్టిపెట్టినపిదప మామూలు వేతనములను పనివాండ్రకు ఒకనెల వరకు ఇచ్చుచునేయుందురు.

శక్తి ఉడిగినవారు

పనివాండ్రకు పనిజేయుశక్తి ఉడిగినపుడు, రెండునెలలవరకు వారికి వేతనముల నీయవలసినదే. ఆ పిదప వారిని ప్రభుత్వమువారే పోషింతురు.

గర్భిణీస్త్రీలు-పురిటాండ్రు

గర్భిణీస్త్రీలకును ప్రసవించిన స్త్రీలకును నాలుగునెలలు జీతముమీద సెలవునీయవలెను. కచ్చేరిలో పనిచేయువారికి మూడునెలలు సెలవు నిచ్చెదరు. ఇట్టిఏర్పాటు లుండుటచేతనే గదా రష్యాలో, పనిలేనివాండ్ర సమస్యనే మనము ఎన్నడును వినుటలేదు. శక్తి ఉడిగిన పనివాండ్రను ప్రభుత్వమువారే పోషించు ఏర్పాటు ఉండుట ఎంతక్షేమకరమో వేరుగ జెప్పవలెనా?

పనిలేనపుడు వేతనములు

పనిలేనపుడు కార్మికులకు సాధారణముగ 6 నెలలు వేతనము నిచ్చెదరు. అవసరమైన 9 నెలలవరకు గాని అంతకెక్కువకాలముకూడ గాని ఇచ్చుటయు కలదు.

వ్యాధిగ్రస్తులైనట్టిగాని, కుంటివారైనట్టిగాని, వృద్ధాప్యము వచ్చినట్టిగాని పనివాండ్రకు సాంఘికపు భీమాసొమ్ము నిచ్చెదరు. దీనినే "సోషలు ఇన్సూరెన్సు" అందురు. స్త్రీ గర్భవతియగుచో తొమ్మిదినెలలు నిండి పురుడు పోసికొని మరల బయటకువచ్చువరకు మూడు నెలలు నిండుజీతముతో సెలవు నిచ్చెదరు.

ఇంగ్లండులో స్త్రీలు వివాహితలైన వెంటనే సివిలుసర్వీసు విడిచిపెట్టవలెను. పనిలో ఉండరాదట. ఆమె ప్రేమించిన మనిషితో కాపురము జేయుచున్నచో పనిలోనుండి తీసివేసెదరట. రష్యాలో స్త్రీపురుషులనుభేదమును పాటింపక అన్నివిధముల పనులందు సమానముగ పనిచేయనిచ్చెదరట. స్త్రీపురుషులు సమానులు వీరి ఎక్కువ వారి తక్కువ యనునది లేదు. స్త్రీపురుషుల సంబంధము స్వేచ్ఛతోను సహజముగు ఇష్టముతోను గూడుకొన్నది.

స్త్రీలయందు ఎక్కువ వినమ్రత కలదు.

స్త్రీపురుషుల ప్రవర్తనము చాల కట్టుదిట్టములతో నిబంధనలతో గూడుకొన్నది. వారు

విచ్చలవిడిగా తిరుగరు. ముద్దుపెట్టుకొనుట సినిమాలలోగాని నాటకరంగమునగాని కన్పించదట. కౌగిలింతలుగూడ కానరావట.

వివాహము

ఇందు ప్రభుత్వమువారెట్టి సంబంధమును బెట్టుకొనరు. వివాహితుల పిల్లలవిషయమున మాత్రము ప్రభుత్వమువారు జోక్యమును గలుగజేసికొనెదరు. ఇష్టమున్నచో దేవళమున (చర్చిలో) పరిణయమాడవచ్చును. లేదా రిజిస్ట్రరుకార్యాలయమున అనగా పెండ్లిండ్లకొఱకేర్పడిన కార్యాలయమునకు బోయి పెండ్లియాడవచ్చును. స్త్రీ పెండ్లిజేసికొన్నను చిన్ననాటి తనపేరు త్యజింపదు. తనపేరు నట్లే ఉంచుకొని భర్తపేరును గూడ దానికి జేర్చుకొనును.

ఎంతకాలము భార్యభర్తలుగ నుండవలెనని గోరెదరో అంతవరకు ఆ ప్రకారమే ప్రవర్తింపవచ్చును. ఆ పిదప వివాహమును వదలుకొనవచ్చును.

"మన వివాహమును రద్దుజేసుకొనెదము" అను చిన్న ప్రకటనమును గావించి వారు విడిపోయెదరు. అమెరికా ఇంగ్లండు మున్నగు దేశములందువలె రచ్చకెక్క నక్కరలేదు. పత్రికలలో వివాహవిచ్ఛేదమునకు సంబంధించిన అభియోగపు విచారణలు కన్పింపవు. వివాహబంధమును తెంపుకొనినట్లు పత్రికలలో ప్రకటనము పడిన చాలును. అట్టి విచ్ఛేదన ప్రకటనమునకు ఒక రూబులు (నాణెము) నీయవలెను. వారిలో పెండ్లి ఒక ఆచారము గాదు. పెండ్లి అయినతరువాతగూడ భార్యాభర్తలు వారి పూర్వవ్యాపారములు చేసికొనుచునే యుండవచ్చును. పిల్లలు పుట్టిన మాత్రమున స్త్రీలు అదివరకు చేయుచున్న పనులు మానుకొన నక్కరలేదు.

వివాహమును వదలుకొన్నపిదప భర్త భార్యా పుత్రాదులకు జీవనభృతిని ఆతని ఆదాయములో 1/3 వంతు ఇవ్వవలెను. వివాహవిచ్ఛేదము బహుసకృతు.

రషియాలో వ్యభిచారము లేదు. మనోదౌర్బల్యముచే చిత్తచాపల్యముచే స్త్రీపురుషులు ఒండొరులు కలిసిరేని వారిని భార్యాభర్తలుగనే ప్రభుత్వమువారు భావించెదరు.

పరస్త్రీగమనముపర పురుషగమనము సాధారణముగ కన్పించవు. చాలతక్కువ.

ఫ్యాక్టరీలో పిల్లలను సంరక్షించుబాధ్యత ప్రభుత్వమువారిదే. ఇతరత్రే యజమానుల కొలువులో ఉన్న పనివాండ్ర పిల్లల క్షేమమును అరయు బాధ్యత యజమానులదే.

కదనకంఠీరవ కాంతార మన నొప్పు మహారాష్ట్రమెవ్వాని మాతృభూమి
సీతఁ బోలిన వీరమాత జిజాబాయి కడుపార నెవ్వానిఁ గన్నతల్లి
స్వామికార్యహితైక చరితుఁ డైన శహాజిజనపాలుఁ డెవ్వాని యనుఁగుఁదండ్రి
భీమక్రియారంగవిభ్రాజి సంభాజి భూపాలుఁ డెవ్వాని పూర్వజుండు
సాధు దాదోజి యెవ్వాని సద్గురుండు-అట్టి మహారాష్ట్రరాజ్య విఖ్యాతవిభుఁడు
విజయలక్ష్మీ ప్రసన్నగంభీరభుజుఁడు-శ్రీ శివాజీమహారాజ శేఖరుండు!

పసితనంబునఁ దల్లిపాలతోఁ బోసిన వీరరసాయనసారమహిమ
శైశవంబునగురుసాన్నిధ్యమునఁ గన్న వైరివిచ్ఛేదన పాటవంబు
భక్తవత్సల దుర్గ వరముచేఁ బడసిన విజయసంధాన వివేకగరిమ
అవతరింపక మున్నె యంకురార్పణ మైన యవనసంహార సంసవనదీక్ష
దినదినాభ్యుదయంబునఁ దేజరిల్ల - భారత స్వరాజ్యరమణీ పాదపీఠి
జీవ మర్పించియును జిరంజీవి యయ్యె - శ్రీశివాజీమహారాజ శేఖరుండు.

పరదార పరధనాపహరణ దురితంబు లనఁ ద్రికరణశుద్ధి యగువిరక్తి
దుర్జయ దుర్ధర్ష దుర్గమ దుర్గముల్ దుర్జ్ఞేయముగ గెల్చు దుర్గభక్తి
దుర్వార దుస్తంత్ర ధూర్త తురుష్కులఁ ద్రుటిలోనఁ దూలింపఁ దోఁచుయుక్తి
అరివీరభటకోటి నల్పసైన్యంబుతో మోహరింపఁగఁ జాలు బాహుశక్తి
తనర, మాతృదేశ దాస్యబంధ విముక్తి - చేయ దీక్షఁ బూని యాయువంత
ధారవోసినట్టి ధన్యమానవమూర్తి - ఛత్రపతి! శివాజిచక్రవర్తి!

సతతంబు పాదుషా సహకారు లగుచున్న సామంతరాజుల నసి యడంచి,
ద్రోహబుద్ధి గలిగి స్నేహంబుఁ జేసిన ఖానుసేనానినిఁ గాటి కంపి,
మొగలాయిపాదుషా పగవాఁడ వని నిల్చి పక్కలో బల్లెంబుపగిది మసలి,
దుష్టతురుష్కుల దుండగంబుల మాన్పి హైందవయువతుల యార్తిఁ బాపి,
శిష్టరక్షణంబును దుష్టశిక్షణంబుఁ - జేయ శివనేరి వెలసిన శివుఁ డనంగఁ
బరఁగె నమ్మహారాష్ట్ర భూపాలకుండు - శ్రీశివాజీ మహారాష్ట్ర శేఖరుండు!

తోరణదుర్గంబుఁ దోస్తోడ గెల్చి, స్వా రాజ్యరథమునఁ దోరణముఁ గట్టి,
రామదాసస్వామి ప్రేమోపదేశముల్ దద్దయు భక్తి నౌదల ధరించి,
నెఱజాణ తనముతోఁ జెల వీడి శత్రుల నుగ్రశౌర్యాగ్ని కాహుతి యొనర్చి,
మొగలాయిసామ్రాజ్య మూలంబు ఛేదించి కూఁకటివ్రేళ్లతోఁ గ్రుంగఁ జేసి,
అభినవాభిమన్యుఁ డనఁగ నవని మించి - కీర్తికాంతాపరిష్వంగ ఖేలనమున
జన్మసాఫల్యమును గన్న చక్రవర్తి - శ్రీశివాజీమహారాజ శేఖరుండు!

ధాన్యకటకము-కొప్పేరుఙ్ జింగఁడు

డాక్టరు యన్. వెంకటరమణయ్యగారు,
ఎమ్.ఏ., పి. హెచ్. డి.

౧

గుంటూరుజిల్లాయందలి అమరావతి యను గ్రామమునుండి లేబడిన శాసన మొకటి చెన్నపురి వస్తుప్రదర్శనశాలయందున్నది. ఇది పల్లవవంశీయుఁడైన సింహవర్మ యను రాజుచే వేయింపఁబడినది. అందు తన పూర్వీకులను సింహవర్మ యిట్లు వర్ణించుకొని యున్నాడు:

మహేన్ద్రవర్మేతి తతః క్షితీశః
కుమార స్తతో జాయత సింహవర్మా
తతో ర్కవర్మా తదనుగ్రవర్మా
శ్రీసింహవిష్ణో రథ నన్దివర్మా.
అనేక రాజన్య శిరోమణిప్రభా
విభాసితకల్పాయిత కాన్యరాఙ్ఘ్రిః
ససింహవర్మా సమభూన్మహీభృతే
హయద్విపాష్టా దశలక్షకోశైః.

తరువాత మహేన్ద్రవర్మ రాజాయెను. అతనికి కుమారుఁడుగ సింహవర్మ పుట్టెను. పిమ్మట అర్కవర్మయు, ఉగ్రవర్మయు, శ్రీ సింహవిష్ణునకు (పుత్రుఁడైన) నన్దివర్మయు (రాజులైరి). అనేకరాజుల కిరీటములలోని మణులయొక్క కాంతులచే వెలుగొట్టఁబడిన చీకట్లుగల పదపీఠము గలవాఁడును, పదునెనిమిది లక్షల గజతురగపదాతులకు నాథుఁడని ప్రజలచే పిల్వఁబడువాఁడును అగు సింహవర్మ పుట్టెను.[1]

పై వంశవృక్షములోని రాజులమధ్య సంబంధము సంపూర్ణముగ వర్ణింపఁబడి యుండలేదు. మహేన్ద్రవర్మ పుత్రుఁడు సింహవర్మ, సింహవిష్ణుని పుత్రుఁడు నన్దివర్మయని మాత్రము తెలియుచున్నది. తక్కిన రాజులకును వీరికిని, వారిలో వారికిని గలిగిన సంబంధమెట్టిదో తెలియరాదు. ఈపల్లవవంశమెప్పటిది!

మహేన్ద్రవర్మ
|
సింహవర్మ
⋮
అర్కవర్మ
⋮
ఉగ్రవర్మ
⋮
సింహవిష్ణు
|
నన్దివర్మ
⋮
సింహవర్మ

ఈ రాజులు ఎప్పుడు ప్రభుత్వము చేసిరి? అను నీప్రశ్నకు తృప్తికరమైన సమాధానము చెప్పుటకు సాధ్యము కాదు. తగినంత సామగ్రి లేదు. అట్టిసామగ్రి పరిశోధనవల్ల బయల్పడునందాక నిశ్చయము మిగయని ఖండితముగ చెప్పుటకు వీలులేదు. అయినను వీరి పూర్వోత్తర మిట్టిదని మనకు లభించియుండు శాసనసామగ్రి నాధారపరచుకొని యూహించుటకు అవకాశము గలదు.

ఇతర శాసనములయందు వర్ణింపబడిన పల్లవవంశములకును దీనికి నేలాటిసంబంధమును గన్పించదు. ఇందలి పేర్లు పల్లవుల సంస్కృత శాసనములలోని పేర్లను బోలియున్నవి. ఈ శాసనము వేయించిన సింహవర్మ అతని ప్రభుత్వస్థాన మేదో, కాలమెప్పుడో చెప్పుట కష్టసాధ్యమైనపని. అందువల్లనే పరిశోధక పండితశ్రేష్ఠులగు హుల్ట్‌ష్‌గారు "చరిత్రనిర్మాణమున ఇది మిక్కిలి జాగరూకతతో నుపయోగింప దగిన"దని[2] నుడివియున్నారు. ఈవాక్యము ననుసరించుకొని పరిశోధకులు దీనివిషయమై మౌనమును వహించియున్నారు. ఈ శా

1 S. I. I. vol. I.

2 S. I. I. vol. I.

నపుడాతయును సింహవర్మ చరిత్రమును సాధ్యమైనంత వఱకు దెలిసికొనుట యావశ్యకము.

లిపిస్వభావమును బట్టి, ఈ శాసనకాలము క్రీ. శ. ౧౧౦౦ గ నుండునని హూల్ట్షుగారు నుడివియున్నారు. ఇంక నూటయేబది యేండ్లకు దరువాతిదని మా యభిప్రాయము. కాకతి గణపతిశాసనముల లిపియు దీని లిపియు, ఇంచుమించుగ నొక్కటేయగు నంటచే, ఇవి రెండును నొక కాలపువై యుండవలయునని తలఁచుచున్నాము. కావున సింహవర్మయు క్రీ. శ. ౧౨౫౦ వ సంవత్సర ప్రాంతపు వాఁడై యుండును.

శాసనమున అతడు తన్నుగురించి యిట్లు చెప్పుకొని యున్నాడు. ఒకానొకప్పుడు సకలమాండలికులను, సామంతులను, యోద్ధవీరులను, మంత్రులను, పరివారమును, ఇరు పార్శ్వములను గొలిచిరాగ, దిగ్విజయార్జితమగు స్వకీర్తిని సుమేరుపర్వత శిఖరమున స్థాపించుటకై యు[illegible]టికి జనియెను. మరలివచ్చునప్పుడు భాగీరథీగోదావరీ కృష్ణలనుదాటి ధాన్యఘటమను నగరమున వీతరాగభట్టారకుని జూడఁగాంచెను. చూచి, కుతూహలముతో క్షేత్ర రక్షణియుక్తాధిదేవతలను సవినయుఁడై సమీపించి నమస్కరించి ధర్మోపన్యాసమును వినెను. 1

ఇందువల్ల సింహవర్మను గురించి మనకు ఈక్రింది విషయములు దెలియుచున్నవి:—

౧. అతడు అనేకులగు సామంతుల చేతను, మాండలికుల చేతను ఊడిగము సేయించుకొను స్థితియందున్నవాఁడు.

౨. దిగ్విజేత; పరాక్రమశాలి; స్వకీర్తిని మేరు శిఖరమున నెలకొల్పుటకై దక్షిణమునుండి యుత్తరదేశమునకు బోయినవాఁడు.

౩. ఆంధ్రుఁడు గాడు, ఆంధ్రుఁడైన ధాన్యఘటనగరమున వీతరాగభట్టారకుఁ డుండుట అప్పటివఱకును దెలియకుండుట సంభవింపదు.

౪. ఇతియుగాక, అతడు ద్రవిడదేశస్థుడని సూచనలు శాసనమునందున్నవి. ధాన్యకటమును ధాన్యఘటమనియు; ధాన్యకటకమును ధాన్యఘటకమనియు వ్రాసి యుండుట సింహవర్మయొక్క ద్రావిడత్వమును సూచించుచున్నది. హూల్ట్షుగారన్నట్లు "'క' కుబదులు "ఘ"ను వ్రాసినందుకు రెండక్షరముల మధ్య వచ్చు పరుషములను సరళములుగ నుచ్చరించు ద్రావిడాచారమే కారణముగ నుండవలయును". 2 పై చర్చవల్ల తేలిన విషయము: సింహవర్మ ద్రవిడదేశస్థుడు పల్లవరాజు, అనేక సామంతులును, మాండలికులును అతని సేవించుచుండిరి. గొప్పసైన్యముతో నానాదేశములను జయించి స్వకీర్తిని మేరువుపై స్థాపించుటకై యుత్తరదేశమునకు పోయెను. మరలివచ్చునప్పుడు కృష్ణదాటి ధాన్యఘటమున వీతరాగ భట్టారకునికడ ధర్మోపదేశము బొంది ప్రస్తుత శాసనమును శిలాస్తంభముపై చెక్కించి నిలిపెను. ఇతఁడు క్రీ. శ. ౧౩ వ శతాబ్దమునం దున్నవాఁడు.

ఇక ద్రావిడదేశమును క్రీ. శ. ౧౩ వ శతాబ్దమున పాలించిన పల్లవరాజు లెవ్వరో, వారియందు సింహవర్మ యనువాఁడు కలఁడేమో విచారింపవలసి యున్నది. ఆ కాలపు శాసనములను బరిశోధించి చూడగా నప్పుడు ద్రవిడదేశమున కావేరికి ఉత్తరభాగమున తిరుకోవిలూరు ప్రాంతములయందు పల్లవరాజులు రాజ్యము సేయుచున్నట్లు తెలియవచ్చుచున్నది. ఈదేశమునకు అప్పుడు చేదిదేశమని పేరు. దీనిపై కాడవులనబడు పల్లవ రాజుల ప్రభుత్వము సాగుచుండెను. వీరియందు ముఖ్యులు ఇద్దరు. వీరిద్దఱును కోప్పెరుంజింగ నామధేయులు. ఈ మాటకు అర్థము ఏమన: కో=రాజు; పెరుం=పెద్ద సింగ=సింహ. కావున, కోప్పెరుంజింగడన్నమాటకు రాజా పెద్ద సింగడని కాని, పెద్దరాజు సింగడనికాని యర్థము చెప్పుకొనవచ్చును. మహారాజసింహయను దీని సంస్కృతరూపము శాసనములయందు గాన్పించుచున్నది. ఇది అసలుమాటకు సరియైన తర్జుమా కాదు. మహాసింహ రాజయనిగాని, రాజమహాసింహ యనిగాని యుండవలయును. 'సింహ' యనునదియే పేరనుటకు శాసనముల లోని 'పృథుసింహాస్య శాసనం' అనువాక్యమే నిదర్శ

1 S. I. I. vol. I.

2 S.I.I. Vol. I.

ధాన్యకటకము-కొప్పెరుఞ్జింగఁడు

డాక్టరు యన్. వెంకటరమణయ్యగారు,
ఎమ్.ఏ., పి. హెచ్ డి.

౧

గుంటూరుజిల్లాయందలి అమరావతి యను గ్రామమునుండి తేబడిన శాసన మొకటి చెన్నపురి వస్తుప్రదర్శనశాలయందున్నది. ఇది పల్లవంశీయుడైన సింహవర్మ యను రాజుచే వేయింపఁబడినది. అందు తన పూర్వీకులను సింహవర్మ యిట్లు వర్ణించుకొని యున్నాడు:

మహేన్ద్రవర్మేతి తతః క్షితీశః
శూర స్తతో జాయత సింహవర్మా
తతో ర్కవర్మా తదనూగ్రవర్మా
శ్రీసింహవిష్ణోరథ నన్దివర్మా.
అనేకరాజన్య శిరోమణిప్రభా
విభాతికల్పాయిత శార్వరాస్థితిః
ససింహవర్మా సమభూద్య ఉచ్యతే
హయద్విపాష్టా దశలక్షకో జనైః.

తరువాత మహేన్ద్రవర్మ రాజాయెను. అతనికి శూరుఁడగు సింహవర్మ పుట్టెను. పిమ్మట అర్కవర్మయు, ఉగ్రవర్మయు, శ్రీ సింహవిష్ణునకు (పుత్రుఁడైన) నన్దివర్మయు (రాజులైరి). అనేకరాజుల కిరీటములలోని మణులయొక్క కాంతులచే వెడలగొట్టబడిన చీకట్లుగల సభాస్థానము గలవాఁడును, పదునెనిమిది లక్షల గజతురగపదాతులకు నాథుఁడని ప్రజలచే పిల్వబడువాఁడును అగు సింహవర్మ పుట్టెను.1

పై వంశవృక్షములోని రాజులకున్న సంబంధము సంపూర్ణముగ వర్ణింపఁబడి యుండలేదు. మహేన్ద్రవర్మ పుత్రుఁడు సింహవర్మ, సింహవిష్ణుని పుత్రుఁడు నన్దివర్మ యని మాత్రము తెలియుచున్నది. తక్కిన రాజులకును వీరికిని, వారిలో నొండొరులకును గలిగిన సంబంధ మెట్టిదో తెలియరాదు. ఈపల్లవంశ మెప్పటిది?

మహేన్ద్రవర్మ
|
సింహవర్మ
:
అర్కవర్మ
:
ఉగ్రవర్మ
:
సింహవిష్ణువు
|
నన్దివర్మ
:
సింహవర్మ

ఈ రాజులు ఎప్పుడు ప్రభుత్వము చేసిరి? అను నీప్రశ్నలకు దృప్తికరమైన సమాధానము చెప్పుటకు సాధ్యము కాదు. తగినంత సామగ్రి లేదు. అట్టిసామగ్రి పరిశోధనవల్ల బయల్పడువందాక నిశ్చయ మిదియని ఖండితముగ చెప్పుటకు వీలు లేదు. అయినను వీరి పూర్వోత్తర మిట్టిదని మనకు లభించియుండు శాసనసామగ్రి నాధారపరచుకొని యూహించుటకు అవకాశము గలదు.

ఇతర శాసనములయందు వర్ణింపబడిన పల్లవవంశములకును దీనికి నేలాటిసంబంధమును గన్పించదు. ఇందలి పేర్లు పల్లవుల సంస్కృత శాసనములలోని పేర్లను బోలియున్నవి. ఈ శాసనము వేయించిన సింహవర్మ అతని ప్రభుత్వస్థాన మేదో, కాల మెప్పుడో చెప్పుట కష్టసాధ్యమైనపని. అందువల్లనే పరిశోధక పండితశ్రేష్ఠులగు హూల్ట్షుగారు "చరిత్రనిర్మాణమున ఇది మిక్కిలి జాగరూకతతో నుపయోగింప దగిన"దని2 నుడివియున్నారు. ఈవాక్యము ననుసంధించుకొని పరిశోధకులు దీనివిషయమై మౌనమును వహించియున్నారు. ఈ శాస

1 S. I. I. vol. I.

2 S. I. I. vol. I.

వపురాతయుకు సింహవిష్ణు చరిత్రము సాక్ష్యమైనంత వఱకు తెలిసికొనుట యావశ్యకము.

లిపిస్వభావమును బట్టి, ఈ శాసనకాలము క్రీ. శ. ౧౧౦౦ గ సంవత్సరమని హూల్ ట్షుగారు నుడివియున్నారు. ఇంక మాటయేబది యేండ్లకు దరువాతనని నా యుక్తిప్రాయము. కాకతి గణపతిశాసనముల లిపియు దీని లిపియు, ఇంచుమించుగ నొక్క తెఱగున నుండుటచే, ఇవి రెండును నేక కాలపువై యుండవలయునని తలంచుచున్నాను. కావున సింహవిష్ణురాయు క్రీ. శ. ౧౫౫౦ వ సంవత్సర ప్రాంతపు వాడని యూహ.

శాసనమున అతడు తన్ను గురించి యిట్లు చెప్పుకొని యున్నాడు. ఒకానొకప్పుడు సకలమ్మాలికులను, సామంతులను, యుద్ధవీరులను, మండలను, పెరుండను, ఇరు పార్శ్వములను గొలిచిరాగ, దిగ్విజయార్జితమగు స్వకీర్తిని సుమేరుపర్వత శిఖరమున స్థాపించుటకై యుత్సాహికై జనియెను. మరలివచ్చునప్పుడు భాగీరథీగోదావరీ కృష్ణలనుదాటి ధాన్యఘటకమను నగరమున సీతరాగభట్టారకుని బోధగాంచెను. ఊరి, ఉత్సాహాలముతో క్షేత్ర రక్షణియుక్తాధిదేవతలను సవినయుడై పూజించి నమస్కరించి ధర్మోపన్యాసమును వినెను. 1

ఇందువల్ల సింహవిష్ణును గురించి మనకు ఈ క్రింది విషయములు తెలియుచున్నవి:—

౧. అతడు అనేకులగు సామంతుల చేతను, మాండలికులచేతను కొలువు సేయించుకొను స్థితియందున్నవాడు.

౨. దిగ్విజేత; పరాక్రమశాలి; స్వకీర్తిని మేరు శిఖరమున నెలకొల్పుటకై దక్షిణమునుండి యుత్తరదేశమునకు బోయినవాడు.


౩. ఆంధ్రుడు గాడు. ఆంధ్రుడైన ధాన్యఘట నగరమున సీతరాగ భట్టారకుడుండుట అప్పటినుండియు తెలియకుండుట సంభవింపదు.

౪. ఇతనియుగాక, అతడు ద్రవిడదేశస్థుడని మూడు వల శాసనమునం దున్నది. ధాన్యకటకమును ధాన్యఘటకమనియు; ధాన్యకటకమును ధాన్యఘటకమనియు వ్రాసియుండుట సింహవిష్ణుయొక్క ద్రావిడత్వమును సూచించుచున్నది. హూల్ ట్షుగారన్నట్లు "'క' కుబదులు 'ఘ'ను వ్రాసినందుకు రెండచ్చులమధ్య వచ్చు పరుషములను సరళములుగ నుచ్చరించు ద్రావిడాచారమే కారణముగ నుండవలయును". 2 పై దానివల్ల తేలిన విషయముః సింహవిష్ణు ద్రవిడదేశస్థుడగు పల్లవరాజు, అనేక సామంతులును, మాండలికులును అతని సేవించుచుండిరి. గొప్పసైన్యముతో నానాదేశములను జయించి స్వకీర్తిని మేరువుపై స్థాపించుటకై యుత్తరదేశమునకు పోయెను. మరలివచ్చునప్పుడు కృష్ణనుదాటి ధాన్యఘటమున సీతరాగ భట్టారకునకన ధర్మోపదేశమును పొంది ప్రస్తుత శాసనమును శిలాస్తంభముపై చెక్కించి నిలిపెను. ఇతడు క్రీ. శ. ౧౩ వ శతాబ్దమునం దున్నాడు.


ఇక ద్రావిడదేశమును క్రీ. శ. ౧౩ వ శతాబ్దమున పాలించిన పల్లవరాజులెవ్వరో, వారియందు సింహవిష్ణు యనువాడు కలడేమో విచారింపవలసి యున్నది. ఆ కాలపు శాసనములను పరిశోధించి చూడగా నప్పుడు ద్రవిడదేశమున కావేరికి ఉత్తరభాగమున తిరుకోవిలూరు ప్రాంతములయందు పల్లవరాజులు రాజ్యము చేయుచున్నట్లు తెలియవచ్చుచున్నది. ఈదేశమునకు అప్పుడు సేతిదేశమని పేరు. దీనిపై కాడవపురనను పల్లవ రాజుల ప్రభుత్వము సాగుచుండెను. వీరియందు ముఖ్యులు ఇద్దరు. వీరిద్దఱను కొప్పెరుంజింగ నామధారులు. ఈ మాటకు అర్థము ఏమన: కో=రాజు; పెరుక్=పెద్ద సింగ=సింహ. కావున, కొప్పెరుంజింగయన్న మాటకు రాజా పెద్ద సింగమని కాని, పెద్దరాజ సింగమనికాని యర్థము చెప్పుకొనవచ్చును. మహారాజసింహయను దీని సంస్కృతరూపము శాసనములయందు గాన్పించుచున్నది. ఇది అరవమాటకు సరియైన తర్జుమా కాదు. మహాసింహ రాజయనిగాని, రాజమహాసింహ యనిగాని యుండవలయును. 'సింహ' యనునదియే పేరనుటకు శాసనముల లోని 'స్వభుజసింహస్య శాసనం' అనువాక్యమే నిదర్శ

1 S. I. I. vol. I.

2 S. I. I. Vol. I.



౧. మహానందీశ్వర దేవాలయము



౧. దేవాలయపు కోనేరుమధ్యనున్న మంటపము

నము. అమరావతిలోని శిలాస్తంభ శాసనకర్తయగు సింహవర్మ ఈ కొప్పెరుఙ్ జింగలలో నొక్కడని మాయభిప్రాయము. కావున వీరి పుట్టుపూర్వోత్తరముల నించుక యారయవలసి యున్నది.

౨

క్రీ.శ. ౧౩ వ శతాబ్దమున దక్షిణదేశముపై నిరంకుశప్రభుత్వము సేయుచున్న చోళచక్రవర్తుల పరాక్రమము సన్నగిలుటచేత వారి సామ్రాజ్యము క్షీణింప దొడగెను. సామంతరాజులును, మాండలికులును స్వతంత్రులగుటకు ప్రయత్నములు సేయదొడగిరి. క్రీ. శ. 1177 మొదలు క్రీ. శ. 1216 పర్యంతము రాజ్యముచేసిన ముమ్మడి కులోత్తుంగుని కాలముననే ఈ క్షీణదశ యారంభమయ్యెను. తదనంతరము చోళసింహాసనము నధిష్ఠించిన మూడవ రాజరాజు (క్రీ. శ. ౧౨౧౬—౧౨౫౬) కాలమున మండలాధిపులు చక్రవర్తి కెదురుతిరిగి కయ్యము సేయదొడగిరి. వారిలో ముఖ్యులు (౧) పాండ్యరాజులు: మారవర్మ సుందరపాండ్యుడు, జటావర్మ సుందర పాండ్యుడు. (౨) చేది (ఇప్పటి ఉత్తర ఆర్కాడు) దేశముపై ప్రభుత్వము సేయుచుండిన కాడవ వంశజులగు పల్లవరాజులు: అలగియశీయ-కొప్పెరుంజింగడు, మహారాజసింహ-కొప్పెరుంజింగడు. (౩) కార్వేటి నగరసమీపభూముల నేలుచుండిన పల్లవ వంశజులగు సాంబువరాయలు. (౪) నెల్లూరు కడపమండలములపై, విక్రమసింహపురమును రాజధానిగ జేసుకొని, రాజ్యము సేయుచుండిన ఆంధ్రచోడరాజులు: మొదటితిక్కరాజు, రెండవమనుమసిద్ధి. వీరందరును స్వాతంత్ర్య స్థాపనమునకును, సామ్రాజ్యపదమును బొందుటకును చోళరాజుతో నిరంతరము యుద్ధము సేయుచుండిరి. ఇట్లు పోరు సామంతరాజులు తమయందు తమకు ఐకమత్యము లేక యొండొరులతో పోరజొచ్చిరి. తత్కారణమున కొందఱు చోళుని ధిక్కరించి చివ్వకు విల్వ తక్కినవారు రాజునికి బాసటగ నిల్చి పోరుచు, చోళస్థాపనాచార్యయను బిరుదును ధరింప మొదలిడిరి.

ఇంతియ కాక నెల్లూరు చోడరాజ్యమునకు ఉత్తరమున కాకతీయరాజ్యము ప్రబలముగుచుండెను. మహాపరాక్రమశాలియైన గణపతి దక్షిణదిశయందు దనరాజ్యమును విస్తరింపజేయుటకు దగిన ప్రయత్నములు సేయుచుండెను. చోళసామ్రాజ్యమునకు పశ్చిమమున కర్ణాటదేశమున హొయసళరాజ్యము ఉన్నతస్థితియందుండెను. ఈ కర్ణాట రాజులకు చోళచక్రవర్తులతో బంధుత్వమేర్పడెను. రెండవ నరసింహుని పుత్రికను మూడవరాజరాజు వివాహమాడెను. కావున దుర్బలుడైన తన యల్లుని రక్షించుటకై కర్ణాటభూపాలుడు చోళరాజ్యాంతరంగిక విషయములయందు జోక్యము గలిగించుకొనవలసివచ్చెను. కాలక్రమమున చోళరాజ్యమునందు కొన్ని మండలముల నాక్రమించుకొని, కర్ణాట రాజులు చోళదేశముననే నూతనరాజధానిని నిర్మించుకొని రాజ్యము సేయదొడగిరి.

చోళరాజ కుటుంబమున అంతఃకలహము లతిశయింప, సింహాసనమునకై చోళరాజపుత్రు లొండొరులతో బోరాడనారంభించిరి. ఈ పోరాటము మొదటి కులోత్తుంగునినాడె యంకురించెను. మూడవ కులోత్తుంగుని సింహాసనారోహణము దాయాదులను జయించిన పిమ్మటనే జరిగినట్లు తోచుచున్నది. మూడవ రాజరాజును సింహాసనమునుండి బిగువకు లాగి మూడవరాజేంద్ర చోళుడు సింహాసనమును స్వయముగ నధిష్ఠించెను.

ఇది క్రీ. శ. 13 వ శతాబ్దమునందలి చోళరాజ్య పరిస్థితి. ఈ రాజకీయ వాతావరణమున రేగి చోళరాజ్య మహీరుహమును ఉజ్జట్టూపి సమూలముగ పెకలింప నుద్యమించిన ప్రభంజనుడు కొప్పెరుంజింగదేవుడు.

3

క్రీ. శ ౧౩ వ శతాబ్దమందు ద్రావిడదేశమున "కొప్పెరుంజింగ" నామధారులగు రాజు లిరువురు గలరని యింతకు పూర్వము వచించియున్నాము. వీరు పితాపుత్రులు. తండ్రియొక్క సంపూర్ణ నామము అలగియశీయఙ్ అవనియాళప్పిరందాఙ్ కొప్పెరుంజింగదేవుడు.

ఇతనినే కొన్ని శాసనములు "శీయమహీపతి" యని పేర్కొనుచున్నవి. ఇతని ధర్మపత్ని పేరు శీలవతి.[1]

ఈ రాజు నామము ప్రప్రథమమున మూడవ కులోత్తుంగుని శాసనములయందు గాన్పించుచున్నది. ఇతడు చోళసామంతులలో నొకడు. మూడవ కులోత్తుంగుని కాలముననే చోళరాజ్యముయొక్క యంత్యావస్థ యారంభమాయెనని పైన వ్రాసియున్నాము. క్రీ.శ. ౧౨౧౬ వ సంవత్సరమున సర్వహీనుడగు మూడవ రాజరాజు చోళరాజ్యమునకంతటికిని పట్టాభిషిక్తుడాయెను. అది మొదలు అలగియశీయ-పెరుంజింగడు స్వతంత్రుడగుటకు నూతన ప్రయత్నములు చేయ దొడగెను. ఇతడు తనశాసనములయందు చోళ, పాండ్య, కర్ణాట రాజులను జయించితినని చెప్పుకొని యున్నాడు[2]. కాలక్రమమున నితని బల మతిశయించెను. క్రీ.శ. ౧౨౩౧ లో నత డప్రభువగు మూడవ రాజరాజుపై తిరుగబడి తెళ్ళారు అనుకోట అతనిని యుద్ధమున నోడించి, బందీగజేసి[3] కొల్లడమును దాటి తంజావూరు మండలములోని అనేక ముఖ్యస్థలములను స్వాధీనము చేసుకొని యచ్చటచ్చట కోటలుగట్టి తాను నూతనముగ నాక్రమించుకొన్న దేశమును బలపరచెను.[4] ఇట్లు చోళరాజు బందీకృతుడగుటను అతని మామయగు హొయసళరాజు రెండవనరసింహుడు విని యతనిని చెరనుండి విముక్తుని జేయుటకై గొప్పసైన్యముతో బయలుదెరలి శ్రీరంగపట్టణముపై నడచి, దానిని స్వాధీనపరచుకొనెను[5]. అటుపిమ్మట కొప్పెరుంజింగనితో వానికి యుద్ధము సంప్రాప్తమాయెను. ఈయుద్ధమున కొప్పెరుంజింగడు పరాజితుడు కాగా, చోళరాజు చెరనుండి విడుదలబడి, రాజ్యమును మునుపటియట్లేల దొడగెను. పరాజితుడైన కాడవరాజు మరల చోళసామంతుడై యాతని గొలువవలసినవా డాయెను. ఇట్లెంతోకాలము గడచలేదు, క్రీ.శ. ౧౨౩౦ వ సంవత్సరమున ఇతడు చోళరాజుపై మరల తిరుగుబాటు చేసెను. పెండమంగళ[6] మనుకోట జరిగినయుద్ధములో చోళరాజు మరల పరాజితుడు కాగా, కొప్పెరుంజింగడు అతని మంత్రులతో గూడ బంధించి రాజచిహ్నముల నన్నిటిని ఒడుచుకొనెను[7]. కర్ణాటక నరసింహుడు అతని చెరనుండి విడిపించి చోళరాజ్యమును సంస్థాపన చేయ మరల దండెత్తివచ్చెను. పల్లవరాజపర్యాయముగూడ పరాజయము నందెను.[8] తరువాత చిరకాలమునకే హొయసళ వీరనరసింహుడు మృతినందెను. అతనికుమారుడు "కర్ణాటసోమేశుడు" కర్ణాటరాజ్యమునకు ప్రభువాయెను.

అలగసీయునికి నెల్లూరు చోడరాజగు తిక్కరాజుతో క్రీ.శ. ౧౨౫౮ వ సంవత్సర ప్రారంభమున యుద్ధము సాగెను. తిక్కరాజు మూడవరాజరాజునకు సాయముచేయుటకు ద్రావిడదేశమునకు బోయి నట్లున్నది.

"శంభురాజాది ప్రశస్తారిమండలకము కెక్కి యేలజే కంచిపురము"[9]

అను నిర్వచనోత్తర రామాయణ పద్యపాద మీ సందర్భమున సంస్మరణీయము. ఇందు "అరిమండలకము" అను మాటచే అనేక శత్రువులు ఏకీభవించిరని తెలియుచున్నది. ఈ "యరిమండలకము" 'ప్రశస్తము.' అందు ముఖ్యుడు సాంబువరాయడు. ఇతరశత్రువు లెవ్వరైయుందురు? కాడవపతి యొకడు, కర్ణాటసోమేశుడు మఱియొకడు, పాండ్యరాజు మూడవవాడు. తిక్కరాజునకు నీ "ప్రశస్తారి మండలకము"తో యుద్ధముసాగుటకు గారణము విచారింపవలసి యున్నది. ఈవిషయమున తిక్కన గారేమేని చెప్పుదురో మాత్రము :

1 Epi. Rep. of 1906, p. 64.
2 Epi. Rep. of 1923, p. 96.
3 Ibid.
4 Epi. Rep. of 1919, p. 105.
5 Epi. Rep. of 1923, p. 96.
6 Ibid.
7 Ibid.
8 Ibid.
9 Nirv. U. R.

"కమలా స్త్రప్రతిమాన మూర్తి యగు నా
కర్ణాట సోమేశుడు
ద్ధమదోద్గర్వము రూపుమాపి నిజద
ర్పంబుం బ్రతిష్ఠించి లీ
లమెయిం జోళుని భూమిపై నిలిపి చో
ళస్థాపనాచార్య నా
మము దక్కంగొని తిక్కభూవిభుడు సా
మర్థ్యంబు చెల్లింపడే" 1

మఱియు, "ద్రవిడమండలికు లందఱ దక్కగెల్చి చోడని నిజరాజ్య పీఠమున నిలిపె" 2 నని కేతన పల్కుచున్నాడు.

'కర్ణాట సోమేశు' ని 'ద్రవిడమండలికులందఱి' తో 'గెల్చు'ట 'చోడని నిజరాజ్య పీఠమున నిల్పు'టకే. తత్ఫలము 'చోళస్థాపనాచార్య' నామము దక్కగొను టయే.

ఇందువల్ల మన మనుమానింప దగ్గది యేదనగా,—

కర్ణాట నరసింహుని మరణానంతరము, మూడవ రాజరాజరాజుపై కొప్పెరుంజింగడు, సాంబువరాయుడు మొదలగు ద్రవిడమండలిక సామంతులందఱు తిరుగుబాటు చేసిరి. వీరికి నాయకుడు పాండ్యరాజుడు. కర్ణాట సోమేశుడు వీరిని గూడెను. తిక్కరాజు వీరినందఱిని చంపాపురముకడ జరిగిన యుద్ధమందు పరాజితులను జేసి, మూడవరాజరాజును 'నిజరాజ్యమున నిలిపి' చోడస్థాపనాచార్యు డను నామమును ధరించెను. ఇంతియకాక చోళుని శల్లప్పనును సమీపమున సంగరక్షకునివలె గాక యుండుటకేమొ కంచి నాక్రమించుకొనెను. "పాండ్యునిచేత గప్పంబు గొనియె." 3 "చేదిమండల మను గాసిగ జేసి" స్వాతంత్ర్యస్థాపనయందు నిరంతర దీక్ష గొని పాటుపడుచున్న "కాడవపతిని" 'పలనమునకు' 'ఇయ్యకొలిపెను.' 4

పలుమారు పరాజితుడగుచు వచ్చినను అలగియసీయ-కొప్పెరుంజింగడు స్వాతంత్ర్యేచ్ఛను త్యజింపలేదు. తిక్కరాజు కుమారుడగు మనుమసిద్ధితో నాతడు పోరినట్లు తోచుచున్నది. నిర్వచనోత్తరరామాయణములోని యీక్రింది పద్య మీవిషయమును సూచించుచున్నది:—

"ద్రవిడోర్వీపతిగర్వముం గువిమి శౌ
ర్యంబొప్ప గర్ణాటద
ర్పవిఘాతంబు నొనర్చి వైరి మను కేం
ద్రశ్రేణికిం గొంగ నా
వసనిం జేర్కొనియున్న యట్టి విజయ
ప్మాధీశ్వరుం గాసిగా
నవిచెం జోళమనుమ్మసిద్ధి యని ప్రా
యేటం బ్రగాఢోద్ధతిన్". 5

'అలగియసీయ ' లోని 'సీయ' శాసనములలో "శీయ" 6 గా పరిణామము నంది, యీపైపద్యమునందు "విజయ" శబ్దముగ మారినది. 'పలయూరు' అను ఏఱొకటి కుంభకోణమునకు సమీపమున ప్రవహించుచున్నది. కొప్పెరుంజింగని రాజ్య మంతవఱకు వ్యాపించెననుటకాధారము లున్నవి 6. మనుమసిద్ధి విజయప్మనాథుని ఓడించిన 'ప్రాయేరు' అనునది యీపలయూరుగ నుండునేమో!

క్రీ. శ. ౧౨౪౦వ సంవత్సరము ప్రాంతమున చోళరాజ్యమున నంతఃకలహములు చెలరేగెను. చోళరాజకుటుంబమునకు సంబంధించిన రాజేంద్రచోళుడనువాడు మూడవరాజరాజుపై తిరుగబడి యుద్ధము చేయ దొడగెను. ఈ యుద్ధమున కర్ణాటసోమేశుడు మొదట రాజరాజుపక్షము నవలంబించి యుద్ధము చేసెను. పిమ్మట రాజేంద్రచోళుని కనుకూలుడై యాతని సింహాసనము నధిష్ఠింపజేసెను. 7 ఈసంగ్రామమున కొప్పెరుంజింగ డేపక్షమున నుండెనో తెలియదు. ఇతడు

1 Nirv. U. R.
2 Dasakumaracharitra.
3 Ibid
4 N. U. R.
5 Ibid
6 Epi. Rep. 1906, p. 64.
7 Ibid.

క్రీ.శ. ౧౨౪౩ న పూర్వ మెప్పుడో వ్యతిపంచినట్లు తోచుచున్నది. ఏలన, అతని కుమారుడగు మహారాజసింహ-కొప్పెరుంజింగదేవుడు క్రీ.శ. ౧౨౪౩ లో భకలభువనచక్రవర్తి యను బిరుదము ధరించి స్వతంత్రుడగుటను జూడ చోళరాజ్యమున చోపినాటిన యంతఃకలహములం ఇతని స్వాతంత్ర్యస్థాపనకు మిక్కిలియు ననుకూలములైనట్లు తోచుచున్నది.

రెండవకొప్పెరుంజింగడు

ఇతని సంపూర్ణనామము అవనియాళప్పిరంద-కొప్పెరుంజింగదేవుడు: దీనికి అర్థము అవని నేల బుట్టిన రాజసింహదేవుడని. సంస్కృతశాసనములలోని "అవన్యాళప్పిరంద మహారాజసింహ"[2] యనునది దీని సంస్కృతీకరణము. స్వాతంత్ర్యసూచకము-భకలభువనచక్రవర్తి యను బిరుదు ఈతని పెక్కుశాసనముల యందును గాన్పించుచున్నవి. ఇదిగాక, క్షీరాపగా దక్షిణాపాయక, పెన్నానదీనాధ, కావేరీకాముక: యను బిరుదులు ఇతని రాజ్యముయొక్క వైశాల్యమును దెల్పుచున్నవి. కనకసభాపతి సర్వకార్య సర్వకాలనిర్వాహక, యనునది చిదంబరేశ్వరునియం దీతనికిగల భక్తిని; 'ఖడ్గమల్ల, నిశ్శంకమల్ల, వాళ్ బల పెరుమాళ్' అనునవి యీతని పరాక్రమమును; 'భరతమల్ల' 'సాహిత్యరత్నాకర' అనునవి ఇతని పాండిత్యమును దెల్పుచున్నవి[3].

స్వతంత్రుడై క్రీ.శ. ౧౨౪౩లో రాజ్యాభిషేకము చేసికొన్న మహారాజ సింహుడును, చిరకాలము స్వాతంత్ర్యము సమర్థించలేదు. అచిరకాలముననే కాకతీయ ప్రతాపవాహిని కంచివరకు ప్రవహించి, చోళసామ్రాజ్యమునుండి చేర్పడి స్వతంత్రములైన రాష్ట్రములను ముంచివేసినది. అంతఃకలహములవల్ల నెల్లూరు చోడరాజులపటిమ తగ్గెను. మనుమసిద్ధి దాయాదులచే స్వరాష్ట్రమునుండి వెడలగొట్టబడెను. తిక్కన సోమయాజి ఓరుగంటికేగి గణపతిదేవు నాశ్రయించి,| అతనిసహాయమును బడసి, తన ప్రభువుయొక్క శత్రువులను బారద్రోలి, యీతని మరల సింహాసనాసీనుని జేసెనని తెల్పు గాథయొకటికలదు దీని నాశ్రయించుకొని చరిత్రకారులందరు మనుమసిద్ధికి సాయముచేయ దక్షిణమునకు వచ్చిన కాకతీయ సైన్యము కంచికి పోయి దాని నాక్రమించుకొనెనని వచించుచున్నారు. ఇది విచారణీయము.

క్రీ. శ ౧౨౫౯లోనే యితఃపూర్వమే గణపతి కంచిని స్వాధీనపరచుకొన్నది నిజము[4]. అప్పటికి అది నెల్లూరు చోడరాజుల స్వాధీనమున నుండియుండవలయును. మనుమసిద్ధికొరకు నెల్లూరును జయించి యీతని కిచ్చి, కంచికి పోయెననుట వాస్తవముగాదు. ఏలన, క్రీ. శ. ౧౨౫౭లో వలవంగారు వరకు వేయించిన శాసనములో, మనుమసిద్ధి తాను "గణపతితోడి మైత్రి సార్థింప నిశ్చయించుచున్నా"నని చెప్పుకొనియున్నాడు. ఇంతియ కాక, తాను మూడవరాజేంద్రచోడుని సామంతుడ ననియు చెప్పుకొనియున్నాడు[5]. క్రీ. శ ౧౨౫౭లో మనుమసిద్ధికి గణపతితో మైత్రి కుదురకున్న దత్పూర్వము క్రీ.శ.౧౨౪౫లో మైత్రి కుదిరియుండుట యసంభవముగదా! కాబట్టి గణపతిదేవుని దక్షిణదండయాత్రకును మనుమసిద్ధికిని యేలాటి సంబంధ మున్నట్లగపడదు. క్రీ. శ. ౧౨౫౮ నుండే మనుమసిద్ధి దాయాదబృందముచే నెల్లూరునుండి వెడలగొట్టబడియుండవలయును. పిదప, ఆవలనొక కవ తిక్కనరాజుచే నిర్జింపబడిన దాయాదనృపతులకును చేడో సంబంధ మున్నట్లు దోచుచున్నది. గణపతి తన శాసనములయం దాంధ్రచోడరాజులను జయించినట్లు చెప్పుకొనియున్నాడు. ఏక కందుకూరు రాజధానిగ పాకనాటిచేసిన చోళరాజులుగ నుండవలయును. వీరే మనుమసిద్ధియొక్క దాయాదులుగ నుండినను నుండవచ్చును. గణపతితో మనుమసిద్ధికి మైత్రి క్రీ. శ. ౧౨౫౮ వెనుకనే కుదిరియుండవలయును.

ఇక కాకతీయుల దక్షిణదేశపు దండయాత్రను గాకతరాజులమహారాజసింహ-కొప్పెరుంజింగనికినిగలవి

1 Epi. Rep. of 1922, p. 107.
2 Epi. Rep. of 1906, p. 64.
3 Ibid.
4 K. V. S. Iyer, Anc. Deccan, p. 285.
5 Epi. Rep. of 1908.
6 Dasakumaracharitra.

సంబంధము గలదేమో విచారింతము. ఈతడు గణపతి సైన్యములచే నిర్జితుడాయెను. గణపతికి సామంతుడై కప్పముగట్టెను. ఈవాక్యము లోకవేళ విరుద్ధములుగ గాన్పించినను గాన్పింపవచ్చును. అయినను, అవి వాస్తవార్థమును సూచించుచున్నవి. మహారాజసింహ కొప్పెరుంజింగడు తన శాసనములలో పాండ్యచోళ కర్ణాటాంధ్ర రాజులను జయించితినని చెప్పుకొనుటచేతను.1 ఇతనికుమారుడు "ఉత్తరమునకే నశించునట్లు తెలుంగు వారిని ఉత్తరమునకు వెడలగొట్టెననీ"2 ప్రగల్భములు వల్కుటచేతను భ్రమపడి పరిశోధకులు దాక్షారామము లోని యీతనిశాసనములను ఆంధ్రరాజును ఈతడోడించినందుకు నిదర్శనములుగ గొనుచున్నారు. ఇది పొరపాటు. మహారాజసింహు డాంధ్రరాజు నోడించియుండవచ్చును. దాక్షారామశాసనములు మాత్రమట్టివిజయమునకు సాక్షులుగావు. వీనిని బరిశీలించిన మహారాజసింహుడు గణపతి నాశ్రయించియుండిన సామంతుడనుట తెల్లమగును.

"క కతి...దారవిన్ద మధుకరాయమానమాన సేన"3 అని మహారాజసింహు డీశాసనములలో తన్నుగూర్చి చెప్పుకొనియున్నాడు. ఈవాక్యములలోని శిథిలమైన భాగ మిట్లుండినను నుండవచ్చును: "కకతి [గణపతి పా] దారవిన్ద మధుకరాయమానమాన సేన" అని, మఱియు శాసనాంతమున "గణపతి మహారాజస్యాజ్ఞాం ప్రవర్తయతో వరాంసు వరితని"4 అని యున్నది. ఇందువల్ల మహారాజసింహుడు గణపతిదేవుని నాశ్రయించియుండిన సామంతుడనుట స్పష్టము. కాకతీయ గణపతిదేవుడు క్రీ. శ. ౧౨౬౨ లో మృతినందెను. రుద్రమదేవి ఓరుగంటి సింహాసనమున నాసంవత్సరమునందే యధిష్ఠించెను. శ. ౧౧౮౪ అనగా క్రీ. శ. ౧౨౬౨ వ సంవత్సరమున మహారాజసింహుడు దాక్షారామభీమేశ్వరునికి బంగారుపళ్లెమిచ్చి శాసనమును5 వేయించియున్నాడు. అందుగూడ "ప్రాదా త్కాకతి భూప తేస్స..." అనియుండుటచేత రుద్రదేవి రాజ్యాభిషేకమైనపిమ్మట రెండుసంవత్సరముల పర్యంతము మహారాజసింహ కొప్పెరుంజింగడు కాకతీయులకు లొంగిన సామంతుడుగ నుండెనని యూహించుట కవకాశముకలదు.

గణపతిదేవుని మరణమునకు పూర్వమే ద్రవిడదేశమునందు కాకతీయుల ప్రభుత్వమునకు భంగము కలిగెను. మధురరాజగు మొదటిజటావర్మ సుందరపాండ్యుడు ఉద్దండుడై చోళ ద్రవిడ దేశములపై దండువెడలి యాయా దేశముల రాజులను మర్దింపజొచ్చెను. ఇతడు "కంచి ప్రభుడగు గణపతియను మృగశాబకమునకు సింహమువంటివాడనని"6 చెప్పికొనియున్నాడు; అనగా గణపతిని కంచినుండి వెడలనడచి తిక్కురమును స్వాధీనపరచుకొనెను. ఇట్లు కాకతీయప్రతాపమునకు భంగము కలుగగా, మహారాజసింహుడు స్వతంత్రుడుగాక కాకతీయులకు క్రీ.శ. ౧౨౬౪ వఱకు వేల సామంతుడుగా నుండెను? అను ప్రశ్నయొకటి రావచ్చును. దానికి సమాధానము చెప్పుచున్నాము.

జటాపాండ్యుడు యుద్ధముజేసి పరాజితులం జేసిన రాజులలో మహారాజసింహు డొక్కడు. "కాడకనృపుడను గజమునకు జ్వరము"7 వంటివాడననియు, "పల్లవరాజు భయకంపితుడగునట్లు యుద్ధము సల్పి, పుష్కలముగ ధాన్యము పండు దేశమును హేమరాసులను అనేకమత్తగజములను హయములను గొని మరల (నాతనికి) యిచ్చితి"8 ననియు ఆతడు చెప్పుకొనియున్నాడు. కావున పల్లవరాజు మహారాజసింహుడు జటాపాండ్యునికి మొదట శత్రువు, పిమ్మటమిత్రుడు. తాను గెల్చిన భూమిని, ధనమును, గజహయములను పాండ్యుడేల పల్లవరాజునకిచ్చెను? అతనితోడ మైత్రి నేలకోరెను? ఇచ్చుట నేదియో రహస్య మున్నది. కాకతీయులను కంచినుండి వెడలగొట్టినదానితో దృప్తినందక పాండ్యరాజు ఆంధ్రదేశ

1 Epi. Rep of 1906, p. 60.
2 Ibid.
3 S. I. I. IV No. 1342, P.
4 Ibid.
5 S. I. I. IV No. 1341.
6 Ancient Deccan - K. V. S. Iyer, p. 165.
7 Ibid.
8 Ibid.

ముపై దండయాత్ర సేయగోరియుండును. మహాపరాక్రమశాలియు, బలసంపన్నుడును నైన కాడవరాజును దనసేరువంద నిడచి యుత్తరదేశముపై దాడి వెడలుట శ్రేయస్కరముగాదని రెంటింగి యాతని మైత్రిని గోరియుండును. అట్టిమైత్రి ననుసరించి అనుడు కాడవనరపతి కాకతీయులకు సామంతుడుగ నటించుచు, తదనంతరము పాండ్యుని గలిసి యాంధ్రరాజ్యముపై దండు వెడలియుండవలయును. పైజెప్పిన విషయములు నిజములగు పక్షమున జటాపాండ్యుని యాంధ్రదేశ దండయాత్ర క్రీ. శ. ౧౨౬౪ నకు పిమ్మట సాగియుండవలయును.

ఈదండయాత్రయందు పాండ్యులకే జయము కలుగుచువచ్చెను. జటాపాండ్యుడు నెల్లూర వీరాభిషేకమును జేసుకొనెను. కాడవ పాండ్యరాజులు కృష్ణానది పర్యంతముగల భూమిని జయించినట్లు తోచుచున్నది. ఈయుద్ధసందర్భములలో నెప్పుడో పల్లవరాజు అమరావతియందలి శిలాస్తంభశాసనము వేయించియుండునని మాయూహ. రుద్రమదేవి రాజ్యకాలమున కాయస్థరాజొకడు కాకతీయులకు ప్రబలశత్రువుండెను. అతడు మనుమగండ గోపాలుని నెల్లూరునుండి వెడల నడచి అతని రాజ్యము నాక్రమించుకొనినట్లున్నది. ఈకాడవరాయని జయించి మనుమగండ గోపాలునికి విక్రమసింహపుర రాజ్యము నిచ్చితినని రుద్రమదేవి సేనానాయకులలో నొకడను అంబదేవుడు చెప్పుకొనియున్నాడు.[1] మహారాజసింహుడు కాకతీయులను ధిక్కరించెనని ఇందువల్ల స్పష్టమగుచున్నది.

తరువాత మహారాజసింహుడు స్వతంత్రముగ కొంతకాలము పర్యంతము రాజ్యముచేసి మృతినొందెను.

౪

అమరావతి శిలాస్తంభశాసనమున వర్ణింపబడిన సింహవర్మవలె మహారాజసింహుడు కొప్పెరుంజింగడు పల్లవ వంశజుడు. మహాసైన్యముతో నాంధ్రదేశమెల్ల సంచరించినవాడు. అనేకరాజులను జయించితిననియు వారు తనకు పాదాక్రాంతులై కొల్చిరనియు చెప్పుకొనియున్నాడు. సామంతులను, మండలికులను, గొలువ పదునెనిమిది లక్షల సైన్యముతో ఉత్తరదేశమున సంచారము సేయ బయలువెడలిన సింహవర్మయొక్క లక్షణములు మహారాజసింహునియందు గాన్పించుచున్నవి. ఇద్దరి పేర్లకును భేదము విశేషములేదు. ఒకని పేరు సింహవర్మ; మఱియొకని పేరు పృథుసింహుడు. మహారాజసింహుని శాసనములు అమరావతికి సమీపమునందు దాక్షారామములో గాన్పించుట; క్రీ. శ. ౧౨౭౦లో ద్రవిడాంధ్ర దేశములయం దెచ్చటను బలవంతుడగు పల్లవరాజు లేకపోవుట; అమరావతి శాసనపులిపి కాకతి గణపతి శాసనముల లిపిని పోలియుంట—వీనినన్నిటిని తర్కించిచూడ అమరావతి శాసనకర్తయగు సింహవర్మయు, మహారాజసింహుడను కొప్పెరుంజింగడును నొక్కపురుషుడను బుద్ధి కలుగుచున్నది.

అయినను దీనిని శంకింతముగ చెప్పుటకు వీలులేదు: ఈపై సమన్వయమునకు బలమైన యాక్షేపము లున్నవి. (౧) మహారాజసింహుడు పల్లవుడైనను తనశాసనములయం దెచ్చటను పల్లవుడనని చెప్పుకొనలేదు. అరవశాసనములలో దనది 'కాడవ' వంశమనియు, సంస్కృతశాసనములయందు 'కాకత' వంశమనియు చెప్పుకొనియున్నాడు. మహారాజసింహుడే అమరావతి శాసనకర్తయైన ఇందు మాత్రము తనది పల్లవవంశమనియు, పేరు సింహవర్మయనియు చెప్పుకొనుటకు కారణమేమి? (౨) అమరావతి శాసనపు సింహవర్మ పూర్వీకుల నామములకును, మహారాజసింహుని పూర్వీకుల నామములకును సంబంధమున్నట్లగపడదు. సింహవర్మ మహారాజసింహ యనునది ఒక్కపురుషుని నామములైన, ఈ భేదము గలుగుటకు గతమేమ్మది? ఈయాక్షేపములకు తృప్తికరమగు సమాధానములు నీయలేకపోయిన నీపై సమన్వయమునకు బలము తగ్గును. ఈవ్యాసమును వ్రాయుటయందు మాయుద్దేశమేమన పరిశోధకుల దృక్పథమునకు దీనిని దెచ్చుటయే. పరిశోధకులు తమదృష్టిని ఈయమరావతి శాసనముపై సారించి, దానికిని ఇతరపల్లవ శాసనములకును గల సంబంధమును వెల్లడిపరతురని కోరుచున్నాము.

1 Anc. Deccan - K. V. S. Iyer, p. 293.

పిలుపు

ప్రతివాది భయంకరం రంగాచార్యులు గారు

అంతమే లేనట్టి రాత్రిరి
నంతరించిన యంధుమది వె
న్నెలల వెదజల్లెఁ; గగనము
నెలవు దప్పి చనెఁ.

పటునిదాఘుచ్ఛటా భగభగ
ఘటితధారల గలిసి యమృతపు
మధురిమలు గురిసెఁ; భువనము
మాయ మైపోయెఁ.

తల్లిముద్దులచలువతరగల
వెల్లువల మరియొక్కపరి నా
మనసు మునిగిచనెఁ ; వెలుగుల
గనులు మూతవడెఁ.

నీరసపు టెడదను దహించెడి
నీరవత తన నిర్మలతలో
కరగిపో నరిమెఁ పిలు పది;
కరుణ వరదలిడెఁ.

భార మెరుగని తరుమహోన్నతి
దూర మెరుగని గగననీలిమ
బిలుపు నే వింటిఁ; పిలిచిన
విశ్వమయు గంటిఁ.

కాళాపహాడ్, లేక "సంఘబలి"

జయంతి వెంకటకృష్ణరావు గారు

౧

వెయిగలుల దాఁటి దౌర్జన్యముల నలిగి నామమాత్రావశిష్టమైయున్న పఠాను సామ్రాజ్యమున స్వతంత్రత గన్న సీమలలో వంగదేశమే మొదటిది. పృథ్వీరాజును గెలిచి మహమ్మదుఘోరీ సేనాని డిల్లీలో మహమ్మదీయపాలనకు బునాదివైచెనో, ఆనాఁడే భక్తియారుఖిల్జీయను ఘోరీసేనాని యొకఁడు బంగాళము నాక్రమించి దానిని కూడ తురకల యేలుబడికి దెచ్చెను. కాని, యానాటి నుండి పఠాన్ సామ్రాజ్య మంతమగునాటివరకు నీవంగ భూమి పేరునకుమాత్రమె సామంతసీమగ నుండి, సర్వస్వతంత్రమై విరాజిల్లుచుండెడిదని చెప్పవచ్చును. పఠాను పాదుషాల యేలుబడి సీమలలో నొక మారుమూల నుండి వారి దాసులకెల్ల వేళల నరియగుచు, నీప్రుడమియేలికలు నిజస్వాతంత్ర్యమ్మును అంతఃకలహముల పెంపొందజేయదగు మతద్వేషాది అసహనచర్యలకు నెట్టుకొనక, పాలితప్రజల సమదృష్టి నాదరించుచు మన్నించుచుండిరి. ఈ తురక ప్రభువుల కొలువున పరమధార్మికులగు హైందవులు కూడ మున్నతోద్యోగముల జేయుచు ఖ్యాతిగడించుచుండిరి. అట్టి మహోత్కృష్టపదవులలో నొక్కటగు సర్వసేనాధిపత్యమునను మన కథానాయకుని తండ్రి నయనచంద్రరాయలు తన జీవితమును గడపెను.

నేటి రాజసాహి జిల్లాలోని బిరాజయా యను గ్రామమున నయనచంద్రుడు జగదానందరాయుడను శివభక్తుని కడుపునఁబుట్టి, భక్తిశ్రద్ధల జెరిగి పేర్వడసి లక్నావతి లేక గౌరునాబరను నాటి రాజధాని పాలకుడగు సుల్తానుని కొలువున ప్రవేశించెను. అతడు తన బుద్ధి చాతుర్యములచే నాప్రభువు ననుగ్రహమునకు పాత్రుడై, సర్వసేనాధిపతియై, యకాలమృత్యువాత బడినంతనె యెల్లర మనంబులకు వెలితి గలిగించినవాడయ్యె. అతని నిర్యాణకాలమునకు కాలచంద్రుడు బాలుడై యుండెను. "రాజు" అను ముద్దుపేర తలిదండ్రుల లాలనకు పాత్రుడైన యీచిన్నికందు కాలచంద్రుడే తలిదండ్రుల యేక సంతానము. అన్నము మున్నె మెరుంగక, తనకు గలిగిన మహోపదను గ్రహింపదగు జ్ఞానము లేకయున్న యీబాలుని తల్లితోఁగూడ మాతామహుఁడు తన యింటికి గొంపోయెను.

నానాటికి పెరిగి పెద్దయగుచు కాలచంద్రుడు తాతగారింటనె విద్యలనెల్ల నేర్చి పరివారల మెప్పు వడయుచుండెను. పరమవైష్ణవుడును, భక్తుడునగు తాత క్రమశిక్షణ "రాజు" దైవారాధన విధుల నేర్చి సంస్కృతి మెరుగగుండినను, పూజార్హశ్లోకమంత్రోచ్చారణ లలవరచుకొనియెను. మాతృభాషయగు బంగాళీయును, రాజభాషయగు పెర్షియనును చదువను, వ్రాయను నేర్చుకొనెను. అట్టితండ్రికొడుకు సాము గరిడీల నారితేరి మెప్పొందెనని వేరె వ్రాయనేల? పల్లెటూరి పంతులయొద్దిని పాఠములనేర్చిన నేర్పరి, పంచాంగము జూచి గ్రహతారల గమనికలు గణించి తత్ఫలము జెప్పగలిగెనని యెరుకపరచ వలయునా? సుందరరూపియు, సుశిక్షితుడును, ధీశాలియు, ఆజానుబాహుండును, ఔదార్యశీలుడు నగు కాలచంద్రుడు సహపాఠులలోన చుక్కల మధ్య చంద్రునట్లె చూపట్టెనట. అట్టి దిన దిన ప్రవర్ధమానుని అల్లునిగ జేసుకొనుటే మహాభాగ్యమని తలచి రాధామోహనుడను ఆపురమందలి సంపన్నగృహస్థు డొకడు తన కుమార్తెల నిర్వుర నిచ్చి కాలచంద్రునకు వివాహము జేసెను. "రాజు" మరిరెండేండ్లు తాతగారింటనే భార్యలతోఁగూడ నుండి, యిటుపై నొక్కరిపై నింక నాధారపడియుంట భావ్యము కాదని తలచి తల్లితోఁగూడ లక్నావతియందలి నిజగృహమున జేరెను. సుల్తాను సులైమాన్ కాలచంద్రు నుచితరీతి మన్నించి, తనకొలువున జేర్చుకొనెను. "పాప మీనాటికి రాయలింట దీపము బెట్టు గౌరవము నిలబెట్ట దగువాడు కలిగె" నని నల్వురనుకొన మురల వీలయ్యెను.

నిర్భాగ్యుడగు కాలచంద్రుని పట్టినాతియో కాని, యీమాత్రపుసిరియు, శాంతియుగూడ నాపాపపువిధికి

కమఫట్టినట్లయ్యె. నిత్యకర్మనిరతుడగు నా యువకుడు కొల్వుకూటమును వీడి యేనాడును ద్విజార్హ కర్మల జేయ మరువకుండెను. అతడు కాల్యకృత్యముల దీర్చుకొని గంగాస్నాన మొనరించుకొని, శుచియై, రాజప్రాసాదపరిసరమార్గమున వచ్చుచుండ నొకనాడు రాజకుమారియగు "దులాల్ బీబి" కంటబడెను. అవివాహితయు, నవయౌవనవిలాసవతియునగు నా రాకొమరిత యతనిగాంచి మోహపరవశయై, తనదాసీజనములనుండి యతని వృత్తాంతమెరిగి, నిత్యము తులసిచంద్రులు గ్రహించునట్లు చేసెను. సులయిమాను దీని విని కాలచంద్రుని పిలిపించి తనకల్లుని గమ్మని చెప్పెను. కాని పరమనైష్ఠికుడగు "రాజీవ" కిట్టి సంబంధము నచ్చుటెట్లు? నయమునను, భయమునను కూడ నా ద్విజుని యొప్పింప వీలు గానక సులైమా నలిగి తనయాజ్ఞ నిట్లు ధిక్కరించు కాలచంద్రుని కొరత వేయ నాజ్ఞాపించెను. ఆ బాల్య పరిచితాచార విరుద్ధమగు కార్యమున కొడంబడుటకన్న ప్రాణము లర్పించుట యొక్కువ కాదని తలంచి నిశ్చింతగ రాజాజ్ఞ శిరసావహించి కాలచంద్రు డారాత్రి చెరజేరి మరునాడు తూపురు లందుక నుండెను. దులాల్ దా నిలిచిన నా చింతిచేసేశు వని విని, యట్టి మహామహునితో నాకొరతనై తానుకూడ పనుపిన ధన్యనగుదునని భావించి మరునా డుదయమున నె వధ్యభూమికి దానును బోయి తన నిశ్చయమును దలారులకు దెలిపెను. రాజకుమారి యద్వితీయలావణ్యము, ననివార్యప్రేమమును, త్యాగశీలత్వము గాంచి కాలచంద్రుని మనసు కరగి, యామెను పరిణయమాడ నొప్పుకొనెను. సుల్తాను ఆనందమునకు మేర లేకుండెను. తాను మహమ్మదీయ మతమును స్వీకరింపకయే కాలచంద్రుడు దలాల్ కుమారి పాణిని గ్రహించెను. కాని తురకబిడ్డను బెండ్లాడిన యా యువకు నెవ్వరును దరిజేరనీయకుండిరి. రాజాగ్రహమునకు బాత్రుడై వధ్యసీమకేగువాడు రహస్యమునకైన కంట దడిబెట్టిన వ్యక్తులే లేరాయని నవరాని మాటలాడి, పడరాని పాట్లు పెట్ట మొదలిడిరి. సంఘమూరుడై వెలిబెట్టబడిన కాలచంద్రునికి రాజానుగ్రహ ముండియు జీవయాత్ర గడపుట దుర్భరమయ్యెను. "ఓకమ్మ, ఓకక్క" యను అమ్మలక్కల గుసగుసలకు, కుమిలి కుళ్లెడు తల్లి కన్నీటి కాల్వలకు తాళలేక, కాలచంద్రుడు నియమిత్రప్రాయ శ్రోత్రియులగు లాంగిరయు, నలయు వన్నివిధులకు తలదొగ్గియు, సంఘాదరణపాత్రుడు కాలేకపోయెను. ఏరీతినిసంఘము తన్ననుగ్రహించుమార్గము గానక దీనబంధుడగు జగన్నాథుడే శరణ్యుడని యెంచి అతడు పూరీక్షేత్రమునకేగి, యట నా దేవు నారాధింప దలంచెను. అచటి పూజారులు కులకళంకితుడని యాతని నటనుండి వెడలగొట్టిరి, వాడు ప్రఖ్యాత హిందూ సార్వభౌముడని వన్నెకెక్కిన ముకుందదేవ గజపతి పండితసభామధ్యమున నీకు దగుశీతి సహాయము దొరకునని తెల్పిరి.

ఆ ద్విజుడు కటకపురిని సార్వభౌమదర్శనభాగ్యమబ్బని కారణమున హతాశుడై, వానికై హుగ్లీ తీరమున కేగి, యప్పటను తిరస్కృతుడయ్యెను. భగ్నమనోరథుడగు కాలచంద్రుని కింకేదియు దోపక పట్టరానంత కోపమునచ్చి, తన్నింతగా వేధించుసంఘమును, దాని పూజలందుకొను వేల్పులను రూపుమాపకపెద్దుకొనవలయు నన్నదికోర్కె పుట్టె అతడు అందులకు తగు యత్నము సేయనుంకట్టెను. వంగులు పరిభవింప కనుదీర్చుకొన నాడు చాణక్యుడు ప్రతినపట్టినయట్లు నేడు కాలచంద్రుడును హైందవసంఘ విధ్వంసమునకు దృఢసంకల్పు డయ్యెను.

3

బలాధికార సమన్వితుండును, కోరి కూతు నిచ్చి యుచితరీతి గౌరవించినవాడును, తనకెలికయు నగు సుల్తాను సులయిమాను ఇప్పట్ల నిర్బోధమయహృదయునకు నేకమాత్రశరణ్యముగ గన్పట్టెను. అంతేకాదు. కపిడీర్చుకొని తన పరితప్త హృదయానలమును జల్లార్చుకొనుటకు స్వమతనూరుడగు సుల్తాన్ ఎల్ల విధముల దగినవాడని యతనికి తోచెను. ద్వేషపూరితమానసమున కాయేలిక మత మెంతయు రుచించెను. రాజ్యమేలు రాకొమరిత కేమర మంతగా ప్రేమాంజలిగ త్యాగబుద్ధి బుట్టించెనో, యేమతమర్యాదను సామంతులును, సామాన్యులునుగూడ నంతగా కలసిమెలసి యుండుటకు వీలయ్యెనో, ఏమతాచలంబులలో నొకని యాధిక్యము నిం

పోకని యుద్ధాసీనతయు తన కేవ్రాత్రము గాసరాకుండెతో అట్టి మూపల్కాముమఠమే కాలచంద్రుని కప్పట్టున పరమానలంబనీయముగ తోచె.

అప్పటి స్థితిని పంశయించుటకును, పేరొందుకీతి వర్తించుటకును కాలచంద్రునికి సమయమా? లక్నౌనతికి చేరినంతనె యాదృఢసంకల్పుడు రాజనగరు చేరి తన నిశ్చితాభిప్రాయమును సుల్తానున కెరిగించెను. సులయిమాన్ అల్లునిలోనిమార్పు గని పరమానందభరితు డయ్యెను. స్వమతమున సుచిత్రీతిని చేరిన జామాతకు అతడు వలయు సైన్యసహాయము నిచ్చి, విజయుడై రా వాశీర్వదించి, అతనిని ఉత్కళాక్రమణమున కంపెను. అల్లునికో స్థాపెల్లించుటయు, ప్రఖ్యాతక్షేత్రములను నాక్రమించుటయు విలువనిలింపుగ లభింప నెన్నడు మరియకుండునో!

౪

గంగాతీరమున స్వీయనామాంకిత ఘట్టనిర్మాణనియుక్తుడై యుత్కళసామ్రాజ్యనేత శ్రీముకుంద దేవ గజపతి ప్రమత్తుడుగ నుండెను. గంగాగోదావరీ మధ్యస్థమగు తనరాజ్యమును నిజపరాక్రమమున నెంతయు విస్తరింపజేసి శత్రుభీకరు డనుఖ్యాతిగాంచిన యాహిందూ ప్రభువు, మొగలు సైనూరుదాడిని సలిపియున్న యుత్తర సీమలనుండి యిట్టిదుము లేని పిడుగు అనతికాలమునసె తనపై బడునని యెట్లు దలంచియుండును! పటిమ చెడి పఠానుసామ్రాజ్యము భగ్నమగుటచే సామంతసీమలు నిజ స్వతంత్రతాస్థాపనకు గృషిసలుపుచు నొండొంటితో గలహించుచుండ, వని తన్నుబోలిన బలవంతునితో గయ్యమునకు కాలుదువ్వునని యాతడు కలనైన నూహింపలేదు. కాని తన రాజ్యసీమను పంపునిరాదరణ మనువేసిమిరి నావిర్భవించిన యొక్క ద్విజని ద్వేషమేఘము, హుగ్లీ నదీ తటమునందలి తన విడిదిలోని పండితమాన్యుల తిరస్కారణమున చెదరిపోయియు 'గౌడ' రాజాదరణము బలయుతమై యుప్పొంగుచుండి తిరిగి క్రిందికి దిగి తనను, తనరాజ్యమునుకూడ ముంచివేయు త్తి తుడుచుకొని పోవునని అతడు కల గనుకొట్టు!

రాజా లేవికటకపురిరాజేచే నెన్నియోదినములు కాపాడబడియు, తుదకు కాలచంద్రునికి కరగతమయ్యెను. కపి తప్ప అన్య మెరుంగని యాకరకపురానిసి విధి విరామము లేక గజపతుల రాజనగరును పీనుగులపెంటగ జేసి విడిచెను. అనాయాసముగ నింకటి జయము గలిగిననెను సంతసమున నాతురక సైనిక లుత్సాహపూరితులై రాజ్యమెల్ల కొల్లగొట్టుచు విజృంభించిరి. తా జడిన చిత్తసంక్షోభమును మొరదునారిన కాలచంద్రుని హృదయమున దయాదాక్షిణ్యముల కవకాశము దావు లేకుండెను. వయోలింగభేదముల పాటింపకయే చేజిక్కిన యాహిందూసామ్రాజ్య ప్రజనెల్ల నాసేనాధిపుడును, సైనికులును కత్తుల కెరజేసిరి. పంటభూముల పెంటకుప్పలగ జేసిరి. కలకలలాడు జనపదముల మలమలమాడు మంటల కెట్టిరి. వేయేల? తైమూరుదోపిడిపిమ్మట పాంచాలమున కొంత విశ్రాంతి నొందగాని కాలచంద్రుని దాడి తరువాత నుత్కళము మరి యుపుడుకోవలే దందురు. ఆలనివర్యుల జాడివవా రెవ్వరును కాలచంద్రుని "కాలాపహాడ్" అని తప్ప పేరొందు పేర పిలిచి యెరుంగరట! సాధారణముగ ఘోరకృత్యములకు జెనుదీయని ఆతని సైనికులే యుక్కిరిబిక్కిరి ఆతని సంహారకార్యమును జూచి నిశ్చేష్టులై యిట్టి ఘోరములకు జెనదీయని యీతడును మానవుడేనా? యని పంకించుచుండిరి.

కటకపురిలోని శ్రీ జగన్నాథుని యాలయమును, కోణార్కమును, భువనేశ్వరుని కోవెలయు మొదలుగాగల ఎన్నియో దివ్యక్షేత్రములు కాలాపహాడునకు కాహుతి యయ్యెను. మహాక్షేత్రముల యర్చకులే యాతని కోపానలమున కింధనము లైరి. క్షేత్రసేవల యాలయములే యాతని ద్వేషాగ్నిని పశ్యమందిరములుగ మారె! అనేక పురపాంతరములనుండి పూజలందెడి మహాసాలగ్రామములె యాతని మూత్రవిసర్జన పాత్రను మురుగవలసివచ్చె. ఏమని వ్రాయను! మాలింతయావు కడుపు కోసి యాచర్మముతో మాయబడిన యాతని రణభేరి మ్రోత విని, భయమున శ్రీజగన్నాథుడే పర్వులిడి వచ్చి యాకగడ జమీందారిలో నున్న మధురాగ్రామములో దలదాచుకొనెనని చెప్పుదురు. నేటికిని ఈమధురలో

నున్న లేవళమున యూదుశహా వ్యాసనములకు శ్రీజగన్నాథమునందుతోలె భోగరాగాదులు జరుపుదురు. కాళాపహాడ్ పోయినదాక అట విడిసియుండి పిమ్మట నా మూర్తులు పూరీ చేంచేసినవని చెప్పుదురు.

ఆనాటి తల్లులు తమపిల్లలను కాళాపహాడ్ కిచ్చెదమని చెప్పి నిద్రపుచ్చెడివారట! ఎంతటి ధీరులును ఆపేరు వినినంతనే గడగడ వణకుచు తలదాచుకొన చేయుదవుల కైన పరువెత్తిపోయెడివారట! ఆపేరుపెట్టుకొని ఎంతయో కాలము దుర్మార్గులు తమదౌర్జన్యములనెల్ల నిర్భీతిని అడ్డులేక జరిపిరట.

ఇట్లు వీరవిహార మొనరించుచు దవసీమ నెల్ల ధ్వంస మొనరించుచున్న కాళాపహాడు వెదురొక్కని ముకుంద దేవుకును రణనిహతుడయ్యె. ఇప్పటి కానేగా క్రమణము పూర్తియయ్యెనని తలచి 'గౌడ' సేనాని గృహోన్ముఖు డయ్యెను. శ్రోవహాడునకు నీహిందూమత ధూమకేతువున కేదియు బన్నుగనుంట వచ్చినది కాదు. కాని, చిన్నతనమున దిన్నె తెచ్చి మాతౌమహుడు పెంచి పెద్దచేసిన యాపల్లెలోమాత్ర మాతని సంహార కార్యమునకు ఒక యాటంకము వచ్చెను. తా నన్యము తౌవలంబు డైపోయినవా డతని తల్లిని, భార్యలను మొదటి మామగారను రాధామోహనుడు గొనివచ్చి తనయింట పెంచుచుండెను.

నే డాతని విధ్వంసవాంఛ కా గ్రామమున నంతి రాయము గలిగించిన దతనిమాతృమూర్తియే. కొమరుని రుద్రమూర్తిని గని శోకావిలమానసయై కన్నీరు మున్నీరుగా నేడ్చుచు, పెదరువడు తల్లిని గనినంతనే కాళాపహాడు స్తంభించిపోయెను. చేష్టలుడిగిన యాతనిరాతి నుండె నింక నెట్టి పరశక్య ముండెనో కాని, నేనినిట్టూర్పు విడిచి, 'రాజా' అపల్లెపై దేరుకు చేయిచేసికొనవద్దని కఠినముగా జెప్పి తిన్నగా లక్నావతికి మరలెను.

యుద్ధభూదిలికి వదలివచ్చిన మాట్లాడిననవనిసు లైమాల అల్లుని విశ్రాంతికి భంగము గావింపలేదు. కాళాపహాడు విశ్రాంతి యెట్టిదో కాని, అహర్నిశము లాహోరప్రదలకైన తిన్నగ గానక, అనతికాలముననె

యాతడు తూర్పుననున్న హిందూరాజ్యములగు అస్సా (కామరూపము) నందలగు వాటిపై దాడివెడ సుల్తాను సమజ్ఞ వేడెను. ఎంత బ్రతిమాలినను వినవో కాళాపహాడునకు కాదనలేరక, సుల్తాను తన సమ్మ నిచ్చెను.

౫

వాడు కైమూరుచే విధ్వంస మొనరింపబడి మిగిలియున్న పఠానుసామ్రాజ్యమును బలాలు లో యును వారి దేలుచు నెక్కైన మరల గోల్పోయి ప్రతిష్ఠ వార్జింపధీరకృయత్న ములకేయుచుండెను మాళ ఘూర్జరములతో పాటు జానుపుర, బంగాళమునకూ స్వతంత్రసీమలై యుండుటం జేసియు, దనకు రావలసినక మలు రాకుండుటం జేసియు, బాదుషా సమీపమున నున్న జానుపురపాలకుని లొంగదీయ యత్నించు చుండెను జానుపుర పాలకుడగు బరబక్షా డిల్లీదాడుల నెదిరించుచ గాచుకొనుచుండెను. కాశీ, ప్రయాగ, అయోధ్య మొదలగు ప్రఖ్యాత హిందూక్షేత్రము లెన్నియో గ జానుపురరాజ్య మెప్పటికైన హిందూమత విద్వేషియు అప్రతిహత శౌర్యరాశియు నగు కాళాపహాడుని కం బడక తప్పదని బరబక్షా గ్రహించెను. అవల డిల్లీకి తొ దుగ సీమల లక్నావతియు దనపై గత్తికట్టిన దనుట క మని యాతడు తిలచెను. కావ నతను యుక్తియు క్రమ కాళాపహాడునకు డిల్లీ సార్వభౌముడు తన చేతగాని మున ముసల్మానద్వేషులగు హిందువులకు శాంతియు స పాలుడుగ నుండెనినయు, నట్టివాని దండించి యర్హు వాని డిల్లీ సామ్రాజ్యసింహాసనధిష్ఠితుడై కిరమటధర్మమనియు ముసల్మానుల గౌరవప్రతిష్ఠల గాపాడుట తన య ధీరునకు దగినపనియనియు కబురంపెను! బరబక్షా యా నము జాలకించి కాళాపహాడు జాన్పురమునకు బయ లుదెరెను.

ఈసమాచార మెరిగి బలాల్ లోడీ, కాళాప డును జాన్పుర మేంగి బరబక్షాను ఎట్లయిన కలియక జేసి, శ్రోవ గాడి వానిని డిల్లీకి దోడ్కొనిరా నిశ్చ ంసు తన మంత్రి పయ్యాదనువానికి వేయిసైనికుల ని

పంపెను. చతురమతియగు సయ్యదు నదీతీరమున కాళాపహాడు రాకకై వేచి, యాతడు వచ్చి పడవలు జాన్పుర ప్రాంతము చేరకుండగనె సమీపించి తాను బరబక్షు పంపిన దూతనని తెలిపి, కాళాపహాడునకు రహస్యముగ "ఢిల్లీ సేన లసంఖ్యాకములుగ వచ్చి త్రోవగాచి యున్న వనియెరిగి, బరబక్ మిమ్ము పరివారసైనికులతోడ నావలను విడిచి చాటుబాట పల్లకిలో రమ్మనుమని వేడ బంపె"నని చెప్పెను. కాళాపహాడున కింతటి వరకు పొందవలసిన యవసర మంతగ గానరాకున్నను, బరబక్షుకోర్కె కేల తీర్పరాదని అతనికి తోచెను. కాని యాతడు దానివలె నతడు పల్లకినెక్కి పోవుటకు సమ్మతింపక నమ్మినబంట్లు పరివారముతోడ నశ్వారూఢుడై సయ్యదు ననుసరించెను. అతనికే గాని, యాతని 'గాఢాయోధుల'కు గాని యామంత్రి గొంపోయెడి త్రోవయే తెలియదయ్యెను. మైత్రి వాంఛించు బలాలులోడీ చేయు ప్రయత్నములవలనను, అతనిమంత్రి సంభాషణముల వలనను తనంగ సేనానికి పఠానుల ద్రోహము గ్రహింప నిసుమంతయు వీలు కలుగ దయ్యె. సయ్యదు చేయు సపర్యల సంతృప్తుడైన కాళాపహాడు ఢిల్లీ చేరి నిజ వెలిగివచ్చిన పిమ్మట బాదుషా చేసిన ద్రోహమున కతని నిందింప సాహసింపకుండెను. సామ్రాజ్యనేతయగు లోడీయు కాళాపహాడునకు నిందింప నన్న కాళే మీయక, ప్రఖ్యాతయోధునకు నాతని దనకొను రీతి వలచియున్న కారణమున నిట్లు మోసగించితిననియు, క్షమించి మన్నింప వలయుననియు చెప్ప నాతడు మారు మాటాడలేకుండెను.

పెండ్లికుమారుడై స్వమాట్టుమున్నవల వందుచు మనుగుడుపు లారగించుచు గూర్చుండుటకు కాళాపహాడు నకు మనము నిలుచుటెట్లు? తన్నంతగ పరాభవించిన హిందూసంఘము మింక వంతగ మిగిలి ప్రబలుచుండ నా క్రోధమూర్తి మానసమునకు శాంతి చేకూరు టెట్లు?

కాళాపహాడునకు విశ్రాంతిగొన వాంఛ గలిగినను, జాన్పుర విధ్వంసవాంఛను తన కొమార్తె నాతనికిచ్చి పెండ్లి చేసిన బహ్లోల్లోడీ మిన్నకుండ నెట్లు? జాన్పురపాలకా దరణమున హాయిగనున్న హిందూమహాక్షేత్రములపై కాళాపహాడుని దృష్టి మరల్చుటకు ఢిల్లీ సామ్రాజ్యనేత్రుల కంత కష్ట మనిపింపలేదు. సామ్రాజ్య సేనావాహిని కధినేతయై సార్వభౌముని జామాత మరల దవమారణ క్రియలకు మొదలిడెను. ఉత్కృష్ట సంహారమూర్తి కామ రూపాదిసీమల వైభవము మట్టిలో కలిపిన పదాఘాత మున సాంఘ్యపత్రమున గల హిందూజాతి యెల్ల సంత్య కాల మాసన్నమైనటుల తోచెను. తానొకటి దలప దైవ మొకటి చేసెనే యని విలపించుచు బరబక్షు యుద్ధభూమిని ప్రాణము లర్పించెను. గయ, ప్రయాగ, అయోధ్య మొదలుగాగల ప్రఖ్యాతపావనభూముల దురల చెట్టి కాళాపహాడు కాశీ కేగెను. అట నాతని సైనికులు విచ్చలవిడి చెలరేగి అబాలగోపాల మెల్లర మాన ప్రాణముల గొనజొచ్చిరి. కాళాపహాడు అటగల దివ్యాలయము లనేక ముల జొచ్చి, లోని విగ్రహముల నెల్ల ధ్వంసమొనరించి, తుట్టతుదకు విశ్వేశ్వర వాలయమున జొర నుంకించెను. కాని యాయాలయద్వారము చెంగటి కేసుతరికి నొక స్త్రీ వ్యక్తి "అకులకళంకు డేడీ? అకులపాంసను డేడీ!" యని గర్జించుచు, దండతాడిత భుజంగంబు వోలె రోజుచు రివ్వున వచ్చి యాతని నామహాస్త్రము బట్టి నిలువబెట్టి, వలయు వంతగ దిట్టి, "ఇమ్మ నుక్రించితివే! ఏనాడు నాయున్న కడుపు చెరుప బుట్టితివో యానాడే యింతటి దండా లుడు పోదువని యెరింగిన, అల్లారుముద్దుగ పెంచి లాలించిన నా యీ చేతులనె నీ యసువుల గొనియుందును. హాన గండైనది. కులప్రదీపకుడవని యెంచి పెంచిననీవు కులకళంకుడవైతి వేమిరా? నీయంద్రితో బుట్టి నా రజాసినపై శ్రీ విశ్వేశ్వరు సేవించుచు నీతీ గాలము గడ పనెంచిన నన్నీ దివ్యక్షేత్రమునగూడ బడియుండనీక, నీరాకాసిమూకలు పరిభవింప గంగగర్భము జొచ్చి యాత్మహత్య జేసుకొన జూడవచ్చిన ప్రతాపనంతుడవు: ఇకనైన సంతసించు! మాకుల నిచ్చి నీచే నిచ్చ వచ్చిన దాస్యము జేయించుకొని యింట గూర్చుండి సుఖియము మాకులకు ఇకబోయి నీ ప్రతాపని కేమతులు నచ్చు చెప్పు. తురకలబోసుల సాంగత్యమునకై మాతాపితరుల మతమర్యాదలను మంటబెట్టిన మానహీనుని మహమ్మదీయస్వర్గ మైన నెట్లు చేరరానిద్దు వనుకొనుచుంటివి? పాపమ్మ! పాపీ! పాపమ్మ!!" అనుచు, నిశ్చేష్టుడై స్తంభించి యుక్కె

చూచుచున్న కాళాపహాడును వదలి పడిపడిబోయి గంగా నదీగర్భమున జొచ్చెను. అప్పటికి నా సేనాధిపుడు తేరుకొనలేదు. ఆవిశ్వేశ్వరాలయద్వారసన్నిధిని కొయ్యబొమ్మవలె నిలిచి నిలిచి, తన్నట్లు మందలించి పోయిన కోమలనేత్రజాడనే చూచిచూచి, యేరును వెరచి తన్ను చేరరాని కారణమున గొంతపడికి దనకు దానె తెప్పిరిల్లి, కాళాపహాడు మారుమాటాడకుండ వన విడిదిగుడారమున కేగి తెర వైచుకొనెను.

౬

మరునాడు దుదయమున సేవకు డెట్టకేలకు సాహ సించి గుడారములోని కేగ, కాళాపహాడు మరిగా రాడయ్యె; ఏమయ్యెనో అకాలమాత్రికే యెరుక లోడిరాకుమారి గర్భమున గలిగిన ఘాతినా తప్ప వేర సంతానమును బడయకయె కాళాపహాడు అంతర్ధా నమయ్యెను. సమ్రాట్టుని రాజనీతియో, కాశీదేవాలయార్చ కుల నైపుణ్యమో, లేక మేనత్తమందలింపు వేషమియో యాతని కథావశేషుని జేసెను.

పారిజాతము

చిర్రావూరు కామేశ్వరరావు గా

తరుణశాఖాగ్రమునఁ జక్కఁదనము లొలుకు
పరమసుకుమార నాట్యసుందరివి నీవు
పారిజాతమా! సౌందర్యభాగ్య మెల్లఁ
జూఱఁగొంటివి, నినువంటిచోద్య మేది?

వలపు ప్రసరించి వెన్నెలతళుకునందుఁ
గలికితన మొల్కు నీ సోయగము నుతింపఁ
బలుకునేరుపు నా కలవడఁగ లేదు:—
భరతశాస్త్రము నీ కేరు గఱపినారు?

పరమనిశ్శబ్దసంగీత వరము నీ కె
వఁడు ప్రసాదించె?—ఎంతటి భాగ్యవతివి!

మలయమారుత వీచిక లొలయునపుడు
తెల్లనవ్వులమో మటు ద్రిప్పి, చంద్ర
కాంతిలో డాఁగి యిసుమంత గానఁబడవు!
నీవు తెచ్చిన దివ్యసందేశ మేమి?
అవధి లేదె, మనోహరమైన నీవి
లాస విన్యాస యుత మృదుహాసమునకు?—

చేల! ఈ పరమానందలీల లెల్ల
అంతరించిపోవు నని నీయాత్మ కెఱుక
లేదె?—తెల్లవాఱినయంత లెక్క లేని
చక్కఁదనములు ధూళిధూసరితము లగు!

ఇంద్రవర్మ తామ్రశాసనమా?

రాళ్లబండి సుబ్బారావుగారు, యం. ఏ., యల్. టి.

గడచిన ఆషాఢమాసపు భారతిలో "అనంతవర్మ కుమారుడను ఇంద్రవర్మయొక్క తామ్రశాసనము" అను పేరిట వ్యాసమొకటి ప్రకటింపబడినది. ఈశాసనపు ప్రతిబింబములను గడచిన సం. డిసెంబరునెలలో టెక్కలిజమీందారుగారగు శ్రీ యల్. యన్. దేవుగారు నాకు పంపి దాని పాఠములను వారికి పంపగోరిరి. అట్లే చేసితిని. తర్వాత పర్లాకిమిడి నివాసులగు సత్యనారాయణరాజ గురువుగారు "నందవర్మ పాంతోకొంవాలి తామ్రశాసనము" అను పేరిట ఇదే శాసనపు ప్రతిబింబములను, పాఠములను వ్రాసి పంపి, ఆంధ్రదేశీయేతిహాస పరిశోధకమండలివారి ఆంగ్లత్రైమాసికపత్రికయందు ప్రకటింప కోరిరి. అట్లే అవి ప్రకటింపబడినవి. * ఆషాఢమాసపు భారతియందు నాపాఠములను తెలుగున ప్రకటింప యత్నించితిని. కాని వీలు లేకపోయెను. అయినను శ్రీరాజావారే ఆ శాసనమును ప్రకటింపగా జదివితిని. అనేక విషయములందు మాకు అభిప్రాయభేదము లుండుటచేతను, శాసనపు ప్రతిబింబములందలి విషయములును, ప్రకటింపబడిన పాఠములును అనేకచోట్ల సరిగాకపోవుటచేతను తిరిగి నా వ్యాసములోని కొంతభాగమును ప్రకటించి నా పాఠములను, నాకును, శ్రీ రాజావారికిని గల అభిప్రాయభేదములను ఈక్రింద పొందుపరచుచున్నాడను. ఈ శాసనముయొక్క ఆకారాదివిషయములు, లిపి, భాష మొదలగువానిని గురించి తిరిగి వ్రాయ నక్కరలేదు. కాని శాసనమునందలి భాషనుగురించి కొన్నివిషయములు మాత్రము వ్రాసెదను.

చిట్టచివరనున్న రెండువ్యాసగీతములు తప్ప, మిగిలిన శాసనమంతయు గద్యరూపమున నున్నది. 'ల' కారమునకును, 'ళ' కారమునకున్ను భేదా లేదు. ప్రస్తుతము మనము అనుస్వారముపయోగించుచోట్ల శాసనమునందు అనునాసికమే లిఖింపబడినది. ఇందులకు ఉదాహరణములు:—కళిఙ్గ, మహేన్ద్రాద్రి, శశాఙ్క, కలఙ్క, తరఙ్గ, మఞ్జరీ, పుఞ్జ, రఞ్జిక, శ్రీమానన్దవర్మ.— మరియు "సంవత్సర" అని వ్రాయుటకు బదులుగా శాసనమునందు "సంవచ్ఛర" అని ప్రాకృతపదము వాడబడినది. "వ" "బ" లకు భేదము లేకుండుటయు, ఉండవలసినచోట్ల అనుస్వారముగాని, విసర్గగాని, సంధిగాని యుండకపోవుటయు ఈశాసనపుభాషయం దితర విశేషములు.

శాసనవృత్తాంతము

ఈశాసనము పూర్వగాంగవంశజుడును, శ్రీ అనంతవర్మసూనుడును అగు శ్రీమానన్దవర్మ మహారాజుదై యున్నది. పూర్వగాంగవంశపు రాజుల బిరుదములన్నియు ఇందునూ గలవు. ఈరాజు తన పరిపాలనమునందున్న "చిఖల్లిక" గ్రామనివాసులగు భోగిక (ఆదాయపుపన్ను వసూలుచేసేవారు) వారికి (వీటి తీరువా వసూలుచేసేవారు) ప్రముఖులందరిని సమకూర్చి కుటుంబులను (వ్యవసాయదారులను) ఆజ్ఞాపించుట ఏమనగా:—"మీకు తెలియబడుగాక! శ్రీమానన్దవర్మనైన మేము ఈ(చిఖల్లిక) గ్రామమునందు సూర్యగ్రహణకాలమందు (మా) పుణ్యాభివృద్ధికొరకు రాజపుత్రుడైన 'ఖాలి' అను పేరుగలవాని (సమక్షమున) 'ధూపత్రక' నివేశనసహితముగను, కౌండిన్యసగోత్రులున్ను, బ్రాహ్మణులున్ను అగు ఆదిత్యశర్మ, మాతృశర్మ, దుర్గశర్మలకు సర్వవిధములైన పన్నులు, ఇతర ఆటంకములు తప్పించి ఆచంద్రార్కస్థాయిగా ఇవ్వబడినది."

---

* ఆం. ఇ. ప. మం. వారి త్రైమాసికపత్రిక రెండవసంపుటము, 3, 4, సంచికలు, 185-188 పుటలు చూడుడు.

దానమిచ్చిన భూమియొక్క పరిహద్దులు ఈక్రింది విధముగా చెప్పబడినవి:—తూర్పు, కోల్లంగి యను చెరువుగల పరిహద్దు. దక్షిణం, దక్షిణముగా పారుచున్న (కాలువ) దక్షిణపుపరిహద్దు. పశ్చిమదక్షిణమూల పాషాణము. పశ్చిమం తిరుదుకావి. ఉత్తర పశ్చిమమూల పాషాణము. ఉత్తరమున కాలువ తూర్పుగా పారుచున్నది.

రాజులకు ఆజ్ఞాపించుట ఏమనగా:—

"క్షిరాజులారా! ఇతరులు (దానము) ఇచ్చినారని, ఫలం లేదని సందేహించవద్దు. ఇతరులు దానంచేసిన దానిని రక్షించుట స్వదానఫలంకన్న హెచ్చు. సగరాది చక్రవర్తులు అనేకమంది భూమిని దానంచేసినారు. ఎప్పుడు ఎవరికి భూమి దానంచేస్తే, అప్పుడు వారికి అంతఫలం."

దానముచేసిన గ్రామము

దానముచేసిన "చిఖల్లిక" యను గ్రామమిప్పుడు "చిక్కాలవలస" యను గ్రామమై యుండును. ఇది గంజాం జిల్లాలోని ఉర్లాం గ్రామమునకు సమీపమునయున్నది.

శాసనకాలనిర్ణయము

శాసనకాలము "ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరశతే, 221" అని నిర్ణయింపబడినది. ఆంధ్రదేశీయేతిహాస పరిశోధకమండలివారి త్రైమాసికపత్రిక, రెండవసంపుటము, రెండవభాగమున, 153 పుటలో ఈశాసన కాలము "ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరశతే" అనియు, అనగా, గాంగేయశకము 100 సంవత్సరము లని, వ్రాసియుంటిని. అప్పుడు శాసనకాలమును తెలుపు సున్నను శాసనాంతపు చిహ్నముగా భావించియుంటిని. కాని దానినిగురించి సందేహము తీరక, చెక్కలిజమీందారుగారికి వ్రాయగా, వారు అది 221 అని వ్రాసి పంపిరి. శ్రీ సత్యనారాయణరాజు గురువుగారును వారి వ్యాసమున అట్లే వ్రాసిపంపిరి. కనుక ఇదివరలో నేను సూచించిన యభిప్రాయమును మార్చుకొని ఈశాసనము యొక్క కాలము గాంగేయశకము 221 గా భావించెదను.

ఈశాసనకర్త ఎవరు?

183, 195 గాంగేయశక సంవత్సరములలో సుకార్ణవుని కొడుకు దేవేంద్రవర్మ రెండు దానశాసనముల నిచ్చెను. అతనికి జయవర్మ, అనంతవర్మయని ఇరువురు కొమాళ్లు. అందు అనంతవర్మ 204 గాంగేయశక సంవత్సరములో అతనిసోదరుడైన జయవర్మసలహాపైని వివాహసమయమునందు క్రోష్టుకవర్తనియందలి తాళ్తేరియను గ్రామమును కామరూపవిషయ నివాసియగు విష్ణుసోమాచార్యునకు దానముచేసెను. ఈతని కొమారుడొకడు దేవేంద్రవర్మ యనువతడు 251, 254 గాంగేయశకసంవత్సరములలో దానములుచేసెను. ప్రస్తుతపు శాసనకర్తయగు మహారాజ శ్రీ మానద్దవర్మ 221 సంవత్సరములో దానము చేయుటవలన 204 గాం. శ. సం. న దానముచేసిన అనంతవర్మయొక్క జ్యేష్ఠకుమారుడును, 251,254 గాం. శ. సం. లలో దానములు చేసిన శ్రీదేవేంద్రవర్మకు జ్యేష్ఠ సోదరుడును కావలెను. శ్రీమానద్దవర్మయు, శ్రీదేవేంద్రవర్మయు శ్రీఅనంతవర్మ మహారాజుయొక్క కొడుకులే. ఈశాసనమునందు రెండుచోట్ల రాజుయొక్క పేరు "శ్రీమానద్దవర్మ" యనియే యున్నది. అయినను శ్రీసత్యనారాయణ రాజుగురువుగారు "శ్రీమాన్‌నద్దవర్మ" యని యుండవలెననియు, శ్రీమాన్ అనుచోట నకారపు పొల్లు లేఖకుని పొరపాటువల్ల లోపించినదనియు అభిప్రాయపడిరి.* శ్రీ చెక్కలి జమీందారుగారు నేను పైని చదివిన పాఠము తప్పనియు, "శ్రీమానింద్రవర్మ" యని యుండవలెననియు, సంధి విడదీయునప్పుడు శ్రీమాన్ + ఇంద్రవర్మ యగుననియు తెలిపియున్నారు.† కాని, పై యభిప్రాయములు సరియైనవి కావనియు, లేఖక ప్రమాదములు రెండుచోట్ల దాతయగు రాజు పేరు వ్రాయునప్పుడు జరుగ నేరవనియు, శాసనాధార

---

* ఆంధ్రదేశీయేతిహాస పరిశోధకమండలి త్రైమాసిక పత్రిక రెండవసంపుటము, మూడు నాల్గు సంచికలు, 185–188 పుటలు.

† భారతి విభవ సం. ఆషాఢమాసము, 111–116 పుటలు.

మునుపట్టి "శ్రీమానన్తవర్మ" యనియే చదువబడియుం డుటయే నా అభిప్రాయము. మరియు ఇదివరకు నేను చదివిన పూర్వగాంగరాజుల శాసనములలో "శ్రీమాన్" అను బిరుదము కనబడలేదు. "శ్రీ" అని మాత్రము వ్రాయుట కలదు. "శ్రీమానన్తవర్మ" యనియే శాసన మునందు రెండుచోట్ల స్పష్టముగా నున్నను, శ్రీ యుత్. యస్. హరిచందన జగద్దేవు రాజాబహద్దూర్ వారు శ్రీమాన్ + ఇంద్రవర్మ యని చదువుటకు గల కారణ మేమిటో! చదువరుల యుపయోగార్థమై నేను చదువగల్గిన రీతిని మూలమును తిరిగి వ్రాసినాను. ఇదివరలో శ్రీ రాజావారు ఆషాఢ భారతియందు ఇచ్చిన శాసనపు మూల మునకును, దీనికిని చాలా భేదాలు గలవు. పై భారతియం దివ్వబడిన శాసనపు ప్రతిబింబములను చూడదగును.

మూ ల ము *

మొదటి రేకు : రెండవపక్క

౧. ఓం[1] స్వస్త్యమరపురానుకారిణ[2] సర్వర్తుసుఖరమణీయా
౨. ద్విజయవత (శ్రీ) కలిఙ్గనగరావాసకా[3] మహేన్ద్రాచలా
3. మలశిఖరప్రతిష్ఠితస్య[4] చరాచరగురో సకల[5]
౪. భువననిర్మాణైకసూత్రధారస్య శశాఙ్కచుడా[6]
౫. మణేర్భగవతో గోకర్ణస్వామినశ్చరణకమ
౬. లయుగలప్రణామాదపాస్తసకలకలికలఙ్కో
౭. గంగామలకులోద్భవనిజనిస్త్రింశో[7] ధారోపార్జితసక
౮. లకలిఙ్గాధిరాజ్యప్రవితత చతురుదధితరఙ్గమేఖ


రెండవ రేకు : మొదటిపక్క

౯. లావనితలామలయశా అనేకోవంక్షో భజని
౧౦. తజయశబ్దః ప్రతాపావనతసమస్తసామన్తచక్ర
౧౧. చూడామణి ప్రభామఞ్జరీపుఞ్జరఞ్జితచరణపర
౧౨. మమహేశ్వరో మాతాపితృపాదానుధ్యాతో నయవి
౧౩. నయదయాదాక్షిణ్యశౌర్యౌదార్య సత్యత్యాగా
౧౪. దిగుణసంపదామాధార (శ్రీ) అనన్తవర్మసూనుమహారా

* నావద్దనున్న శాసనపు ప్రతిబింబములనుండి వ్రాయబడినది. 1. శంఖమునంటి గుర్తుచే చూపబడినది. 2. కారిణి అని చదువవలెను. 3. వాసకాత్ అని. 4. ప్రతిష్ఠితస్య అని. 5. సకలోస్సకల అని. 6. చూడా అని. 7. నిస్త్రింశ అని. 8. యశానేక అని.



౮. కోనేరులోని మంటపము



3. దేవాలయపు కోనేరు

౧౫. జ శ్రీమానన్దవర్మణ ఫరేయభుక్తిః పాతిచిఖల్లి కాగ్రా
౧౬. మసినో[9] భోగికవారిక ప్రముఖసర్వసమవేతాం

రెండవ రేకు : రెండవ ప్రక్క

౧౭. కుమ్బిన[10] సమాజ్ఞాపయతి విదితమస్తువో యథాస్మిన్ గ్రా
౧౮. మే[11] స్మాభిః శ్రీమానన్దవర్మణ సూర్యోపరాగే పుణ్యాభివృ
౧౯. ద్ధయే రాజపుత్రఖాలినామాభూపటకః నివేశ
౨౦. నసహితా కపిలమణ్డపయుమలేపోల్లవిత
౨౧. కౌణ్డిన్య[12] సగోత్రాయ బ్రాహ్మణాదిత్యశర్మణే మాత్రు
౨౨. శర్మణే దుర్గశర్మణేచ సర్వకరభరైః పరిహృత్యా
౨౩. చన్ద్రార్క ప్రతిష్ఠప్రతిపాదిత ఇతి పూర్వేణ దోల్లంగినామ

మూడవ రేకు : మొదటిప్రక్క

౨౪. గర్తా సీమాసీతు దక్షిణేన ప్రవహతి దక్షిణేన సీమా
౨౫. సేతుపశ్చిమదక్షిణకోణే పాషాణ పశ్చిమేణవాపీ
౨౬. ఉత్తరపశ్చిమకోణే పాషాణఉత్తరేణ కాణగర్తాపు
౨౭. ర్వేణ ప్రవహతిరాజ్ఞః ప్రజ్ఞాపయతి మాభూద
౨౮. ఫలశఙ్కావః పరదత్తేతిపార్థివాస్వదానాఫల[13]
౨౯. మానస్త్వ[14] పరదానానుపాలనం బహుభిర్వసుధాదత్తా రాజా
౩౦. భి[15] సగరాదిభి[16] యస్యయస్యయదాభూమితస్యతస్య
౩౧. తదాఫలమితి ప్రవర్ధమానవిజయరాజ్యసంవచ్ఛర[17] శతే ౨౨౧
౩౨. ఆషాఢదివసపఞ్చమి ఉత్కీర్ణ[18] శాసన[19]

---

9. గ్రామవాసినో అని. 10. కుటుంబినః అని. 11. యథాస్మి న్గ్రామే అని. 12. కౌణ్డిన్య అని. 13. స్వ వాత్ ఫల అని. 14. మానస్త్వం అని. 15. రాజభిః 16 సగరాదిభిః. 17. సంవత్సర అని. 18. ఉత్కీ అని. 19. శాసనం అని.

చ్యుతి

విశ్వనాథ సత్యనారాయణ గారు

ఇది పరామృక్త మగుచు నాయెడ జనించి
తావకాలయ ఘంటికాధ్వానపథము
లందఁ బడి యాత్మవీథుల యందు వెలుఁగు
తలఁపు—వేధింపఁబడదేది విధంబు నాథ!

నీగుడి ప్రమాణమును చేరనీక తరిమి
వారు భస్మధారు లగు పూజారివారు
నా పదము నీవు భక్తి యున్నది కనంబ
డదఁట! నావంటివారు కూడరఁట యనెదట!

నీదుగుడి వెన్కతట్టున నేల కొరిగి
పోవుచున్న ప్రాకారపు జాలియ దాఁగి
యాలయపురఃప్రలంబి ఘంటారవములు
వినుటపై మానసము నిల్పి వేచి యుంటి.

అనివాదంబు లేగగనానిలములు
మోదుకొనిపోయెనో! కాక నా చెవులకు
చెప్పరాని విధ రాని చేటు కలిగె
నో! ప్రతీక్ష ప్రతీక్షగా నుండిపోతి.

అనివాదాల కంకితమైన నాకు
పేదగుండె అభ్రమోకలు వినుట యనునది
కలదో! ఏనాటికైన ఈ గండశిలల
యందు నేఁగూడ నొకశిల యగుదునో! కాక.

ప్రాచీన జ్యోతిష గ్రంథములు*

నిడుమోలు కనకసుందరరంగారు, బి.ఏ. (ఆనర్సు)

నక్షత్రములు

సూర్యుడు సంచారమొనర్చెడి క్రాంతివృత్తము (Ecliptic) ఇరువదియేడు లేక యిరువదియెనిమిది భాగములుగ విభజింపబడి యందొక్కొక్క భాగమున కొక్కొక నక్షత్రముయొక్క పేరు పెట్టబడెనని ప్రాచీన గ్రంథములందు కానవచ్చు చున్నది. నక్షత్రములు చంద్రుని రాసులని కొన్నిచోట్ల నుదాహరింపబడి యున్నది. అవి సోముని—అనగా, చంద్రుని—భార్యలని మహాభారతము [IX-35 (45)] ను, తైత్తిరీయసంహిత [ii-3 (5)] యును చెప్పుచున్నవి. ఋగ్వేదమునందు తిష్య (సూర్యుడు?), అఘాస్ (మఘ), అర్జుని (ఫల్గుని) నక్షత్రములు తప్ప నింకేమియు గనుపడుటలేదని యింతకు బూర్వమే వివరించి యున్నాము. 1 వ అధ్యాయము 162 (18) ఋక్కునందు 27 నక్షత్రములకు సూచన యున్నదని కొందరు వ్యాఖ్యాతలు తలచుచున్నారు. అథర్వవేదము [XIX-7], తైత్తిరీయసంహిత [IV-4-10], కథాసంహిత [XXXIX-13], మైత్రాయణీ సంహిత [ii-13 (20)], శతపథబ్రాహ్మణము [X.5-4, 5 (5)] మొదలగు గ్రంథములును నక్షత్రనామములను వివరించి యున్నవి. ఈ పేర్లలో వ్యత్యాసములు అరుదుగా నున్నవి. కాని నక్షత్రసంఖ్య మాత్రము కొన్నిటియందు 27 గను, మరి కొన్నిటియందు 28 గను నున్నది. అథర్వవేదమును, మైత్రాయణీసంహితయును 28 నక్షత్రములను పేర్కొనుచున్నవి. తైత్తిరీయ సంహిత, శతపథబ్రాహ్మణము మొదలగునవి 27 నక్షత్రములను మాత్రమే పేర్కొని యున్నవి. వేదకాలానంతర గ్రంథములుకూడ నక్షత్రములు 27 అని కొన్నియు, 28 అని మరికొన్నియు తెలుపు చున్నవి. జ్యోతిష వేదాంగము, సూర్యసిద్ధాంతము [ii-64]లందు 27 మాత్రమే కలవు. సూర్యప్రజ్ఞప్తి, బ్రహ్మస్ఫుట సిద్ధాంతము, సూర్యసిద్ధాంతము [VIII-I-f] లందు 28 యున్నవి. కావున ఆదిని 27 ఉండెనో, 28 ఉండెనో, యిదమిత్థమని చెప్పజాలము. ఈ యిరువది యెనిమిదవ నక్షత్రము అభిజిత్తు అయి యుండవలెనని జ్యోతిష్కులు అభిప్రాయ పడుచున్నారు. అభిజిన్నక్షత్రము తారావర్గములోనుండి తొలగిపోయెనని మహాభారతము [III-230-11] న విచిత్రమగు నొక గాథ కలదు. కాని ఇది నక్షత్రవర్గములో వచ్చిచేరిన నూతననక్షత్రమని తైత్తిరీయ బ్రాహ్మణము[i-5-2 (3)] తెలుపు చున్నది. కావున ఆదిని నక్షత్రములు 27 గా నుండి తైత్తిరీయబ్రాహ్మణమునందు వివరింపబడిన రీతిని అభిజిన్నక్షత్రముయొక్క ఆగమనమువలన 28 అయ్యెనో, లేక ఆదినే 28 గా నుండి మహాభారతము నందున్నటుల అభిజిత్తు జారిపోవుటచే 27 అయ్యెనో నిర్ణయింపజాలము. అరేబియా దేశీయుల మనాజిల్ నందును, చైనా దేశీయుల సియూ (Sieou) నందును, కాల్డియనుల గణితమునందును 28 నక్షత్రరాసులే కనబడు చున్నవి. వానికిని హైందవ జ్యోతిశ్శాస్త్రము నందలి నక్షత్రరాసులకును గల సంబంధమును గూర్చి అనేక వివాదములు ప్రబలియున్నవి.

నక్షత్రములసంఖ్య యిట్లు భేదించుటకు గల కారణమును ఎవరును ఇంతవరకు నిర్ణయించి యుండలేదు. పూర్వకాలమున అభిజిత్తును విడిచి, 27 నక్షత్రములనే వాడుకొనుచుండిరని పెక్కుమంది శాస్త్రజ్ఞులు ఊహించుచున్నారు. 3 సంఖ్యను 3 సార్లు పెంచిన 27 వచ్చుచున్నది. కావున నీసంఖ్యయందు కొంతగూఢార్థ మును

* ఈవ్యాసముయొక్క ప్రథమభాగము ఆషాఢమాస సంచికయందున్నది.

యుండవచ్చును. పూజాపీఠమును 756 ఇటుకలతో కట్టవలెనని శతపథ బ్రాహ్మణము [X-5-4 (5)] విధించుచున్నది. ఈ సంఖ్య 27 ను 28 చే గుణింపగా వచ్చునదగుటచే నిందును ఏదో విశేష ముండెనేమో యను అపోహము కలుగుచున్నది. నక్షత్ర నామములలో నింకొక విశేషమును మనము గమనింపవలసి యున్నది. 27 లేక 28 నక్షత్రములలోను పూర్వోత్తర ఫల్గుణి, పూర్వోత్తరాషాఢ, పూర్వోత్తరాభాద్ర పదములను కూడదీసిన యెడల 24 లేక 25 ప్రత్యేక నామములు మాత్రమే కనబడుచున్నవి. హిందువులు మొట్టమొదట క్రాంతి వృత్తమును 6 భాగములుగా విభజించి యుండిరేమోయని ఆల్బిరూని అనుమానపడి యున్నాడు. [ఇండియా, i. 358 పేజీ చూ.] ఈ 6 భాగములును తరువాత 12 రాసులుగా మారినట్లే, ఈ 12 రాసులును 24 అర్ధరాసులు (హోరలు) గా మారి ప్రత్యేకనక్షత్ర నామములను గ్రహించి యుండవచ్చుననియెడి వేరొక అపోహమునకు కూడ తావు కలదు. అదియేగాక, పూర్ణిమయందు సుమారుగా చంద్రు డేనక్షత్రమునం దుండునో ఆనక్షత్ర నామమునుండియే మాసనామము సంక్రమించి యుండినందువలన నీయపోహమునకు కొంత ఆధారము ఏర్పడుచున్నది. నక్షత్రనామములకును, మాసనామములకును గల సన్నిహిత సంబంధము ప్రత్యక్షముగ నగుపించుచునే యున్నది. చైత్రము—చిత్ర; వైశాఖము—విశాఖ; జ్యేష్ఠము—జ్యేష్ఠ; ఆషాఢము—ఆషాఢ; శ్రావణము—శ్రవణము; భాద్రపదము—భాద్ర; ఆశ్వయుజము—అశ్విని కార్తికము—కృత్తిక; మార్గశిరము—మృగశిర; పుష్యము—పుష్యమి; మాఘము—మఘ; ఫాల్గునము—ఫల్గుని.

నక్షత్రములు ఆకాశమున నుండు స్థానములను పూర్వగ్రంథము లెవ్వియు సూచించి యుండలేదు. వరాహమిహిరుని కాలమునాటి కైనను (క్రీ. శ. 6 వ శతాబ్దము) ఈ విషయమున నుపయోగ కరములగు నూతనాంశము లెవ్వియు లభింపలేదు. పంచసిద్ధాంతికము నందు ఏడునక్షత్రములకు మాత్రము యోగతారలు సూచింపబడి యున్నవి. కాని యివియైనను నిర్దుష్టముగ నున్నవని చెప్పుటకు వీలులేదు. ఈ నక్షత్రముల స్థానములను స్పష్టముగా నిర్ణయించుటకు మనపూర్వీకులు పూనుకొని యుండినట్లగపడుట లేదు. ఆల్బిరూని [ఇండియా, II, 83] యిట్లు వ్రాసియుండెను: "స్థిరనక్షత్రములను గూర్చి హిందువులకు బొత్తిగా తెలియదు. చంద్రస్థానములైన యోగతారలను గుర్తించి, వ్రేలితో నాకు చూపగలిగినవా రెవరును నాకు తటస్థముకాలేదు." సూర్యచంద్రుల సంచారమార్గము నాధారము చేసికొని ప్రాచీనగ్రంథములు నక్షత్ర స్థానములను నిర్ణయించుచున్నవి. ప్రతినక్షత్రమునందును యోగతారలస్థానము నిర్ణయింప వలసియుండెను. పంచసిద్ధాంతికమున చెప్పబడిన యేడునక్షత్రముల స్థానములు నిట్లు వర్ణింపబడి యున్నవి: "కృత్తికయొక్క యోగతార ఆరవఅంశకు చివరను, క్రాంతివృత్తమున కుత్తరమున మూడున్నర 'హస్తములు' దూరమున నున్నది. రోహిణియొక్క యోగతార యెనిమిదవ అంశతుదిని, క్రాంతివృత్తమునకు దక్షిణమున ఐదున్నర హస్తముల దూరమున నున్నది." [XIV, 34]. "పునర్వసులోని నక్షత్రద్వయము అష్టమాంశాంతమున క్రాంతివృత్తమున కిరుపార్శ్వముల (అనగా నుత్తరదక్షిణముల) నొండొంటికి నెనిమిదిహస్తముల దూరములో నున్నవి. పుష్యమి చతుర్థాంశయందు, మూడున్నర హస్తములు ఉత్తరమునకు నున్నది. ఆశ్లేషలో దక్షిణ నక్షత్రము ప్రథమాంశ యందొకహస్తము దక్షిణమున కున్నది. అటులే మఘలోని ఉత్తర నక్షత్రముకూడ, క్రాంతివృత్తముపైని షష్ఠాంశమున నున్నది. చిత్ర యేడున్నర యంశలలో మూడుహస్తములు దక్షిణమున నున్నది."—ఇందు 360 అంశలు 27 నక్షత్రములకు పంచగా నొక్కొక్క నక్షత్రమునకు 13⅓ అంశలు లభించును. హస్తమనగా నెంతయో స్పష్టముగా నిర్ణయించుటకు వీలులేకున్నది. హస్తమునకు 24 అంగుళము లుండుటచేతను, 32 మినిట్లు వ్యాసరేఖ (Diameter) గల చంద్రమండలము 15 అంగుళములు వ్యాసరేఖ గలదిగా నెంచబడుటచేతను, 1 అంగుళమునకు 2 మినిట్లు 8 సెకండ్లు, అనగా, 1 హస్తమునకు 51 మినిట్లు 12 సెకండ్లు వచ్చుచున్నవి. 60 మినిట్లు అయినచో 1 అంశ (డిగ్రీ) యగును. ఇరువది యెనిమిది నక్షత్ర

రాశులయొక్క యోగతారల స్థానములను, ఇంకను ఏడు స్థిరనక్షత్రములయొక్క స్థానములను సూర్యసిద్ధాంతము సూచించుచున్నది. ఏది యెట్లున్నను, ఆధునిక కాలమున నక్షత్రగోళముల కీయబడిన నామములు ప్రాచీనములు కావనిమాత్రము విశదమగుచునే యున్నది. క్రీ. శ. 1000 వ సంవత్సర ప్రాంతముల క్రాంతివృత్తము రేవతి రాశియందలి ముఖ్యనక్షత్రముతో నారంభించినట్లు హైందవజ్యోతిష్కు లెంచుచుండిరని నిదర్శనములు గలవు.

వియచ్చిత్ర సముదయములయందు సూర్యచంద్రు లేనక్షత్రరాశియందుండిరో తెలియజేయు ప్రసంగములు ప్రాచీన గ్రంథములందు లేకపోలేదు. "చంద్రుడు ఫల్గునియందుండెను." మొదలగు వాక్యములు అట్టి గ్రంథములయందు తరచుగ నగపడుచునే యున్నవి. కాని "జ్యోతిషవేదాంగము"నకు బూర్వము నక్షత్రమానము నిర్ణయింపబడినట్లు లెన్నటను కనబడుటలేదు. ఆగ్రంథము క్రాంతి వృత్తము 27 సమభాగములుగా విభజింపబడినట్లును, ధనిష్ఠ నక్షత్రము మకరరాశియందు మొట్టమొదట నున్నట్లులును తెలుపుచున్నది. ఈ విషయమై మున్ముందు విపులముగ చర్చింతము. "సూర్యప్రజ్ఞప్తి" యందు క్రాంతివృత్తము 27 21/67(!)భాగములు చేయబడియున్నది. ఇందు నక్షత్రమున కొక్కొక్కటికి అర్ధభాగముచొప్పున 6 నక్షత్రములకును, ఒకసంపూర్ణ భాగము చొప్పున 15 టికిని, ఒకటిన్నర భాగము చొప్పున 6 టికిని, మిగిలిన 21/67 భాగము అభిజిత్తునకును చెందుచున్నవి. సూర్యుడు అభిజిత్తునందున్నపుడే మకరసంక్రమణము కలుగుచుండినట్లులు కూడ తెలియుచున్నది. మాసములకును, నక్షత్రములకును నొకవిధముగు పరస్పరసంబంధ మేదో యొకకాలమున నుండినట్లులును విదిత మగుచునే యున్నది.

కాని, నక్షత్రములు క్రాంతివృత్తము యొక్క భాగములు మాత్రమే అయియుండక, ఆకాశమున ప్రత్యక్షముగ నగుపించు జ్యోతిర్గోళముల గురుతించుట కేర్పడిన పేర్లుగా అదిని ఉద్దేశింప బడియుండక పోవచ్చు ననుకొనుటకు వీలు కలదు. ఈవిషయమున విశేషమగ పరిశోధనము జరుగలేదు. కాని మాత్రవాంఛము లనేక అట్టి పరిశోధనము వలన మనకు లభింపవచ్చును. గ్రీకు జ్యోతిషశాస్త్రమున వాడబడిన రాశుల నామముల క్రాంతివృత్తమునందలి ప్రత్యేక నక్షత్రగోళముల కీయ బడిన పేరులై యుండెను. కాని యీ పేరులు కొల కాల మైననిసు, గ్రీష్మవిషువత్తు మొదలుకొని క్రాంతివృ త్తమును పండ్రెండు పాళ్లుగా విభజింపగా వచ్చిన భా ముల కే వాడబడుచు వచ్చినవి. విషువత్తులయొక్క తిరో గమనము (Precession of the Equinoxes) వల క్రాంతివృత్తముయొక్క భాగముల పేరులకు, నక్ష రాశుల పేరులకు నుండిన సంబంధము తొలగిపోయినది. గ్రీష్మ విషువద్బిందువు మొదలుకొని 30 డిగ్రీలు తూర్పు నకు మేషమును, అటుపిమ్మట 30 డిగ్రీలు వృషభమును— ఈరీతిగా పండ్రెండు రాశులను 360 డిగ్రీలలో నిమి యున్నవి.

ప్రాచీన గ్రంథములయందలి నక్షత్రనామముల కృత్తికతో నారంభించుచున్నవి. ఈనక్షత్రము పే మనము గుత్తొయ్యలు, లేక పిల్లలకోడి అని పిలుచు (Pleiades) రాశియేయని యెంచినచో, దీనికి సుమా 3,200 సంవత్సరములక్రిందట గ్రీష్మ విషువద్బిందు వీనక్ష త్రమున నుండియుండవచ్చును. నక్షత్రముల నామముల జ్యోతిష వేదాంగమున ధనిష్ఠతోను, మహాభారతము శ్రవణముతోను, సూర్యసిద్ధాంతమున అశ్వినితోను, సూర్య ప్రజ్ఞప్తియందు అభిజిత్తుతోను ఆరంభించుచున్న విషువత్తులయొక్క వక్రగమనమువలన నీనక్షత్రము యొక్క ప్రథమస్థానము కృత్తిక కడనుండి అశ్వినివద్ద మార్పులబడి వచ్చెనని చూచినతోడనే మన మెంచుదుము కాని యీ యూహకు చాల ప్రతిబంధకములు కల తిలకు, థీబొ మున్నగువారు సూచించి యుండిరి. కృత్తి కతో నారంభించుటకు దైవత పూజావిషయిక మైన కాని, లేక జ్యోతిషఫల విషయిక మైనట్టి కాని వేరొ యంతరార్థ ముండెనేమోయని వారు అభిప్రాయపడియ డిరి. పూజానిధులకు కృత్తిక మొదలనియు, కాలమ మునకు ధనిష్ఠ మొదలనియు గర్గుడు శాసించెనని తి

మాచించియుండెను. నక్షత్రములు కృత్తికతో నారంభించుటకు కారణము హిందువుల పూజా విధానములే కాని, మార్గశిర గ్రీష్మ విషువత్తునందు తారాకూటముండుట కాదని డాక్టరు ఫ్లీటు నిరూపింప జూచి యుండెను.

బ్రాహ్మణములు

బ్రాహ్మణములయందు జ్యోతిషవిషయములు చాల వరుసగ నగపడుచున్నవి. ముప్పదిరెండు, లేక, ముప్పది యారుదినములు గల పదుమూడవమాసము సంవత్సరమున వచ్చుచున్నటు లందు మాటలు గలవు. కృత్తికలు తూర్పుదిశను, నక్షత్రములు ఉత్తరమునను ఉదయించుచున్నటు లది యుదాహరించుచున్నది. కృత్తికలు (గుత్తియొక్కలు అని మనము పిలుచు నక్షత్రములు) తూర్పున నుదయించుచున్నవని విషువద్బిందు వచటనే యుండి యుండవలెనని దెలిపినచో, విషువద్బిందువు అశ్విని రాశిని చేరుటకు గల కాలమును గణించి, బ్రాహ్మణములు క్రీ. పూ. 3000 సంవత్సరముల క్రిందట (అనగా నేటికి సుమారు 5,000 సం.ల క్రింద) వ్రాయబడినవని నిర్ధారణ చేయబడెను. ఐతరేయ బ్రాహ్మణమున రోహిణీజారత్వము గూర్చిన యొక విచిత్రమగు కథయు గలదు. [III-33-5 చూ.]

ఉపనిషత్తులు

మైత్రాయన బ్రాహ్మణోపనిషత్తునందు [I-4] ధ్రువనక్షత్రమును గూర్చిన ప్రస్తావనతప్ప జ్యోతిషవిషయము లెక్కువగా నగపడవు. 360 డిగ్రీల పరిమాణముగల క్రాంతి వృత్తమును (Fcliptic) 27 సమభాగములుగా జేసి, $13\frac{1}{3}$ డిగ్రీల పరిమాణముగల యొక్కొక్క భాగమునందొక్కొక్క నక్షత్ర మున్నటు లుపనిషత్తులు చూపుచున్నవి. లేక, గ్రహముల పేరుల నవి యుదాహరించుచున్నవి. కాని, జ్యోతిషపరముగ వర్ధ మేమియు వాపనములయం దిమిడి యున్న ట్లగపడుటలేదు.

జాతకములు

భావి ఫలములను, గ్రహణ సమయములను నిర్ణయించు జ్యోతిష్కులను బౌద్ధమతగ్రంథములు తీవ్రముగ నిరసించియున్నవని ప్రథమమున వివరించి యుంటిని. కాని జాతకములయందుమాత్రము జ్యోతిషవిషయములు తరచుగ నున్నవి. కల్పము, లేక, యుగమునందు నాల్గువిచిత్రములు కలుగునవియు, నందు మొదటిది చంద్రబింబమున చెవులపిల్లి యుండుట యనియు, నది కల్పాంతమువరకు నుండుననియు నిరూపించు జాతకము నందున్నది. 51వ జాతకమునం దీవిషయమున నీరీతి నున్నది:

పేదరాపని రీతి నొప్పిన శశీంద్రు
గాంచి సురలేడే లోకమున "నా కాయ మిదుగో:
ఆరగించి తృప్తిగా నల్లార్పుకోనుము"—
అనుచు వేడగ సురపతి యలరి దాని
యాకృతి సుధాంశు మండలంబందు నునిచె.

48వ జాతకమునం దొక మంత్రమొక గ్రహకూటమి యందు పఠింపబడి యుండెనటులను, ఆ గ్రహకూటమి తిరిగి యొక సంవత్సరమువరకుగాని సంభవింపదని మంత్రవేత్త యనినటులను వ్రాయబడియున్నది. 474 జాతకమునం దిటు లున్నది:

"కాల మియ్యది మంచిది కాదు. కాన
జాగుమీ సూడు దనుక గ్రహంబులు నిడి."

481, 522 జాతకములయందుగూడ గ్రహకూటమినిగూర్చిన ప్రస్తావనలు కలవు. 481 యందు రాక్షసి యొకటి రాజపుత్త్రిని వదలివేయుచు "రాహువుయొక్క కోరలనుండి తప్పించుకొనిపోయెడి చంద్రునివలె నీవు నా చేతులలో నుండి జారిపొమ్ము" అని చెప్పినటుల నున్నది. ఈ గ్రహణ రాక్షసులను 25, 490, 537 జాతకములుకూడ సూచింపుచున్నవి.

మహాభారతము

సంస్కృతభారతము క్రీస్తునకు ముందు వెనుకల 400 సంవత్సరముల వరుస రచింపబడి యుండవలెనని నిర్ణయింపబడియున్నది. పంచవర్ష చక్రమునందు అయిదు సంవత్సరములలో రెండు మాసములును, 19 సంవత్సరములలో 5 మాసములు 6 దినములును పెరుగుచువచ్చుచుండు

నవి. సూర్యచంద్రులును, బృహస్పతియు పుష్యమీ నక్షత్రమునందు కలిసికొనునప్పుడు కృతయుగము ప్రారంభమగునని తృతీయపర్వము (190-90) నందున్నది. పుష్యమీనక్షత్రము కర్కాటకరాశియం దున్నది. గ్రహములు కర్కాటకరాశియందు కలిసికొన్నప్పుడు జగములు భగ్నములగునని బెరోసస్ (Broses) అను సనాతన పాశ్చాత్యశాస్త్రజ్ఞుడుకూడ సూచించి యుండెను.

ఈగ్రంథమున గొన్ని సందర్భములలో 28 నక్షత్రములున్నట్టుల వ్రాయబడినను, సాధారణముగానవి 27అనియే వాడబడియున్నవి. అభిజిన్నక్షత్రము అదృశ్యమైనట్టుల నొక గాథ కలదు. "రోహిణియొక్క అనుంగు చెల్లెలయిన అభిజిత్తు రోషావేశపూరితయై కావలకేగి నిష్ఠాగరిష్ఠురాలై యున్నది. పతితమయిన యీనక్షత్రముయొక్క స్థానమున నింకొకదానిని నిర్మించుటకు నాకు దుస్సాధ్యముగ నున్నది." (iii-230, 2 నా.) భవిష్యత్తులో కాలమానము ప్రారంభింపవలెనని బ్రహ్మదేవుడు శాసించెను. (iii,230-10). కాని "విశ్వామిత్రుడు రోషాతిరేకమున, రెండవలోకమును, శ్రావణతో ప్రారంభించెడి యసంఖ్యాకములను నక్షత్రములను సృజించుట వలన," శ్రావణతో మొదలుపెట్టవలసివచ్చెనని(xi,44-2) చెప్పబడియున్నది. చాంద్రమాసము శుక్లపక్షముతో ప్రారంభించుచున్నది. పక్షమునకు 14,15 లేక 16 దినములుకూడ నుండవచ్చును. త్రయోదశినాడు గ్రహణము కలిగినట్టుల నొకచోట సూచన కలదు. (vi,3-32.) గ్రహములు వరుసగ నీక్రమమున చెప్పబడియున్నవి: "(1) శుక్రుడు (2) బృహస్పతి (3) బుధుడు (4) అంగారకుడు (5) శని (6) రాహువు (7) ఇతరగ్రహములు" (ii,11-37) నక్షత్రములు దూరస్థములగుటచే చిన్నవిగా నగపడినను, చాల పెద్దవిగానేయున్నవని తృతీయపర్వమునం (42-24) దున్నది. ఈగ్రంథములలో 'నిల్ల సీవిమయమే కడు నత్యద్భుతమగు జ్యోతిషరహస్యమని పాశ్చాత్యశాస్త్రజ్ఞులెంచుచున్నారు. సనాతన యవన (గ్రీకు) కవియగు హిరాక్లిడీసు క్రీ. పూ. 350 సంవత్సర ప్రాంతములందే "ప్రతినక్షత్రము నాకాశమునందు త్రేలాడెడి గోళమనియు, నందు ప్రతిదానియందును భూమి, వాయువు, ఆకాశము కూడియుండునవనియు', శిష్యులకు బోధించియుండెను.

రామాయణము

వాల్మీకి మహర్షి ప్రోక్తమగు రామాయణము క్రీ. పూ. 3, 4 శతాబ్దములందు గ్రంథింపబడి యుండవచ్చును. కాని మనకు నేడు లభించెడి గ్రంథమున నాధునికకాలమున వ్రాయబడి యందు జేర్చబడిన భాగములు కొన్ని లేకపోలేదు. జ్యోతిషసాంప్రదాయములు గల గాథలనేకము లందు కలవు. రోహిణీచంద్రులకథ తరచుగ నందగపడుచున్నది. చంద్రునియొక్క స్థానమును దెలిపెడి నక్షత్రనామములు పెక్కుచోట్ల పేర్కొనబడియున్నవి. పుష్యమీనక్షత్రము మీనరాశియందున్నదని యొకశ్లోకము (i కాం. 19 శ్లో.) స్మరింపజేయుచున్నది. సప్తర్షి మండలమును గూర్చియు, త్రిశంకు స్వర్గమును గూర్చియు ప్రస్తావన లిందు కలవు. అంగారకుడు, బుధుడు, బృహస్పతి, శుక్రుడు అను గ్రహముల పేర్లును కలవు. అగస్త్యుడు శ్రీరామునకు సూర్యప్రభావమును వర్ణించుటయు, ఆదిత్యహృదయమను మహామంత్రము నుపదేశించుటయు యుద్ధకాండమున నొకయధ్యాయమున వర్ణింపబడియున్నది. (గోపీనాథరామాయణము 2వ సంపుటమున 781 పుట కూడ చూడుడు.) చంద్రుడు రాహుగ్రస్తుడగునట్టులకూడ నున్నది కాని కేతుగ్రహ మిం దుదాహరింపబడినట్లగపడదు. వింధ్య, హిమవన్నగములకంటె మేరు పర్వతమున్నతమైనదనియు నందు గలదు.

విష్ణు పురాణము

ఈ గ్రంథమునం దొక భాగమును సంక్షిప్తముగ నిట వ్రాయుచున్నాము: "సప్తద్వీపములును సప్తసముద్రములచే పరివృతములై యున్నవి. వీనిలో జంబూద్వీపము కేంద్రమున నున్నది. ఈద్వీపము నడుమను స్వర్ణమయమగు మేరుపర్వత మున్నది. ఆమేరు పర్వతము భూమిపై 84,000 యోజనముల యెత్తునకును, భూగర్భములో 16,000 యోజనముల లోతునకును విస్తరించి యున్నది. శృంగమున వ్యాసము (Diameter) 32,000 యోజనములును, భూసమప్రదేశమున 16,000 యోజనములు నుండుటవలన

బాహ్యవర్తనము పద్మగర్భమందలి దిమ్మయొక్క ఆకారము గలిగియున్నది. సూర్యుడు సంచరించెడి కక్ష్య భూమికి 1,00,000 యోజనముల దూరమున నున్నది. సూర్యునకు పైన నంతేదూరమున చంద్రమండల మున్నది. చంద్రునకు పైన నంతేదూరమున నక్షత్రమండలము లున్నవి. ఆపైన 2,00,000 యోజనములలో బుధుడును, అటు పిమ్మట 2,00,000 యోజనములకు శుక్రుడును, 2,00,000 యోజనములకు అంగారకుడును, 2,00,000 యోజనములకు బృహస్పతియు, ఆగోళమును గడచిన పిదప 2,50,000 యోజనములకు శనిగోళము నున్నది. అంతకు పైన 1,00,000 యోజనములలో సప్తర్షులు సంచరించెడి లోక మున్నది. ఇంకను పైన నంతేదూరములో గ్రహచక్రమునకు కేంద్రస్థానమున ధ్రువతార యున్నది. ధ్రువునకు పైన వాల్లభస్వర్గలోకము లున్నవి. .... సప్తగ్రహములును, మేఘములును ధ్రువతారపై నాధారపడియున్నవి. ధ్రువతార తిరుగుచుండుటవలన చంద్రుడును, సూర్యుడును, నక్షత్రములును గూడ తిరుగుచుండు చున్నవి. వలయాకారమున నున్నదాని (ధ్రువతారయొక్క) మార్గమును నక్షత్రములు అనుగమించును. ఏలయన జ్యోతిర్లోకము లన్నియు ధ్రువ నక్షత్రమునకు వాయు సంబంధములచే కట్టబడియున్నవి." ఈ లెక్క ప్రకారము ఈ లోకములు భూమి కెంతెంత దూరములో నున్నవియు క్రింది పట్టికవలన తెలియగలదు.—

సూర్యుడు	1,00,000	యోజనములు
చంద్రుడు	2,00,000	„
నక్షత్రములు	3,00,000	„
బుధుడు	5,00,000	„
శుక్రుడు	7,00,000	„
అంగారకుడు	9,00,000	„
బృహస్పతి	11,00,000	„
శని	13,50,000	„
సప్తర్షులు	14,50,000	„
ధ్రువతార	15,50,000	„

తరువాతి గ్రంథములలో వీనిదూరక్రమము కొంతవరకు మార్పు చేయబడినది. సూర్యునకును గ్రహములకును గల పరస్పర సంబంధమును సూచింపుడు సూర్యస్థమును గ్రహముకంటెను నక్షత్రములు దూరముగ నున్నటులు కొన్ని గ్రంథములు తెలుపుచున్నవి. బుధుడు, శుక్రుడు, అంగారకుడు బృహస్పతి, శని, రాహువు, కేతువు అను సప్తగ్రహములను అష్టాశ్వములచే నీడ్వబడెడు రథములపై సంచారము చేయుచుండునని విష్ణుపురాణమున కలదు. (ii–12అ.)

ఉత్తరాయణము మాఘమాసారంభమునందును, విషువత్తు కృత్తికయందుకో విశాఖయందుకో సంభవించుననియు నా గ్రంథములందు తోకభాగము (ii–8) సూచింప బడియున్నది. మహాభారతమునందు వ్రాయబడిన రీతిని కృత్తికయు గారంభ మగుననియు లోకమున తెలుపబడియున్నది.

సప్తర్షులు:—సప్తర్షి మండలమును గూర్చిన ప్రస్తావనలు హైందవజ్యోతిష వాఙ్మయమునందు విరివిగ నగపడుచున్నవి. ఒక పురాణమున నిటు లున్నది: "ప్రతీపుడు రాజై యున్న కాలములో పుష్యమి తారకు సమదూరమున సప్తర్షి మండల ముండెను. తదనంతరము ఇరువది యేడవ శతాబ్దాంతము నుండు ఆంధ్రాంతమునందు గిరిగియు తిర్యక్రమము ప్రారంభమగును. సప్తర్షులను నక్షత్రచక్రమున తిరుగుచుండగా ఆ చక్రముయొక్క పరిధియందు 27 నక్షత్రము లున్నవి. సప్తర్షులు ఒక్కొక్క నక్షత్రమునందు నూరేసి సంవత్సరముల చొప్పున నుందురు. ఇదియే సప్తర్షి చక్రము. దీనిపరిమాణము 7 దేవతా సంవత్సరములు 6 దేవతా మాసములు. (ఒక దేవతా సంవత్సర మనగా 360 కలిసంవత్సరములు.)" అనగా 2,700 సంవత్సరములు.

ఈ మాత్రమునకు సంతృప్తికరమగు సమాధానము చెప్పుటకు మనకు లభింపదు. పాశ్చాత్యులరాశి చక్రము (Zodiac) వలెనే నక్షత్రమానమును విషువత్కాలముతో పాటు కదలుచుండునని చెప్పిన సప్తర్షి మండలముయొక్క సంచారమునకు కారణము విషువత్కాలముల వక్రగమనమని (Precession of Equinoxes) సమాధానము చెప్పవచ్చును, కాని 2,700 సంవత్సరముల పరిమాణముగల కాలచక్రమున కెట్టిసంబంధ మున్నది

బర్మా-భారతదేశములలో మాకు చాల ప్రసిద్ధి కలదు

వెండిసామానులు

బంగారుసామానులు

పరిశుద్ధమైనట్టియు అందమైనట్టియు

ఉపయోగకరమైనట్టియు వస్తువులు

పరిశుద్ధత—కలితీలేని వెండిని అనగా చాదీవెండిని కాసులబంగారమును మాత్రమే యుపయోగించెదము. మేమ తయారుచేసిన ప్రతివస్తువుపైనను మా డయమండు ట్రేడుమార్కు తప్పకుండ నుండును.

అందము—మా నమూనాలు అన్నియును క్రొత్తరకముగాను బహుసొగసుగాను యుండును. ఈకాలమునంద నవనాగరీకులు ఆమోదింపబడిన పద్ధతులపైని వెండిసామానులను సాటిలేని నూతనస్వరూపములతో తయారుచేయించుచున్నాము.

ఉపయోగము—కలితీలేని వెండిసామానులను కొనుటవలన ధననష్ట మేమియును కలుగదని వేరుగాచెప్ప నక్క లేదు. "ఏది శ్రేష్ఠమైనదో అదియే యెల్లప్పుడును చౌకయైనది" అను సామెత ప్రకారము వస్తువు కొనునప్పుడు అది యెన్నియేండ్లు మన్ను ననువిషయమును బట్టియే ధరను నిర్ణయింపవలసియుండును.

మీరు మీయింట నుంచుకొనుటకును ఒకరి కిచ్చుటకునుగూడ చూచినంతమాత్రముననే మీ కాశ కలిగింపగ వెండిసామానులు మావద్ద నున్నవి.

అన్నివిధములైన సామానులును మావద్ద సమృద్ధిగా నున్నవి. వానిలో మంచివానిని మీ రెన్నుకొనుటలో మీర కోరినచో నిపుణులగువారు మీకు సలహానిచ్చుటకు సిద్ధముగా నుందురు. బహుమతిచేయుటకు యేరక వెండిసామానులు కావలసినను అనుకూలమైనవానిని యెన్నుకొనుటలో మే మన్నిసౌకర్యములను కల జేసెదము.

మా పద్ధతి—నవరత్నముల వ్యాపారమునందు మే మేపద్ధతి నవలంభించియున్నామో ఆపద్ధతిని వెండి బంగా సామానుల వ్యాపారమునందుగూడ మే మవలంభించియున్నాము. మోసములేకుండను కిమ్మతుచేయ నట్టియు సరుకులను యిచ్చుటయే మాపద్ధతి!

ఎస్టిమేటులు—ఏరకము వస్తువులకైనను మేము నమూనాలును సిద్ధపరిచి కోరినవారి నమూనాలను ఎస్టిమేటులన పంపించెదము.

మీ ఆదరణను కోరుచున్నాము.

సురాజ్‌మల్ లల్లూభాయ్ అండు కో,

డయిమండు మర్చెంట్సు అండు జ్యూయలర్సు,

గోల్డు అండు సిల్వరు స్మిత్సు,

135, బిగ్ బజారు, తిరుచునాపల్లి. 313, ఎస్ప్లనేడు, మదరాసు

యో తెలియుటలేదు. విషువద్బిందువు క్రాంతివలయమును చుట్టి వచ్చుటకు 25,696 సంవత్సరములు పట్టును. మన జ్యోతిష గ్రంథము లీకాలమును 24,000 సంవత్సరములుగ నుదాహరించుచున్నవి. సప్తర్షి మండలము ప్రతి నక్షత్రరాశియందును 600 సంవత్సరములవరకు నుండునని వరాహమిహిరుడు వ్రాసినటుల ఆల్బిరూని చెప్పుచున్నాడు. అటులయినచో 27 నక్షత్రరాశులను చుట్టి వచ్చుటకు 27 × 600=16,200 సంవత్సరములు చాలు. కాని యీసమాధానమువలననయినను ప్రయోజన మగపడుటలేదు. కాని 27ను 900చే గుణింపగా 24,300 వచ్చుచున్నది. పైని వివరింపబడిన పురాణమాత్రముయొక్క నిజమును వర్ధేదమో శాస్త్రజ్ఞులు నిర్ధారణ చేయవలసియున్నది.

మా చందాదారులకు

మా కార్యాలయమునకు వ్రాయు ఉత్తరములు మొదలయినవానియందు తమ చందాదారుసంఖ్య వ్రాయవలెను. లేకున్న ప్రత్యుత్తరములు మొదలయిన పనులను జరుపజాలము. చందాదారులసంఖ్య భారతి కవరుకాగితముపై తమ విలాసమునకు ముందున్నది.

చందాదారులకు భారతి ౧౦వ తేది లోపల అందకపోయిన యెడల వెంటనే తపాలువారికిని, మాకార్యాలయమునకును తెలుప గోరెదము. —భారతి

మా వ్యాసకర్తలకు

వ్యాసములు చిన్నసైజుకాగితములపై ఒకవైపున మాత్రమే విడిఅక్షరములతో బంతులు దూరదూరముగా, దిద్దుబాట్లు లేకుండా, తిన్నగా వ్రాసి పంప వేడికోలు. లేకున్న ముద్రణకార్యములయందు మిగుల కష్టము కలుగుటయే కాక తప్పులుకూడ నిలిచిపోవునని మనవి.

క్రాంతిపాత

కొటికెలపూడి యజ్ఞేశగారి నరసింహశర్మ గారు

క్రాంతిపాత (Equinoclial point) పరిడోలనము (Pendulum) గా తిరుగుచున్నదా? లేక పశ్చాద్గతిని బోవుచున్నదా? సదా మారుటకు గారణమేమి? అను సంశయములు విచారణీయములై యున్నవి.

క్రాంతిపాత యనగా విషువత్క్రాంతివృత్తద్వయసంపాతము (Equinoclial point).

ఇంగునుసరించి మకరసంక్రాంతి లేదీవిషయమై నాచే వ్రాయబడిన వ్యాసములో క్రాంతిపాతగతి అవసరమైనందున కొంతవరకు పరిశీలించితిని గాని యది గొప్పయంశమగుటనుబట్టి విద్వాంసులపైని విడిచిపెట్ట వలసివచ్చినది.

ఏల యనగా:— సౌరసిద్ధాంతమున క్రాంతిపాతము గూర్చి.

"శ్లో. త్రింశత్కృత్యో యుగే భానాం
చక్రం ప్రాక్పరిలంబతే,
తద్గుణాద్భూదినైర్భక్తా
ద్ద్యుగణాద్యదవాప్యతే.
తద్దోస్త్రిఘ్నా దశాప్తాంశా
విజ్ఞేయా అయనాభిధాః.

భానాం చక్రం, రాశీనాం వృత్తం, క్రాంతివృత్తం. స్వస్వవిక్షేపమితశలాకాగ్రప్రోత నక్షత్రగర్భైర్ యుక్తమిత్యర్థః; యుగే, మహాయుగే, ప్రాక్, పూర్వవిభాగే, త్రింశత్కృత్వః త్రింశత్సంఖ్యాకాకృతి ర్వింశతిః, షట్ఛత మిత్యర్థః; పరిలంబతే, ధ్రువాధారభగోళస్థానా త్తద్ద్వార మవలంబతే, అత్ర పరిలంబత ఇత్యనేన భచక్రపర్యభ్రమణాభావ ఉక్తోఽన్యథా గ్రహభగణప్రసంగేన మధ్యాధికార ఏవ తదుక్తం స్యాత్, తథాచ, తద్ద్వార మవలంబనోక్త్యా పరావృత్త్య యథాస్థితం భవతీత్యాగతం, తత్రాపి స్వస్థానా త్తథైవ పశ్చిమతోఽప్యవలంబత ఇతి సూచితం; ఏవం చ భచక్రం పశ్చిమత ఈశ్వరేచ్ఛయా ప్రథమతః కతిచిద్భాగా శ్చలతి, తతః పరావృత్త్య యథాస్థితం భవతి తతోఽపి తద్భాగాః క్రమేణ పూర్వత శ్చలతి. తతోఽపి పరావృత్త్య యథాస్థిత మిత్యేకో విలక్షణో భగణః, నేవ ప్రాగిత్యుపలక్షణం. పశ్చిమావలంబనా ముక్తిస్తు సంవాదకాలే త దభావాత్. అత్ర త్రింశత్కృత్వ ఇతి పాఠః ప్రామాదికః.

శ్లో. యుగే షట్శతకృత్వో హి
భచక్రం ప్రాగ్విలంబతే.

ఇతి సోమసిద్ధాంతవిరోధాత్. తత్ప్రశ్నాచ్చలితం చక్ర మితి బ్రహ్మసిద్ధాంతోక్తేశ్చ."

ఇటుల చెప్పుటవలన క్రాంతిపాత సృష్ట్యాదిని మేషాదిబిందువులో నుండి సంవత్సరమునకు ఏబదినాల్గు గువికలలు గతి గలిగి ప్రాగ్గతితో పదునెనిమిదివందల సంవత్సరములకు సదరు మేషాదిబిందువునకు ఇరువదేడు భాగలదూరమున సంపాతము నొంది, పిమ్మట పశ్చిమగతితో పదునెనిమిదివందల సంవత్సరములకు మేషాదిబిందువును కలిసి, మరి పదునెనిమిదివందల సంవత్సరములకు సదరు బిందువునకు పడమరవైపు ఇరువదేడుభాగల దూరమున సంపాతము నొంది, తిరిగి ప్రాగ్గతితో మేషాదిబిందువుతో సంపాతము నొందును. ఈప్రకారము 3,600 (ముప్పదియారువందల) సంవత్సరములు ప్రాగ్గతితోను, తిరిగి 3600 ల సంవత్సరములు పశ్చాద్గతితోను మహాయుగమునకు (600) ఆరువందల పర్యాయములు చలించుచుండుననియు కనబడుచున్నది.

బ్రహ్మసిద్ధాంతమునందలి—

"శ్లో. ప్రత్యక్చలస్య మేషాదౌ
తులాదౌ ప్రాక్చలో భవేత్,
కర్క్యాదిస్థా మృగాదిస్థా
సృష్టే రుదగవాఙ్ముఖమ్.

ప్రత్యబ్దం యాంతి యా స్వ్యాద
 గ్గమనే విహితాపి యాత్,
తత్పశ్చా ద్భ్రమితం చక్రం
 ఉపచారో ఒయ మిత్యపి.

తతః పశ్చా ల్లఘు క్రాంతి
 ప్రసంగా చ్చ్రితిమ్యగ్గ వాత్,
తతో ఒన్యథాథ ప్రత్యబ్దం
 కించి త్కించి ద్ర్వజంత్యపి.
పశ్చిమాంశ క్రమ ప్రాప్తి
 ప్రాక్చక్రం చలితం హి వ,
యాన త్స్వల్పిష్ఠాటి నిర్దిష్టే
 స్థానం తాన వ్రజంతి తే."

అనువచనములు సౌరసిద్ధాంతమును బలపర్చుచున్నవి.

ఇదిగాక సోమసిద్ధాంతము మొదలగు దైవార్ష సిద్ధాంతములు సౌరమతమును స్థిరపర్చుచున్నటుల గనుపడును.

ఈశ్లోకములనుబట్టి క్రాంతిపాత పరిడోలనముగ జరుగుచున్నటుల వ్యక్తమగుచున్నది. మనపూర్వులలో ముంజాలాదులు క్రాంతిపాత ఇతరగ్రహపాతలవలె వక్రముగనే భగణపూర్తి చేయుచున్న దనిరి.

భాస్కరులవారు—

"శ్లో. అయనచలనం యదుక్తం
 ముంజాలాద్యై స్స ఏవాయం,
తత్పక్షే తద్భగణాః
 కల్పే గోంగ ర్తునందగోచంద్రాః.

వ్యా. యే, అయనచలనభాగాః ప్రసిద్ధాః త ఏవ విలోమగస్య క్రాంతిపాతస్య భాగాః, మేషాదేః పృష్ఠతః తావ ద్వ్యగాంతరే క్రాంతివృత్తే విషువద్వృత్తం లగ్న మిత్యర్థః. తం విలోమగం క్రాంతిపాతం—"

అని సిద్ధాంతశిరోమణియందు వ్రాసినందున, క్రాంతిపాత సదా పశ్చిమగతితో జరుగుచున్నటుల ముంజాలాదులు భగణకథనపూర్వకముగ చెప్పిరి.

ఇంతియు గాక వీరు—

"శ్లో. విషువత్క్రాంతివలయో
 స్సంపాతః క్రాంతిపాత స్స్యాత్
తద్భగణా స్సౌరోక్తాః
 వ్యస్తా అయుతత్రయం కల్పే."

అని చెప్పుటవలన వీరికాలమున సౌరమునందు క్రాంతిపాతకు సదా వక్రగతి కలదనెడు పాఠ మున్నటులును, అందు తద్భగణములు మహాయుగమునకు మున్నూటగ చెప్పబడియున్నటులును వ్యక్తమగుచున్నది. అందు వక్రభ్రమణ మనునది సరియైనదనియు, మున్నూటభగణము లనునది సరియైనది కాదనియు వీరి యభిప్రాయమైనటుల వ్యక్తమగుచున్నది.

గూఢార్థప్రకాశికారుల కాలమునను—

"శ్లో. త్రింశ త్కృత్యో యుగే భానాం."

అను పాఠ మున్నటు లగపడుచున్నది గాని వక్రగతిని తెలియజేయు పాఠ మున్నటు లగపడదు.

పాశ్చాత్యజ్యోతిస్సిద్ధాంతులు సంపాతము నైని ప్రాచీనరీతిని పెండ్యులమువలె జరుగక సదా ప్రత్యగ్గతితో దీర్ఘవృత్తమునందు 25,800 ల సంవత్సరములకు ఒకమారు భగణపూర్తి చేయుచున్నదని చెప్పెదరు. ఇందునుబట్టి దీనిగతి సంవత్సరమునకు ౫౦ $\frac{౩౦}{౧౨౯}$ వికలలు గలదైయున్నది. దీనిగతి సంవత్సరమునకు 52 వికలలనియు, ప్రకృతము 50 వికలలకు పైబడియున్నదనియు చెప్పెదరు. బ్రహ్మసిద్ధాంతము మొదలగునవి సౌరమతమును బలపర్చుచున్నవి.

భాస్కర, ముంజాలాదులు పాశ్చాత్యమతమునే యవలంబించిరో, పాశ్చాత్య సిద్ధాంతులు ముంజాలాది మతమునే తీసికొనిరో తెలియదు, గాని యిం దొకరిమతము కొంతవారి మతమున కుపష్టంభకముగ నున్నది.

సాయనులవారు గవామయనములు మొదలగు సత్రములను చేయుకాలమును నిర్ణయించుచు, వానిలో వచ్చెడి ఏకాష్టకదినము విషయమై తాండ్యబ్రాహ్మణములోని (౫-౯) ప్రతి "చైత్రపూర్ణిమాసే దీక్షేరన్. చతుర్వ్య ఏత త్సంవత్సరస్య యా చైత్ర పూర్ణిమాసో ముఖ

తో వై నక్షత్ర ముఖత ఏవ తత స్సంవత్సర మారభ్య దీక్షంతే తస్య న నిర్యాంతి." అను శ్రుతికి చైత్రపూర్ణిమ నాటి రాత్రి సంవత్సరారంభ మనగా ఉత్తరాయణ మారంభమైనదని వ్రాసిరి. ఇందునుబట్టి క్రాంతిపాత పునర్వసులో నున్నటుల గాన్పించుచున్నది.

శతపథ బ్రాహ్మణములో (౬-౨-౨-౧౮) శ్రుతి: "ఏషా వై సంవత్సరస్య ప్రథమా రాత్రిః. యత్ ఫల్గునీ పౌర్ణమాసీ." తైత్తిరీయ బ్రాహ్మణం. (౧-౧-౨-౮)- "ఏషా వై ప్రథమా రాత్రిః-సంవత్సరస్య యదుత్తరేఫల్గునీ." సాంఖ్యాయన బ్రాహ్మణం (౪-౪)- "ముఖంవా ఏత త్సంవత్సరస్య యత్ఫల్గునీమాసి" అను శ్రుతికి సాయనుల వారు శ్రు. ఉత్తరయో రాదధీత= ఏషావై ప్రథమా రాత్రిః, సంవత్సరస్య యదుత్తరే ఫల్గునీ- అను ఆధాన బ్రాహ్మణములోని శ్రుతిని వ్రాయుచు ఫాల్గుణపూర్ణిమ నాటి రాత్రి ఉత్తరాయణ ప్రారంభమని వ్రాసిరి. ఇందునుబట్టి పరియొక్త కాలమునకు క్రాంతిపాత మృగశీర్షానక్షత్రములో నున్నటుల వ్యక్తమగుచున్నది.

గోపథ బ్రాహ్మణం (౧-౧౯) శ్రు. "ముఖము త్తరే ఫల్గున్యౌ పుచ్ఛం పూర్వే తద్యథా ప్రవృత్తస్యాంతౌ సమేతౌ స్యాతాం. ఏవ మేత త్సంవత్సరస్యాంతౌ సమేతౌ భవతః". ఈ శ్రుతుల ప్రకారము ఉత్తర పూర్వఫల్గునీ నక్షత్రములు సంవత్సరముయొక్క ఆద్యంతములనియు, ఫాల్గుణపూర్ణిమనాటి రాత్రి ఉత్తరాయణారంభమనియు వ్రాయుచు, గణితరీతిని ఉత్తరాయణప్రవేశము ఉత్తరాభాద్ర ప్రథమచరణాంతం, మేషాయనం ఆర్ద్రాదిపాదారంభమగు మృగశీర్షాంతం, దక్షిణాయనం ఉత్తరఫల్గునీ పదియవభాగము, తులాయనం మూలా ద్వితీయచరణాంతం, అనుమ గాన అశ్వినీప్రథమకారంభమునకు ౬౩ (అరువదిమూడు) భాగలదూరమునగల మృగశీర్షానక్షత్రములో పాత యున్నటుల వ్యక్తపరచిరి. భారతయుద్ధకాలమును విమర్శించునపుడు, ఆ యుద్ధకాలమునకు క్రాంతిపాత కృత్తికాచతుర్థపాదములో నున్నటు లగపడెను. వీనిని బట్టి సౌరాది సిద్ధాంతములయందు చెప్పబడిన ప్రకారము క్రాంతి పరిడోలనగమన మనుటకు అవకాశమియ్యదు.

సౌరాదులందు క్రాంతిపాత సమగతితో పరిడోలనముగా దిరుగుచున్నటుల వ్యక్తమగుచున్నది. సమగతితో బోవునపుడు పరావృత్తి యనుపపన్నము. ప్రతిఘాత ముండునపుడు పరావృత్తియుండును గాని ద్వితీయాది పరివర్తనలయందు సమగతి విరుద్ధము—ప్రతిఘాతము మనిరూప్యము. ఇదిగాక ఇతరగ్రహపాతలక్షపశ్చిమగతి చెప్పుచు సంపాతమునకు మాత్రము పరిడోలనము చెప్పుటకు కారణ మగపడదు.

క్రాంతిపాత వక్రముగనే భచక్రభ్రమణము జేయు నెడల కాలక్రమమున మకరసంక్రమణము, పుష్యమాసము సూర్యుడుత్తరమునుండి దక్షిణమునకు మరలునపుడు కావలసివచ్చును. అటులయినచో, "మధుశ్చ మాధవశ్చ వాసంతికావృతూ" ఈ మొదలగు శ్రుతివాక్యములకు విరుద్ధములుగ ఋతువులు మారవలసివచ్చును.

ఈపై నుదాహరించిన యంశములనుబట్టి ద్వివిధగతులలో నేది నిర్ణయించుటకు అవకాశ మియ్యలేదు.

సంపాత గమనమునకు గూఢార్థప్రకాశికయందు ఈశ్వరేచ్ఛయే కారణమని వ్రాసిరి. ఇందువిషయమై యోచించ నవసరము లేదు. ధ్రువకదంబముల పరస్పరమత్స్యాకార భ్రమణమువలన పరిడోలనగతి గలిగినదని కొందరనిరి.

ధ్రువమునకు చలన మెటుల సంభవించునో, మత్స్యాకారము పరిడోలన మెట్లగునో యోచింపవలసియున్నది.


భ్రమించుచున్న పృథ్విపై సూర్యాకర్షణ పడుటనుబట్టి యాభూభ్రమణమునకు నంపుగలుగుటవలన సదా పశ్చిమగతి గలిగినదని పాశ్చాత్యజ్యోతిస్సిద్ధాంతజ్ఞులనిరి. భ్రమించుచున్న భూమిపై బడు సూర్యాకర్షణవలన గలుగునంపు క్రాంతికక్షయొక్క వంపు అయియుండవచ్చును గాని సంపాతగమనకారణ మెట్లగునో తెలియదు.

ఈయంశములనుబట్టి సంపాతగమనకారణాదుల యథాస్థితి సంపూర్ణముగ దెలియనందున స్థిరపర్చుటకు వీలులేకపోయినది. కాన నిందువిషయమై విద్వాంసులు పరిశీలించి యథార్థమును సయుక్తికప్రమాణముగ దెలియజేయ వేడుచున్నాడను.



సర్ కె. వి. రెడ్డినాయుడుగారు

దక్షిణాఫ్రికాయందు ఇండియా ప్రభుత్వపు ఏజంటుగ నున్న రైటు హానరబులు శ్రీనివాసశాస్త్రి గారు 1929 సంవత్సరము ప్రారంభమున ఉద్యోగము వదలనుద్దేశము తెలిపిరి. ఈ ఉద్యోగమును అవధికారునకే ఇవ్వ వలయునని ఇండియా ప్రభుత్వమువారు తీర్మానించుకొని సర్ కె. వి. రెడ్డినాయుడుగారిని ఇండియా ప్రభుత్వపు ఏజంటుగ ప్రభుత్వమువారు నియమించిరి. ఈసంవత్సరము (1928) ముగియగనే రెడ్డినాయుడు దక్షిణాఫ్రికాకు ప్రయాణమై వెళ్లెదరు.



ఏచూరి నరసింహము పంతులుగారు

విజయనగర సంస్థానమున పరల దివానుగా నియమితులైరి.

ఏచూరి నరసింహము పంతులుగారు, య. ఏ.

(విజయనగర సంస్థాన మంత్రిశేఖరులు)

భోగరాజు నారాయణమూర్తి గారు

(పంచరత్నములు)


శ్రీయున్ భూమియు నంక భాగముల భాసిల్లన్ త్రిలోకేశికిన్
శ్రేయోదాయకుఁడైన జగత్త్రితయమున్ బ్రేమించు దైవంబు తా
నాయుర్వృద్ధి యశస్సమృద్ధియును నిత్యంబుం బ్రసాదించు తన్
మా యేచూరి నృసింహ సూరినుత సన్మార్గైక సంచారికిన్.

క్రమ మేపార సమస్త కార్యములు చక్కం గూర్చి పట్టాభిషే
కము గావించితి వీవ రాజునకుఁ బ్రత్యక్ష; మంత్రి వై నీవ; నేల
సమయంబుం గని పెట్టి యుంకఁ గవితాసామ్రాజ్య పట్టాభిషే
కము పైలమ్ము స్వయమ్ముగా నృపునకుం గావింపు మంత్రీశ్వరా!

రాజుల్ మంత్రులె పూర్వ మాంధ్రకవితా రాజ్యంబుఁ గాపాడి రా
రాజుల్ వారెయుఁ గవిత్వత త్త్వకలనా రూఢుల్ నిమం బూనవా
ప్రజామాత్యునిగాఁగ వాసిపతితోడం జెప్ప చేయించె విరా
రాజామాత్యు లదే సుమీ కవితధారం బింక మంత్రీశ్వరా!

యతులుం బ్రాసలు పోజరుల్ మనవిసేయన్ సర్వశాస్త్రార్థసం
గతులున్ మేల్పరివార మై కొలువ, శృంగారాది నానారస
ప్రతతుల్ కార్య భరంబు దీర్ప, కవితా రాజ్యంబు పాలించు ధీ
యుతులన్ సత్కవిరాజులన్ మఱవ వీ వోహో, యమాత్యాగ్రణీ!

స్తోత్రపాత్రం బైన కృతికన్ గాలేక యశము భాసిలఁ జేసినట్టి కలము
ఆంగ్లోపాధ్యాయ లలిత వేతనముల నధికంబుల్ గావించినట్టి కలము
నవ్యకావ్యధురీణు నను మహారాజున శాస్త్రసభికిఁ జేసినట్టి కలము
బహుకుటుంబంబుల కహరహంబును జీవనాధారములఁ గూర్చినట్టి కలము
ధరణిఁ గలకాలమును నిల్చు తావకీన-కరమునం బ్రగాలుచుండెడుం గాక యనుచు
బ్రజలు వాంఛింత్రు సజ్జనప్రతతివినుత-మహితగుణధుర్య, నరసింహమంత్రివర్య!


బట్టలు, ఎప్పుడు తెస్తావ్?
బట్టలు తెస్తావా? లేదా?
హా యనా! బట్టలు లేవూ?
తెస్తావెళ్ల వేయ్యా
మూడు బట్టలు కనబడ లేదండి
తలిశెట్టి రామారావు.

కీ. శే. లాలా లజపతిరాయి

బాల్యదశ, విద్యాభ్యాసము

పాంచాల రాష్ట్రమున లూధియానా మండల మున జగ్రాను అను పట్టణమందు ౧౮౬౫ సం. లాలాజీ జనన మొందెను. ఈయన అగర్వాలాజాతి వైశ్యుడు. ఈతని కుటుంబీకులు ధనికులు కాకపోయినను చాల గౌరవముగ నుండిరి. లాలాజీ తండ్రియగు లాలా రాధాకృష్ణగారు మొదట ప్రభుత్వ పాఠశాలలో ఉర్దూ పండితుడుగ నుండిరి. ౧౮౮౩ లో స్వామిదయానంద సరస్వతిపట్ల రాధాకృష్ణగారికత్యధికమగు భక్తి కుదిరెను. లాలాజీతల్లి గూడ గొప్ప శీలవతి. ఆడంబర రాహిత్యము, మితవ్యయము మున్నగునవి ఆమెవలననే లాలాజీ నేర్చుకొనెను. రాధా కృష్ణగారు ఉపాధ్యాయుడుగుటచేతను, విద్యాభిమాని యగుటచేతను లాలాజీకి ఉత్తమ విద్యను చాల శ్రద్ధతో నేర్పించిరి. లాహోరులోని ప్రభుత్వకళాశాలయందు లాలాజీ రెండేండ్లు విశ్వవిద్యాలయ విద్యార్థివేతనమును బడసి విద్య నభ్యసించెను. ౧౮౮౫ లో న్యాయశాస్త్ర ఉన్నతపరీక్షయందు లాలాజీ కృతార్థుడయి, హిస్సారు అను పురమున న్యాయవాద వృత్తి ప్రారంభించెను.

ఆంగ్ల వేదకళాశాల

దయానంద ఉద్యమమునూర్చి గట్టిపట్టుదలతో పనిచేసిన యువకులు ముగ్గురు: లాలా లజపతిరాయి, పండిత హన్సరాజు, పండిత గురుదత్త విద్యార్థిగార్లు.

౧-౬-౧౮౮౬ తేదీని వీరు మువ్వురును లాహోరు నగరమున దయానంద ఆంగ్ల వేదకళాశాలను స్థాపించిరి. అందిపుడు ఎం. ఏ. డిగ్రీవరకును విద్య నేర్పబడుచున్నది. ప్రారంభకాలమున ఆ కళాశాలలో జాతీయ విద్యను నేర్పవలెనని వీరు సంకల్పించిరి. హిందీ, సంస్కృతము, ఆంగ్లము అను నీ మూడు భాషలను, సాంకేతిక విద్య లను నేర్పుటకు అపు డాకళాశాల యేర్పరుపబడినది. అప్పటి కింకను లాలాజీ హిస్సారులోనే యుండెను. సమర్థుడగుటచే న్యాయవాదిగ అతడు చాలధనము నార్జిం చుచుండెను. అచట మూడేండ్లు మునిసిపలు సంఘమునకు కార్యదర్శిగ నుండి చాల మేలుచేసెను. ౧౮౯౨ లో తన నివాసమును లాహోరునకు మార్చుకొని అచట న్యాయ వాదిగ పనిచేయ నారంభించెను.

మాతృదేశాభిమానము, రాజకీయము

అప్పటినుండి లాలాజీ రాజకీయములందును, సంఘ సేవయందును మిక్కిలి పాల్గొన నారంభించెను. సర్ సయ్యద్ అహమ్మదుగారు రాజకీయములందు తిరుగాతి దినములలో చూపిన భావపరివర్తనము విమర్శించుచు లాలాజీ పెక్కు బహిరంగ లేఖలను వ్రాసెను. అసంవ త్సరముననే అలహాబాదులో జరిగిన కాంగ్రెసు సభకు లాలాజీ వెళ్లెను.

అనాథ సేవ

౧౮౯౬ లో కఱవు పుట్టినపుడు లాలాజీ లాహో రులో అనాథరక్షణోద్యమము ప్రారంభించెను. ౧౮౯౯-౧౯౦౦లో గూడ మరల అట్టి ఉద్యమమునే సాగించెను. మధ్యరాష్ట్రమునను, రాజపుత్రస్థానమునను, తూర్పుగ మునను ౨,౦౦౦ అనాథజనులను ఈతడు పోషింపగలైను. ఫిరోజుపూరులో నొక గొప్ప హిందూ అనాథశరణాల యమును, మీరటులో నొక వైశ్య అనాథ శరణాలయ మును స్థాపించి తానే కార్యదర్శిగ నుండి కొనసాగించెను.

ఆంగ్లదేశ యాత్ర

౧౯౦౫ సం. అంతమున లాలాజీఆరోగ్యము చాల చెడిపోయెను. అపుడు ఆంగ్లదేశమున కేగి భారతదేశ స్థితిని దెలుపుటకు లాలాజీయు, గోఖలేగారును ప్రతి నిధులుగ నెన్నుకొనబడిరి. అప్పుడే లాలాజీ ఆంగ్లదేశమున కేగెను. అందువలన ఆరోగ్యము కుదిరెను. ఆంగ్లదేశ మున పెక్కుతావుల గొప్పగొప్ప సభలయందు లాలాజీ గంభీరోపన్యాసముల నొసంగెను. పిమ్మట అమెరికా దేశమున కేగి, అచటి విద్యాసంస్థలను పరిశీలించెను.



కీ. శే. లాలా లజపతి రాయిగారు

అమెరికా నుండి మరల ఆంగ్ల దేశమునకేగి గోఖలేగారితో కలసి అచటను భారతదేశమునుగూర్చి చాల ప్రచారము గావించెను. పెక్కుసార్లు విద్యార్థులకు చరిత్రమునుగూర్చి ఉపన్యాసముల నొసంగెను.

విద్యావిషయమున లాలాజీ చాల సేవచేసెను. దయానందకళాశాలకు ఉపాధ్యాయుడుగ నుండుటయే కాక పదేండ్లపాటు గౌరవ కార్యదర్శిగకూడ నుండెను. ఆకళాశాలకు చాల ధనముగూడ నొసంగెను. జలంధరు ఆంగ్ల సంస్కృత కళాశాలకుగూడ లాలాజీ కార్యదర్శిగ నుండెను.

ప్రవాసము

లాలాజీకి స్వదేశోద్యమమునందు అత్యధికమగు అభిమానము. ఈయుద్యమమునం దభిమానము గలిగియుండుటయే దేశభక్తికి ముఖ్యచిహ్నమని లాలాజీ నమ్ముచుండెను. ౧౯౦౫ సం: కాశీలో కాంగ్రెసు జరిగినపుడు వంగరాష్ట్రమునందలి కఠినశాసనములగూర్చి లాలాజీ తీవ్రముగు ఉపన్యాస మొసంగెను. అప్పు డతడు ప్రభుత్వమును ఎట్టిభయము లేక విమర్శించెను. కాని అత డెన్నడును గట్టువిరుద్ధముగ ఏపనిని చేసియుండ లేదు. ఆంగ్లో ఇండియను పత్రికలు నిరంతరము దొరతనమును ప్రోత్సాహపరచుచుండుటచే ౧౯౦౭ లో సర్ డి. ఇబ్బట్సనుగారి అధికారము క్రింద పంజాబుదొరతనమువారు లాలాజీని అతిరహస్యముగను, అత్యాకస్మికముగను విదేశములకు గొంపోయిరి.

రాజనీతిజ్ఞత

రాజకీయములందు లాలాజీకి అపకీర్తింక యెన్నడును లేదు. అతడు కార్యశూరుడుగాని వాక్శూరుడు గాడు. అతని రాజకీయములు విధ్వంసకములు గాని నిర్మూలకములు గావు. కార్యదీక్షలేని వాచాలత నతడు నిరసించును. ౧౯౦౬ సం. కలకత్తాలో కాంగ్రెసు జరిగినపుడు పరమపూజ్యుడగు దాదాభాయి నిరూపించిన స్వరాజ్యాదర్శమే అతని లక్ష్యము.

సంఘసంస్కరణము

రాజకీయములందు మాత్రమే కాక సాంఘికవి[షయము]లందుగూడ లాలాజీ అధికముగ పనిచేసెను. సంస్కర[ణ]మును ప్రోత్సాహపరచుచ ట్లుపన్యసించు సమయము[న] నిరసింపదగిన కపటవర్తనములను లాలాజీ తీవ్రముగ వి[మ]ర్శించుచుండెను.

వాగ్ధాటి-గ్రంథరచన

నిండు సభలలో నుపన్యసించుటయందు సమ[ర్థు]లగువారిలో నొకడుగ లాలాజీ భావింపబడుచుండెను. పాంచాలమున ఉర్దూభాషలో నుపన్యసింపగలవారలలో లాలాజీ ఒకడు. గ్రంథములలో నీతని శైలి కదనుతొక్క[...]గను, పటిష్ఠముగ నుండును. వాదములందు ప్రతిపక్షు[ల] లోపములను గుర్తించి ఖండించుటలో నీతడు కడు ని[పు]ణులు. లాలాజీ ఉర్దూభాషలో చాలమంది జీవిత[చరి]త్రలను వ్రాసెను. ఇటలీ భారతదేశములందలి దేశా[భి]మానుల చరిత్రలను దేశభాషలలో వ్రాసెను. తరుచు [...]మాసపత్రికలలో ఆంగ్లభాషయందు వ్యాసములు వ్రా[యు]చుండెను. బ్రిటిషు, అమెరికా దేశములపత్రికలకుగూ[డ] తరుచు వ్రాయుచుండెను. ఆర్యసమాజమునుగూ[ర్చి] గొప్పగ్రంథమును వ్రాసెను. చిరకాలమునుండి ఆర్య[స]మాజమున కతడు చాల సేవచేయుచుండెను. అమెరి[కా] దేశపు అనుభవములనుగూర్చి "అమెరికా" యను గ్రంథ[...] నతడు వ్రాసెను. యుద్ధమునకుపూర్వము రెండవసా[రి] అమెరికాకు పోయినపుడు అచట విపులముగ న[...] ప్రచారము చేసెను. 'మిస్ మేయో'కు జవాబుగ న[...] వ్రాసిన "అన్ హాపీ ఇండియా" అను గ్రంథ మాతని [...]ర్యను సమృద్ధముగ వెల్లడిచేయుచున్నది.

అమెరికాయందు

యుద్ధసమయమున లాలాజీ భారతదేశమున [...] కాని భారతసేవను రంగరంగమునకు బంపుటకు హో[...] ప్రభుత్వ నిశ్చయించెనని వినుటవలన అధికోత్సా[హము] కలిగి, వైసురాయి దర్యాను ప్రశంసించుచు వెస్టుమిని[స్టరు] గెజెటుకు వ్రాసెను. లాలాజీ రాజభక్తి యిట్టులు

డింపబడినను, యుద్ధము ముగియువరకు అతడు భారత దేశమునకు వచ్చుటకు దొరతనమువా రంగీకరింపలేదు. కావున అప్పుట పెక్కుసంవత్సరము లందుండవలసివచ్చెను. అప్పుట నున్నపుడు భారతదేశముకొర్కు పదిలక్షల లేఖలను లాలాజి ప్రకటించెనని తెలియుచున్నది. 'అప్పుట ఇండియను లీగు' అను సంఘము చేర్పరచి, 'యంగ ఇండియా' అను పత్రికను ప్రకటించుచుండెను. దాని నమెరికావారు శ్రద్ధగ చదువుచుండిరి.

ఇండియాకు వచ్చుట-కాంగ్రెసు అధ్యక్షత

౧౮-౧౧-౧౯౧౯ లో న్యూయార్కునందు లాలాజి వీడ్కోలు సందర్భమున గొప్పసభ జరిగెను. అమెరికావారు పలువురు ప్రశంసించుచు నుపన్యసించిరి. సార్వస్థానిని ప్రకటనవలన లాలాజి తిరిగివచ్చుట కడ్డంతరము తొలగిపోయెను. ౨౦-౨-౧౯౨౦ లే, లాలాజి అమెరికా నుండి బొంబాయి వచ్చినపుడు ఆ దేశప్రజలు లాలాజికి నిరుపమానమగు స్వాగతమును చెప్పిరి. ౧౯౨౦ సం. కలకత్తాలో జరిగిన ప్రత్యేక కాంగ్రెసుసభకు లాలాజి అధ్యక్షత వహించెను. ఆసభలోనే గాంధిమహాత్ముని అసహాయోద్యమ తీర్మానము అమోదించబడెను. అటు పిమ్మట పాంచాల సింహముయొక్క గంభీరగర్జనలు, వ్రాతలు, భారతదేశ సంచారములు, హింసాసభాసంస్థాపనలు మున్నగు కార్యములు సునిశితములు. మొన్న మొన్న లాహోరులో సైమనుసంఘ బహిష్కారము నుద్దేశించి లాలాజి మున్నగు ప్రముఖుల నాయకత్వమున జరిగిన మహోత్సవమున పోలీసుల లాఠీదెబ్బలు తగిలిన నాడు మొదలుకొని క్రమముగ ఆరోగ్యము నశించి, చివరకు ౧౭-౧౧-౧౯౨౮ నాడు లాలాజి పరమపదించెను.

ఈదేశ సేవాధురంధరుని మహానిర్యాణము భారతదేశమును దుఃఖసముద్రమున ముంచివైచినది.

యస్. శ్రీనివాస అయ్యంగారు, సర్. సి. పి. రామస్వామి అయ్యరు, డాక్టరు పట్టాభిసీతారామయ్య, స్వామి వెంకటాచలచెట్టి, అబ్దుల్ హమీద్ ఖాన్, జోషయా సి. వెడ్జివుడ్, జమల్ మహమద్ సాహేబు, దివాన్ బహదూర్ టి. రంగాచారియార్, డాక్టరు వరదరాజులు, ఏ. రామస్వామిమొదలియారు, మహాత్మాగాంధి, పండిత మోతీలాల్ నెహ్రూ, డా. బిసెంటు, పండిత మదనమోహనమాళవీయ, యస్. ఏ. జిన్నా, జె. యమ్. బసు, మౌలానా షౌకత్ అలి, మహమ్మద్ యాకుబ్, దివాన్ చమన్‌లాల్, మిసెస్ సి. ఆర్. దాస్, డా. మహమ్మద్ ఇక్బాల్, సర్ పి. ఠాకూర్ దాస్, సర్ పి. సెథ్నా, మౌలానా హజరత్ మొహానీ, సర్ యమ్. షఫీ, కే. సంతానం, సర్. ఏ. కాదర్, కలనల్ క్రాఫర్డు, సర్ ఏ. రహీమ్, ఏ. ఆర్. అయ్యంగారు, సత్యమూర్తి, వి. వి. జోగయ్య, సర్ టి. బి. సప్రూ, సి. వై. చింతామణి, రామేశ్వర్లాల్ బాల్డా, సేన్‌గుప్త, సుభాష్‌చంద్రబోస్, ఆనరబిల్ వి. రామదాసు, ఏ రంగనాథమొదలియారు, జమ్నా దాస్ మెహతా, జయకర్, జి. డి. బిర్లా, డి. పి. ఖైతాన్, ఆర్. ధుస్క్తి, గిరిధరిలాల్, డా. జి. వరంగ్, డా. యమ్. ఆలమ్, ఏ. హెచ్. ఘుజ్నవీ, కే. యస్. రామ్, బి. యల్. రల్లియరామ్, యస్. సిన్హా, మనోహరలాల్, ఎమ్. కే. ఆచార్య, బి. ఏ. సయ్యద్, బి. శివరావు, మౌలానా అబుల్ కలామ్ అజాద్, బిపిన్‌బాబు, పోలక్, పెథిక్ లారెన్సు, ఫెన్నర్ బ్రాక్‌వే, భార్గవ్—ఈ మొదలైనవారు శ్రీ లాలా లజపతిరాయిగారి నిర్యాణమునకు సంతాపము దెలిపిరి.

లజపతిస్మృతి

చల్లా పిచ్చయ్యశాస్త్రి గారు

భరతమాతృకమెడం బరఁగు నాయకరత్నలలితహారములోని కొలికిపూస
దేశసౌభాగ్యోద్యాన ధీపుష్పవికసన మహితకళాచంద్ర మండలంబు
శమనజకవచంబు నవదరించి సతంబు సకలదిశల్ గొన్న శౌర్యశాలి
బాల్యమాదిగ నేఁటివఱకును హైందవ ప్రతిభలోఁ జనిన పురాణమూర్తి
ప్రణుతిపుష్పంబులను దన పైనఁ జల్లు-భారతీయుల హృదయసుప్రపంచమందు
నదిగో! పాంచాలలోక పంచాననంబు-తాను పోలేదు "లజపతి" ధరణి నిండె.

భారతీయ మహిళామండలి



శ్రీమతి చెరియన్ జాకోబ్ సతి

కోయంబత్తూరు మునిసిపాలిటీ క్రొత్త సభ్యురాలు.

శ్రీమతి డి. శ్రీవాస్తవసతి గారు

జబ్బల్పూరు మునిసిపాలిటీ క్రొత్తసభ్యురాలు.

శ్రీమతి మాయాదేవి గారు

కలకత్తా వాస్తవ్యురాలు. భారతీయస్త్రీలపక్షమున సైమనుసంఘమునకు నివేదిక పంపినది.

శ్రీమతి జార్జి డి సిల్వాసతి గారు

సింహళమున స్త్రీలకు గూడ వోటింగు అధికారము కావలెనని పాటుపడుచున్నది.



శ్రీమతి శారదా గౌరీమెహతా గారు

బరోడా సంస్థాన ప్రాచ్యమహాసభ స్వాగతకారిణీసమితి కధ్యక్షురాలు.

శ్రీమతి నయనాదేవి గారు

బీహారీస్త్రీ. సంస్థానవేతనము పొందినది: జినీవా యందు జరుగు అంతర్జాతీయ మహిళామహాసభకు హాజరు కానున్నది.

శ్రీమతి గంగాబాయి పట్వర్ధన్ను గారు

పూనా వాస్తవ్య. ఇంగ్లండునందు 'కిండరుగార్టెను' విషయమున ప్రత్యేకాధ్యయనము కావించి ఈనడుమనే తిరిగి వచ్చినది.

శ్రీమతి ఎస్. కేట్కారుకన్య

పూనా వాస్తవ్య. ఉత్తమవిద్యాభ్యసనమునకై ఐరోపా వెళ్లినది.



ఆంధ్రవిశ్వకళాపరిషత్తు (ద్వితీయ స్నాతకసభ యందు) బి.ఎ. పట్టముల బడసిన ప్రథమ స్త్రీలు:
శ్రీమతులు కాకర్ల రుక్మిణమ్మగారు; దేవర పార్వతీబాయిగారు; వాస్సీ శిఖామణిగారు; జి. దేవానం నంగారు; దా. వెం. సుబ్బమ్మగారు.



శ్రీమతి రావ్రారి వెంకటసుబ్బమ్మగారు

ఈసంవత్సరము జరిగిన ఆంధ్రవిశ్వకళాపరిషత్సభ యందు 'ఉభయభాషాప్రవీణ' యనుపట్టమును బొందెను. ఈ పరిషత్తునందు ప్రాచ్యపట్టభద్రపదవిని ప్రథమముగబొందినఆంధ్రవనిత యీమెయే. ఈమె యిప్పుడు విశాఖపట్నము క్వీన్‌మేరీ హైస్కూలునందు ప్రధానాంధ్రోపాధ్యాయినిగనున్నది. ఈమె సుప్రసిద్ధ వాఙ్మయనిష్ణాతులగు శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి కోడలు. ఈమెభర్తగారు రాజవాడలో డాక్టరుగ నుండెడివారు; కీర్తిశేషులైరి.



శ్రీమతి రామునిగారు

బళ్లారి పురపాలక సంఘసభ్యురాలుగ నియమింపబడిన ప్రథమస్త్రీ.



శ్రీమతి దిగుమర్తి జానకీబాయమ్మగారు

విశాఖపట్నము జిల్లా విద్యాసంఘసభ్యురాలు. విశాఖపట్నము కింగ్జార్జిఆసుపత్రి, ఘోషాఆసుపత్రుల పరిశీలనసంఘమున సభ్యురాలు. ఆ జిల్లాయందు సంఘసంస్కారమున పాల్గొనుచున్న విదుషీమణి.

కలువకన్నె

పువ్వాడ శేషగిరిరావుగారు, చోడవరపు జానకిరామయ్య గారు

నీకన్నుంగవసొంపు నీలములు కానీ; పేర్మి తేకత్తి నీ
జేకుల్ తియ్యని తేనియల్ కురియనీ; బృందావనమ్మంతయుఁ
వాకల్ కట్టి భవత్ప్రహారనము పైపైఁ బాఱనీ; యెన్నఁడో
నీకై చేసిన నాతపమ్ము ఫలియించెఁ నేఁడు నీలాలకా.

నెలబాలుండు భవన్మతంబు మఱలించెఁ గాక మున్నెన్నఁడేఁ
గలదే యిట్టి తెలంగుల్-మోము ముదువంగా నేల?-నీకోసమై
తొలికారై సొబగీను జవ్వనములై తోతెంచితిఁ నీప్రభా
మలవీచీ నికురుంబమందు నెలయింపఁ నీకళానందముల్.

నీకై దివ్యపథానురక్తి వరియించెన్ నన్ను-నీకోసమై
నా కీసన్న్యసన ప్రసక్తియును- ఉన్మాదంబు నీకోసమే;
నా కీజన్నియ వట్టి యుండుటయు చానా, నీకుఁగా వచ్చె-నీ
కై కౌతూహలవృత్తి యేటి కుదయంబయ్యెన్ నరఃకన్యకా!

సారెకుసారెకున్ బరవసమ్మున నీతొలిజవ్వనంబుకై
కోరి భవన్మనోజ్ఞరుచి కోరకమైన దినమ్ము లాదిగా
నారసి వేఁగుచుంటి వగపై పగలంతయు పోవుచున్నఁ గా
సారము నీమొగమ్ము చిఱు సొరులు చిమ్మ దదేమి చిత్రమో!

(?) ఆనీలంపున్ దెలిమబ్బువెన్క నగమై యుందంకు తారాడువాఁ
డా నీమోహపువన్నె కాఁడు?- గురుభార్యాసంగ మాఁపేటఁ చే
మేనఁ వస్త్రములేక యింటఁబడి ‘పేర్మిఁ నూలుపోఁ గిచ్చువాఁ
డైనఁ గానఁ బడం’ డటన్న వగ నింతైనాఁడుసూ! కోమలీ!

అది యుదయావసాన సమయమ్మున వాయువు తెచ్చి యిడ్డసూ
డిద, కొన తేల సాఁగిన యిళింద కుమారిక సన్నగొంతుతో
పదనయి కమ్మనై చెవికి పండువు చేసెడి గాలిపాటలో
వదనములాని చొక్కి రసవంతముగా సుఖియింతుమో సఖీ!

ఆంధ్రసభలు-నంద్యాల-౧౯౨౮ : తీర్మానములు

ఆంధ్రమహాసభ

౧

ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి అకాలమరణమునకు ఈ సభవారు చింతించుచు వారి యాత్మకు శాంతికొఱకు ఈశ్వరుని ప్రార్థించుచు, వారా రంభించిన రామదండు ఉద్యమమును నెలకొల్పవలె ననియు వారు దలపెట్టియుండిన, రామాలయ నిర్మాణమును పరిపూర్తి సేయవలెననియు నీసభవా రాంధ్రదేశప్రజ లను హెచ్చరించుచున్నారు.

౨

దత్తమండల వాస్తవ్యులై యుండి యటు పిమ్మట కృష్ణామండల మండలి కునికేగి యుపవాసోద్యమమున కృషిచేసి కారాగార ప్రాప్తినంది పలు ఇడుమలబడి యుట్టిపల వసువులనోల్పోయిన రాళ్లపల్లి కాశన్నగారి మరణమునకై చింతించుచు, వారి యాత్మకు శాంతి కొఱకు ఈశ్వరుని ప్రార్థించుచు దమ యనుతాపము నీసభవారు కీర్తిశేషుల కుటుంబమునకు తెలుపుచున్నారు.

౩

ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునుగురించి మద్రాసు శాసన సభవారు తీర్మానముచేసియు నాది ఫలోన్ముఖము కాలేదు. కనుక ఇండియా శాసనసభలోని ప్రతినిధులు వెంటనే దక్క ప్రయత్నించవలెనని ఈసభవారు కోరు చున్నారు.

౪

బొంబాయి తదితరములైన రాష్ట్రములలో నాం ధ్రులసంఖ్య హెచ్చుగనుండియు వారికి పాఠశాలలలోను, న్యాయశాలలలోను వారి మాతృభాషను నేర్చుటకు దగిన సదుపాయముల నింకను గల్పింపనందులకు చింతించుచు, అట్టి ప్రయత్నము లికపైన సత్వరముగ గావింపబడునని యీ సభవారు విశ్వసించుచున్నారు.

౫

ఆంధ్ర సిండికేటువారును, శాసనసభ సెనెట్టువారును తీర్మానించిన ప్రకారము ఆంధ్ర విశ్వవిద్యా లయ కేంద్రస్థానము అనంతపురముగా నంగీకృతము కావ లయునని నిర్ణయించుచు నీ సభవా రీవిషయమును శాసనసభా సభ్యులకు నిర్వర్తనీయముగ నిరూపించు చున్నారు.

౬

సింగపూరు మున్నగు ప్రాంతములలోని యాంధ్ర కార్మికు లనుభవించుచుండు కష్టములకు నీ సభవారు వ్యాకుల పరితాపము గనుపఱచుచు, వారి స్వాతంత్ర్య సంరక్షణకుగా సర్వవిధముల నాంధ్రులెల్లరు తోడ్పడవలె నని కోరుచున్నారు. నాయకత్వము వహించి వారిపర ముగా పాటుబడుచుండు శ్రీయుతులు వి. వి. గిరిగా రిని, ఛిన్నస రామలింగం గారిని ఈసభవా రభినందించు చున్నారు.

౭

ఆంధ్రుల చరిత్రను ఉపక్రమించి వ్రాసి కీర్తి గ డించిన శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారికి 'ఆంధ్రచరిత్ర చతురానన' బిరుదమును; ప్రపంచములోని నాటకరంగ ములందంతట నవలీలగ పేరుపొందిన తాడిపత్రి రాఘవా చార్యులవారికి 'నాట్యకళాప్రపూర్ణ' బిరుదమును; బౌద్ధ చరిత్ర విద్యా విఖ్యాతి వహించిన దుగ్గిరాల బలరామ కృష్ణయ్య చౌదరిగారికి 'ఆంధ్రబౌద్ధవాఙ్మయ బ్రహ్మ' బిరుదము నొసంగి వారి నీసభవారు సన్మానించు చున్నారు.

౮

గతసంవత్సర మాంధ్ర స్థాయి సంఘమువారు ధన లోపముచే తాము నిర్ణయించుకొనియుండిన ప్రణాళిక యందలి యంశములలో నొక్కదానినైన నెరవేర్పలేక పోయిరి. ఈ సంవత్సరమయినను నాంధ్రమహాజనులు తమ కీర్తిని ద్రవ్యసహాయముచేసి స్థాయిసంఘముచే సేవ చేయించుకొనగలరని యీ సంఘమువారు విశ్వసించు చున్నారు.

౯

రాజకీయేతర సభలకు, హైకోర్టువారి తీర్పును పాటింపక, నైజాం ప్రభుత్వమువారు ఏటేట లేఖకీ హుకుమత్తు కావలెననుట, హుకుమత్ కోరబడినప్పుడు సరియైన సమయమునకు దాని నంపకజేయక పోవుట, నైజాంరాష్ట్రమందలి యాంధ్రోద్యమవ్యాప్తి నరికట్టు చున్నవని యీ సభవారు అభిప్రాయపడుచు, నికనైన అట్టి సభలను గావించుటకు లేఖకీ హుకుమత్తును పొందవలసిన యవసరము లేనట్లు ఉత్తరువు చేయవలయునని యీ సభవారు ఘనతవహించిన నైజాం ప్రభుత్వము వారిని కోరుచున్నారు.

౧౦

తమలో పరస్పరసౌహార్దము నెలకొల్పుటకును, లోక కళ్యాణమునకు సహాయపడుటకును, పరస్పర సమావేశ సంభాషణము లవసరములగుటచే రాష్ట్రేతరాంధ్రులెల్లరు నేటేటనొకసారి రాష్ట్రేతరాంధ్ర మహాసభ యను పేర నొక్క సభను సమావేశపరచుచు, నైక కంఠ్యములగు తీర్మానముల మూలమున జనసామాన్యమున కాంధ్రలోకస్పృహను మొనరింపవలయునని యీ మహాసభవారు రాష్ట్రేతరాంధ్రులను హెచ్చరించుచున్నారు.

౧౧

ఈ క్రింద పేర్కొనబడిన వారీ మహాసభచే నాంధ్ర స్థాయిసంఘ సభ్యులుగ నెన్నుకొనబడిరి.

1 పి. లక్ష్మణస్వామిరావుగారు
2 కే. నాగేశ్వరరావుగారు
3 మద్దూరి అన్నపూర్ణయ్యగారు
4 గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు
5 వి. యల్. శాస్త్రిగారు
6 కలనపీడు వెంకటరమణాచార్యులు గారు
7 కె. కోటిరెడ్డిగారు
8 బులుసు సాంబమూర్తిగారు
9 ఎరి లక్కరాజు నాయుడుగారు, ఖర్గపురం
10 కొండా వెంకటప్పయ్య పంతులుగారు

ఆంధ్ర రాష్ట్రీయమహాసభ

౧

కీర్తిశేషులగు మగన్‌లాలు గాంధి, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, హకీం అజమలుఖాన్, గోపబంధు దాసుగార్లు పరమపదప్రాప్తి నందుటచే దేశమునకు గలిగిన లోటున కీసభవా రెంతయు విచారమును దెలుపు చున్నారు.

౨

నెహ్రూకమిటీ నివేదికపై ఢిల్లీయందు సమావేశమైన అఖిలభారత జాతీయోప సంఘమువారు కావించిన తీర్మానము నీసభవా రామోదించుచున్నారు.

౩

లోగడ బెజవాడలో ఏర్పడిన సైమన్‌కమీషన్ బహిష్కార ఉపసంఘమువారు వెంటనే సమావేశమై కార్యక్రమమును నిర్ధారణచేసి తీవ్రమైన బహిష్కార ప్రచారమును జరుపవలెనని కోరనైనది.

౪

తూర్పు గోదావరి, విశాఖపట్టణం జిల్లాలలో గొప్పవర్షములవలనను, గొప్పవరదలవలనను కలిగిన తీరని

నష్టములకు ఈ మహాసభవారు ఆప్రజలయందలి సంపూర్ణసానుభూతిని దెలియబరుచుచున్నారు. ఇండ్లు వాకిళ్లు పోయినబీదలకు తగుసహాయము వెంటనే చేయవలసియున్నందునను, పంటలు నష్టమైపోయినందున విత్తనములు వగైరా రైతులకు సరఫరా చేయవలసియున్నందునను, ఇంకను యితరవిధములను తోడ్పడవలసియున్నందునను యీకార్యసానుకూల్యమునకై ఆంధ్రమహాజను లెల్లరును, ఆంధ్రసంస్థలన్నియును ధనసహాయము విరివిగా చేయవలెనని, వరదలవల్ల నష్టపడినవారికి పన్నులను మినహాయింపుచేయవలయునని ప్రభుత్వమువారిని, జమీందారులను ఈ సభవారు కోరుచున్నారు.

౫

ఇదివరకే ఎక్కువ పన్నులభారము చేతను, ఋణబాధలచేతను క్రుంగుచున్న కృష్ణా, గోదావరిజిల్లాల రయితులమీద రీసెటిల్మెంటు అనుపేర ఎక్కువపన్నులు వేయుటకు గవర్నమెంటువారు ప్రయత్నించుట అక్రమమనియు, అన్యాయమనియు ఈసభవారు ఖండించుచున్నారు.

౬

నాభా మహారాజైన శ్రీ రిపుదమన సింగుగారిని ప్రభుత్వమువారు నిష్కారణముగా రాజ్యభ్రష్టుని జేసియు నింకను తనివితీరక కొడైకెనాలునందు ప్రవాసితునిగా నొనర్చి రాజ్యము తీసికొని తనభార్యపిల్లలనైన తన తోనుంచుకొనుటకు అనుజ్ఞ నిమ్మని కోరిన కోరికను గవర్నమెంటువారు నిరాకరించుటను ఈమహాసభవారు తీవ్రముగా గర్హించుచున్నారు.

౭

హిందూస్థానీ సేవాదళమున సభ్యులుగా జేరియు అట్లు చేరుటకు అవకాశములేనివారు విరివిగా విరాళముల నొసగియు ప్రోత్సాహ మొసగవలయునని ఆంధ్రదేశీయు లందరిని ఈసభవారు కోరుచున్నారు.

౮

రాబోవు సమావేశములు బెజవాడయందు జరుగునట్లు ఈసభవారు తీర్మానించుచున్నారు.

నంద్యాలాంధ్రసభ జరుగుటకు ముందుగా లజపతిరాయిగారి మరణవార్త తెలిసినతోడనే అవసరసభ యొకటి జరుపబడి యీ క్రింది తీర్మానము కావింపబడెను:

ఆజన్మాంతము మాతృదేశ స్వాతంత్ర్యమునకై తన సర్వస్వము నర్పించి సేవయొనర్చిన త్యాగమూర్తియగు లాలాలజపతిరాయిగారు హృద్రోగముచే నాకస్మికమరణముపాలగుటయు, సైమనుకమిషనుబహిష్కారార్థమై జరిగిన యూరేగింపును నడిపించుచుండగా పోలీసు అధికారి క్రూరుడై అమానుషమగు పశుత్వబుద్ధితో ఆయన వక్షోభాగమున కర్రతో మోదియుండిన యనతికాలములోనే యీమరణము సంభవించుటయును ఈ ఆంధ్రసభవారికి సంతాపమును గలుగజేయుచున్నదనియు, లాలాజీగారి కుటుంబమునకు సభవారు తమ సానుభూతిని తెలియజేయుచు వారి మరణమువలన కలిగిన తీరని కొరంత వారి కుటుంబమునకేకాక దేశమంతకును కలిగినదనియు, నిట్టి మహనీయుల ఆత్మత్యాగమువల్లనే ఆయా దేశ స్వరాజ్యసౌధము నిర్మాణము చేయబడుననియు తెలియజేయుచున్నారు.


ఆంధ్ర మహాసభలు



సి. దొరస్వామి అయ్యంగారు
ఆంధ్రరాష్ట్రీయమహాసభాధ్యక్షులు - నంద్యాల



కె. కోటిరెడ్డిగారు
దత్తమండలముల మహాసభ అధ్యక్షులు - నంద్యాల



ప్రొఫెసరు సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారు
ఆంధ్రమహాసభాధ్యక్షులు - నంద్యాల
ఆంధ్రవిశ్వకళాపరిషత్తు ద్వితీయస్నాతకసభయందు
వీరు 'డాక్టరు ఆఫ్ లెటర్సు' గౌరవబిరుదము నొందిరి.



డాక్టరు అని బీసెంటుగారు
ఆంధ్రరాష్ట్ర సర్వపక్షమహాసభాధ్యక్షులు—నంద్యాల.



గా॥ వేమవరపు రామదాసుపంతులుగారు
బొంబాయిరాష్ట్ర
ప్రథమాంధ్ర సాంఘికమహాసభాధ్యక్షులు



ఎల్లరికంటె బలసిన స్త్రీ—పొట్టిమనుష్యుడు

కడచిన సెప్టెంబరు మాసమున ఇంగ్లండునందు జరిగిన 'బార్నెట్' తీర్థమున నిరువురు వింతమనుష్యులుండిరి.



ప్రపంచమున నెల్ల మిక్కిలి బలసిన 'టిటానియా' యనువారు ౧౭ వత్సరముల ప్రాయముగలిగి ౫౭ స్టోనులు (౩౯౨ పౌనులు) తూగినది.

'కేరో' అను ఒక 'ఎస్కిమో' పురుషుడు వత్సరముల ప్రాయముగలిగి ౨౯ అంగుళముల ర మాత్రమే యుండెను.

పోషకుడు

'నాష్స్ మేగజిను' అక్టోబరు (౧౯ సంచికయందు 'బారీ పెయిన్' గారు వ్రా "ది పాట్రనైజర్" అనువ్యాసమునుండి-

పాఠశాలలు, గ్రంథమాలలు, ప్రదర్శనములు అ ప్పుడు తమపోషకుల జాబితాలు అచ్చువేయ నుచు పడుచుండును. చక్కగ నడచుచున్న యొకసం పోషకు డైనవాడు తన ప్రఖ్యాతికి మురియుచుండు కాని, పోషకుడు నిజముగ పోషణ గావించువాడు కా న్నాడు.

నిజముగ నొకదాని పోషణగావించు పోషకు భూమిపయినెల్ల మిక్కిలి గర్వితుడు. అతడు బ్రతికినన తులు ఏవకును, తిరస్కృతికిని గురియగుచుండును. ఐ అత డాసంగతి యెన్నడు నెరుగకుండనే మరణించు వాడుక. ఎల్లప్పుడు నాతడు తనకు లేని గరిష్ఠత వా దించుకొన గోరుచుండుటయే కాక, వాస్తవముగ తనకు పెద్దరికమును పదేపదే బిగ్గరగ ప్రదర్శించుకొను డును. అంగైన యాలోచనకును, వినయముగల వ జలకును ఇది చీదర పుట్టించును.

ఆ పోషకు డెన్నడు నుదారుడు కాడు. తా నెత్తిపై దేవత కాజాచువాని కౌదార్య మెట్లు వచ్చు బాగుగ చెప్పుండి—సాధారణముగా నతడు వడమం

...వెయి యుండును — ఏ దేని స్వలాభమున కుపయోగ...ను నవకాశము కన్పడెనా, కావలసినంత యందా...న్పును.

అతనికి హృదయమున దాక్షిణ్య ముండదు. కాని ...క్షిణ్యాన్వితములని పేరుపడు కార్యములు మాత్రము ...నుగ నతడు చేయుచుండును. ఏలయన, కృతజ్ఞత ...నునది తనకంటె తక్కువతనము నొప్పుకొనుటగా ...డు పరిగణించును. ఒకనేని మిత్రుని కొరకు డబ్బు ...లీయవచ్చును; తరువాత మాత్ర మత డావిషయము ...లవిసిగ చెప్పకమానడు. తనకు లేని సుగుణసంపదకై ...ఖ్యాతిని కావించుకొనుట కొరకవకాశము మాత్రమే దాక్షిణ్య మాతనికి.

అతడు తన 'కారు' నొక పల్లెలోనికి నడిపి యచ్చ...పి, చెంతనున్న గ్రామీణు నొకని 'హేయ్' అని రాన...ని పిలిచి, 'ఇదిగో మాడు' అని సంబోధించి, దారి...ప నడుగును. ఆ గ్రామీణుడు తానెఱుగనని చెప్పి...వును. అప్పటి గ్రామ్యులు వట్టి తెలివితక్కువ పెటుకు...కాయ సరుకని 'పోమకుడు' విసుగుకొని పోవును.

కోమగాని, ఆ పోమకుని కన్నడు తెలియని 'నిజ...' లేవి? ఎవరినుండి తా నొకరుమపకారము కోరదు...జో, ఆతనితో పలుకునప్పుడే యతి వక్రమముగ నధి...రము వహించుకొన్నాడు. 'ఇదిగో మాడు' అనుమ...తి వెక్కిరించిన ట్లుండును. గ్రామీణుడు తన యుక్తి...నము విడిచి దానిపై వ్యాఖ్యానము చేయుచు కారు...డ నొల్లక, తా నాదారి తప్పదెంక్లుగా నెఱిగియున్న...నను చరే, తెలియదు పొమ్మని శాస్తి చేయును.

'పోమకు' నెవ్వరును గౌరవింపరు; ఏలయన, ...రవము పాత్రతనుబట్టి వచ్చునే కాని కొనుకొందమన్న...ను గదా! కాని యతడు గౌరవవేషముల వేయ...ను. అది యతనికి గౌరవమువలెనే యుపయోగ...ను. తన సేవకు డెంతయో మంచివాడని గలవాడని ...తడు చెప్పును. ఆ సేవకుడు చాటున తన్ను తిట్టిపోయు ...పోతలు, పాప మాతని కేమియు తెలియవుగదా! ఇది ...విచారకరము.


కావున — శోచనీయమగు విషయ మేమై యనగ — పోమకుడు తన కపటవేషములన్నియు నెవలక స్పష్టముగ గ్రహింపబడుచుండగనే మరణించును. అంతకంటె నెంతయో మిన్నలగువారు దిగంబరులై, చలికి, నెండవానలకు నగ్గమై తిరుగుచునే యుండెదరు.

జగదీశ చంద్రుని వాక్యములు

నవంబరునెల 17వ తేదీ నాడు అలహాబాదు విశ్వవిద్యాలయపు పట్ట ప్రదాన సభలో నుపన్యసించుచు, ఉన్నత శాస్త్రవిద్యకై భారతీయ విద్యార్థులను విదేశములకు బంపుటనుగూర్చి జగదీశ చంద్రబోసుగా రిట్లు నుడివిరి:—

భారతదేశమున ఉన్నత పరిశోధనము నిర్వహించుటకు తగు నవకాశము లేకుండుటచే భారతీయ విద్యార్థులు యూరోపు, అమెరికా, జపాను మున్నగు విదేశములకు బోవుట తప్పనిసరి యగుచున్నదని వైస ఛాన్సలరుగారు చెప్పుచున్నారు. ఈ యూహ కేవలము నిరాధారము. మా వైజ్ఞానికశాఖలో (Department of Science) తమ ప్రావీణ్యముచే నే విద్యాపరిషత్తునకైన ప్రతిష్ఠ సంపాదింపగల సమర్థులున్నారని నేను చెప్పగలను. అందులకు వారికి గావలసినది హృదయపూర్వకమగు సహాయమే. నేను యూరపు దేశమున వేలకొలది భారతీయ విద్యార్థుల గలసు. ఈ రూపమున (యూరపులోని యా భారతీయ విద్యార్థులకై) భారతదేశము ఏటేట కోటి రూపాయలకన్న నెక్కువగ వ్యయపరచుచున్నదని లెక్కవేయబడినది. ఇంతియేగాక ఈ మహాప్రవాహమును గూర్చి యెవ్వరును నోచుకొనుటలేదు. దీని సాధ్యమైనంతవరకు భారతదేశమునకే వినియోగపరచుట వాంఛనీయము కాదా! ఇంగ్లండులోని విశ్వవిద్యాలయములు ఎంతమంది వచ్చిన నంతమంది భారతీయవిద్యార్థులను చేర్చుకొనగల స్థితిలో లేవు. నిజమైన ఈ సంగతి చాల దురభిప్రాయములకు గూడ నవకాశమిచ్చినది. ఇంతేకాక, పత్రికలలో ప్రత్యక్ష కిరణము


పొందుట, సామంతదేశముల విద్యార్థులకై యేర్పాటు చేయబడిన విద్యార్థివేతనములను సంపాదించుట మున్నగు సందర్భములలో దగు ప్రవేశము దొరకక భారతీయ విద్యార్థు లనుభవింపవలసిన కష్టము లెన్నియో యున్నవి. ఈ కష్టము లూహా ప్రపంచములోనివి కావు, కొంతవరకు వాస్తవమైనవే. అవమానకరమగు నీ దుస్థితినుండి బయ డపలయున్న, మనవిద్యకై, మన పరిశ్రమలకై పర ములసాయముపై మన మాధారపడకుండ స్వతంత్రు యుండుటకు దగు సాధనముల నారయుట యొక్క మార్గము.   [ప్ర. రం.]



పేకాట

గిరీశం: పేకాట చాలా చెడ్డవండి. నాభార్య ఎంత చెప్పినా వినక, యింటికైనా వెళ్లక, రాత్రీ పగ ళ్లూ అదేధ్యాస్నంతో ఆడుతూ ఉండేవాణ్ని. విసు గత్తో, లేక సంసారసుఖం లేకో, అది కన్నవా పోయి రానంటూ ఉంది.

పార్వతీశం: ఆలాగునండీ! నే నిప్పుడే పోయి పేక నప్తా కొంటాను.



శ్రీ రమణ మహర్షి

ఈ మహాత్ములు బాల్యముననే తల్లిదండ్రులను, ...దరులను వర్జించి, జగత్పితయగు అరుణాచలేశ్వరుని ...ర్శింప నిశ్చయించి, "తండ్రిని జాడ వేసెదను. అది ...లునకే యగును" అని యుత్తరము వ్రాసియుంచి, ...రుణాచలేశ్వరుని సాన్నిధ్యమును బడసి, అరుణాచలమున రమారమి ముప్పదియేండ్ల కాలముగా ఘోరతపం బాచరించి, దర్శించిన మాత్రాన ఘను స్తపురికెంబులలోన డను సామర్థ్యంబు గలిగి, బ్రహ్మసాక్షాత్కారము జెంది, అజ్ఞాల అజ్ఞానాంధకారమును తొలగించుటకై జ్ఞాన భాస్కరులై ప్రకాశింపుచు రూపబ్రహ్మమై యొప్పుచుండెడివారు.

౧౮౫౭ సం. పు విప్లవమందలి ఒకవిశేషము

పంజాబుబ్లాక్‌హోలు - అజనాలానుయ్యి

శ్రీయుత్ సుందరలాలు గారు రచించిన ‘భారత దేశమున ఆంగ్ల పరిపాలనము’ అను గ్రంథమునుండి ‘విశాలభారతి’ (హిందీ) పత్రిక యీవిశేషమును గూర్చిన వర్ణన ముద్ధరించుకొనెను. ఇందలిబొమ్మలుకూడ ఆగ్రంథము నుండియే కైకొని ప్రచురించినది. అందలి ప్రధానవర్ణనము ఆచిత్రములతోసహా యిట ప్రకటితము.

౧౮౫౭ మేనెలయందు లాహోరులో నాలుగు దేశీయపు పటాలములు కేవలము ప్రభుత్వము వారి యనుమానమునకు పాత్రములై ఆయుధములు విడువవలసి వచ్చెను. సిక్కులును, తెల్లవారును వారికి కాపలా. శిబిరము వెలుపడుటకు వారి కనుమతి లేదు. బయట ఫిరంగులు పెట్టియున్నవి. జూలై ౩౦ తేదీ రాత్రి ఇందు నెం ౨౬ రు పటాలములోని చాలమంది సిపాయీలు శిబిరమునుండి పారిపోయిరి. వీరికడ నాయుధములును లేవు; వారు ఎన్నటను ఏవిద్రోహమునను పాల్గొనను లేదు. మర్నాడు వారు రావీనది దాటి పోవనెంచిరి. అడ్డంకి వచ్చినది. రావీనది గట్టుగట్టుననే వారు అమృతసరమునైపు పాగిరి. వారిని వెంబడించునదిగ జడీషల్ కమిషనరు సర్ రాబర్ట్ మాంట్‌గుమరీ అనతిచ్చెను. అమృతసరము డిప్టీకమిషనరు ఫ్రెడరిక్ కూపరు మాంట్‌గుమరీకి సొంతమనిషి. నెం ౨౬ రు పటాలపు ఈ హిందూస్థానీ సిపాయీలు అలసిపోయి, ఆకలితో, నిరాయుధులై, అమృతసరములో నొక తహసీలయిన అజనాలాకు ఆరుమైళ్ల దూరమున రావీతీరమున పడియుండిరి. అజనాలా అమృతసరమునకు ౧౬ మైళ్లు. అటు తరువాతి కథనుగూర్చి ఫ్రెడరిక్ కూపరు ‘దిక్రైసిస్ ఇన్ ది పంజాబ్’ (The Crisis in the Punjab) అను తనగ్రంథమున మిక్కిలి యభిమానముతో ముచ్చటించెను. కూపరుగారి వర్ణన ననుసరించియే సంక్షిప్తముగా ఆకథ నిట వర్ణింతము.

ఆ సిపాయీలు రావీనదిఒడ్డున సాగుచున్న సంగతి జూలై ౩౧ రెండుజాములకు కూపరుగారికి తెలిసెను. అజనాలా తహసీల్దారును కొంతమంది సాయుధులైన సిక్కుసిపాయీలతో సహా అక్కడకు పంపిరి. సాయంకాలము దాదాపు నాలుగుగంటలకు కూపరుగారు స్వయముగా ౮౦, ౯౦ మంది రౌతులతో అచటకు చేరుకొనిరి. అలసిపోయి ఆకలితో మాడుచున్న ఆమనుష్యులపైని తుపాకులు పేల్చిరి. ఆసిపాయీల సంఖ్య ఇంచుమించు ఐదువందలు. ఇందు దాదాపు నూటయేబదిమంది గుండ్లదెబ్బలకు గాయములు తిని వెనుకకు తిరిగి రావీనదియందు దుమికి మునిగిపోయిరి. ఆకలివలనను, అలసటవలనను బలహీనులై వారు ప్రవాహమున నిలువజాలక పోయిరని కూపరు వ్రాయుచున్నాడు. రావీనదిజలము వారి రక్తముతో నెఱ్ఱనయ్యెను. మిగిలిన వారు కొందఱు నీటినుండి బయటపడి పారిపోయిరి, కొందఱు ఈతగొట్టియు ఎగువ నొకమైలు దూరమున నొకలంక నాశ్రయించిరి. తరుణమునకు రెండు పడవలు సిద్ధమైనవి. ఇంచు మించు ముప్పదిమంది శస్త్రసైనికుల నాపడవ లెక్కించి వారిని పట్టుకొనుటకు పంపిరి. సైనికు లలువదితుపాకులవఱకు వారిపై బారుపెట్టిరి. దూరమునుండి తుపాకులు చూచి ఆ అపన్నులు చేతులు జోడించి తమ నిర్దోషిత ప్రకటించి ప్రాణదానము వేడిరి. ఈసమయముననే ౫౦ మంది వఱకు నిరాశులై నీటిలో మునిగి మఱి కనబడలేదు. మిగతవారిని పట్టుకొని కొలది కొలది మందిగ పడవలపై గట్టుచేర్చిరి. అచట వారి కంఠమాలలు మున్నగునవి త్రెంపి పారవేసిరి. వారిని వేరువేరు గుంపులుగా నేర్పఱచి కట్టి హోరున వాన కురియుచుండ సిక్కురౌతుల కాపుదలతో మెల్లమెల్లగా అజనాలా చేర్చిరి.

అర్ధరాత్రమున మొత్తము౨౮౨ రు సిపాయీలును అజనాలాఠాణా చేరుకొనిరి. అందు కొందఱు ఆ కీ స ల్లు మ న దే శ ము వా రు గూ డ గ ల రు. అజనాలా ఠాణాయందు వీరందరిని ఉరితీయుటకు త్రాళ్లును, కాల్చి చంపుటకు ఏబది మంది సశస్త్రులైన

సిక్కు సైనికులను కూపరు తోలినుండి సిద్ధపఱచియుంచెను. కాని వర్షము వలన ఈపని ప్రొద్దుటికని నిలుపుచేసిరి. అందఱును ఠాణాయింట పట్టబడిరి. దగ్గఱనే తహసీలు కొలువు క్రొత్తకట్టడము పూర్తియై సిద్ధముగ నుండెను. చాల మందిని ఉదయమునకు పోలీసు ఠాణాయందు బంధించిరి. ౬౬ గురిని మాత్రము తహసీలు కట్టడములో ఒక చిన్న సుమ్మటపు గదిలో కుక్కిరి.



తహసీలు కట్టడమునందలి సుమ్మటపుగది

సుమ్మటపు గది చాల ఇరుకైనది. వాలుగ వైపుల తలుపులు మూసివేసిరి.


మర్నాడు ఒకటవ ఆగస్టు బకరీదు. ప్రొద్దుట ఆవిర్భాస్యుల వంశమిని పదిపది మందిగా బయటికి తెచ్చిరి. కూపరు ఠాణాయెదుట కూర్చుండియుండెను. పదిమంది సిక్కు సిపాయీలు ఒక ప్రక్క తుపాకులతో నిలిచియుండిరి. తక్కిన నలుబది మంది వారి సమీపమున తోడుగ నిల్చిరి. ఎదుట వచ్చుటతోడనే ఈఖైదీలను ప్రేల్చి వేయుచుండెడివారు. వీరిలో చాల మంది హిందువులు. అందు కొందఱు చనిపోవు సమయమున సిక్కులకు గంగాదేవిపై వొట్టుపెట్టి తిట్టుచుండెడివారని వ్రాసియున్నది. ఠాణాలోని ఖైదీలు పూర్తికాగా సుమ్మటపు గదిలోని ఖైదీలను బయటికి తెచ్చిరి. ౨౩౭ గురు సిపాయీలు గుండు దెబ్బల మరణించిరి; సుమ్మటపు గదినుండి ౨౧ మంది మాత్రమే వెలుపటికి వచ్చిరి. ఇంక లో మిగిలిన ఖైదీలు రామన్నారని కూపరునకు వార్త వచ్చెను.

మొదట వారిని సంహరించు నేర్పాటుచేసి లోనికి పోయి చూడగా తక్కిన ౪౫ గురు సిపాయీల శవములు నచ్చుట దొరకినవని కూపరు వ్రాయుచున్నాడు. అందు కొంత ఊంకను చెక్కిచెక్కి రేడ్చుచుండిరేమో కూడను. "తెలియకయే హాల్వెల్ బ్లాక్ హోలు హత్యకాండ పునః ప్రదర్శితమయ్యెను"* అని కూపరు పలుకులు.

హాల్వెలు బ్లాక్ హోలు కథ అసత్యము కాని కూపరుగారి అజనాలా బ్లాక్ హోలు సత్యమైన సంఘటనమని వేరుగ చెప్పనక్కర లేదు.

రాత్రి వారు నీరనియు, గాలియనియు నరచిరి కాని పైగోడలలో నది హాహాకారములు వినబడలేదని కూపరు వ్రాయుచున్నాడు. అలసటకల్లను, ఉక్కకల్లను, గాలి లేమికల్లను లోన మూసికి తూడక వచ్చిన ౪౫ గురి శవములను పై కీడ్చుకొనివచ్చి పడవేసిరి.

ఒక్కచిక్కు తరువాయి; ఈ ౨౮౨ శవములను పూడ్చవలెను. అజనాలా ఠాణాకు ఇంచుమించు నూరుగజముల దూరమున నొక ప్రాత నుయ్యి యుండెను. పాకీవాం



అజనాలానూయి—దిబ్బపట్టిన నున్నది.

డ్రచేత ఆశవము లన్నింటి నీడిపించి యీడిపించి ఆనూతిలో వేయించిరి. తక్కిన మాతిని మట్టితో కప్పెట్టించి పైనొక గట్టు యిసుకను మట్టి పోయించిరి. ఈనూ

*"Uuconsciously, the tragedy of Holwell's Black Hole had been re-enacted"—'The Crisis of the Punjab', by Frederic Cooper.

మనుని ఫ్రెడరిక్ కూపరు పెద్దయభిమానముతో వాయుచున్నాడు:—

"కాన్పూరునం దొక నూయి యున్నది. కాని అజ ..ందును నొకటి కలదు." *

..విధముగా ౨౦ ౧౮ రు పటాలమునకు చెందిన ..దాదాపు మనుష్యులను ౪౮ గంటలలోపల ..తుల గావించిరి. లాహోరునుండియో రావీ ..ండియో యిటునటు పారివచ్చిన ఆపటాలపు ..లవమంది సైనికులను వాలుగ..గాదు వార్ల ..పడి. కొందలు లాహోరునందును, మరికొం ..స్మృతపర మునను ఫిరంగులవాత బడిరి.

..రువాను చీఫ్కమిషనరు సర్ జాన్ లారెన్సును, ..కమిషనరు సర్ రాబర్ట్ మాంట్గుమరీయు ..మంతయు తెలిసి కూపరుగారికి బ్రహ్మాండమైన ..తో జాబులు వ్రాసిరి. ఈజాబులు కూపరుగారి ..క ముద్రితములైనవి. హింయా తహసీల్దారు ..ఒక్కపూరంకులకును పెద్దమొత్తములు బహుమతి ..బడెను.

అజనాలా ఘోరసంఘటనము ఫ్రెడరిక్ కూపరు ..రచిన గ్రంథమున వర్ణింపకున్న మనకు దాని ..కలుగుట చాలకష్టము. పైవర్ణనమంతయు

..గూర్చి ప్రామాణ్యము సేకరించుటకైనేను ..కాపంపాదకులును ప్రజ్ఞానిధులు నగు శ్రీ ..కి శ్రమయిచ్చితిని. వారు అన్వేషణము ..కేగి యీవిషయమై పరిశీలన సల్పిరి.

..కుముసకు దాదాపు ముప్పదియేండ్ల ..బాబాజగత్సింహ అను అజనాలావృద్ధు ..టికిని (ఫిబ్రవరి ౧౯౧౯) జీవితుడై, ..యున్నాడు. బాబా జగత్సింహుడు ..అంతయు కన్నులారచూచెను. బాబా జగ

త్సింహునిస్వలిఖితవర్ణనము నాకడనున్నది. వారివర్ణనము నకును, కూపరువర్ణనమునకును ముఖ్యవిషయములందు భేద మేమియును లేదు. ఆ ... కేసములు పూడ్చిన నూయియు



బాబాజగత్సింహుడు.

విప్పుడున్నది. దానిపై నొక పెద్ద మట్టిదిబ్బ యున్నది. సిపాయిలకై దీలను దంపిన పోలీసుఠాణాయు, కొందరు సిపాయీలనుపీరిగొనుపక వచ్చిన గుమ్మటపు గదియు నిప్పటికినిగలవు. అప్పటి అజనాలా తహసీల్దారు పేరు ప్రాణనాథుడని బాబాజగత్సింగు చెప్పుచున్నాడు. ప్రాణనాథు దాలం కలోని సిపాయీలను మోసగించి, అనగా మీప్రాణము లకు భయము లేదని వారికి మాటయిచ్చి, పట్టుకొనెను. మాతిలో నొకరిమీద నొకరుగా పడవేసిన వారిలో కొం దఱింకను జీవించియుండిరనియు, అరచుచుండిరనియు బాబాజగత్సింగు మరువుచున్నాడు.


* * * *

వీరిలో నెవ్వరును విద్రోహమునగాని, విప్లవమున గాని యేవిధముగను పాల్గొనలేదనువది మరవరాదు.

* * * *

— —

* There is a well at Cawnpore, but there is also one at Ajnala"—*Ibid.*



శ్రీ శారదానికేతనము - గుంటూరు, నూతన వసతిగృహము



శ్రీ శారదానికేతనము - గుంటూరు, చిత్రకళాతరగతులు